12-01Pg1exHMNWJQE:Layout 1 1/12/23 12:42 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

12-1-2023 గురువారం సంపుటి : 28 సంచిక : 343, పేజీలు : 10+6 వెల : 6.50


ఔషధ తయారీ హబ్‌గా మధ్యప్రదేశ్: పిఎం

జగ్గన్నతోట ప్రభలకు జాతీయ గుర్తింపు 5లో

# పేద కుటుంబాలకు అండ

## వడ్డీలేని రుణాలు అత్యధికంగా అందించిన ఘనత రాష్ట్రానిదే

### జగనన్న తోడుకు రుణాలు లబ్దిదారుల ఖాతాల్లో జమ

### పార్టీలకు అతీతంగా పథకాల అమలు: సిఎం జగన్



జగనన్నతోడు పథకం లబ్దిదారులకు చెల్లిస్తున్న వడ్డీ మొత్తానికి సంబంధించిన భారీ చెక్కును ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

**విజయవాడ,జనవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కుల, మత రహితంగా ప్రతి కుటుంబం బాగుపడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు,ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటుందన్నారు.చిరు వ్యాపారులపై వడ్డీ భారం పడకుండా వాళ్ల కాళ్లపై వారు నిలబడేందుకే జగనన్న తోడు కార్యక్రమం తీసుకొచ్చామని జగన్ అన్నారు. దేశంలోనే అత్యధికంగా వడ్డీలేని రుణాలను అందించిన ఘనత ఎపి ప్రభుత్వానిదన్నారు. 15,31,347 మందికి వ్యాపారాభివృద్ధికి వడ్డీలేని రుణాలు ఒక్కొక్కరికి రూ.10వేలు అందించామన్నారు.వీరిలో సకాలంలో రుణాలు చెల్లించి రెండోసారి రుణం తీసుకున్నవారు 8,874,745 మంది ఉన్నారు.వీరందరికి కలిపి వడ్డీలేని రుణాలు రూ.2,406కోట్లు అందించామన్నారు.ప్రభుత్వం జగనన్న తోడు ద్వారా రుణాలు తీసుకున్నవారికి అంటే 13.28లక్షల మందికి రూ.63.65కోట్లు వడ్డీ తిరిగి చెల్లింపు (ఇంటరెస్ట్ రీఎంబర్స్‌మెంటు) ఆరవ విడుత అందించింది.ప్రభుత్వం పూర్తి వడ్డీ భారాన్ని భరిస్తూ రూ.10వేల చొప్పున 3.95లక్షల మంది చిరువ్యాపారులకు, సంప్రదాయక చేతి వృత్తి పనివారికి బ్యాంకుల ద్వారా కొత్తగా రూ.395కోట్లు వడ్డీలేని రుణాలను అందిస్తుంది.గత ఆరు నెలలకు సంబంధించి జగనన్నతోడుతో పాటు 15.17కోట్లు వడ్డీ రీఎంబర్స్‌మెంట్‌ను అందిస్తున్నారు.

బుధవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తన వ్యక్తిగత కార్యాలయంలో జగనన్నతోడుపై వర్చువల్ విధానంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన జిల్లా మంత్రులు, శాసనసభ్యులు, కలెక్టర్లు, ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులు, లబ్దిదారులతో సమీక్షను నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో లబ్దిదారులకు వడ్డీని జమచేసారు. జగనన్నతోడు లబ్దిదారులకు అందించేందుకు నిర్దేశించిన భారీ మొత్తానికి సంబంధించిన నకలు చెక్కును సీఎం జగన్ ఆవిష్కరించారు, ఈ సందర్భంగా సీఎం జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ నిరుపేదలైన చిరు వ్యాపారులు, తోపుడు బండ్ల వ్యాపారులు, కళాకారులు,సాంప్రదాయక చేతి వృత్తుల వారికి రూ.10వేలు వడ్డీలేని రుణం అందిస్తున్నామన్నారు.రుణం తీర్చిన తరువాత లబ్దిదారులు,వారి అభ్యర్దన మేరకు బ్యాంకుల నుంచి తిరిగి రూ.10వేలు వడ్డీలేని రుణం అందిస్తారన్నారు.గడువు మీరిన జగనన్నతోడు రుణాలకు ప్రభుత్వం ద్వారా వడ్డీ జమ సాధ్యం కాదన్నారు.అందువలన లబ్దిదారులు తీసుకున్న రుణాలు చెల్లించాలన్నారు.ఈ విషయంపై లబ్దిదారులకు అధికారులు, గ్రామసచివాలయ సిబ్బంది,గ్రామ వాలంటీర్లు ≫2



# తెలుగు పాటకు 'గోల్డెన్ గ్లోబ్'

### 'ఆర్ఆర్ఆర్' చిత్రంలోని 'నాటు నాటు' పాటకు అంతర్జాతీయ పురస్కారం

### అమెరికా వేడుకల్లో అవార్డు అందుకున్న సంగీత దర్శకుడు కీరవాణి

**న్యూఢిల్లీ,జనవరి 11:** ప్రపంచ వ్యాప్తంగా వసూళ్లలోసునామి సృష్టించినట్రిపుల్ ఆర్ చిత్రం మరో విశిష్ట పురస్కారం దక్కించుకుంది. ప్రపంచ చలనచిత్ర రంగంలో ప్రతిష్టాత్మకంగా భావించే గోల్డెన్ గ్లోబ్ అవార్డును ఆర్ఆర్ఆర్ సొంతంచేసుకుంది. ఒరిజినల్ సాంగ్ విభాగానికిగాను ట్రిపుల్ ఆర్‌నుంచి 'నాటు నాటు' పాటకు పురస్కారం వరించింది. బుధవారం కాలిఫోర్ని ≫2



# రాష్ట్ర ప్రభుత్వంలో నేటినుండి సోమేశ్ కుమార్!

### కేంద్రం ఆదేశాల మేరకు బాధ్యతల స్వీకారం!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి11:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఐఎఎస్ అధికారి సోమేశ్‌కుమార్ గురువారంనాడు రిపోర్ట్ చేయనున్నారు. డీవోపీటీ ఆదేశాల మేరకు ఎపి ప్రభుత్వానికి రిపోర్ట్ చేయనున్నారు. ఇప్పటికే సోమేశ్‌కుమార్‌ను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను తెలంగాణ హైకోర్టు మంగళవారం సమర్థించిన విషయం తెలిసిందే. ఈ విషయంలో కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్(క్యాట్) ఇచ్చిన తీర్పును రద్దు చేస్తున్నట్లు ధర్మాసనం ప్రకటించింది. హైకోర్టు తీర్పు వెలువడిన కొన్ని గంటల వ్యవధిలోనే... సోమేశ్‌కుమార్ తెలంగాణ నుంచి రిలీవ్ కావాలంటూ కేంద్ర సిబ్బంది,శిక్షణ వ్యవహారాల శాఖ (డీవోపిటీ) లిఖిత పూర్వక ఆదేశాలు జారీ చేసింది. ఇవి తక్షణమే అమల్లోకి వస్తాయని పేర్కొంది. ఈనెల 12లోగా ఆయన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో చేరాలని ఆదేశించింది. కొత్త సిఎస్ నియామకంపై ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది. సిఎస్‌గా మూడేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్న సోమేశ్‌కుమార్‌కు మరో 11 నెలల సర్వీసు ఉంది. ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పు ఆయనను దిగ్భ్రాంతికి గురి చేసింది. 1989 బ్యాంచ్‌కు చెందిన ఆయన అనంతపురం కలెక్టర్ సహా వివిధ ప్రభుత్వ బాధ్యతలు నిర్వర్తించారు.తెలంగాణ ఆవిర్భావ సమయంలో ఆయన జిహెచ్‌ఎంసి కమిషనర్‌గా ఉన్నారు. తర్వాత గిరిజన సంక్షేమ ప్రధాన కార్యదర్శిగా,2016లో అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శిగా పనిచేశారు. అనంతరం రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పదోన్నతి పొందారు. మరో ఎనిమిది ≫2

# బీజాపూర్ అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్

### మావోయిస్టు కీలకనేత హిడ్మా హతం?

### ప్రకటన చేయని పోలీసులు, మావోయిస్టులు

**హైదరాబాద్, చర్ల, జనవరి 11, ప్రభాతవార్త:** నక్సలైట్లకు పెట్టనికోటగా వుంటూ వస్తున్న ఛత్తీస్ ఘడ్‌లో మావోయిస్టులకు మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. బీజాపూర్ అడవుల్లో బుధవారం ఉదయం జరిగిన భారీఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ కీలకనేత, కేంద్ర కమిటీ సభ్యుడు, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పిఎల్‌జిఎ) కమాండర్‌గా వున్న మడివి హిడ్మా సహా పలువురు నక్సలైట్లు మరణించినట్లుగా తెలుస్తోంది. అయితే హిడ్మా మృతిచెందిన విషయమై అటు ఛత్తీస్‌ఘడ్, తెలంగాణ పోలీసులు ఎటువంటి ప్రకటన విడుదల చేయకపోవడం గమనార్హం. మావోయిస్టు పార్టీ నుండి కూడా మీడియాకు ఎలాంటి సమాచారం అందలేదు. మరోవైపు ఈ ఎన్‌కౌంటర్ పై బస్తర్ ఐజి సుందర్‌రాజ్ స్పందిస్తూ ఎదురు కాల్పులు జరిగిన మాట నిజమేనని, ఇందులో పోలీసుల తరపున ఎలాంటి నష్టం జరగలేదని, నక్సల్స్ కొందరు మరణించిన మాట వాస్తవమేనని, చనిపోయిన నక్సలైట్లను గుర్తించే పనిలో వున్నామని తెలిపారు.

ఛత్తీస్‌ఘడ్‌లోని బీజాపూర్ అడవుల్లో సిఆర్‌పిఎఫ్ బలగాలు మావోయిస్టులపై మరోసారి పైచేయి సాధించాయి. కేంద్ర బలగాలతో పాటు స్థానిక పోలీసులు బుధవారం ఉదయం కూంబింగ్ చేబట్టారు. ఈ ప్రాంతంలో నక్సలైట్లు సమావేశమవుతున్నారని పక్కా సమాచారం అందడంతో పోలీసు బలగాలు వ్యూహాత్మకంగా ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టారు. అయితే పోలీసు బలగాల మొహరింపును చివరి నిమిషంలో గుర్తించిన మావోయిస్టులు ఎదురు తిరగడంతో కాల్పులు చోటుచేసుకున్నాయి. పోలీసులతో పాటు మావోయిస్టులు పరస్పరం కాల్పులు జరపడంతో ఆ ప్రాంతం రెండు గంటలకు పైగా కాల్పుల మోతతో దద్దరిల్లి పోయిందని స్థానికులు చెబుతున్నారు.

ఎదురు కాల్పులు జరిగిన అటవీ ప్రాంతం బీజాపూర్, సుక్మా జిల్లాలకు సరిహద్దులో వుంటుంది. కాగా ఎదురు కాల్పుల సమయంలో పోలీసులపై ఎదురుదాడి చేసి తప్పించు కునేందుకు నక్సలైట్లు ప్రయత్నించినట్లుగా తెలుస్తోంది. అయితే పోలీసు బలగాల సంఖ్య భారీగా వుండడం, వారు వ్యూహాత్మకంగా వ్య వహరించడంతో నక్సలైట్ల తర పున భారీ నష్టం వాటిల్లిందని సమాచారం. ఈ కాల్పుల్లో మావోయిస్టు కీలక నేత హిడ్మా సహా పలువురు నక్సలైట్లు మరణించారని తెలుస్తోంది. ఇదే సమయంలో ఘటనా స్థలంలో నక్సలైట్లకు చెందిన ఆయుధాలు భారీగా పడివుండగా ≫2



పి.వెంకట జ్యోతిర్మయి వి.గోపాలకృష్ణారావు

# హైకోర్టుకు ఇద్దరు కొత్త జడ్జిలు

**విజయవాడ,జనవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ఇద్దరు న్యాయమూర్తులను నియమించాలని కేంద్ర ప్రభుత్వానికి సుప్రీం కోర్టు కొలిజీయం సిఫార్సు చేసింది. ప్రస్తుతం వీరిద్దరు న్యాయాధికారులుగా పనిచేస్తున్న పి.వెంకట జ్యోతిర్మయి. వి.గోపాలకృష్ణారావులకు హైకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి కల్పించాలని భారత అత్యున్నత న్యాయస్ధానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలో సమావేశమైన కొలిజియం నిర్ణయం తీసుకుంది.37మంది న్యాయమూర్తులు ఉండాల్సిన ఏపీ హైకోర్టులో జనవరి1వ తేది నాటికి 30మంది సేవలందిస్తున్నారు.ఖాళీగా ఉన్న ఏడు పోస్టులు ఖాళీగా ఉన్నాయి.ఈ ఇద్దరి నియామకానికి కేంద్రం ఆమోద ముద్రవేస్తే మొత్తం న్యాయమూర్తుల సంఖ్య 32కు చేరుతుంది. మంగళవారం దేశంలోని మొత్తం 5 హైకోర్టులకు 9 మంది పేర్లను కొలిజీయం సిఫార్సు చేసింది. అందులో కర్ణాటక హైకోర్టుకు ముగ్గురు. ఆంధ్రప్రదేశ్, మణిపూర్ హైకోర్టులకు ఇద్దరు చొప్పున బాంబే, గువాహటి హైకోర్టులకు ≫2

# సంక్రాంతి సంబరాల్లో అపశ్రుతి

### భోగిమంట అంటుకుని ముగ్గురు చిన్నారులకు గాయాలు

**అమలాపురం,జనవరి 11, ప్రభాతవార్త:** డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఉప్పగుప్తం మండలం గొల్లవిల్లిలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో బుధవారం నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో అపవృతి చోటుచేసుకుంది.సంక్రాంతి సంబరాల్లో బాగంగా నిర్వహించిన భోగిమంటలో ప్రమాదవశాత్తూ ఒక బాలుడు,ఇద్దరు బాలికలకు మంటలు అంటుకుని తీవ్రగాయాలపాలయ్యారు.విజ్‌డమ్ పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న ఎనివిది సంతవత్సరాల మధుర కీర్తన,ఎనిమిది సంవత్సరాల పోతుల వనీష,యూకేజీ చదువుతున్న ఆరు సంవత్సరాల దిగుమర్తి సామియల్ స్టీఫెన్‌లు గావయపడ్డారు.వీరిని వెంటనే అమలాపురం శ్రీనిధి అస్పత్రికి తరలించారు.చిన్నారుల తల్లిదండ్రులు, బంధువులు ప్రమాద ఘటనపై ఆందోళన చెందుతున్నారు.అగ్నిప్రమాదంలో గాయపడి శ్రీనిధి ఆస్పత్రిలో ఉన్న చిన్నారులను రాష్ట్ర రవాణాశాఖామాత్యులు పినిపే విశ్వరూప్,పార్లమెంటు సభ్యురాలు చింతా అనురాధ,జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్లా పరామర్శించారు.స్థానిక తహాశీల్దారు పి.శ్రీపల్లవి పర్యవేక్షణలో గాయాలైన విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని మంత్రి విశ్వరూప్ తెలిపారు.


గమనిక
ఎల్ఐసి పాలసీదారులకు
సకాలంలో క్లెయిమ్‌లను పరిష్కరించేలా మాకు సహాయపడండి



మెచ్యూరిటి తేదీ/సర్వైవల్ బెనిఫిట్ తేదీ కోసం
దయచేసి మీ పాలసీ డాక్యుమెంట్‌ని చెక్ చేయండి

- వివరాలతో దయచేసి ఏదైనా బ్రాంచిని సంప్రదించండి
- బ్యాంక్ అకౌంట్ (ఎన్ఇఎఫ్‌టి) వివరాలు ఇవ్వండి. కార్యాలయాలు అన్నిటిలో ఎన్ఇఎఫ్‌టి మేండేట్ ఫారం లభిస్తుంది లేదా ఎల్ఐసి వెబ్‌సైట్ www.licindia.inలో ''డౌన్‌లోడ్ ఫారం'' లింకు నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
- ఎన్ఇఎఫ్‌టి వివరాలను ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చు
- క్లెయిమ్ డిశ్చార్జి ఫారాలు మరియు పాలసీ డాక్యుమెంట్ సమర్పించండి
- కెవైసి సమర్పించండి మరియు నివాస చిరునామా, ఫోన్/మొబైల్ నం. ఈ-మెయిల్ ఐడి తదితర వివరాలు అప్‌డేట్ చేయండి.

LICHELP <పాలసీ నం> ఎస్ఎంఎస్ చేయండి మరియు 9222492224కి పంపండి
లేదా licclaims@licindia.comకి ఈమెయిల్ చేయండి

LIC/PRA/2021-22/47/Tel

క్లెయిమ్‌ని తక్షణం పరిష్కరించేందుకు కావలసిన వాటన్నిటితో మీ ఏజెంట్/బ్రాంచిని సంప్రదించండి.

కాల్ సెంటర్ సర్వీసు (022) 6827 6827
డౌన్‌లోడ్ చేసుకోండి ఎల్ఐసి మొబైల్ యాప్ "MyLIC"
సందర్శించండి: licindia.in

నకిలీ ఫోన్ కాల్స్ మరియు కాల్పనిక/కపట ప్రతిపాదనలకు లొంగకుండా జాగ్రత్తపడండి. ఐఆర్‌డిఎఐ బీమా పాలసీలు విక్రయించడం, బోనస్ ప్రకటించడం లేదా ప్రీమియంలు పెట్టుబడి పెట్టడం లాంటి పనులు చేయదు. ఇలాంటి ఫోన్ కాల్స్‌ని అందుకునే ప్రజలను పోలీసులకు ఫిర్యాదు చేయవలసిందిగా కోరడమైనది.

మమ్మల్ని ఫాలో అవ్వండి: LIC India Forever

IRDAI Regn No.: 512

LIC
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
LIFE INSURANCE CORPORATION OF INDIA
ప్రతి క్షణం మీకు తోడుగా


# ఫోక్సో కేసులో నిందితునికి జీవితఖైదు

### రూ.2 లక్షల 41వేల జరిమానా

### జరిమానా నుండి రూ.1,66వేలు బాధితురాలికి చెల్లించాలని ఆదేశం

### రూ.5లక్షల పరిహారం నిందితుడు చెల్లించాలని ఆదేశాలు

**విజయవాడ క్రైం,జనవరి 11,ప్రభాతవార్త:** భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని విధ్యాధరపురం లేబర్ కాలనీకి చెందిన మైనరు బాలికపై లైంగిక దాడికి పాల్పడిన షేక్ అయాజ్ అహ్మద్‌పై నేరం రుజువుకావడంతో అతనికి జీవితఖైదుతో పాటు రూ.2 లక్షల 41వేల జరిమానాను విధిస్తూ, దాని నుండి మైనరు బాలికకు రూ.1,66వేలు చెల్లించాలని, నిందితుడు సదరు బాలికకు రూ.5లక్షల నష్టపరిహారాన్ని చెల్లించాలని, భాధిత బాలికకు రూ.4లక్షలు పరిహారం వచ్చే విధంగా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వారిని ఆదేశిస్తూ ఫోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి బుధవారం ఆదేశాలు జారీ చేశారు. 2021 జనవరి 30న మైనరు బాలికను మాయమాటలతో మోసగించి అక్కడి నుండి తీసుకువెళ్ళిన నిందితుడు సదరు 11 సంవత్సరాల మైనరు బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడైన షేక్ అయాజ్ అహ్మద్‌ను అరెస్ట్ చేశారు. విచారణ అనంతరం కోర్టులో ఛార్జి షీటును దాఖలు చేశారు.

# ఏజెన్సీ ప్రాంతంలో వణికిస్తున్న చలి తీవ్రత

### రికార్డు స్థాయిలో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు

### వాహనాలపై గడ్డకడుతున్న మంచు

**అరకులోయ, జనవరి 11, ప్రభాతవార్త:** ప్రకృతి సోయగాలకు నిలయమైన అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీలో దట్టమైన పొగమంచు గజగజలాడిస్తుంది. రికార్డు స్థాయిలో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకులోయతో పాటు, చింతపల్లి, లంబసింగి, పాడేరు, మినుములూరు తదితర ప్రాంతాల్లో గతంలో ఎన్నడూ లేనివిధంగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కావడం, దీనికి తోడు పార్కింగ్ చేసిన వాహనాలపై మంచు గడ్డ కడుతుండడంతో గిరిజన ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఏజెన్సీ ప్రాంతం పై చలి పంజా విసురుతోంది. ఉదయం 10 గంటలు దాటుతున్నప్పటికీ సూర్యుడు దర్శనమివ్వడం లేదు. దీంతో వాహన చోదకులు పగలు కూడా లైట్లు వేసుకుని తమ ప్రయాణాలను కొనసాగిస్తున్నారు. చలి తీవ్రతతో ప్రజలు తమ ఇళ్లను వదిలి బయటకు రాలేకపోతున్నారు. ఉదయం సమయంలో తాగునీటిని తెచ్చుకునే గిరిజన మహిళలు చలి పంజా వలన అవస్థలు పడుతున్నారు. గణనీయంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలతో గిరిజనులు గజగజలాడుతున్నారు. ఏజెన్సీలో మధ్యాహ్నం కొద్దిసేపు ఎండ కాస్తున్నప్పటికీ, తీవ్రంగా చలి గాలులు వీయడం, సాయంత్రం కాగానే చలి తీవ్రత ఒక్క సారిగా ఎక్కువ కావడంతో ఎముకలు కొరికే చలివేస్తుంది. మునుపెన్నడూ లేని విధంగా పొగ మంచు దట్టంగా కురవడంతో ఇక్కడి అందాలను తిలకించడానికి విచ్చేస్తున్న పర్యాటకులు ఆశ్యర్యాన్ని వ్యక్తపరుస్తూ, తమ వెంట తెచ్చుకున్న కెమెరాల్లో మంచు అందాలను బంధిస్తున్నారు. అరకు లోయలో కురుస్తున్న దట్ట ≫2

## బెజవాడ ప్రజాప్రతినిధుల కోర్టుకు కడప ఎంపీలు

### అవినాష్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి హాజరు

5లో

12-01Pg2exHMNWJQE:Layout 1 1/12/23 12:36 AM Page 1





బుధవారం న్యూఢిల్లీలో మజగాన్ డాక్ షిప్ బిల్డర్లనుండి ఇంటెరిమ్ డివిడెండ్ చెక్ స్వీకరిస్తున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

# పేద కుటుంబాలకు అండ

≫ అవగాహన కలిగించాలన్నారు.తీసుకున్న రుణానికి ప్రతినెల వాయిదా మొత్తం (ఈఎంఐ)ని చెల్లించాలన్నారు. ఇప్పటి వరకు జరిగిపోయింది, జరిగిపోయిందని, ఇక రుణాల గడువు మీరకూడదన్నారు, బ్యాంకులు దీనిపై సందేహాల నివృత్తికి08912890525 నెంబరుకు ఫోన్ చేయవచ్చన్నారు. పార్టీకతీతంగా పారదర్శకంగా పథకాలను అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. చిరు వ్యాపారులు సమాజానికి ఎంతో సేవ చేస్తున్న మహానుభావులని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిఅన్నారు. వారి అభ్యున్నతికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందన్నారు.రాష్ట్రంలోని చిన్నపాటి వ్యాపారులకు ఆర్థికంగా చేదోడుగా ఉండేందుకు అన్ని విధాలుగా చర్యలు చేపట్టిందన్నారు.వారు బలపడటం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకమన్నారు. చిరు వ్యాపారులను ఆదుకునేందుకు 'జగనన్న తోడు' పథకాన్ని ప్రారంభించామన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందన్నారు.రాష్ట్రంలో ఏ వర్గం ఎటువంటి ఇబ్బందులు పడుతున్నారో తాను ప్రత్యక్షంగా చూసానన్నారు.పేదల ఇబ్బందులు తనకు తెలుసునన్నారు.పాదయాత్ర సందర్భంలో తాను వారి బాధలను స్వయంగా చూసి చలించానన్నారు. ప్రత్యేకించి తోపుడుబండ్లపైన,కంపల్లోను వస్తువులు ఉంచుకుని వ్యాపారం చేసుకునే వారి పరిస్థితి ఆర్థికంగా ఎన్నో చిక్కులను చవిచూస్తోందన్నారు,వారి జీవితాల్లో వెలుగులు నింపుతామని తాము ఆ సందర్భంగా వారికి వాగ్దానం చేసామన్నారు. వారికి వెన్నుదన్నుగా ఉంటామని భుజం తట్టి చెప్పామన్నారు. ఆ వాగ్దానానికి అనుసరణగానే చిరు వ్యాపారులకు అండగా నిలిచేందు కోసమే జగనన్నతోడు పథకాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. ఈరోజు గొప్ప కార్యక్రమానికి ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. చిరువ్యాపారులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవన్నారు,వారు ఆత్మగౌరవంతో నిర్భయంగా మనకు సేవలు అందిస్తున్నారన్నారు. చిరువ్యాపారులకు రుణాలను అందించడంతో పాటుగా వారికి గుర్తింపు కార్డులు జారీ చేయనున్నట్లు వివరించారు. చిరువ్యాపారులను పారదర్శక వ్యవస్థగా గుర్తించి బ్యాంకర్లతో మాట్లాడి రుణాలు మంజూరు చేసే విధంగా ఒప్పించామన్నారు.ఈ రుణాలకు వడ్డీ బారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోందని సిఎం జగన్ స్పష్టం చేసారు. పల్లెల్లో, పట్టణాల్లో, వీధివీధికి చిన్న చిన్న విక్రయ సేవలు అందిస్తున్న వారి కోసమే జగనన్న తోడు పథకం ప్రారంభించినట్లు పేర్కొన్నారు. పాధయాత్రలో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ అవస్థలు పడుతున్నవారిని దగ్గరగా గమనించామన్నారు. టిఫిన్ అమ్ముకునేవారు, కూరగాయలు అమ్ముకునే వారు తెల్లవారుజామున 4 గంటలకే సేవలు అందిస్తారు. ఎండకు, వానకు, చలికి తట్టుకుని కూరగాయలు, పూలు అమ్మేవాళ్లు ఆత్మగౌరవంతో అమూల్యమైన సేవలు అందిస్తున్న వారికి ఈ స్కీం. మోపెడ్లపై దుస్తులు, సామాన్లు అమ్ముకునేవారు గాని, బండ్లలపై టిఫిన్లు అమ్ముకునే వారి సేవలు లేకపోతే అనేకమందికి గ్రామాల్లో, పట్టణాల్లో కడుపునిండని పరిస్థితి ఉంటుందన్నారు, ఇంటి ముందుకే వస్తువులు, సరుకులు వచ్చే పరిస్థితి ఉండదన్నారు. వారి బతుకు బండే కాదు, మన ఆర్థిక వ్యవస్థ కూడా నడవదన్నారు. అందుకే వీరిని మహనీయులుగా చూడాలన్నారు.అంతేకాకుండా చిరు వ్యాపారుల మధ్య పోటీ ఉంటుందన్నారు.కాబట్టి పెద్ద పెద్ద లాభాలు ఉండవు. శ్రమ మాత్రం విపరీతంగా ఉంటుంది. ఈ వ్యాపారాలకు లోన్లు దొరక్క పెద్ద పెద్ద వడ్డీలకు వ్యాపారాలు చేసుకునే పరిస్థితి ఉందన్నారు. వీరంతా స్వయం ఉపాధి పొందేవాళ్లే. అంతేకాదు వీళ్లైతే ఒకరికో, ఇద్దరికో ఉపాధి కల్పిస్తారు. వస్తువులు, సరుకులు తెచ్చుకునే క్రమంలో ఆటోలు లాంటి వాటికి, కూలీలకు పని కల్పిస్తారు. పరోక్షంగా ఎంతోమందికి ఉపాధి చూపిస్తున్నారన్నారు., అసంఘటిత రంగంలో వీరు పనిచేస్తున్నారు. కాబట్టి బ్యాంకుల నుంచి కూడా రుణాలు అందే పరిస్థితి లేదు. పెట్టుబడికి డబ్బులు కావాలి అంటే వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి. తక్కువ వడ్డీకి పెట్టుబడి దొరికే పరిస్థితికూడా లేదు. పెట్టుబడికి రూ.3,రూ.4,రూ.5లు కొన్ని సందర్భాల్లో 10 రూపాయలు వడ్డీకి వ్యాపారాలు చేసుకునే పరిస్థితి. ఇలాంటి వారందరి జీవితాల్లో మార్పులు రావాలని పాదయాత్రలో వారిని చూసినప్పుడు అనుకున్నా. వీరికి అన్నగా, తమ్ముడిగా చేయూత నివ్వాలని అనుకున్నానన్నారు. ఈ రోజు ఈ కార్యక్రమంలో భాగంగా జగనన్న తోడు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, పురపాలక పట్టణాభివృద్ధిశాఖ ఆదిమూలపు సురేష్,విద్యాశాఖా మంత్రి సత్యనారాయణ, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ సీఎస్ వై.శ్రీలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి గ్రామ,వార్డు సచివాలయాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్, మోప్మా ఎండీ ఇంతియాజ్. ఎస్ఎల్‌బీసీ కన్వీనరు(ఏపీ) నవనీత్‌కుమార్ ఇతర ఉన్నతాధికారులు,బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.



కోనసీమ జిల్లా గొల్లపల్లిలోని ఓ ప్రైవేటు పాఠశాలలో బుధవారం భోగిమంటల సందర్భంగా జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడిన చిన్నారులను పరామర్శిస్తున్న మంత్రి విశ్వరూప్

# 'గోల్డెన్ గ్లోబ్'

≫ యాలోని ది బెవర్లీ హిల్టన్ హాల్ వేదికగాజరిగిన ఈ అవార్డులప్రధానోత్సవంలో రాజమౌళి, చరణ్, ఎన్టీఆర్, కీరవాణిలు కుటుంబసమేతంగా పాల్గొని సందడిచేసారు. 'నాటు నాటు'కు పురస్కారంన రపకటించిన సమయంలో తారక్, రాజమౌళి, చరణ్ చప్పట్లు కొడుతూ సందడిచేసారు. అవార్డు తీసుకున్న అనంతరం కీరవాణి మాట్లాడుతూ గోల్డెన్ గ్లోబ్ అవార్డును అందుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును అందించిన హెచ్ఎఫ్‌పిఎకు ధన్యవాదాలన్నారు. సంతోషసమయాన్ని నా సతీమణితో పంచుకోవడం ఆనందంగా ఉందని, నా సోదరుడు రాజమౌళికి ఈ అవార్డు దక్కాలని, పాటలోభాగస్వామ్యం అయిన రాహుల్ సిప్లిగంజ్‌కు ధన్యవాదాలన్నాడు. నా శ్రమను, నాకు మద్దతు ఇచ్చినవారిని నమ్ముకున్నానని, ఈ పాట విషయంలో నా కుమారుడు కాలభైరవ అద్భుత సహకారం అందించాడని తెలిపారు.

ఎన్టీఆర్, రామ్‌చరణ్ ప్రధాన పాత్రల్లో రాజమౌళి తెరకెక్కించిన చిత్రం ఆర్ఆర్ఆర్ కుమొరంభీమ్, అల్లూరి సీతారామరాజులను ఉద్దేశిస్తూ కల్పిత కథగా ఇది రూపొందించారు. యాక్షన్, ఎమోషనల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమా గత ఏడాది మార్చినెలలో విడుదలయి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు దక్కించుకుంది. ముఖ్యంగా సినిమాలోని నాటునాటు పాటకు అంతటాకూడా మంచి స్పందన వచ్చింది. విదేశీయులనుసైతం ఈ పాట ఉర్రూతలూగించింది. చంద్రబోస్ ఈపాటను రచించగా ప్రేమ్‌రక్షిత్ నృత్యదర్శకత్వం వహించారు.

**అవార్డుపై ప్రధానిమోడీ అభినందనలు**

ఆర్ఆర్ఆర్‌చిత్రంలోని నాటునాటు పాటకు ప్రతిష్ఠాత్మక గోల్డెన్‌గ్లోబ్ అవార్డు దక్కడంపై ప్రధాని నరేంద్రమోడీ స్పందించారు. ట్విట్టర్‌వేదికగా ఆయన హర్షం ప్రకటించారు. ప్రతిభారతీయుడిని గర్వించేలా చేసిందని మ్యూజిక్ డైరెక్టర్‌కీరణవాణి, రచయిత చంద్రబోస్, గాయకులు రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవ, నృత్యదర్శకుడు ప్రేమ్‌రక్షిత్‌తో పాటు దర్శకుడు రాజమౌళి, హీరోలు రామ్‌చరణ్, ఎన్టీఆర్‌పేర్లప్రస్తావిస్తూ చిత్రబృందానికిప్రధాని శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ ఉపరాష్ట్రపతి ఎంవెంకయ్యనాయుడు కూడా అవార్డుదక్కడంపై ప్రశంసించారు. ఈ గీతానికి ప్రపంచఖ్యాతి రావడం తెలుగు వారందరికీ గర్వకారణమని అన్నారు. సంగీత దర్శకుడు కీరవాణిసహా ట్రిపుల్ ఆర్ చిత్రబృందానికి తన అభినందనలని వెంకయ్య పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కూడా చిత్రబృందానికి ప్రత్యేకించి సంగీత దర్శకుడు కీరవాణికి అభినందనలు తెలిపారు.

అలాగే నటీనటులు తారక్, రామ్‌చరణ్, దర్శకుడు రాజమౌళితోపాటు మొత్తం చిత్రబృందానికి తన అభినందనలు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుసైతం ఆర్ఆర్ఆర్ సంగీత దర్శకుడు రూపొందించిన నాటునాటుపాటకు గోల్డెన్‌గ్లోబ్ అవార్డురావడం పట్ల అభినందనలు తెలిపారు. ప్రతి తెలుగువాడు గర్వించేలా ఈ పాట అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించేవిధంగా చిత్రీకరణ, రూపకల్పన, గేయరచనకు మచ్చుతునకగా నిలిచిందని ఆయన కొనియాడారు.

# సోమేశ్ కుమార్!

≫మంది సీనియర్లు ఉన్నా... కెసిఆర్ 2019లో సిఎస్‌గా సోమేశ్‌నే నియమించారు. సిఎస్ పదవి నుంచి వైదొలిగాక సోమేశ్‌కుమార్ భవితవ్యంపై పలు అంచనాలు సాగుతున్నాయి. ఎపిలో సిఎస్‌గా నియమించే అవకాశాలు లేనందున ఆయన అక్కడికి వెళ్లరాదనే భావనతో ఉన్నట్లు తెలిసింది. గురువారం ఉదయం 11 గంటలకు ఎపికి చేరుకోనున్న సోమేశ్ రిపోర్ట్ ఇచ్చిన తర్వాత వెంటనే హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. డిప్యూటేషన్‌పై తెలంగాణలో ఉంచాలని ఆయన కోరుకున్నప్పటికీ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వంతో రాజకీయ విభేదాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడం అనుమానమే.

మరోచోట పనిచేయడం ఇష్టంలేని పక్షంలో సోమేశ్‌కుమార్ స్వచ్ఛంద పదవీ విరమణ లేదా రాజీనామా చేసే అవకాశం ఉందని సమాచారం. అప్పుడు తెలంగాణ ప్రభుత్వం ఆయనను ప్రభుత్వ సలహాదారుగా లేదా ఢిల్లీలో ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా నియమించవచ్చనే ప్రచారం జరుగుతోంది.

**డీజీపిపైనా చర్చ....**

సోమేశ్‌పై హైకోర్టు ఉత్తర్వులిచ్చిన నేపథ్యంలో తెలంగాణలో కొనసాగుతున్న మరికొందరు ఎపి క్యాడర్ అధికారుల విషయంలో చర్చ మొద లైంది. తెలంగాణ డీజిపి అంజనీకుమార్, ఐపిఎస్ అభిలాష బిస్త్, ఐఎఎస్ అధికారులు వాకాటి కరుణ,కాట ఆమ్రపాలి,ప్రశాంతి,రొనాల్డ్ రోస్,వాణీ ప్రసాద్ తదితరులు కూడా ఎపి కేడర్‌కు చెందిన వారే.డీవోపీటీ సోమేశ్‌కుమార్‌కు అమలు చేసిన నిబంధనలనే వర్తింపజేస్తే వారు కూడా తక్షణం తెలంగాణ నుంచి ఎపికి వెళ్లాలి. ఈ నేపథ్యంలో గురువారం ఎపి ప్రభుత్వానికి సోమేశ్‌కుమార్ రిపోర్ట్ చేయనున్నారు.

## వారం - వర్జ్యం

**12-1-2023 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తి ఉత్తరాషాఢ
పంచమి మ.12-48; పుబ్బ ఉ.11-26
వర్జ్యం సా.07-05 ల 08-47
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

# కొత్త జడ్జిలు

≫ఒక్కొక్కరి చొప్పున పేర్లను ప్రతిపాదించింది. ఎపి హైకోర్టుకు నియమితులు కానున్న వెంకట జ్యోతిర్మయి గుంటూరు జిల్లా తెనాలికి చెందిన వారు.2008లో నేరుగా జిల్లా జడ్జి క్యాడర్‌లో ఎంపిక య్యారు. ఫ్యామిలీ, ఎస్సీ, ఎస్టీ, సీబీఐ కోర్టులో పని చేసారు. వ్యాట్ ట్రైబ్యునల్ చైర్మన్‌గా విశాఖ, ప్రకాశం జిల్లాలకు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించారు.ప్రస్తుం తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో పీడీజెగా పనిచేస్తున్నారు.మరో న్యాయాధికారి వెణుతురుమల్లి గోపాలకృష్ణారావు స్వస్థలం కృష్ణాజిల్లా చల్లపలి ,,అవనిగడ్డ బార్ అసోషియేషన్‌లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసారు.1994లో జూనియర్ సివిల్ జడ్జిగా పదొన్నతి పొందారు.2016లో పదొన్నతిపై శ్రీకాకుళం, తిరుపతిల్లో అదనపు జిల్లా జడ్జిగా సేవలందించారు.ప్రస్తుతం గుంటూరు మొదటి అదనపు జిల్లా జడ్జిగా

# భారీ ఎన్‌కౌంటర్

≫వాటిని సిఆర్‌పిఎఫ్ బలగాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. కూంబింగ్ సమయంలో పోలీసుల తరపున హెలికాప్టర్ ఉపయోగించారని సమాచారం. ఎదురు కాల్పుల్లో ఎవరైనా పోలీసులు గాయపడితే వారిని వెంటనే ఆసుపత్రికి తరలించేందు కోసం హెలికాప్టర్‌ను రంగంలో దించారని తెలిసింది. గతంలో బీజాపూర్, దంతేవాడ, సుక్మాలోని అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పుల్లో అనేక మంది పోలీసులు మరణించగా పెద్ద సంఖ్యలో గాయపడిన ఉదంతాలు వుండడంతో ముందు జాగ్రత్త చర్యగా పోలీసు ఉన్నతాధికారులు హెలికాప్టర్‌ను వాడినట్లు తెలుస్తోంది. కూంబింగ్ సమయంలో వాడిన హెలికాప్టర్‌ను సమీపంలోని సిఆర్‌పిఎఫ్ బెటాలియన్‌లో ముందుగానే సిద్ధం చేసినట్లు తెలిసింది. ఈ కూంబింగ్‌లో తెలంగాణ పోలీసులు పాల్గొన్నట్లు వార్తలు వచ్చినా ఇది నిజం కాదని ఎస్ఐబి అధికారులు వెల్లడించారు. మరోవైపు ఎదురు కాల్పుల్లో హిడ్మా మృతి చెందిన విషయమై అటు ఛత్తీస్‌ఘడ్ ఇటు తెలంగాణ పోలీసులు ఎ టువంటి ప్రకటన విడుదల చేయకపోవడం గమనార్హం. మావోయిస్టు పార్టీ నుండి కూడా మీడియాకు ఎలాంటి సమాచారం లేదు.

**హిడ్మా గురించి ఆసక్తికర విషయాలు**

బీజాపూర్, సుక్మా జిల్లాల సరిహద్దులో అటవీ ప్రాంతంలో బుధవారం జరిగిన ఎదురు కాల్పుల్లో మరణించినట్లుగా వార్తలు వస్తున్న మావోయిస్టు నేత హిడ్మాది ఛత్తీస్ ఘడ్‌లోని జేగురుగొండ పోలీసుస్టేషన్ పరిధిలోని పువ్వర్తి గ్రామం. హిడ్మా 17ఏళ్ళ వయస్సులో తుపాకీ చేతపట్టి ఉద్యమంలో అంచెలంచెలుగా ఎదిగి కేంద్ర కమిటీ స భ్యుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. పీఎల్‌జీఏ బెటాలియన్ దళాలకు ఆయుధాల వినియోగ శిక్షణ హిడ్మా నేతృత్వంలో జరుగుతుందని తెలిసింది. హిడ్మా భార్య కూ డా దళంలోనే పనిచేస్తుంది. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో భద్రతా బలగాలపై హిడ్మా నేతృత్వంలో మావోయిస్టులు ఇప్పటి వరకు సుమారు 22 సార్లు దాడులు చేసి వంద మం దికి పైగా పోలీసులను హత్యచేశారు. ఇందులో మూడేళ్ల క్రితం రహదారి నిర్మాణంలో భద్రత కోసం వున్న 22 మంది సిఆర్‌పిఎఫ్ బలగాలను ఒకేసారి చంపడం ద్వారా హిడ్మా ఒక్కసారిగా వార్తల్లో నిలిచాడు. హిడ్మా కోసం ఛత్తీస్‌ఘడ్‌తో పాటు కేంద్ర పోలీసు బలగాలు దశాబ్దంన్నరగా గాలిస్తున్నా అతని ఆచూకీ ఇప్పటి వరకు తెలియ రాలేదు. హిడ్మాపై 45 లక్షల రూపాయల రివార్డు వుంది. ఛత్తీస్‌ఘడ్‌తో పాటు కేంద్ర బలగాలు హిడ్మాను టార్గెట్ చేస్తూ ఇప్పటి వరకు అనేక ఆపరేషన్లు నిర్వహించినా ప్రతీసారి అతను తప్పించుకున్నాడు. గతంలో జరిగిన పలు ఎదురు కాల్పుల్లో హిడ్మా మృతిచెందాడని వార్తలు వినిపించినప్పటికి అందులో నిజం లేకపోయింది. గతం లో పోలీసు బలగాలపై నక్సలైట్లు జరిపిన దాడుల సందర్భంగా పోలీసులను చంపిన తరువాత వారి ఆయుధాలను, బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లను హిడ్మా నేతృత్వంలోని పిఎల్‌జిఎ బృందం వాడేది. పిఎల్‌జిఎ బృందం పూర్తిగా యూనిఫాంలో వుంటుందని చెబుతుంటారు.

మావోయిస్టు కేంద్ర కమిటీలో ఛత్తీస్‌ఘడ్ నుంచి స్థానం పొందిన తొలి వ్యక్తి హిడ్మా కావడం గమనార్హం. ఇక హిడ్మా స్థానిక ఆదివాసి వ్యక్తి కావడం, అతనికి స్థానికుల మద్దతు వుండడంతో పోలీసు బలగాలకు అనేకసార్లు భారీగా నష్టం సంభవించింది. ఈ క్రమంలోనే అతను అటవీ ప్రాంతంలో బలమైన ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకుని తన సామ్రాజ్యాన్ని కొనసాగించాడని పోలీసులు చెబు తున్నారు. ఈ ప్రాంతంతో పాటు అటవీ ప్రాంతానికి దూరంగా పోలీసు బలగాల కదలిక లు వున్నా హిడ్మాకు వెంటనే తెలిసిపోతుందని పోలీసులు వెల్లడిస్తున్నారు.

కేవలం పదవ తరగతి వరకు మాత్రమే చదువుకున్న హిడ్మా ఇంగ్లీష్‌లో బాగా మాట్లాడేవాడని అతన్ని గతంలో ఇంటర్వ్యూ చేసిన విలేఖరి వెల్లడించాడు. కాగా తాజాగా జరిగిన ఎదురు కాల్పుల్లో హిడ్మా మృతిచెందాడని వార్తలు వస్తున్నాయి. దీనిపై ఇప్పటి వరకు ఎటువంటి స్పష్టత రాలేదు. కాగా బీజాపూర్ ఎన్‌కౌంటర్ పై బస్తర్ ఐజి సుందర్‌రాజ్ స్పందిస్తూ ఎదురు కాల్పులు జరిగిన మాట నిజమేనని, ఇందులో పోలీసుల తరపున ఎలాంటి నష్టం జరగలేదని, నక్సల్స్ కొందరు మరణించి న మాట వాస్తవమేనని, చనిపోయిన నక్సలైట్లను గుర్తించే పనిలో వున్నామని తెలిపారు.

# వణికిస్తున్న చలి తీవ్రత

≫ మైన మంచు కు ఇక్కడి మాడగడ మోఘాల కొండ అద్భుతంగా దర్శనమిస్తుంది. పాల సముద్రాన్ని తలపించే మాడగడ మోఘాల కొండ అందాలను తిలకించడానికి పర్యాటకులు ముందు రోజు రాత్రే అక్కడకు చేరుకుంటున్నారు. చలి తీవ్రతతో సందర్శకులు రాత్రి సమయంలో చలి నుండి ఉపసమనం పొందేందుకు గాను చలి మంటలను ఆశ్రయిస్తున్నారు. పొగు మంచు కారణంగా జన జీవనం స్థంబించిపోతుంది. చలి పంజాకు పిల్లలు, వృద్దులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాగా ఏజెన్సీలో చలి తీ వ్రత మరి కొద్ది రోజులు పాటు ఇలానే ఉంటుందని వాతావరణ శాఖ తెలియపరుస్తోండడంతో స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ, వైద్యాదికారులు ప్రజలను తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా చలి వీవ్రత ఒక్కసారిగా పెరగడంతో అరకులోయలో ఉన్ని వ్యాపారం జోరందుకుంది. చలి నుండి తట్టుకునేందుకు గాను గిరిజనులతో పాటు ఇక్కడి అందాలను తిలకించడానికి విచ్చేస్తున్న పర్యాటకులు స్వెట్టర్లు, జరికినీలు, మంకి క్యాంపులు తదితర ఉన్ని వస్తువులు కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఉన్ని వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలు అన్న సామెతలాగ ఊపందుకుంది.

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. చిరు వ్యాపారులకు పోటీ ఉంటుంది.

**వృషభం:** స్త్రీలకు ఆర్థికంగా బాగుంటుంది. వ్యాపారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**మిథునం:** దేవాలయాలు సందర్శిస్తారు. ఆలోచనలు ఫలిస్తాయి. చర్చలు వాయిదా.

**కర్కాటకం:** కుటుంబంలో శుభ కార్య ప్రస్తావన వస్తుంది. వాహన యోగం.

**సింహం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. అకారణంగా మనోవేదనకు లోనవుతారు.

**కన్య:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వృత్తి కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**తుల:** వివాదాలకు దూరంగా ఉంటే మంచిది. శత్రువులు మిత్రులవుతారు. గృహ ప్రాప్తి.

**వృశ్చికం:** బ్యాంకు రుణాలు తీరుస్తారు. ఆకస్మిక ప్రయాణ సూచనలున్నాయి.

**ధనుస్సు:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. ఆదాయానికి తగిన ఖర్చులు.

**మకరం:** కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

**కుంభం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. సంయమనంతో వ్యవహరించండి.

**మీనం:** భూ తగాదాలు తీరుతాయి. ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 66.96 కోట్లు
మరణాలు-67.18లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 171
మరణాలు - 0

**తెలంగాణలో**
తాజా కేసులు- 10
మృతులు -0

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:11/01/23

DAY - SINGAM SERIES Dr No:169
1st Prize Rs.100000/- 373586
2nd Prize Rs.7000/- 09648
3rd Prize Rs.3500/-
24161 25857 29749 43383 47017
70952 80180 87420 92187 97590
4th Prize Rs.200/-
0313 0940 1658 1692 3034 4531 4605
4943 8957 8979
5th Prize Rs.100/-
2719 4088 4140 5727 7441 7558 9054
9171 9213 9507
6th Prize Rs.50/-
0095 1929 3029 4795 6200 7474 8850
0331 1969 3035 4846 6205 7695 8852
0357 1970 3216 4945 6275 7859 8971
0431 1973 3426 5064 6301 7902 8996
0730 2190 3489 5079 6498 7915 9205
0874 2261 3587 5086 6505 7966 9376
0987 2347 3601 5382 6610 8019 9469
1048 2581 3626 5514 6881 8147 9506
1124 2658 3786 5791 7062 8199 9633
1205 2678 4052 5915 7107 8211 9835
1281 2694 4304 6023 7163 8327
1291 2696 4340 6037 7206 8386
1592 2702 4383 6083 7303 8532
1593 2814 4468 6127 7317 8630
1726 2961 4586 6155 7323 8804

DAY - KUIL SERIES Dr No:169
1st Prize Rs.100000/- 862649
2nd Prize Rs.7000/- 12218
3rd Prize Rs.3500/-
02898 18276 36377 54435 54502
59081 74347 77139 78125 80027
4th Prize Rs.200/-
0243 2047 3289 3905 4020 4125 7165
7279 8887 9225
5th Prize Rs.100/-
0945 2733 2864 3019 3345 4413 6035
6133 6210 9001
6th Prize Rs.50/-
0020 1443 2524 4297 5723 6930 8683
0066 1534 2533 4305 5760 6963 8686
0095 1630 2629 4391 5799 7007 8782
0106 1654 2757 4455 5828 7181 8843
0145 1779 2888 4603 5854 7356 9045
0212 1794 2974 4620 5906 7425 9066
0360 1809 2995 4665 5969 7618 9204
0458 1905 3015 4694 6003 7659 9576
0540 2007 3108 4741 6167 7696 9666
0722 2042 3363 4762 6193 7968 9990
0750 2050 3378 4891 6326 8097
1036 2253 3990 5147 6553 8171
1136 2266 4164 5156 6756 8178
1137 2361 4200 5206 6806 8266
1313 2397 4259 5397 6901 8398

**ROSA DEER PEARL WEDNESDAY**
DrawDate on:11/01/23

DAY - ROSA SERIES Dr No:169
1st Prize Rs.100000/- 247718
2nd Prize Rs.7000/- 83187
3rd Prize Rs.3500/-
09456 16343 21417 40167 45096
70991 78760 81096 83022 99676
4th Prize Rs.200/-
0479 0819 1190 2080 4002 4353 5301
6539 9393 9487
5th Prize Rs.100/-
0849 2848 3926 4396 7058 7237 7798
7908 8484 8646
6th Prize Rs.50/-
0455 1916 3410 5137 6675 8059 9312
0458 2033 3483 5223 6950 8206 9322
0467 2314 3538 5303 7038 8349 9323
0634 2379 3761 5468 7053 8437 9431
0812 2443 3778 5530 7238 8485 9475
0853 2539 3785 5534 7269 8546 9741
0914 2670 3979 5558 7450 8596 9798
1188 2672 4380 5584 7496 8657 9915
1323 2680 4465 5667 7678 8824 9918
1360 2682 4532 5809 7818 8836 9998
1448 2781 4589 6015 7841 8956
1661 3041 4778 6091 7880 8981
1699 3125 4796 6121 7978 9035
1739 3137 4798 6122 8015 9114
1754 3212 4892 6450 8024 9282

DAY - DEER SERIES Dr No:169
1st Prize Rs.100000/- 943427
2nd Prize Rs.7000/- 50798
3rd Prize Rs.3500/-
00945 16228 17822 25064 31445
43351 70971 77975 91861 99591
4th Prize Rs.200/-
0619 2088 2564 3273 4669 6440 7391
8684 8755 8954
5th Prize Rs.100/-
0207 1883 1977 2503 3446 6519 6866
8144 8184 8410
6th Prize Rs.50/-
0006 1406 3198 5037 6278 7584 8802
0249 1507 3431 5063 6532 7588 8814
0256 1557 3465 5073 6560 7606 8861
0272 1624 3793 5105 6599 7652 8975
0277 1725 3938 5178 6601 7689 8988
0376 1816 3939 5372 6696 7950 9024
0444 1899 4244 5414 6759 8094 9115
0469 2007 4427 5738 6766 8113 9195
0486 2071 4704 5771 6768 8368 9308
0752 2387 4788 5894 6834 8381 9682
0842 2479 4809 6018 7108 8395
0921 2535 4894 6046 7121 8397
1126 2657 4951 6061 7165 8610
1272 3132 4960 6183 7328 8656
1275 3190 5006 6220 7413 8730

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:11/01/23

DAY - THANGAM SERIES Dr No:169
1st Prize Rs.100000/- 442175
2nd Prize Rs.7000/- 45651
3rd Prize Rs.3500/-
10551 16803 21082 24386 26730
29109 35766 47706 49323 98284
4th Prize Rs.200/-
0298 1069 1124 3026 3549 4802 6516
6844 7313 9094
5th Prize Rs.100/-
3007 3142 3765 5345 5625 6160 6163
6528 9283 9671
6th Prize Rs.50/-
0067 1748 3733 4838 6047 7306 8797
0232 1755 3770 4972 6053 7448 8928
0270 1889 3811 5089 6132 7655 8940
0289 2403 3981 5154 6181 7746 9256
0574 2449 4047 5167 6259 7879 9271
0733 2761 4103 5188 6322 8001 9383
0846 2772 4139 5609 6369 8055 9402
0861 2824 4211 5696 6533 8083 9512
1018 3161 4304 5738 6807 8129 9697
1085 3391 4542 5784 6808 8200 9734
1163 3397 4575 5821 6886 8365
1272 3522 4610 5955 6971 8367
1330 3524 4661 5974 7029 8416
1436 3614 4814 5978 7185 8440
1670 3670 4816 6010 7226 8768

DAY - VAIRAM SERIES Dr No:28
1st Prize Rs.50000/- 528634
2nd Prize Rs.7000/- 84810
3rd Prize Rs.3500/-
08457 08894 11237 16598 31761
55221 69386 82486 85359 87755
4th Prize Rs.200/-
0015 0668 0941 1215 1733 2480 4980
5748 5882 6411
5th Prize Rs.100/-
0726 2970 3020 4521 4874 6095 7379
7514 8241 9622
6th Prize Rs.50/-
0006 1218 2444 3415 4975 6775 8760
0024 1222 2501 3585 5089 6808 8847
0080 1425 2640 3630 5100 7361 9476
0112 1482 2658 3677 5364 7423 9593
0391 1700 2702 3825 5457 7644 9601
0417 1950 2735 3940 5507 7703 9681
0423 2071 2736 4124 5597 7844 9740
0788 2078 2758 4464 5695 7927 9835
0850 2104 2787 4529 5835 8049 9904
0931 2215 2928 4566 5846 8451 9953
0984 2238 2948 4595 6301 8492
1078 2241 2953 4809 6400 8505
1103 2357 3071 4858 6445 8533
1187 2362 3150 4890 6729 8608
1194 2428 3273 4913 6735 8655

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:11/01/23

DAY - NALLANERAM SERIES Dr No:169
1st Prize Rs.50000/- 538143
2nd Prize Rs.7000/- 57350
3rd Prize Rs.3500/-
01674 16593 18306 34953 41674
46603 61736 66790 67067 95446
4th Prize Rs.200/-
1936 2666 3650 4011 5924 6095 6681
6690 8789 9785
5th Prize Rs.100/-
0788 1112 6219 6588 7061 7243 8405
9370 9821 9910
6th Prize Rs.50/-
0009 1840 2608 4976 6212 7661 9085
0097 1853 2690 5024 6266 7782 9108
0209 1861 2792 5261 6367 7824 9152
0359 1873 2813 5324 6494 7857 9324
0547 1921 2822 5419 6512 8060 9437
0602 2010 3127 5550 6604 8082 9462
0623 2072 3197 5648 6618 8155 9566
0705 2131 3436 5876 6623 8361 9797
1042 2216 3544 5883 6675 8471 9859
1061 2296 3603 5929 7018 8578 9998
1079 2304 3909 5938 7047 8643
1310 2425 4115 5984 7049 8773
1332 2487 4254 6089 7290 8779
1421 2522 4268 6161 7340 8801
1701 2573 4783 6171 7609 9040

DAY - MANI SERIES Dr No:28
1st Prize Rs.50000/- 746899
2nd Prize Rs.7000/- 72554
3rd Prize Rs.3500/-
05597 24486 28428 43992 58396
61932 68464 69625 96292 98456
4th Prize Rs.200/-
0802 0904 1339 1478 2798 2987 6436
7044 7652 8316
5th Prize Rs.100/-
0305 0353 0384 1474 4078 4981 7879
8771 9172 9971
6th Prize Rs.50/-
0251 1456 3711 5208 6389 7785 9231
0342 1753 3980 5250 6536 7788 9233
0546 1839 3987 5345 6666 7910 9322
0606 1843 4049 5394 6755 7983 9421
0619 1844 4196 5420 6852 8006 9448
0637 1987 4642 5431 6873 8116 9453
0638 2082 4766 5438 6967 8353 9572
0699 2247 4784 5508 6996 8430 9702
0817 2538 4927 5590 7035 8431 9740
0877 2691 5001 5871 7137 8786 9754
0964 2696 5047 5873 7219 8833
1166 2710 5049 5901 7354 8852
1178 2786 5137 6051 7388 8884
1271 3178 5156 6186 7513 9045
1361 3484 5180 6284 7622 9072

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:11/01/23

DAY - KUMARAN SERIES Dr No:169
1st Prize Rs.50000/- 236621
2nd Prize Rs.7000/- 33257
3rd Prize Rs.3500/-
00079 15077 22124 22173 26828
37589 51815 70775 70836 75103
4th Prize Rs.200/-
0365 0797 1762 2213 2215 2497 4764
5288 5803 7162
5th Prize Rs.100/-
0176 2387 3306 4373 6066 7309 7582
8309 8384 8970
6th Prize Rs.50/-
0389 1391 3059 4241 6078 7556 9518
0419 1504 3545 4322 6109 7624 9521
0426 1829 3581 4503 6235 7764 9547
0532 1899 3631 4638 6282 7978 9625
0541 1914 3698 4802 6504 8032 9634
0614 1986 3713 5148 6516 8072 9681
0717 1994 3736 5399 6518 8096 9742
0754 2135 3796 5558 6809 8727 9821
0874 2291 3922 5627 6816 9001 9984
1105 2618 4019 5826 6927 9027 9993
1114 2646 4020 5863 7079 9032
1124 2668 4054 5967 7164 9081
1240 2719 4089 5968 7215 9101
1279 2975 4105 6017 7236 9228
1378 3054 4111 6048 7338 9297

DAY - VISHNU SERIES Dr No:169
1st Prize Rs.50000/- 632867
2nd Prize Rs.7000/- 56136
3rd Prize Rs.3500/-
22343 24267 36932 41458 42504
60640 61907 80558 90540 92700
4th Prize Rs.200/-
0780 1395 2733 6152 6348 6726 7508
8020 8742 8850
5th Prize Rs.100/-
0236 0434 0488 0567 4377 6061 6160
6476 7116 9288
6th Prize Rs.50/-
0083 1840 3230 3990 6107 7544 9265
0224 1877 3320 4471 6147 7742 9324
0227 1900 3322 4506 6254 7794 9465
0244 1915 3323 4671 6260 7851 9520
0391 2137 3335 4982 6288 7897 9541
0415 2295 3364 5019 6636 7900 9552
0463 2311 3426 5077 6798 8121 9722
0499 2321 3464 5100 6818 8559 9763
0645 2336 3466 5135 6835 8719 9959
0775 2345 3723 5157 6872 8833 9994
0797 2514 3763 5326 6952 8954
1063 2635 3773 5352 7292 9086
1547 2710 3798 5378 7361 9202
1677 2764 3846 5592 7389 9231
1795 2886 3935 5631 7430 9237

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:11/01/23

SWARNALAXMI SERIES Dr No:169
1st Prize Rs.50000/- 948302
2nd Prize Rs.7000/- 37109
3rd Prize Rs.3500/-
15335 26499 37535 48625 59703
61809 72207 72885 83343 94507
4th Prize Rs.200/-
0861 2440 2652 6530 7548 8039 8239
8343 8593 9016
5th Prize Rs.100/-
5056 5951 6460 6900 7014 7385 8424
8817 9335 9877
6th Prize Rs.50/-
0043 1302 3024 4312 5925 7340 9258
0200 1356 3058 4636 5941 7382 9383
0231 1379 3093 4677 6011 7591 9443
0308 1467 3115 4801 6148 7802 9723
0353 1589 3583 4842 6447 8007 9819
0418 1835 3669 4975 6538 8010 9887
0518 1851 3771 4998 6579 8213 9913
0556 1951 3867 5120 6660 8228 9951
0614 2154 3920 5208 6915 8329 9968
0686 2194 3939 5210 6943 8516 9999
0828 2498 3968 5380 7028 8586
0958 2656 4030 5413 7113 8854
1081 2803 4082 5512 7300 8977
1085 2812 4125 5650 7313 9015
1116 2985 4151 5886 7332 9047

DAY - LION SERIES Dr No:28
1st Prize Rs.50000/- 725123
2nd Prize Rs.7000/- 36806
3rd Prize Rs.3500/-
14710 25575 36622 47137 47484
58234 69187 71553 82791 93522
4th Prize Rs.200/-
0019 0617 2400 2476 2867 3229 4015
4617 4854 7014
5th Prize Rs.100/-
0070 1092 1215 2065 4615 6860 6987
8098 9509 9971
6th Prize Rs.50/-
0005 0872 2626 3933 4809 6501 8920
0017 0873 2740 3979 4913 6909 9308
0076 0902 2748 4056 4978 7100 9338
0118 0978 2852 4109 5248 7179 9552
0196 1358 2860 4166 5308 7588 9556
0198 1696 3174 4181 5310 7644 9698
0301 1908 3188 4187 5327 7983 9700
0422 2055 3199 4228 5363 7990 9800
0425 2111 3346 4252 5507 8026 9825
0429 2304 3487 4332 5602 8071 9930
0446 2309 3606 4423 5619 8324
0526 2397 3632 4429 5790 8345
0607 2434 3668 4648 5990 8434
0741 2530 3773 4769 6194 8574
0838 2603 3813 4784 6485 8799

# అర్ధరాత్రి మూతబడిన వైకుంఠద్వారం!



## పదిరోజుల్లో 6లక్షలు దాటని భక్తులు

## మహాలఘులోనే వైకుంఠ దర్శనం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగవైకుంఠ వాసుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజులపాటు తెరచి ఉంచి, భక్తులకు మోక్షమార్గంలో దర్శన భాగ్యం కల్పించిన వైకంఠ ద్వారాలు బుధవారం అర్ధరాత్రి 12.05గంటలకు మూతబడ్డాయి. ఈ పదిరోజులు టిటిడి అంచనాలకు తారుమారుచేస్తూ సరాసరి 5.89లక్షలమంది భక్తులకు వైకుంఠ దర్శనాలు చేయించగలిగారు. జనవరి 1వతేదీఅర్ధరాత్రి దాటిన తరువాత ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి ఘడియల్లో గోవిందుని ఆలయంలోని వైకుంఠద్వారాలను ఆలయ అర్చకులు ఆగమోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తెరిచి రోజువారీగా 60వేలమంది వరకు భక్తులకు దర్శనం చేయించేలాచూశారు. అందరికీ మహాలఘు దర్శనాలనే పరిమితం చేశారు. సామాన్యభక్తుల నుంచి వచ్చేరద్దీని ముందుగానే గ్రహించిన తిరుమల తిరుపతి దేవస్థానం వర్గాలు అందుకు తగ్గట్లు సాధారణ సర్వదర్శనాన్ని రద్దు చేశారు. పవిత్రమైన వైకుంఠ దర్శనాలకు జనవరి 1వతేదీకి ముందుగానే ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు రోజుకు 25వేలు టిక్కెట్లు, శ్రీవాణి బ్రేక్ దర్శనం టిక్కెట్లు 2వేలు, వెనుకబడిన వర్గాల ప్రజలు వెయ్యిమందికి, ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో జనవరి 1వతేదీ నుంచి 9వతేదీ వరకు రోజుకు 50వేలమంది భక్తులకు ఉచిత సర్వదర్శన టైమ్ స్లాట్ టోకెన్లు జారీచేశారు. ఈ లెక్కన భక్తులు వైకుంఠ దర్శనాలకు తిరుమలకు చేరుకుని ఉంటే పదిరోజులు సరాసరి 8క్షలమంది వరకు భక్తులకు మోక్షమార్గం దర్శనం జరిగేది. అయితే చాలావరకు ఆఫ్‌లైన్‌లో టైమ్‌స్లాట్ టోకెన్లు అందుకున్న భక్తులు రోజుకు సరాసరి 25వేలమంది వరకు రాలేకపోయారనేది టిటిడి వర్గాల అంచనా. బుధవారం అర్ధరాత్రి వైకుంఠ ద్వారాలు మూసివేసిన సమయానికి సుమారు 5.89లక్షలమంది వరకు భక్తులకు దర్శనం కల్పించగలిగారు. పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి జనవరి 2వతేదీ తొలి రోజు వైకుంఠ ఏకాదశిన 69,414మంది భక్తులను అనుమతించి, దర్శనం చేయించగా 2వ రోజు వైకుంఠద్వాదశిరోజు 71,924మంది భక్తులు పవిత్రమైన వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. 3వరోజు 4వతేదీ 61,116మంది, 5వరోజు 5వతేదీ వైకుంఠదర్శనం చేసుకున్న భక్తుల సంఖ్య 47,781 మంది మాత్రమే నమోదుకావడం కొసమెరుపు. జనవరి 6వతేదీ 45,887మంది భక్తులు, 7వతేదీ 62,856 మంది, 8న 67,169మంది, 9న 56,003మంది, 10వతేదీ మంగళవారం రాత్రి వరకు 58,184మందిభక్తులు మాత్రమే మహాలఘులో వైకుంఠ దర్శనాలు చేసుకోగలిగారు. బుధవారం సాయంత్రం వరకు 32వేలమంది భక్తులు మాత్రమే వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. అర్ధరాత్రికి మరో 25వేలమంది వరకు భక్తులకు వైకుంఠ దర్శనం చేయించగలిగినా 60వేలమంది వరకు ఉంటుంది. ఈ లెక్కన గత పదిరోజులు 6లక్షలుమంది భక్తులు లోపే వైకుంఠ దర్శనాలు చేసుకోగలిగారు. ఈపదిరోజులు కానుకల రూపంలో శ్రీవారి హుండీకి లభించిన ఆదాయం సరాసరి 39 కోట్ల రూపాయలవరకు చేకూరింది. 2వతేదీ నుంచి వరుసగా హుండీ ఆదాయం పరిశీలిస్తే 2వతేదీ టిటిడి రికార్డులను బ్రేక్‌చేస్తూ 7.68కోట్ల రూపాయలు ఆదాయం లభించింది. 3వతేదీ 3.13కోట్లు, 4న 4.19కోట్లు, 5న 2.10కోట్లు, 6న 4.53కోట్లు రూపాయలు,7వతేదీ 2.21కోట్లు, 8న 3.86 కోట్లు, 9న 3.89కోట్లు, 10న 4.20కోట్లు రూపాయలు కానుకల రూపంలో హుండీకిలభించింది.

**వైకుంఠ దర్శనానికి ఎంతో ప్రాధాన్యత!**

108 వైష్ణవాలయాలలో అత్యంత పవిత్రమైన... ఎంతో ప్రాధాన్యత ఉన్న వైకుంఠద్వార దర్శనానికి భక్తులు భారీగా తరలిరావడం జరుగుతుంది. కలియుగవైకుంఠం తిరుమల ఆలయంలోనూ వైకుంఠ ద్వార దర్శనాలు ఈ ఏడాది కూడా పదిరోజులు అమలుచేయడంతో భారీగానే భక్తులు వస్తారని టిటిడిఅంచనా. గతంలో రెండు రోజులు వైకుంఠ ద్వారం తెరచి వుంచి భక్తులకు దర్శనం చేయించే రోజుల్లో 2లక్షలమంది వరకు ఉండేది. 2022వ సంవత్సరం నుంచి పదిరోజులు వైకుంఠదర్శనాలు అమలుచేస్తున్నారు. రోజుకు 80వేల మంది భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం చేయించేలా టిటిడి అధికారులు అంచనా వేసి తదనుగుణంగా ఏర్పాట్లు చేసినా భక్తుల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన లేకపోయింది. ఈ పదిరోజులు జనవరి 2నుంచి 11వరకు టిక్కెట్లు, టోకెన్లు ఉన్న వారికే వడ్డీకాసులవాని మూలవిరాట్టు దర్శనంతో బాటు వైకుంఠ ద్వారదర్శనం చేసుకునే అవకాశం కల్పించడంతో కూడా భక్తులు రాలేకపోయారు.



చిన్నారి హానీతో సిఎం జగన్

## పిల్లల మనసులు స్వచ్ఛమైనవి: సిఎం జగన్

### చిన్నారి హానీకి స్వయంగా పుట్టిన రోజు దీవెనలు అందించిన ముఖ్యమంత్రి

**విజయవాడ,జనవరి11,ప్రభాతవార్త ప్రతినిధి:** పిల్లలు మనస్సులు స్వచ్ఛమైనవని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. ఆరోగ్యవంతమైన బాలలున్న సమాజం ఏర్పాటు కావాలన్నదే తన లక్ష్యమన్నారు. శక్తివంచన లేకుండా పిల్లల ఆరోగ్యం, వారికి మంచి నాణ్యమైన పౌష్టికాహారం ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. వారికి పేదరికం అనే మాట విన్పించకూడదనే మంచి చదువును, వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. తాడేపల్లి లోని తన మజిలీ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన చిన్నారి హానీ,ఆమె తల్లిదండ్రులు కలిసారు. అరుదైన గాకర్స్ అనే వ్యాధితో చిన్నారి హానీ బాధపడుతుంది. కోనసీమ జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంలో సిఎం జగన్‌ను హానీ తల్లిదండ్రులు నాగలక్ష్మి, రాంబాబులు కలిసారు. దీంతో అప్పటికప్పుడే ఆ చిన్నారికి వైద్య చికిత్స కోసం సిఎం జగన్ రూ.కోటి మంజూరు చేసారు. హానీ చికిత్సకు ఖరీదైన ఇంజక్షన్‌లతో పాటుగా నెలకు రూ.10వేల పెన్షన్ కుడా ప్రభుత్వం అందిస్తోంది. ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలతో చికిత్సను అందుకుంటూ హానీ ఆరోగ్యంగా, ఉల్లాసంగా మారుతుంది. ఆమె పుట్టినరోజు బుధవారం. ఈ సందర్భంగా హానీతో కలిసి ఆమె తల్లిదండ్రులు సిఎం జగన్‌ను కలిసారు. ఆయన సమక్షంలో హానీ పుట్టిన రోజు జరిపారు. హానీకి ముఖ్యమంత్రి దీవెనలు అందించారు. కొద్ది సేపు హానీతో ముచ్చటలాడారు. ఈ సందర్భంగా ఆయన పిల్లల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఖర్చుకు వెనుకాడదని చెప్పారు. పిల్లలు కల్మషం లేని వారు. వారు ఆరోగ్యంగా ఉంటే భవిష్యత్తు వ్యవస్థ అద్భుతంగా ఉంటుందన్నారు. తమ పాపకు విలువైన వైద్యం అందిస్తున్నందుకు హానీ తల్లిదండ్రులు సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు.



## రాష్ట్రంలో వ్యాపారాలను దెబ్బతీసిన జగన్ ప్రభుత్వం

### టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, జనవరి 11, ప్రభాతవార్త :** ఏమాత్రం అవగాహన లేకుండా, నియంతలా పరిపాలిస్తున్న వైఎస్ జగన్మోహనరెడ్డి ఆంధ్రప్రదేశ్‌లో 124 రకాల వ్యాపారాలను దెబ్బతీసి, ప్రశ్నించేవారిపై, ప్రతిపక్షాలపై కక్షకట్టి అక్రమ కేసులు బనాయిస్తూ ప్రజా వ్యతిరేక పరిపాలన చేస్తున్నారని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో బుధవారం బాదుడే బాదుడు ఇదేం ఖర్మ వ్యాపారస్తులకు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజావ్యతిరేక విధానాలు, అవకతవక పనులపై కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచితంగా అందే ఇసుకను రద్దుచేసి సిమెంట్ సిండికేట్‌తో 124 రకాల వ్యాపారాలను దారుణంగా దెబ్బతీశారని, కన్ స్ట్రక్షన్ వ్యాపారులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు కల్పించారని ఆరోపించారు. మూడున్నరేండ్లకాలంలో ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని, ట్రూ అప్ ఛార్జీల బాదుడు-చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు పవర్ హాలిడే తప్పనిసరి చేసి పరిశ్రమల్ని, వ్యాపారస్తుల్ని రోడ్డుపాలుచేశారని నిందించారు. షాపు కేటగిరిని బట్టి నెలకు రూ.100ల నుండి రూ.15 వేల వరకు పన్ను బాదుతున్నారన్నారు. తడిచెత్త పొడి చెత్త వేరు చేయకపోయినా రోడ్లపై చెత్తవేసినా జరిమానాలతో వ్యాపారస్తులనువేధిస్తున్నారని విమర్శించారు. కోవిడ్ సమయంలో దేశవ్యాప్తంగా ప్రాపర్టీ ట్యాక్స్ తగ్గిస్తే ఏపిలో వ్యాపారస్తుల ముక్కుపిండి వసూలు చేశారని, 15 శాతం వంతున పెంచుతూ వ్యాపారుల నడ్డి విరిచారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మరుగుదొడ్లపై పన్నులు వేశారన్నారు. మద్యం వ్యాపారాన్ని ప్రభుత్వం చేజిక్కించుకుని వ్యాపారుల్ని రోడ్డుకీడ్చారని, సొంత కంపెనీలో తయారయ్యే నకిలీ, కల్తీ మద్యాన్ని అమ్ముతూ ప్రజల ప్రాణాలు తీస్తున్నారని ఆరోపించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని త్వరలోనే తిరుగులేని విధంగా బుద్ధిచెపుతారని పేర్కొన్నారు. కాగా 164వ రోజు అన్నక్యాంటీన్‌ను శ్రీరాం బ్రదర్స్ నిర్వహించారు.

## పూర్వ విద్యార్థులు వర్సిటీ బ్రాండ్ అంబాసిడర్‌లు

### ఎఎన్‌యు విసి రాజశేఖర్

### రెండు ఇన్‌క్యుబేషన్ సెంటర్‌లు ప్రారంభం



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జనవరి11, ప్రభాతవార్త:** వర్సిటీలోని వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం రెండు ఇంక్యుబేషన్ సెంటర్‌లు ప్రారంభమయ్యాయి. జెస్‌విద్ క్రియో టెక్నాలజీ ప్రవేట్ లిమిటెడ్ సంస్థ 'క్లీన్ అండ్ క్లియర్ డిజైన్ ఇంకుబేషన్ సెంటర్'ను ఏర్పాటుచేయగా, ట్రీ -డి హబ్స్ సంస్థ 'డ్రోన్ టెక్నాలజీ' ఇంక్యుబేషన్ సెంటర్‌ను ప్రారంభించింది. ఈ రెండు ఇంక్యుబేషన్ సెంటర్‌లను వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసి మాట్లాడుతూ వర్సిటీ అభివృద్ధిలో ఇంకుబేషన్ సెంటర్‌ల ఏర్పాటు ముఖ్యభూమిక పోషించాలన్నారు. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ఇంకుబేషన్ సెంటర్‌లను సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు. ఇంక్యుబేషన్ సెంటర్‌లను ఏర్పాటు చేసింది వర్సిటీ పూర్వ విద్యార్థులు కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. పూర్వ విద్యార్థులకు వర్సిటీ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఇక్కడ విద్యాబుద్దులు నేర్చుకుని నైపుణ్యాలు పెంచుకుని వాటి ద్వారా మరింత ఉన్నతికి ఎదిగిన పూర్వ విద్యార్థులు అభినందనీయులన్నారు. వారి సంస్థల్లో ఏఎన్‌యు విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల కల్పించాలని, నైపుణ్యాల పెంపుకు తగిన సహకారం అందించాలని కోరారు. జెస్‌విద్ క్రియో టెక్నాలజీ మేనేజింగ్ డైరెక్టర్ నూతక్కి వినోద్‌కుమార్ మాట్లాడుతూ తమ సంస్థ ఎనర్జిటిక్ కంపెనీ, క్రయోజెనిక్, యేవియేషన్, న్యూక్లియర్, హైడ్రోజన్, నేచురల్ గ్యాస్, మెరైన్, ఆక్సిజన్, ఫార్మాసూటికల్, గ్రీన్ హైడ్రోజన్ జనరేషన్, హైడ్రోజన్ స్టోరేజ్, హైడ్రోజన్ ట్రాన్సఫర్‌మేషన్, హైడ్రోజన్ లిక్విడ్‌ఫంక్షన్, డిస్ట్రిబూషన్, హైడ్రోజన్ ఫ్యూయల్‌కు సంబంధించి ఇంజనీరింగ్ సర్వీసులను అందిస్తుందన్నారు. డ్రోన్ టెక్నాలజీ మేనేజింగ్ డైరెక్టర్ కె.శాయి కృష్ణ అనురూప్ డ్రోన్ టెక్నాలజీని వివరించారు. సంస్థ చేస్తున్న కార్యకలాపాలను తెలియజేశారు. రెండు ఇంక్యుబేషన్ సెంటర్‌ల ప్రారంభం అనంతరం రెండు సంస్థలతో ఎంఒయులు కుదుర్చుకున్నారు. ప్లేస్‌మెంట్‌లు సాధించిన వారికి ఉద్యోగ నియామక పత్రాలను రెక్టార్ ఆచార్య వరప్రసాద్‌మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సిద్దయ్య, డీన్ శ్రీనివాసరెడ్డిలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ర్యాంకుల విభాగం కోఆర్డినేటర్ నాగకిషోర్, టిపిఒ తౌసిఫ్ అహ్మద్, మెకానికల్ విభాగాధిపతి తిరుమలరావు, కోఆర్డినేటర్ వరలక్ష్మీ, శ్రీనివాస్, జి.ప్రతిభ, బాలాజి తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక ప్రదేశాలు, ప్రాంతాలకు

## ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

### సంస్థ ఎండీ సిహెచ్ ద్వారకా తిరుమలరావు

**సచివాలయం. జనవరి 11. ప్రభాతవార్త:** కొత్త కొత్త ఆధ్యాత్మిక ప్రదేశాలు, పర్యాటక ప్రాంతాలు, ప్రయాణికుల సౌలభ్యం కోసం టూరిస్ట్ గైడ్‌ల ఏర్పాటు, వసతి సౌకర్యాలకొరకు టూరిజం శాఖతో సంప్రదింపులతో పాటు ప్రజలనుండివచ్చే డిమాండ్‌లను పరిగణనలోకి తీసుకొని మరన్ని ప్రాంతాలకు బస్సులను నడిపే యోచనలో ఏపిఎస్ఆర్‌టిసి ఉన్నట్లు ఆర్టీసీ ఎండీ సీహెచ్.ద్వారకా తిరుమలరావు తెలిపారు. ప్రయాణికులు, భక్తుల కోసం ఇప్పటికే ప్రతి సంవత్సరం కార్తీకమాసం, ధనుర్మాసం, శమరిమల దర్శనం వంటి ప్రత్యేక నెలలో దైవ దర్శనం చేసుకొనే భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను వివిధ ప్రాంతాలకు నడిపి ప్రయాణికుల ఆదరణను ఆర్టీసీ పొందినదన్నారు. గత సంవత్సరం శబరిమల వెళ్లే భక్తులకోసం 225 బస్సులు, అరుణాచలం (తమిళనాడు)కు కొత్తగా 156 బస్సులను ప్రవేశపెట్టి విజయవంతంగా నడిపిందన్నారు. కార్తీక మాసంలో ఒకే రోజులో పంచారామాల దర్శినిపేరుతో వివిధ జిల్లాల నుండి భక్తులకు సులువుగా పంచారామాలకు బస్సులు ఏర్పాటు చేయడం, త్రిలింగ దర్శిని, మన్యం దర్శిని, అన్నవరం, అంతర్వేది తిరనాళ్లు, యాగంటి, ద్వారకా తిరుమల, సింహాచలం, అహోబిలం, శ్రీశైలం, తిరుమల మొదలైన పుణ్యక్షేత్రాల దర్శనానికి ప్రత్యేక ప్యాకేజీలు సంబంధిత జిల్లాలల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. మహాశివరాత్రికి కోటప్పకొండ, దసరాకు విజయవాడ కనకదుర్గమ్మ గుడికి ప్రత్యేక బస్సు సర్వీసులు నడపడం జరిగిందన్నారు. అలాగే సంక్రాతి పండగకు కూడా ప్రయాణికులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసీ ఎండీ సిహెచ్. ద్వారకా తిరుమలరావు తెలిపారు.

## త్రిబుల్ ఆర్ టీమ్‌కు గవర్నర్, సిఎంల అభినందనలు

### మంత్రి వేణు, విపక్షనేత చంద్రబాబు, జెఎస్పినేత పవన్ తదితరుల శుభాకాంక్షలు

**విజయవాడ,జనవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** త్రిబుల్ ఆర్ చిత్రానికి ప్రపంచస్థాయి అవార్డు లభించడం పట్ల గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌లు సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఇది భారతీయులు, తెలుగువారు సాధించిన అద్భుత విజయంగా రాజ్‌భవన్‌నుంచి విడుదల చేసిన ప్రకటనలో గవర్నర్ బిశ్వభూషణ్ పేర్కొన్నారు. సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, గాయకుడు సిప్లిగంజ్, దర్శకుడు రాజమౌళీ, కథానాయకులు రామ్‌చరణ్, జూనియర్ ఎన్టీఆర్‌లను గవర్నర్ అభినందించారు. ఈ అవార్డు మనకు గర్వకారణమన్నారు. తెలుగు చలనచిత్ర సీమ అద్భుత ఫాంటసీగా నిలిచిన ఆర్ఆర్ఆర్ చిత్రానికి ప్రపంచస్థాయి గోల్డెన్ గ్లోబ్ అవార్డు దక్కించుకుంది. లాస్‌ఎంజెల్స్‌లో జరిగిన 80వ గోల్డెన్ గ్లోబ్ అవార్డుల కార్యక్రమంలో నాటు, నాటు పాటకు సంగీత విభాగంలో అవార్డు లభించింది. తెలుగు సినిమా చరిత్రలో తెలుగు పాటకు సంగీతానికి లభించిన అరుదైన గౌరవం ఇది. ఈ సందర్భంగా ఆ చిత్ర బృందానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అభినందనలు తెలియజేసారు. ఈ మేరకు ఆయన బుధవారం ఉదయం ఒక ట్వీట్ చేసారు. విశ్వవ్యాప్తంగా మన తెలుగు జెండా అంబరాన ఎగిరి రెపరెపలాడుతోంది. యావత్ రాష్ట్రం తరుపున కీరవాణి, రాజమౌళి, జూనియర్ ఎన్టీఆర్, రామ్‌చరణ్ మొత్తం ఆర్‌ఆర్‌ఆర్ టీంకు అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. మిమ్మల్ని చూసి చాలా గర్వపడుతున్నట్లు ట్వీట్‌లో జగన్ పేర్కొన్నారు. త్రిపుల్ ఆర్‌కు అవార్డు లభించడం పట్ల సినిమాటోగ్రఫీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసవేణుగోపాల్, టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబు, జెఎస్పీ అధినేత పవన్, పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు. ఎపి ప్రభుత్వ పూర్వ అధికార భాషా సంఘం అధ్యక్షుడు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్, ఎపి అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి.విజయబాబు, ఎపి సాహిత్య అకాడమీ చైర్మన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మీలు అభినందనలు తెలిపారు.

## యువత నైపుణ్యం పెంపొందించుకోవాలి

### మాతృభాషను ప్రోత్సహించాలి: మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



**వెంకటాచలం(నెల్లూరు), జనవరి 11, ప్రభాత వార్త:** మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం స్వర్ణభారత్ ట్రస్టులోని కౌసల్యా సదస్సులో ఉన్న యూనియన్ బ్యాంకు, ఆర్ఎస్ఈటీఐ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొబైల్ రిపేరింగ్‌లో శిక్షణపొందుతున్న యువతతో వెంకయ్యనాయుడు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో చదువుతో పాటు నైపుణ్యం ఎంతో అవసరమన్నారు. యువత నైపుణ్యాభివృద్ధి ద్వారా తమ కాళ్ల మీద తాము నిలబడడంతో పాటు నలుగురికి ఉపాధి అందించే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు. జీవితంలో ఎదుగుదలతో పాటు ఆరోగ్యవంతమైన జీవనశైలి అలవర్చుకోవాలన్నారు.

జీవితంలో ఎంత ఉన్నత స్థాయికిఎదిగినా కన్నతల్లిని, జన్మభూమిని, మాతృబాషను, చదువు చెప్పిన గురువును మరిచి పోరాదని సూచించారు. తెలుగు బాష, తెలుగు సంస్కృతి, మన పద్ధతులు అలవర్చుకోవాలన్నారు.

## 'జూ' సందర్శకులకు మోనోరైలు ఎప్పుడో!

### ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న ప్రభుత్వం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుపతి:** రోజువారీగా సుమారు ఐదువేలమంది లోపు సందర్శకులు...వారాంతం శని,ఆదివారాల్లో ఈ సందర్శకులు సంఖ్య మరింత పెరుగుతుంది. యాత్రాస్థలం, ఆధ్యాత్మిక క్షేత్రం తిరుపతి నగరానికి నాలుగుకిలోమీటర్ల దూరంలో వున్న శ్రీవేంకటేశ్వర జంతు ప్రదర్శన శాలలో సందర్శకులకు సౌకర్యంగా మోనోరైలు నడపాలనే ప్రతిపాదనలు టిటిడి నుంచి ప్రభుత్వానికి అందాయి. ఇప్పటికీ జూ పార్కును సందర్శించే యాత్రికులు, సందర్శకులు వారి వారి సొంత వాహనాలకు టోల్‌ఫీ చెల్లించి లోపలకు వెళ్లాలి. పైగా సింహాల సఫారీ సందర్శనకు ప్రత్యేక వాహనం అందుబాటులో ఉంది. ఇక్కడ సందర్శకులకు సౌలభ్యంగాఉండేందుకు మోనోరైలు ప్రాజెక్టు తీసుకువచ్చే దిశగా జూ అథారిటీ కమిషన్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్దంచేసి పంపింది. దీనికి సంబంధించి మెట్రోరైల్ ప్రాజెక్టు లిమిటెడ్ ఎండి ఎన్వీఎస్ రెడ్డికిప్రతిపాదనలు వెళ్లాయి. ఆసియాలోనే తిరుపతి ఎస్వీజూపార్కు విస్తీర్ణం 2,212 హెక్టార్లలో ఏర్పాటుచేయబడింది. అన్ని రకాల జంతువులు జూలో సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. ఇప్పుడు సందర్శకుల సంఖ్యకు తగ్గట్లు మోనోరైలు ఏర్పాటు అవసరాన్ని పరిశీలిస్తున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు సంక్రాంతికి ఒక డిఎ

### సిఎం జగన్ హామీ ఇచ్చారన్న ఎన్జీఒ నేత బండి

**విజయవాడ,జనవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** సిపిఎస్ రద్దుతో సహా ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల సిఎం జగన్ అత్యంత సానుకూల రీతిలో ఉన్నారని ఏపీ ఎన్జీవోస్ అసోషియేషన్ అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు తెలిపారు. ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను త్వరలోనే విడుదల చేస్తామని సీఎం జగన్ చెప్పారని ఆయన తెలిపారు. తమ డిమాండ్లన్నింటిని ఆయన పరిష్కరిస్తామని, సకాలంలో వేతనాలు, పెన్షన్లు అందిస్తామన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను ఉద్యోగ సంఘాల జెఎసి నాయకులు కలిసారు. ఆయా అసోషియేషన్ల క్యాలెండర్లు, డైరీలను సిఎం జగన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి శ్రీనివాసరావ మీడియాతో మాట్లాడుతూ మొత్తం ఉద్యోగుల సమస్యలన్ని వివరించి పరిష్కారించాలని గతంలో ఉన్న పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరామని తెలిపారు. రెండు డీఎలు ఇవ్వాలని కోరామన్నారు. సంక్రాంతికి ఒక డిఎ, ఏప్రిల్ నుంచి ఏరియర్స్ ఇస్తామన్నారు. సిఎం జగన్‌కు ఉద్యో గుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. తమకు వాగ్దానం చేసిన మేరకు సమస్యలు పరిష్క రించకుంటే ఉద్యమిస్తామన్నారు. పాత పెన్షన్ విధానం అమలుకు అంగీకరిస్తేనే ప్రభుత్వంతో చర్చలు అనే అంశానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేసారు. ప్రభుత్వ ఉద్యోగ సంఘాల నాయకులు కెఆర్ సూర్యనారాయణ, ప్రతినిధులు జి.ఆస్కార్ రావు, జీఎం రమేష్ సిఎం జగన్ కలిసిన వారిలో ఉన్నారు. మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీశాఖ
సంక్షిప్త టెండరు ప్రకటన
RC No.3086/2022/TO తేదీ: 02.01.2023
పనిపేరు: కంబాలకొండ వన్యప్రాణ సంరక్షణ కేంద్రం చుట్టూ (672.00 చ.మీ) RCC ఫెన్స్ పోల్స్ మరియు చైన్‌లింక్ ఫెన్స్ యొక్క క్యాస్టింగ్ మరియు ఫిక్సింగ్. అంచనా ధర: రూ.7,00,000/-. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ముగింపు తేదీ: 18.01.2023 మ.1.00 గం.తదుపరి వివరాలకు https://tender.apeprocurement.gov.in దర్శించండి. ఫోన్ నం.0891-2563784.
సం/- జిల్లా అటవీశాఖాధికారి, విశాఖపట్నం.
DIPR.No.7451/CL/Advt/1/1/2022-23 తేదీ: 11.01.2023



## రేపు డయల్ యువర్ 'టిటిడి ఇఒ'

**తిరుమల,జనవరి 11 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలో గానీ, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులు, తమతమ సూచనలు, సలహాలు తెలిపేందుకు ఈనెల 13వతేదీ శుక్రవారం తిరుమలలో 'డయల్ యువర్ ఇఒ' కార్యక్రమం జరగనుంది. దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను శుక్రవారం ఉదయం 9నుంచి 10 గంటల వరకు 0877-2263261 నంబర్లకు ఫోన్‌ద్వారా నేరుగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డితో మాట్లాడే అవకాశం కలుగుతుంది.

## గిరి ప్రదక్షిణకు విస్తృత ఏర్పాట్లు

**శ్రీకాళహస్తి, జనవరి 11 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే సంక్రాంతి సంబరాలకు విస్తృతస్థాయి ఏర్పాట్లను ఆలయాధికారులు చేపట్టారు. వారం రోజులుగా ఏర్పాట్లను ఆలయ ఇఓ వికెసాగర్‌బాబు పర్యవేక్షిస్తున్నారు. ఆలయంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించటం ఆనవాయితీ. ధనుర్మాసం ప్రారంభం అయినప్పటి నుంచి పట్టణంలో ప్రతి రోజూ గౌరమ్మ గ్రామోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది గిరి ప్రదక్షిణ భారీ ఎత్తున నిర్వహించాలని సంక్రాంతి, శివరాత్రి బ్రహ్మోత్సవాలకు భారీ ఎత్తున జనం హాజరౌతారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అధికారులను పరుగులు తీయిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 16న కనుమ సందర్భంగా స్వామి అమ్మవార్ల గిరిప్రదక్షిణను నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించి ఈ నెల 15న గిరిప్రదక్షిణకు ముందు ప్రదోష మూర్తుల గిరి ప్రదక్షిణను నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు. కాగా ఈ నెల 15న సంక్రాంతి పర్వదినం సందర్భంగా అమ్మవారిని గొబ్బెమ్మగా బంగారుసింహావాహనంపై గ్రామోత్సవం నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు.

**మూడు రోజులు ఆర్జిత సేవలు రద్దు:**

శ్రీకాళహస్తిశ్వరాలయంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా సంక్రాంతి పర్వదినాన నిర్వహించే ఉత్సవాలు, అలాగే గిరి ప్రదక్షిణ సందర్భంగా ఉత్సవర్ల ప్రదక్షిణకు వెళతారు కాబట్టి మూడు రోజుల పాటు భక్తుల ఆర్జీత సేవలు రద్దు చేసినట్లు ఆలయాధికారి వికెసాగర్‌బాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 15,15 తేదుల్లో మూడు కాలాల అభిషేకాలను దేవస్థానం రద్దు చేసినట్లు వివరించారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు యథావిధిగా నిర్వహించబడుతుందని తెలిపారు.

12-1Pg4 :Layout 1 1/12/23 12:34 AM Page 1



వార్త


అవినీతి అనేది ఊబి వంటిది, అంటుకుంటే వదలదు.

-ఛార్లెస్ కాలెబ్ కాల్టన్

## సంక్షోభంలో యువజనం!

యువతే జాతి పురోగతికి మూలాధారం. రేపటి బాలలు, యువకులే రేపటి దేశ భవిత నిర్ణేతలు. యువజనశక్తియుక్తులే దేశాభివృద్ధికి బాటలు అంటూ ఉపన్యాసాలు ఇస్తూ యువజన సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నట్లు ప్రకటిస్తున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. దృఢత్వాన్ని, స్థిరత్వాన్ని అమృతత్వాన్ని అందించిన కారణజన్ముడు స్వామి వివేకానందుని జన్మదినం జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నాం. యువతను ప్రోత్సహించేందుకు అన్నిరకాల చేయూతను అందిస్తున్నట్లు చెప్పుకుంటూనే ఉన్నాం. కానీ యువజనుల్లో రోజురోజుకు నిరుత్సాహం పెరిగిపోతున్నది. నిరక్షరాస్యులైన యువకులే కాదు ఉన్నత చదువులు అభ్యసించిన వారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. నగరాల్లో, పట్టణాల్లో ఉన్న యువతీయువకుల పరిస్థితి ఇందుకు మినహాయింపు కాకపోయినా దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి అత్యంత దారుణంగా తయారవుతున్నది. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోని దుర్భరపరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్ లాంటి ఉన్నత చదువులే కాదు ఇంజినీరింగ్ లాంటి ప్రొఫెషనల్ కోర్సులు చదివిన యువకులు గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ కూలీకి వెళ్లలేక ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో కూలికి వెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక లక్షలాది మంది యువజనులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహం ఉంది. సంఘంలో తమకు ఒక స్థానం కల్పించుకోవాలనే ఒక తపన ఉంది. అయినా ఏ ఆధారం లేక నిరుత్సాహంగా అర్థాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. నగరాల్లో జీవనం సాగించలేక గ్రామాలకు వెళ్లి ఉండలేక సతమతమైపోతున్నారు. ఇక మెడికల్, ఇంజినీరింగ్ లాంటి ప్రొఫెషనల్ కోర్సు చదివిన కొందరు యువతీయువకులు విదేశాలకు వెళ్లిపోతున్నారు. లక్షలాది రూపాయల ప్రజాధనంతో తాము చదువుకున్నామని వారికి తెలుసు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదివి ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదోరకంగా విదేశాలకువెళ్లి విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని అక్కడ ప్రజలకు సేవలు అందించడానికి ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో తెలుగు రాష్ట్రాల యువతీయువకులే అగ్రస్థానంలో ఉన్నారు. వీరంతా ఎందుకు వెళ్తున్నారో అన్నది ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. ఒకవేళ వీరంతా ఇక్కడే సేవలు అందించాలనుకున్నా వారికి తగిన వసతులు, వేతనాలు చెల్లించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. అధునాతన ప్రపంచంలో కాలాన్ని మించిన వేగంతో శాస్త్రసాంకేతిక రంగాలు వడివడిగా పురోగమిస్తున్నాయి. ఆధునిక మానవుడు అపూర్వమైన మేధాసంపత్తిని సంతరించుకొని శక్తియుక్తుల ప్రతిభాసామర్థ్యాలతో విశ్వాంతరాలపై సాధిస్తున్న విజయాల వెనుక యువతశక్తిపాత్ర అత్యంత కీలకమైందనే విషయాన్ని మన నేతలు పదేపదే వక్కాణిస్తూనే ఉన్నారు. నవ భారత నిర్మాణానికి ఉద్యమించి దేశ కీర్తిప్రతిష్టలను ఇనుమడింప చేయాల్సిన పవిత్ర బాధ్యత యువజనుల భుజస్కంధాలపై ఉందని, సమాజాన్ని ముందుకు నడిపేది కొత్తమార్పులకు, జాతివికాసానికి చేతులు కలిపి దోహదం చేసేది యువజనులేనన్నది నిర్వివాదం. ఇలాంటి వాస్తవాలు ఎన్నో పాలకులకు స్పష్టంగా తెలిసినా యువజన సంక్షేమం కోసం ఎన్నో పథకాలు చేపడుతున్నా ఆచరణలో అవి అంతగా సఫలీకృతం కావడం లేదు. పాలకుల ఉపన్యాసాలు చేస్తున్న ప్రకటనలు వింటుంటే మరొకపక్క కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతూ యువజనుల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని పాలకులు ప్రకటిస్తున్నా యువకుల్లో ఇంత నిరుత్సాహం, నిరాశానిస్పృహలు ఎందుకు కలుగుతున్నాయనే అనుమానాలు రాకతప్పదు. అటుగ్రామాల్లోని యువత, ఇటు నగరాల్లోని యువత కుల,మత,వర్గ బేధాలు లేకుండా అందరిలోనూ అవే వ్యక్తమవుతున్నాయి. వాస్తవాల్లోకి వెళ్లితే అనేక ఆశ్చర్యకర విషయాలు వెలుగుచూస్తున్నాయి. ఇవి పాలకులకు తెలియదంటే నమ్మశక్యం కూడా కాదు. ప్రధానంగా యువజనుల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాల్లో రాజకీయ జోక్యం, అవినీతి, ఆశ్రితపక్షపాతం వంటివాటిని నిరోధించకపోవడం వల్లనే యువజనులపై తీవ్రప్రభావం చూపుతున్నది. ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నారు. నిజమైన లబ్ధిదారుల చెంతకు చేరక రాజకీయ పలుకుబడో, డబ్బున్నవారికో దక్కడంతో యువజనుల్లో అసంతృప్తి మరింత పెరుగుతున్నది. ఇక రుణాలు మంజూరు చేయిస్తామనో, లేక ఉద్యోగాలు ఇప్పిస్తామనో మోసాలు చేసే దళారులు పెరిగిపోయారు. నిరుద్యోగులను మోసం చేసే కార్యక్రమం నిరాటంకంగా జరుగుతున్నది. లక్షలాది రూపాయలు తలతాకట్టుపెట్టి ఉద్యోగం కొరకు దళారులకు ఇచ్చిన డబ్బు తిరిగిరాదని మోసపోయామని తెలుసుకున్న ఎందరో అమాయక యువకులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇదంతా ఆ లేత మనసులపై చెరగనిముద్రవేస్తున్నది. సమాజంపై ప్రేమ, అభిమానం ఉన్న యువకులే పగ, ద్వేషంతో రగిలిపోతున్నారు. దీంతో వారు రకరకాల మార్గాలవైపు మొగ్గుచూపుతున్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. యువజనుల్లో ఆత్మవిశ్వాసం పెంచేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నాలుచేయాలి. అప్పుడే స్వామి వివేకానందుడిని స్మరించుకుంటూ యేటా జరుపుకునే జాతీయ యువజన దినోత్సవానికి అర్థంపర్థం ఉంటుంది.

పాలకులు సాధారణంగా ప్రజల వంటివారు కారు, కానీ పాలకుడు మంచివాడైతే ప్రజలు కూడా మంచివారుగా ఉంటారు.


చాణక్యుడు

శారీరక అనారోగ్యం ఔషధం వలన ఉపశమిస్తే, మానసిక అనారోగ్యం పెద్దలను సేవించడం వలన ఉపశమిస్తుంది.


ఎక్కిరాల కృష్ణమాచార్య

# సింగరేణి ప్రైవేటీకరణలో ఎవరి పాత్ర ఎంత?

**భారత్‌జోడో పాదయాత్ర చేస్తున్న రాహుల్‌గాంధీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రభుత్వ పరిశ్రమల ప్రైవేటీకరణకు అడ్డుకట్ట వేస్తామని ప్రకటించారు. నిజంగా కూడా అన్ని రాజకీయపార్టీలు మేనిఫెస్టోల్లో ప్రభుత్వపరిశ్రమల పరిరక్షణకు ప్రాధాన్యతనుఇవ్వాలి. ప్రజలు కూడా ప్రభుత్వపరిశ్రమల వలననే మార్కెట్ గుత్తాధిపత్యం పెరగకుండా నిలువరించబడుతుందని, సంపద వికేంద్రీకరణ జరిగి సామాజిక అభివృద్ధి జరుగుతుందని గుర్తించి రాజకీయపార్టీలపై ఒత్తిడిని పెంచాలి.**

**మేరుగు రాజయ్య**

సింగరేణి భవిష్యత్తుపై కార్మికులు ఆందోళనలు చెందుతున్నారు. అయినప్పటికీ యేటేటా నిర్దేశిత బొగ్గు ఉత్పత్తిని తీస్తున్నారు. అలాగే సంస్థ ప్రైవేట్‌పరం కాకుండా కంటికి రెప్పలాగ కాపాడుకుంటున్నారు. అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లోని నాటి తెలుగుదేశం ప్రభుత్వం కోయగూడెం ఓపెన్‌కాస్ట్‌లో ప్రవేశపెట్టిన ప్రైవేట్ సర్ఫేస్ మైనర్‌కు వ్యతిరేకంగా 'సింగరేణి పరిరక్షణ కమిటీ'గా కార్మిక సంఘాలన్నీ కలిసి 2000ఫిబ్రవరి 9నుండి 21 వరకు 13 రోజులు సమ్మె చేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో సేవ్ సింగరేణి ప్రధాన డిమాండ్‌గా ముందుకుతెచ్చారు. స్వరాష్ట్రంసాధన వలననే సింగరేణికి మనుగడ ఉంటుందన్న ఆకాంక్షను భావవ్యాప్తి చేశారు. దానికి కారణాలు చాలా ఉన్నాయి సింగరేణి అంటే తెలంగాణకు గుండెకాయ. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు కొంగుబంగారం. ప్రతి ఊరితోను, సామాజిక వర్గంతోను సింగరేణికి బంధుత్వం ఉన్నది. మూడుతరాల కుటుంబాలు సంస్థ ప్రగతిలో పాలుపంచుకున్నాయి. 1889లో 59,671 టన్నుల బొగ్గు ఉత్పత్తితో ప్రారంభమైన సింగరేణి ప్రస్థానం 2021-2022 నాటికి 1,475.6 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. ఇంకా 10,840 మిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలు ఉన్నాయి. దేశీయ బొగ్గు ఉత్పత్తిలో 9.2శాతం తోడ్పడుతుంది. సింగరేణి బొగ్గు 82 శాతం థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు, 9శాతం చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు, ఐదు శాతం క్యాప్టీన్ పవర్ స్టేషన్‌లకు, నాలుగు శాతం సిమెంట్ కంపెనీలకు సరఫరా అవుతోంది. థర్మల్ విద్యుత్ యూనిట్ ఉత్పత్తి కావడానికి 0.538కిలో గ్రాముల బొగ్గును బాయిలర్‌లో దహనం చేయాలి. అలా ఒక మెగావాట్ థర్మల్ విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి 53,800 కిలో గ్రాముల బొగ్గును మండించడం ద్వారా బాయిలర్ ట్యూబ్‌లలోని నీరు మసలడంతో తయారైన స్టీమ్ వేగంగా ప్రవహించి టర్బైన్ జనరేటర్‌ను తిప్పడం ద్వారా విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. తిలా పాపం తలా పిడికెడు అన్న చందంగా సింగరేణి ప్రైవేటీకరణలో అందరి పాత్ర ఉన్నది. తెలంగాణ ఆకాంక్షలలో మా బొగ్గు, మా సింగరేణి, మా ఉద్యోగాలు భాగమైనాయి. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సంవత్సరం 2014 మార్చి 31సింగరేణిలో 50.47 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది. 61,778 మంది ఉద్యోగులు పనిచేశారు. స్వరాష్ట్రంలో ఓపెన్‌కాస్ట్ బొగ్గు తవ్వకాల వేగిరంవలన కాంట్రాక్టీకరణ, యాంత్రీకరణ వలన2022 మార్చి 31నాటికి 65.02 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి పెరిగింది. కాని ఉద్యోగులు 41,362 మందికి తగ్గినారు. అధికారులు 2,653 మంది పనిచేస్తున్నారు. అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో జైపూర్‌లో సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్టు 1200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గల ప్రాజెక్టు నిర్మాణం 2011 నవంబర్ 11న ప్రారంభమైంది. రూ.8250 కోట్ల వ్యయంతో పూర్తయి 2016సెప్టెంబర్ 25న విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమైంది. ఎన్.టి.పి.సిలోగాని, రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలలోగాని ఆపరేషన్, రోటీన్ మేయింటనెన్స్ పనులను పర్మినెంట్ ఉద్యోగులతో నిర్వహించుకుంటారు. కాని ఎన్‌టిపిసి థర్మల్ ప్రాజెక్టు ఆపరేషన్, ప్రీవెంటీవ్, రోటీవ్ మెయింటనెన్స్ పనులన్నింటినీ స్టీగ్ అనే బహుళజాతి సంస్థకు కాంట్రాక్టు ఇచ్చారు. ఇప్పుడు



2021 మే1 నుండి పవర్ మేక్ ప్రాజెక్టు లిమిటెడ్‌కు కాంట్రాక్టుకు ఇచ్చారు. నాటి ముఖ్యమంత్రి 47.53 మిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలను 600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టుకి సరఫరా చేయడానికి సింగరేణి కంపెనీకి అనుమతిని ఇచ్చారు. కాని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2015 జనవరి 12న రీ అలికేషన్ ప్రాతిపదికన ఎ.ఎం.ఆర్ అనే ప్రైవేట్ కంపెనీకి ఇచ్చారు. ఇల్లందులో జెకెఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులోని ఓవర్ బర్డెన్ బొగ్గు ఉత్పత్తి పనులలో ప్రైవేట్ వారికి అవకాశం ఇచ్చారు. అండర్ గ్రౌండ్ బొగ్గు గనుల్లో రూఫ్ బోల్టింగ్, కోల్ డ్రిల్లింగ్, గాలిగోడల నిర్మాణం, పారా మెడికల్ సిబ్బంది, సెక్యూరిటీ గార్డ్, సేల్‌పికింగ్, కోల్ వాషరింగ్, ఔట్‌డోర్ ఎలక్ట్రికల్ పనులను ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులలో మట్టి తొలగింపు, యంత్రాల రిపేర్ పనులను, క్యాంటీన్‌ల నిర్వహణను కాంట్రాక్టుకు ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో బొగ్గుబాయి కొలువులు కూడా కరవు అయ్యాయి. ఇక కేంద్రంలోని ప్రభుత్వం ప్రభుత్వ పరిశ్రమలైన కోల్ ఇండియా లిమిటెడ్, సింగరేణి కంపెనీలకు బడ్జెట్ సపోర్ట్‌ను ఉపసంహరించుకున్నది. ప్రభుత్వ బొగ్గు పరిశ్రమకు రక్షణగా ఉన్న బొగ్గు గనుల జాతీయకరణ చట్టం 1973ను 2018జనవరి 8న రద్దు చేశారు. 2019 ఫిబ్రవరి 20న ఆర్థిక వ్యవహారాల కేంద్ర మంత్రివర్గ సంఘం పెద్ద, మధ్య, చిన్న స్థాయి బొగ్గుగనులను ప్రైవేట్‌కు ఇవ్వడానికి అనుమతించింది. 2019 ఆగస్టు 28న కేంద్ర కేబినెట్ బొగ్గు రంగంలో 100శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అనుమతించింది. 2019 సెప్టెంబర్ 13న రెవెన్యూ, బొగ్గు మంత్రిత్వశాఖల కార్యదర్శులు, నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ పాల్గొన్న సమావేశం బొగ్గు రంగాన్ని ప్రైవేటీకరించే సంస్కరణలను సిఫార్సు చేసింది. సాక్షాత్తు ప్రధానమంత్రి కమర్షియల్ మైనింగ్ ప్రాతిపదికన 44 బొగ్గు బ్లాక్‌లను కేటాయించడానికి వేలం పాటను ప్రారంభిచారు. వేలం పాటలో బొగ్గు బ్లాక్‌లను దక్కించుకున్నవారికి మౌలిక సదుపాయాల కల్పనకు 50వేల కోట్ల రూపాయల ఆర్థిక సహాయం చేస్తామని ప్రకటించారు. నవంబర్ మూడున 305 మిలియన్ టన్నుల క్యుములేటీవ్ పీక్ రేట్‌కెపాసిటీతో 11రాష్ట్రాలు జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, రాజస్థాన్, తమిళనాడు, బీహార్‌ల్లో ఉన్న 141 బొగ్గుగనులను ఆరవ విడతగా వేలంపాటను నిర్వహించింది. దానికి రూ.ఆరువేల కోట్లను ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకాన్ని విడుదల చేస్తున్నామని తెలిపింది. అందుకు పెట్టుబడిదారులు ఏక కాలంలో బొగ్గు గ్యాసిఫికేషన్‌పై దృష్టి పెట్టాలని కోరింది. సింగరేణి కంపెనీలో 51 శాతం వాటా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఉండగా కేంద్రప్రభుత్వానికి 49 శాతం వాటా ఉన్నందున సింగరేణికి సంబంధించి ఏ నిర్ణయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం తీసుకోలేదని, రాష్ట్ర ప్రభుత్వానికే నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నదని వివరణ ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పారిశ్రామిక విధానాల వలన సింగరేణి మనుగడపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. భారత్‌జోడో పాదయాత్ర చేస్తున్న రాహుల్‌గాంధీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రభుత్వ పరిశ్రమల ప్రైవేటీకరణకు అడ్డుకట్ట వేస్తామనిప్రకటించారు. నిజంగా కూడా అన్ని రాజకీయపార్టీలు మేనిఫెస్టోల్లో ప్రభుత్వపరిశ్రమల పరిరక్షణకు ప్రాధాన్యతనుఇవ్వాలి. ప్రజలు కూడా ప్రభుత్వపరిశ్రమల వలననే మార్కెట్ గుత్తాధిపత్యం పెరగకుండా నిలువరించబడుతుందని, సంపద వికేంద్రీకరణ జరిగి సామాజిక అభివృద్ధి జరుగుతుందని గుర్తించి రాజకీయపార్టీలపై ఒత్తిడిని పెంచాలి. ఒడిశా ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరణ చేసినట్లుగానేరాష్ట్ర ప్రభుత్వం కూడా కాంట్రాక్ట్ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా పదోన్నతులను కల్పించి, కాంట్రాక్ట్ పనులను రద్దు చేసి సింగరేణి మనుగడకు తోడ్పడాలి. ●

**(రచయిత: కేంద్ర కార్యదర్శి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్)**

# రాజకీయ స్వరం మారుస్తున్న నేతలు


**అంబీరు శ్రీకాంత్**

గెలుపు పందెమే ముఖ్యంగా రాజకీయ పార్టీల నేతలు తమ పల్లవి మారుస్తున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు దేశంలోనూ ఈ పరిస్థితి నెలకొంది. ఒకప్పటిలా రాజకీయ పార్టీలు ఇప్పుడు సిద్ధాంత రాద్ధాంతాలను అంతగా పట్టించుకోవడం లేదు. గెలుపు వ్యూహాలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల సిఎంలు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి గెలుపునకు వ్యూహాలు రచించుకుం టున్నారు. 175కు 175 సీట్లు తమవేననే ధీమాతో ఎన్నికలకు ఏడాది ముందే వైఎస్ జగన్ ప్రచారపర్వం ప్రారంభించారు. ఇక తెలంగాణ సిఎం కెసిఆర్ పేగుబంధమైన తెలంగాణ పదాన్ని తొలగించి భారత రాష్ట్ర సమితి (బిఆర్‌ఎస్) అంటూ జాతీయ రాజకీయాల్లోకి వెళ్లి 'దేశ్‌కీ నేత' కావాలని తహతహలాడుతున్నారు. గుణాత్మక మార్పును దేశంలోనూ తీసుకొస్తానని చెప్తున్నారు. ఒకప్పుడు ప్రత్యేక తెలంగాణ సెంటిమెంటును చాలా చక్కగా పండించిన కెసిఆర్ ఇప్పుడు స్వరం మార్చారు. జనసేన నేతలను బిఆర్‌ఎస్‌లో చేర్చుకున్నారు. తోట చంద్రశేఖర్‌ను బిఆర్‌ఎస్ ఎపి అధ్యక్షులుగా నియమించారు. ఈ క్రమంలో కెసిఆర్ ఇక ఎపి పాలకులను విల్లన్లుగా చూపే ప్రయత్నం చేయకపోవచ్చు. రాజకీయంగా చంద్రబాబు నాయుడును దునుమాడే పరిస్థితులు కనబడకపోవచ్చు. ఎందుకంటే బిఆర్‌ఎస్ పేరిట కెసిఆర్ ఎపి రాజకీయాల్లోకి ఎంట్రీ అవుతున్న తరుణంలో చంద్రబాబు నాయుడు టిడిపిని మళ్లీ తెలంగాణలో యాక్టివ్ చేస్తున్నారు. మొత్తంగా



ఒక ఆకులోనే రాజకీయ పాఠాలు నేర్చుకున్న చంద్రబాబు నాయుడు, కెసిఆర్ మళ్లీఉభయ తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో కేంద్ర బిందువుగా మారేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎపిలో అయితే మళ్లీ 2014నాటి పరిస్థితులు కనబడుతున్నాయి. అప్పట్లో మాదిరిగా ఎపిలో మళ్లీ జనసేన- బిజెపి, టిడిపి పొత్తు పొద్దు పొడిచేలా ఉందన్న చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతున్నది. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల భేటీ ఈ చర్చకు ఆజ్యం పోస్తున్నది. తానే చొరవ తీసుకొని అన్ని పార్టీలను కలుస్తానని వారిని కలుపుకుని వైసీపీ వ్యతిరేక ఓటు చీలనివ్వనని పవన్ కల్యాణ్ చేస్తున్న వ్యాఖ్యలు పొత్తులు ఉండేందుకు దోహదపడతాయని అంచనా వేసుకోవచ్చు. అయితే పవన కల్యాణ్ ఎపి ముఖ్యమంత్రి అవుతారా? జనసేన శ్రేణులు ఏ విధంగా పవన్ కల్యాణ్ జనసేన పార్టీని అధికారంలోకి తీసుకొ స్తాయి? మళ్లీ చంద్రబాబే సిఎంగా ఉంటారని పవన్ ప్రచారం చేస్తారా? అనే తదితర ప్రశ్నలకు సమాధానాలు రాబోయే రోజుల్లో తెలుస్తాయి. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పే నాయకు లకు శిరోధార్యం. కావున ప్రజలు సైతం నాయకుల ఎత్తుగడ లను గమనించాలి. ప్రయోజన రాజకీయాలే పరమావధిగా పనిచేస్తున్న నేతలను ఓటు అనే వజ్రాయుధంతో ఇంటికి పంపించాలి. అవినీతిపరులకు ప్రజాకోర్టులో సరైన గుణపాఠం చెప్పాలి. తమ ఆకాంక్షలు, అభిమతాలను అర్థం చేసుకుని అభివృద్ధికి బాటలు వేసే అసలు సిసలైన ప్రజానాయకులను మాత్రమే అసెంబ్లీ, పార్లమెంటుకు పంపి బాధ్యతాయుతమైన పాత్రలు పౌరులు పోషించాలి. ●

## ప్రజావాక్కు



### ప్రజాస్వామ్యానికి విరుద్ధం

ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయం రోజురోజుకు విమర్శలకు దారితీస్తోంది. అందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే తీసుకొచ్చిన జిఓ నం-1. రోడ్లపైసభలు, రోడ్‌షోలు నిషేధిస్తూప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం భావప్రకటన స్వేచ్ఛకు విఘాతం కలిగించడమే. అంతేకాక ప్రజాస్వామ్యస్ఫూర్తికి పూర్తిగా విరుద్ధం. ఎక్కడైనా సభలు, సమావేశాలు నిర్వహించుకునేలా రాజ్యాంగం కల్పించిన హక్కునుహరించడమే. ఇప్పటికే రాష్ట్రంలో 30,144 సెక్షన్లు అమలుచేస్తున్నారు. విపక్షప్రతిపక్ష పార్టీల నాయకులను అణచివేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇష్టానుసారంగా కేసులు బనాయిస్తున్నారు. గత ప్రభుత్వంలో పనిచేసిన నేతలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే ప్రతీకారరాజకీయం రాజ్యమేలుతోందని పేర్కొనవచ్చు.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### సమగ్ర కుల గణన చేపట్టాలి

బీహార్ రాష్ట్రంలో కులగణన జరుగుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతోపాటు దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన చేపట్టాల్సిన అవసరంఉంది. ఈ నెలలో బీహార్ రాష్ట్రంలో కులగణన చేపడుతున్నారు. దీన్ని అన్నిరాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆదర్శంగా తీసుకోవాలి. కులగణన చేపట్టడం ద్వారా ఆయా కులాల ఆర్థిక, సామాజిక పరిస్థితులు స్పష్టంగా తెలుస్తాయి. బడ్జెట్లో కూడా ఆయాకులాల అభివృద్ధికి నిధులుకేటాయించడం సులభతరం అవుతుంది. ఏ కులం శాతం ఎంత ఉంటే చట్టసభల్లో ఆ కులానికి అన్ని సీట్లు కేటాయించడానికి రాజకీయ పార్టీలకు కూడా అవకాశం ఉంటుంది. అలాగే బడ్జెట్ కూడా కేటాయించవచ్చు. ఇప్పటికే మేమెంతో మాకంతఅనే డిమాండ్‌బిసిలు చేస్తున్నారు. కాబట్టి చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయిస్తే ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఉండదు.

-వాసిలి సురేష్, నెల్లూరు

### ఆరోగ్యభద్రత కల్పించాలి

ఐక్యరాజ్యసమితి సుస్థిరఅభివృద్ధిలక్ష్యాల్లో భాగంగా భారతదేశంలో అందరికీ ఆరోగ్యభద్రత ముఖ్యమైనది. 2030 నాటికి ఈ లక్ష్యం చేరుకోవాలని ఐరాస మనదేశానికి దిశానిర్దేశం ఇచ్చింది. తాజా గణాంకాల ప్రకారం మనదేశంలో 41 శాతంలోపు మాత్రమే ఆరోగ్య భద్రత అందుకున్నట్లు జాతీయకుటుంబ ఆరోగ్యసర్వే ఇటీవలతెలిపింది. ముఖ్యంగా గ్రామీణప్రజలు ఇందులో పూర్తిగా వెనుకబడి ఉన్నారు. సిక్కు, ముస్లిం, మైనార్టీ, బడుగు బలహీన వర్గాల ప్రజలు గిరిజనప్రజలుఆరోగ్యభద్రతలో అట్టడుగున ఉన్నారు.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### చేయూత మాటల్లోనేనా!

ప్రత్యామ్నాయ పంటలకు ప్రభుత్వం చేయూత నిస్తుందన్న ముఖ్యమంత్రి ప్రకటన మాటలకే పరిమితం! ఒకసారి ఎన్నికల వాగ్దాన పత్రాన్ని చూస్తే రైతులను ఏ విధంగా మోసం చేశారో అర్థం అవుతుంది. రైతు భరోసాకింద ప్రతిరైతుకు సంవత్సరానికి రూ.12,500అనిచెప్పి, రూ.7500కు కుదించారు. రకరకాల ఆంక్షలతో సగం మంది రైతులను అనర్హులను చేశారు. ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ ఇస్తామని అన్నారు. పాడి రైతులకు లీటరు పాలకు నాలుగు రూపాయల సబ్సిడీ మరచిపోయారు. వడ్డీ లేని రుణాలు ఒట్టి మాటే! డ్రిప్ పరికరాలకు సబ్సిడీ లేదు. వై.ఎస్.ఆర్ జలకళ పేరుతో వేస్తామన్న ఉచిత బోర్లు ప్రచారానికే పరిమితం. వ్యవసాయ విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించి రైతుల మెడకు ఉరివేస్తున్నారు. ధాన్యం కొనుగోలు సగానికి తగ్గించేశారు. కొన్నధాన్యాన్ని సకాలంలో చెల్లింపులు జరగడం లేదు. పంటల కనీస మద్దతు ధర ఇవ్వడానికి మూడువేల కోట్ల నిధి అని చెప్పి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### తగని వ్యాఖ్యలు!

ప్రముఖ సినీ దర్శకుడు రాంగోపాల్ వర్మ పవన్ కళ్యాణ్ కాపులనుకమ్మోళ్లకు అమ్మేశాడంటూ చేసిన వ్యాఖ్య అభ్యంతరకరం, అనాలోచితం. రాజకీయాల్లో ఎవరివ్యూహాలు వారికి ఉంటాయి. అసలు రాజకీయాల్లో లేని రాంగోపాల్‌వర్మ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారంటే వారికి ఏదో ప్రయోజనాలు ఉండి ఉంటాయి. అలాగే పలుకులాలవారు పలుపార్టీల్లో ఉంటున్నారు. ఒక కులం వాళ్లని ఎవరైనా ఎలా అమ్మగలరు? వివేకం, విజ్ఞత లోపించి, మతిభ్రమించి చేస్తున్న వెకిలి వ్యాఖ్యలు లేదా వెనుక ఏవో దుష్టశక్తుల ప్రేరణగా భావించాలి. కులాల ప్రస్తావన తేవడం ప్రజల్లో ద్వేషభావాలు పెంచే పాలకుల కుటిల పన్నాగం అని సామాన్యులకు సైతం అర్థమవుతున్నది.

-కంభంపాటి కోటేశ్వరరావు, మురళీనగర్, విశాఖపట్నం

### స్పష్టత ఇవ్వాలి!

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ తెలుగుదేశం పార్టీతో కలిసి ఉమ్మడి పోరాటంచేస్తామంటున్నారు. రాష్ట్ర విశాల ప్రయోజనాల దృష్ట్యా ఈ పరిణామం ఆహ్వానించదగిందే. అయితే పవన్ కళ్యాణ్ అటు బిజెపితో మిత్రపక్షంగా కొనసాగుతూ తెలుగుదేశంపార్టీతోకలిసి పోరాటంచేయడంసరైన వ్యూహం కాదు. ఆ విధంగా ప్రజావిశ్వాసం పొందలేరు. బిజెపి రాష్ట్ర ప్రయోజనాలు, అభివృద్ధికంటే తమకు రాజకీయమే ముఖ్యమన్న రీతిని పవన్‌కళ్యాణ్ పరిగణనలోకి తీసుకోవాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# భారత్ ఔన్నత్యాన్ని చాటిన వివేకానందుడు


రమాప్రసాద్ ఆదిభట్ల

స్వామి వివేకానందునిగా ప్రసిద్ధి గాంచిన భరత మాత ముద్దు బిడ్డ నరేంద్రుని జయంతి నేడు. నేడు భరత జాతికి శుభోదయం. హిందూ సంస్కృతికి మహోదయం. హిందూ సంస్కృతి విస్తృతార్థంలో విశ్వవ్యాప్తం కావడానికి మూలం స్వామి వివేకానంద. హిందూ సంస్కృతి సంకుచిత పరిమితులు దాటి సమస్త విశ్వఆమోదం పొందడానికి కారణభూతుడు మహనీయుడు స్వామి వివేకానంద. జ్ఞానం, ప్రజ్ఞానం, సుజ్ఞానం కలగలిసి ఓ మానవాకృతి దాల్చితే, ఆ ఆకారం స్వామి వివేకానంద. తాత్త్వికత, దార్శనికత భారతీయత, సంస్కృతీ రక్షణ, సనాతన ధర్మ పరిరక్షణా మూర్తీభవించిన స్ఫూర్తి స్వామి వివేకానంద. కార్యదక్షత, సమన్వయ సామర్థ్యం, విజ్ఞతతో కూడిన సకల సారస్వత సమతుల్యత, సమున్నత, వ్యక్తిత్వ పోషణా ప్రాముఖ్యాన్ని మానవాళికి విశదీకరించిన, మహోన్నత మహిమాన్విత మూర్తి స్వామి వివేకానంద. హిందూమతం మతం కాదని, అది సంస్కృతీ, సారస్వతాల మూలమని, ప్రపంచానికి తెలియచేసిన కారణజన్ముడు స్వామి వివేకానంద. 1863 జనవరి పన్నెండున కోల్‌కతాలో విశ్వనాథ్ దత్తా, భువనేశ్వరీదేవి పుణ్యదంపతుల వంశాంకురం స్వామీజీ శ్రీ రామకృష్ణ పరమహంస గురు నిర్దేశకత్వంలో, మహనీయునిగా స్వామి వివేకానంద తనని తాను ఆవిష్కరించుకున్నారు. ఆవిష్కృతులయ్యేరు. హిందూ మత ఔన్నత్యాన్ని, విశేషాన్ని, విశిష్టతను ప్రపంచ దేశాలు అన్నింటికీ తెలియచెప్పి, హిందూ మతానికో గుర్తింపుని, గొప్పదనాన్ని ఆవిష్కరింపచేసిన భారతదేశ 'మణిదీపం' స్వామి వివేకానంద. హిందూమత తత్వాన్ని, తాత్వికతను, లక్షణాన్ని, లక్ష్యాన్ని పాశ్చాత్యదేశాలకు తెలియచెప్పి, విశ్వయవనిక మీద, హిందూ తాత్వికతా పతాకాన్ని సగర్వంగా ఎగురవేసిన స్రష్ట, ద్రష్ట స్వామి వివేకానంద. స్వామి వివేకానంద అందించిన సందేశాన్ని, సంకల్పాన్ని, ఆయన పథాన్ని, విధాన్ని, విధానాన్ని రేఖామాత్రంగా స్పృశించే ప్రయత్నం చేద్దాం. నిజానికి విస్తృత పరిధిలో ఆవిష్కృతమైన ఆయన మార్గాన్ని, గమనాన్ని, ప్రామాణికతను పూర్తిగా అందించడం, అందించగలగటం ఆషామాషీ వ్యవహారంకాదు. అదొక బృహత్తర కార్యం. ఆకార్యంలో ఎన్నో ఘటనలు. ఎన్నెన్నో సంఘటనలు, ప్రసంగాలు, సందేశపాఠాలు. అవన్నీ చెప్పుకుంటేనే ఆయన విస్తృత రూపం మనకు సందర్శనమవుతుంది. చిన్నచిన్న మాటలలో, చిట్టిపొట్టి సన్నివేశాలతో, అనంతమైన ఆదర్శాన్ని, శక్తియుక్తులను, దృఢత్వాన్ని స్థిరత్వాన్ని అమృతత్వాన్ని అందించిన కారణజన్ముడు స్వామి వివేకానంద. అందుకే ఆయన జన్మదినాన్ని 'జాతీయ యువజన దినోత్సవం'గా జరుపుకుంటున్నాం. స్మరించుకుంటున్నాం. 'మై డియర్ సిటిజన్స్' అనో, 'మై డియర్ లేడీస్ అండ్ జెంటిల్‌మెన్' అనో పాశ్చాత్య పద్ధతిలో సాగుతుండే సంబోధనను, మొదటిసారిగా 'మై డియర్ బ్రదర్స్ అండ్ సిస్టర్స్' (ప్రియమైన సోదర సోదరీమణులారా) అని సంబోధించి, మానవతావాదాన్ని, మానవహితాన్ని, సమ్మతాన్ని, హిందూ మత సారస్వత సంపదలోని ఔన్నత్యాన్ని, పాశ్చాత్యులకు రుచి చూపించిన మహోన్నతుడు స్వామీజీ. పరిపూర్ణమైన మానవునిగా పరిణామం చెందేందుకు ఆయన జీవితం ఓ నిఘంటువు. ఓ ఉద్గ్రంథం. ఆయన జీవితంలో జరిగిన అపూరూప ఘటనలు, అత్యద్భుత సంఘటనలు, ఆయన మార్గం, ఆయన నడత, ఆయన వ్యక్తిత్వం ప్రత్యక్షంగానో, పరోక్షంగానోమనకు మన లక్ష్యాన్ని, గమ్యాన్ని నిర్దేశిస్తాయి. స్వామి వివేకానందను ప్రముఖంగా 'దేశభక్తిగల సాధువు'గా అభివర్ణిస్తారు. నిజానికి దేశభక్తి అంటే ఏమిటి? దేశాన్ని ఇష్టపడటమా? దేశాన్ని ప్రేమించటమా? ఆయన జీవితంలో జరిగిన ఓ సంఘటన ఆధారంగా దేశభక్తి అర్థాన్ని ఔన్నత్యాన్ని తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. స్వామి వివేకానంద ఓ పర్యాయం, సుమారు నాలుగు సంవత్సరాలు పాశ్చాత్య దేశాలలో పర్యటించేరు. ఆ దేశాలలోని జ్ఞానాన్ని, విజ్ఞానాన్నీ సకల సంపదలను, వారి అధునాతన టెక్నాలజీని, వారి ప్రాభవాన్ని, వైభవాన్ని, ఆయా దేశాల అగ్రగామితనాన్ని, తన పర్యటనలలో స్వయంగా చూసేరు. పరిశీలించేరు. తిరిగి భారతదేశానికి వస్తున్నారు. విమానాశ్రయంలో ఓ విలేకరి స్వామీజీ దగ్గరకు వచ్చేరు. స్వామీ! గత నాలుగు సంవత్సరాలుగా అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాలను, ఇక్కడి సిరిసంపదలను, విజ్ఞానాన్ని అభివృద్ధినీ స్వయంగా చూసేరు. ఇప్పుడు మీ దేశానికి తిరిగి వెళ్తున్నారు. మీకిప్పుడు ఏమనిపిస్తోంది? అని అడిగేరు. అప్పుడు వివేకానంద అంటారు అవును ఇక్కడి సంపదలను, భోగాలను, వైభోగాలను, ఈ దేశాల అభివృద్ధినీ స్వయంగా చూసేను. ఇప్పుడు నా మాతృభూమి భారతదేశానికి వెళుతున్నాను. ఈ దేశాలకు రాక ముందు నా దేశాన్ని మామూలుగా ఇష్టపడేవాడిని. ప్రేమించేవాడిని. ఈ దేశాలకు వచ్చాక, ఇక్కడి వాతావరణాన్ని ప్రజలను పద్ధతులను అన్నింటినీ అవలోకనం చేసుకుని, నా దేశానికి వెళ్తున్న నాకు భారతదేశంలోని ధూళి పవిత్రంగా కనిపిస్తోంది. చెట్టు, పుట్ట, గుట్ట, రాయి, రప్పా, కొమ్మా, రెమ్మా, వాగూ, వంకా అంతా పరమ పవిత్రంగా కనిపిస్తున్నాయి. నా భారతదేశంలోని ప్రతి అడుగు, ప్రతి అణువణువూ పరమ పవిత్రంగా, పవిత్రాతి పవిత్రంగా కనిపిస్తోంది. వెరసి నా భారత దేశం నాముందు ఓ సువర్ణ దేవాలయంలా నిలుస్తోంది. సువర్ణ దేవాలయంగా ధగధగలాడుతూ కనువిందు చేస్తోంది. అని ప్రశ్నించిన విలేకరికి సమాధానమిస్తారు స్వామీజీ. ఇదీ దేశభక్తి అంటే. స్వచ్ఛమైన నిత్యమై, సత్యయుతమైన దేశభక్తికి నిదర్శనం ఇంతకంటే మరొకటి ఉండదు అనటం ఏమాత్రం అతిశయోక్తికాదు. అంతమనేది లేనేలేని సారవంతమైన ప్రబోధం ఆయన సందేశం. అవధులు లేని విశాలత్వపు వాడి అయిన అంచులు గలది స్వామి సందేశం. స్వామి జీవితం ఉత్తేజభరితం. ఉద్దీపనా మంత్రం. జాతిని ఉద్దీపన చేయడానికి ఇనుపనరాలు, ఉక్కు కండరాలు, యువతకు అవసరమని యువతను ప్రేరేపించేరు స్వామి. యువతకు, దేశానికి, యావత్ మానవాళికి మహత్తర దిశానిర్దేశం స్వామీజీ. రసవంతం. స్ఫూర్తివంతం. దీప్తివంతం స్వామీజీ. 1893లో జరిగిన ప్రపంచ సర్వమత సమ్మేళనంలో భారతదేశాన్ని, హిందూ సంస్కృతిని ఉద్దేశించి స్వామీజీ చేసిన ప్రసంగం భారతీయులపైనే కాకుండా, పాశ్చాత్య ప్రపంచంపై కూడా మహత్తరమైన ప్రభావం కలిగించింది. మానవ శ్రేయస్సుకు సనాతన ధర్మపథమే అనువైన మార్గమని, పాశ్చాత్య తత్వవేత్తలు కూడా అంగీకరించేలా చేసేరు స్వామీజీ. ఏనాటికైనా భారతదేశమే విశ్వ గురువుగా రూపొందుతుందని, తద్వారా మానవకళ్యాణం జరగాలని స్వామీజీ ఆకాంక్షించారు. ధూళే కదా అని కాళ్ల కింద పడి ఉంటుందని, చిన్నచూపు చూడకు. గాలి వచ్చినప్పుడు ఎగిరి నీ కంటిలో పడినప్పుడు దాని సత్తా ఏమిటో తెలిసొస్తుంది అంటారు స్వామీజీ. అంటే అశక్తులనీ, అసమర్థులనీ, ఎవరినీ తక్కువగా చులకనగా చూడొద్దని సమయం వచ్చినప్పుడు, వారే అసహాయశూరులవుతారని పరోక్షంగా సామాన్యుల సామర్థ్యాన్ని చెప్పేరు స్వామీజీ. ఇతరులను నమ్మడం చాలా సులువు. నీ మీద నీవు నమ్మకం ఉంచుకోవడమే పెద్ద ఛాలెంజ్ అంటారు స్వామీజీ. వివిధ అంశాలపైన స్వామీజీ అందించిన కొటేషన్లు, జీవన సంగీతాలను నిర్దేశించే రసరమ్య నొటేషన్లు. స్వామీజీ జీవితం సమస్తమూ సందేశాత్మకమే. ఆదర్శాత్మకమే, ఆచరణాత్మకమే. దేశభక్తేకాదు. సంస్కృతి, సనాతనత్వం, సంప్రదాయం, నిబద్ధత, కార్యోన్ముఖం, బోధలు, ప్రబోధలు, పట్టుదల, అంకితభావం, సమాజ దృష్టి, సమాజ ఐక్యత, సమున్నత వ్యక్తిత్వం, విలువల సమున్నత, సునిశిత నైపుణ్యం, వ్యక్తిత్వ పోషణ ఇలా ఏకోణంలో చూసినా స్వామికి స్వామీజీయే సాటి. ఇంతటి ప్రభా ప్రాభవ, ప్రతిభాపాటవాల అద్భుత మూర్తి 1902 జులై 4న, హౌరాలోని వేలూర్ మఠంలో శివైక్యం పొందేరు. స్వామి వివేకానంద జీవితం, జీవనం సమస్త మానవాళికి ఒసందేశం. ప్రేరణాత్మకం. ●


నేడు స్వామి వివేకానంద జయంతి

12-1Pg6exHMNWJQE:Layout 1 1/12/23 12:32 AM Page 1



# జగ్గన్నతోట ప్రభల మహోత్సవానికి జాతీయ గుర్తింపు

## గణతంత్ర వేడుకలకు ఏకాదశరుద్రుల ప్రభలు శకటం ఎంపిక

**అంబాజీపేట, జనవరి 11, ప్రభాతవార్త:** ఈ నెల 26న ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శకటాల ప్రదర్శన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ నుండి ఏకాదశరుద్రుల ప్రభలు శకటం ప్రదర్శనకు ఎంపికయింది. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం గంగలకుర్రు అగ్రహారంనకు చెందిన శివకేశవ యూత్ సభ్యులు డిశెంబర్ 2021లో ఏకాదశరుద్రుల ప్రభుల చరిత్రపై రాష్ట్రపతికి లిఃతపూర్వర లేఖను పంపించారు. కాగా ప్రభల ఉత్సవంపై గంగలకుర్రు అగ్రహారంనకు చెందిన శివకేశవ యూత్ సభ్యులు 2020లో దేశ ప్రధాని నరేంద్రమోదీకి ప్రభల ఉత్సవంపై లేఖ వ్రాయగా మోదీ యూత్ సభ్యులకు ప్రతి లేఖ వ్రాస్తూ నాలుగు శతాబ్దాల కాలం నుండి ప్రభల ఉత్సవం జరగడం ఎంతో ఆనందదాయకమని, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షణలో గ్రామీణ ప్రాంతాలు పట్టుకొమ్మలుగా నిలుస్తున్నాయంటూ, ఏకాదశరుద్రుల ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాక్షించారు. 2021లో శృంగేరీ పీఠాధిపతులు విదుశేఖర భారతీ మహాస్వామివారు సందేశమిస్తూ ఏకాదశరుద్రుల సంగమం ఎంతో అరుదని, వారి సంగమం లోక కళ్యాణం కోసమేనని పేర్కొన్నారు. వీటినన్నింటినీ పరిగణలోకి తీసుకున్న కేంద్రప్రభుత్వం ఈ ఉత్సవ ప్రాధాన్యతను గుర్తించి ఈ నెల 26న ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ నుండి ఏకాదశరుద్రుల ప్రభలు శకటాన్ని రూపొందించి ప్రదర్శించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిపార్సు చేసినట్లు సమాచారం. దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తక్షణమే స్పందించి కోనసీమలో సంక్రాంతి కనుమనాడు అంబాజీపేట మండలం జగ్గన్నతోటలో జరిగే ప్రభల చరిత్రను ప్రతిబింబించే శకటం తయారుచేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేసారు. నాలుగు శతాబ్దాల చరిత్ర కలిగిన ఏకాదశరుద్రుల ప్రాభవం, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వెలుగొందడంతో ప్రతీ హిందువూ సగర్వంగా భావోద్వేగం చెందుతున్నారు. దీంతో జగ్గన్నతోట ప్రభల మహోత్సవ కీర్తి ప్రపంచం నలుమూలలా వ్యాప్తి చెందుతుందని కమిటీ సభ్యులు, మండల ప్రజలు హార్షం వ్యక్తం చేస్తున్నారు.




# మేనిఫెస్టోలో హామీలన్నీ నెరవేర్చాం!

## మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

**ముత్తుకూరు, జనవరి 11, ప్రభాతవార్త:** మ్యానిఫెస్టోలో పేర్కొన్న హామీలన్నీ నెరవేరుస్తూ అన్ని విధాలా ప్రజలకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం సర్వేపల్లి నియోజకవర్గంలోని ముత్తుకూరు మండలకేంద్రంలోని సాయిబాబానగర్ కాలనీలో ఆయన గడపగడపకుమన ప్రభుత్వానికి హాజరైయ్యారు. మంత్రి కాకాణి వచ్చిన సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రతి గడపకు వెళ్లి కుటుంబసభ్యులతో మమేకమవుతూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పధకాలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వినూత్నంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పధకాలు సక్రమంగా అందుతున్నాయా తెలుసుకోవడం, అందకపోతే కారణాలు వివరించి అర్హులందరికీ అవి అందే విధం గా ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తున్నామని మంత్రి ఈ సందర్భంగా తెలియజేశారు. ముత్తుకూరు మండల వాసులకు నాన్‌ఫిషర్‌మాన్ ప్యాకేజీని అందించామని, కొన్ని సాంకేతిక కారణాలతో సరిచేసి అందరికీ వారి ఖాతాలో జమచేస్తామని చెప్పారు. ఈ మూడేళ్ల కాలంలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేశామన్నారు. రానున్న రోజుల్లో మరింత ఎక్కువగా అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే 46సచివాలయాల ప్రాంతంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి పరిపాలన పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు మంత్రి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గండవరం సుగుణమ్మ, జడ్పీటీసీ సభ్యుడు వెంకట సుబ్బయ్య, తహాశీల్దార్ మనోహర్‌బాబు, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది, వివిధ మండలస్థాయి అధికారులు హాజరైయ్యారు.



# తెలుగు రాష్ట్రాల మీదుగా బెళగావీ - మణుగూరు మధ్య ప్రత్యేక రైళ్లు

**గుతకల్లు రైల్వే, జనవరి 11 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ ఈ నెల 17 నుంచి మార్చి 31 వరకు బెళగావి-మణుగూరు-బెళగానీల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లురైల్వే వర్గాలు తెలిపాయి. బెళగావి-మణుగూరు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు : బెళగావీ నుంచి మణుగూరు వెళ్లే నెంబర్ 07335 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 17 నుంచి మార్చి 30ల మధ్య ప్రతిరోజు మధ్యాహ్నం 1:10 గంటలకు బెళగావి నుంచి బయల్దేరి, ఖానాపూర్ 1:33/34, లోండా 2:08/10, ఆల్నవార్ 2:47/48, ధార్వాడ 03:28/30, హుబ్లీ సాయంత్రం 4:05/15, గదగ్ 05:10/12, కొప్పళ 6:00/02, హోస్పేట 06:40/45, తొరణగల్లు 07:23/25, దరోజీ 07:35/36, బళ్లారి 08:35/40, గుంతకల్లు రాత్రి 09:55/10:05, ఆధోని 10:54/55, కోసిగి 11:19/20, మంత్రాలయం 11:39/40, రాయచూరు అర్ధరాత్రి 12:01/03, కృష్ణా 12:19/20, యాద్గీర్ 12:49/50, చిత్తాపూర్ 02:04/05, మల్ఖాయిడ్ రోడ్ 02:14/15, సేరం 02:24/25, తాండూరు 2:49/50, వికారాబాద్ 3:34/35, లింగంపల్లి 4:08/10, సికింద్రాబాద్ తెల్లవారుజామున 05:25/40, భువనగిరి 06:14/15, జనగాం 6:41/42, ఖాజీపేట ఉదయం 07:43/45, వరంగల్లు 7:53/55, కె.సముద్రం 07:59/8:00, మహబూబ్‌బాద్ 08:59/09:00, డోర్నకల్ 09:23/25, భద్రాచలం 10:45/55, మణుగూరుకు మధ్యాహ్నం 12:50 గంటలకు చేరుకుటుంది. తిరుగు ప్రయాణంలో మణుగూరు నుంచి బెళగావి వెళ్లే నెంబర్ 07336

ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 18 నుంచి మార్చి 31 వరకు ప్రతి రోజు మధ్యాహ్నం 03:40 గంటలకు మణుగూరు నుంచి బల్దేరి భద్రాచలం సాయంత్రం 4:40/50, డోర్నకల్ 6:03/05, మహబూబ్‌బాద్ 06:19/20, కె.సముద్రం 6:31/32, వరంగల్లు 07:28/30, ఖాజీపేట 07:50/52, జనగాం 08:37/38, భువనగిరి 09:09/10, సికింద్రాబాద్‌కు రాత్రి 10:10/20 బేగం పేట 10:28/30, లింగంపల్లి 10:57/58, వికారాబాద్ 11:37/38, తాండూరు అర్ధరాత్రి 12:07/08, సేరం 12:34/35, మల్ఖాయిడ్ రోడ్ 12:44/45, చిత్తాపూర్ 12:54/55, యాద్గీర్ 02:29/30, కృష్ణా 03:04/05, రాయచూర్ తెల్లవారు జామున 03:39/40, మంత్రాలయం 04:04/05, కోసిగి 04:24/25,

ఆధోని 05:04/05, గుంతకల్లు ఉదయం 06:20/30, బళ్లారి 07:55/08:00, దరోజీ 08:27/28, తోరణగల్లు 08:38/40, హోస్పేట 09:25/30, కొప్పళ్ల 10:02/04, గదగ్ 10:53/55, హుబ్లీ 12:10/20, ధార్వాడ 12:48/50, ఆల్నవార్ 01:27/28, లోండా 02:16/18, ఖానాపూర్ 02:47/48, బెళగావీకు మధ్యాహ్నం 03:55 గంటలకు చేరుకుంటుంది.

# కాకాణి ఏ కేసుల్లోనూ తప్పించుకోలేడు

## టిడిపి నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

**నెల్లూరు జనవరి 11, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై ఉన్న ఏ కేసు నుండి ఎట్టి పరిస్థితుల్లో తప్పించుకోలేడని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెల్లడించారు. బుధవారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్‌లో సిబిఐ విచారణకు మరోసారి హాజరైయ్యారు. నెల్లూరు కోర్టులో జరిగిన చోరీ కేసు వివరణ కోసం ఆర్ అండ్ బి అతిధి గృహానికి చేరుకున్నారు. సిబిఐ నిర్మలాదేవి, ఏఎస్పీ అనంతకృష్ణలు వివరాలను సేకరించారు. సిబిఐ అధికారులు అడిగిన ఆకేసుకు సంబంధించిన డాక్యుమెంట్లు, ఒక పెన్‌డ్రైవ్‌ను సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వారికి అందించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి విలేఖరుల మాట్లాడుతూ నాకు నాలుగు ఇతర దేశాల్లో అవినీతి, అక్రమాలకు పాల్పడి సంపాదించిన సొమ్ముతో ఆస్తులు ఉన్నాయని 2016, డిసెంబర్ 23న పత్రికా విలేఖరుల సమావేశంలో నా కుటుంబం గురించి అసభ్యపదజాలంతో మాట్లాడడమే కాకుండా ఫేక్ డాక్యుమెంట్లుతో ఇతర దేశాలు ఆస్తులున్నాయని గోవర్ధన్‌రెడ్డి ఆరోపించిన అబద్ధపు వివరాలను సిబిఐకి అందించానని వివరించారు. అనంతరం తాను డిసెంబర్ 28న నేను గోవర్ధన్‌రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. కాకాణి పుణ్యమా అని సిబిఐ అధికారులతో రెండున్నర గంటలపాటు గడపడం జరిగిందని ఆయన అన్నారు. సిబిఐకి ఒక్క అబద్ధం కూడా చెప్పకుండా జరిగినది జరిగినట్లు వివరించడం జరిగిందని తెలిపారు. మళ్లీ ఒక వారంలో పిలుస్తామని తెలిపారని, సిబిఐ చేతిలో కాకాణి గోవర్ధన్‌రెడ్డి కేసు నడవడం ఆయన గొప్పతనమని ఎద్దేవా చేశారు. కాకాణిపై క్రిమినల్ కేసు కూడా త్వరలోనే ప్రారంభం కానుందని వెల్లడించారు. తాను పెట్టే ఏ కేసు నుండి కూడా కాకాణి తప్పించుకునేందుకు వీలు ఉండబోదని ఆయన చెప్పారు. ఒ రాజకీయ నాయకుడు ఈ స్థాయిలో ఉండి ఇతరుల కుటుంబాలను బజారు కీడ్చేందుకు ఇంతలా దిగజారడం దారుణమన్నారు. కాకాణి పాపం పండిందని, ఇక ఆ దేవుడు కూడా ఆయనను కాపాడలేడన్నారు. రాష్ట్ర హైకోర్టు ధర్మాసనం సుమోటోగా తీసుకోవడంతో ఈరోజు దేశంలోనే అత్యున్నత దర్యాప్తు సంస్థ సిబిఐ వద్ద కాకాణి కేసు నడుస్తోందన్నారు. గోవర్ధన్‌రెడ్డి జీవితంలో నిజం చెప్పడు, అబద్ధాలపుట్ట మీద పెరిగిన వ్యక్తన్నారు. తపు చేసిన ఎవరికైనా పాపం పండే రోజు ఒకటి వస్తుందన్నారు. అది కాకాణి విషయంలో త్వరలోనే నిజం కానుందన్నారు. ఒక రాజకీయ నాయకుడు కోర్టులో ఫైళ్ళు దొంగతనం చేయించడం, రాజకీయ ప్రత్యర్థి కుటుంబంపై నకిలీ పత్రాలు తయారు చేయించడం చరిత్రలో ఇదే తొలిసారన్నారు. కాకాణి గొప్పతనం సీఎం ప్రత్యక్షంగా చూడాలనుకుంటే సిబిఐకి ఇచ్చిన పెన్‌డ్రైవ్ చూడాలన్నారు. నేను పెట్టిన మూడు కేసుల్లో వెనక్కి తగ్గేదేలేదని ఆయన తెగేసి చెప్పారు.





# విద్యాలయాల్లో కన్నుల పండువగా సంక్రాంతి సంబరాలు

**జగ్గయ్యపేట, జనవరి 11, ప్రభాతవార్త :** పట్టణంలోని పలు విద్యా సంస్థల్లో ముందస్తుగా బుధవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విజ్రాన్, చేగు, వాగ్దేవి మహిళా కళాశాల, శ్రీవివాన్ గ్లోబల్ స్కూలు, శ్రీచైతన్య, లిటిలేంజిల్స్ పలు విద్యాలయంలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు ఆహ్లాదకర వాతావరణంలో తెలుగుతనాన్ని ఉట్టిపడేట్లు పల్లెటూరి వాతావరణాన్ని ఆవిష్కరిస్తూ నిర్వహించిన కార్యక్రమాలు అంబరాన్ని తాకాయి. ఈసందర్భంగా సంక్రాంతి విశిష్టతన విద్యార్థులకు వివరిస్తూ సూర్యుడు మకరరాశిలో ప్రవేశించే కాలాన్ని మకర సంక్రాంతి పర్వదినంగా జరుపుకుంటారని ఉపాధ్యాయులు అవగాహన కలిగించారు. బొమ్మల కొలువు, గొబ్బెమ్మలు, రంగవల్లులు, గాలిపటాలు, హరిదాసు, బుడబుక్కల, పల్లెపడుచు వేషధారణలతో చిన్నారులు ఆటపాటలతో ఉర్రూతలూగించారు. విద్యాలయ డైరెక్టర్ తన్నీరు సుధారాణి ఆధ్వర్యంలో జరిగిన ఈవేడుకల్లో ప్రిన్సిపాల్ సునీల్ పిడి, ఎన్ఎస్ సుధీష్, ఉపాధ్యాయులు, వాగ్దేవి మహిళా కళాశాల యాజమాన్య ప్రతినిధులు ముగ్గుల పోటీలను నిర్వహించగా శ్రీవివాన్ గ్లోబల్ స్కూలు ప్రతినిధులు బొమ్మల కొలువు, హరిదాసు కీర్తనలు, పతంగులు, నృత్యాలతో భోగి-సంక్రాంతి వేడుకలను సంప్రదాయక దుసు _లతో నిర్వహించి అలరించారు. చిన్నారులను భోగిపండ్లతో ప్రిన్సిపాల్ కీర్తి, విద్యాసంస్థ ఉపాధ్యాయులు దీవించారు. తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా సంక్రాంతి పండుగను ఉపాధ్యాయులు, బాలలు ఆహ్లాదకరంగా నిర్వహించారు. వాగ్దేవి మహిళా కళాశాల కరస్పాండెంట్ బుస్సా సరిత, ప్రిన్సిపాల్ బుస్సా సురేష్ ఆధ్వర్యంలో మన సంప్రదాయాలు, వ్యవసాయం, సంస్కృతి తదితర పండుగ విశేషాల గురించి అవగాహన కలిగించారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. చేగు విద్యాలయంలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రిన్సిపాల్ రాయపూడి నరసింహారావు ఆధ్వర్యంలో అందజేశారు.

# మిర్చి రైతుల సమస్యలపై వ్యవసాయ శాఖ దృష్టిపెట్టాలి

## నారా చంద్రబాబు నాయుడు



**మంగళగిరి, జనవరి 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని మిర్చి రైతుల కష్టాలపై టిడిపి అధినేత చంద్రబాబు స్పందించారు. మిర్చి రైతుల సమస్యలపై ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతుల సమస్యలపై వ్యవసాయ శాఖ అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు. మిర్చి రైతుల కష్టాలపై వ్యవసాయ శాఖ స్పందించాలని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు డిమాండ్ చేశారు. నల్ల తామర పురుగుతో మిర్చి రైతులు వరుసగా రెండో ఏడాది కూడా తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. పంటను కాపాడుకునేందుకు రకరకాల మందుల వాడకంతో పెట్టుబడి రెట్టింపు అవుతుందని వివరించారు. పురుగుమందుల ధరల నియంత్రణపై వ్యవసాయ శాఖ దృష్టి పెట్టాలని కోరారు. తామర పురుగు నివారణపై రైతులక తగిన సూచనలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# శ్రీశైల మహాపుణ్యక్షేత్రం దేవస్థానంలో ఇంటిపోరు

## దేవస్థానం, ధర్మకర్తల మండలి నడుమ రగులుకున్న వివాదాలు

## అవినీతి జరుగుతోందన్న ధర్మకర్తల మండలి అధ్యక్షుడు



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి 11, ప్రభాతవార్త:** శ్రీశైలం మహపుణ్యక్షేత్రం భక్తిపారవశ్యంకు నెలవు. నిత్యం భక్తులు పెద్ద సంఖ్యాలో తరలివస్తు ఆ శ్రీశైల భ్రమరాంబ సమేత, మల్లికార్జునస్వామివార్లను ఎంతో భక్తిశ్రద్దలతో దర్శించుకుంటున్నారు. భక్తులకు మెరుగైన సౌకార్యలకు, అబివృద్ది పనులకు పునాదులు వేస్తున్నామని చెప్తున్నా దేవస్థానం మరియు దర్మకర్తల మండలి నడుమ లుకలుకలు ఒక్కోక్కటిగా బయటకు పోక్కుతుండడం క్షేత్రంలో చర్చానీయాంశంగా మారింది. దేవస్థానం అదికారుల నడుమ, దర్మకర్తల మండలి మధ్య సయేధ్యా కోరత, కోల్డువార్ నడుస్తుందన్న విషాయాలు గుప్పుమంటున్నాయి. ఇందుకు నిదర్శనం బుదువారంనాడు దర్మకర్తల మండలి సమావేశ అనంతరం ఆద్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి తాను బసచేసే కాటేజి వద్ద మీడియాతో మాట్లడుతూ శ్రీశైలదేవస్థానంలో గత నవంబర్ నెలలో ఒక్క లడ్డూ తయారి ముడిసరుకుల కోనుగోల్‌లోనే రూ.42 లక్షలు తేడా వచి ్చందని మార్కెట్ దర కన్న తేడా వచ్చిందని వివరించారు. దానిపై కమీషనర్ దృష్టికి తీసుకుపోవడం జరిగిందని, గతంలో కూడా బోర్డు మీటింగులో కూడ టేండర్‌ను రద్దు చేసి ప్రత్యమ్నాయం చూసుకోని రద్దుపరచమని తెలియపరచడం జరిగిందని వేల్లడిపరిచారు. ఈ విషయంపై సంబందిత ఈఓను అడిగితే తమకు కమీషనర్ నుండి ఎటువంటి ఉత్తర్వులు అందలేదని తెలియపరిచారన్నారు. అదే విధంగా పలు అంశాలను కూడా వెల్లడిపరిచారు. ఇది అదికారుల నిర్లక్ష్యం అని, ఇంత దారానాన్ని మేము ఎక్కడ చూడలేదని చెప్పారు. ఆద్యక్షులు చెప్పకనే చెప్తూ దేవస్థానంలో అవినీతి జరిగిపోతందనే రితీలోనే వివరించారు. ఈ నేపధ్యాంలోనే దేవస్థానం ఈఓ ఎస్.లవన్న మాత్రం ఎటువంటి అవకతవకలు జరగటం లేదు అన్ని నిబందనల ప్రకారమే జరుగుతున్నాయని వెల్లడిపరచడం జరుగుతుంది. దేవస్థాన దర్మకర్తల నడుమ, దేవస్థానం అదికారుల మద్య ఇంకా ఎన్ని అవాంతరాలు దాగి ఉన్నాయే వెచిచూడాల్సి ఉంది. ఈ అంతర్గత పోరు ఒక్క సారిగా బయటపడడంతో మీడీయా మాధ్యామాలలో, దినపత్రికల్లో రావడంతో మరింత ముదిరి పాకానపడ్డాయినట్లాయింది. ఈ ఇంటిపోరును ఏ విధంగా దేవదాయశాఖ ఉన్నాతాదికారులు, ప్రభుత్వం ఏ విదంగా చక్కబెట్టుతుందో వెచిచూడాల్సి ఉంది.



# కనక దుర్గమ్మకు బంగారు కాసులపేరు

**ఇంద్రకీలాద్రి, జనవరి 11, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ కనకదుర్గమ్మకు తిరుపతికి చెందిన ఆర్ రామకృష్ణ భార్య సావిత్రమ్మ మరియు కుటుంబ సభ్యులు అమ్మవారి అలంకార నిమిత్తం 39 గ్రాముల బంగారు కాసులపేరును ఆలయ అధికారులకు విరాళముగా అందచేశారు. దాతలకు స్వామి అమ్మవార్ల దర ్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేసి, అమ్మవారి ప్రసాదము, శేషవస్త్రము, అమ్మవారి చిత్రపటము అందచేశారు.– విజయకీలాద్రిపై 26 నుండి 31వరకు శ్రీ శ్రీనివాసుని 6వ వార్షిక బ్రహ్మోత్సవాలు : ఇంద్రకీలాద్రికి ఆవలివైపు మూడు వైపుల కృష్ణానది ప్రవాహ తీరాన గుంటూరు జిల్లా, సీతానగరంలో అర్జునుడు తపమాచరించిన విజయకీలాద్రిపై పరమహంస పరివ్రాజకులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నశ్రీమన్నారాయణ రామానుజ జియర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ నెల 26 నుండి 31వరకు నిర్వహించే శ్రీ శ్రీనివాసుని 6వ బ్రహ్మోత్సవములో భాగంగా నిత్యం ఉదయం 5.30 గం॥ల నుండి మధ్యాహ్నము 12.30 వరకు సుప్రభాత సేవ, ప్రాత:కాలారాధన, నివేదన, గోష్టి, యాగశాలలో ద్వారతోరణ ధ్వజకుంభారాధన, వేద విన్నపములు చతుస్థానార్చన విశేష హోమములు, పంచసూక్త పరివార, ప్రాయశ్చిత్త హోమములు, నివేదన, నిత్య పూర్ణాహుతి, బలిహరణ, శాత్తుముఱై, ప్రసాదగోష్ఠి, సాయంత్రం 5 గం॥ నుండి 9.30 వరకు శ్రీ విష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణ, యాగశాలలో ద్వారతోరణ ధ్వజకుంభారాధన, చతుస్థానార్చన విశేష హోమములు, పంచసూక్త పరివార, ప్రాయశ్చిత్త హోమములు, నివేదన, నిత్య పూర్ణాహుతి, బలిహరణ, శాత్తుముఱై, ప్రసాదగోష్ఠి భగవత్ సేవలు గాక బ్రహ్మోత్సవ మొదటి రోజు 26న ఉదయం ఉత్సవారంభస్నపనము, సాయంత్రం అంకురారోపణ, వైనతేయ పతాధివాసము, 27న ఉదయం ధ్వజారోహణ, అగ్ని ప్రతిష్ట, వైనతేయ హోమం, సాయంత్రం భేదీపూజ, దేవతాహ్వానము, శేష వాహన సేవ సామూహిక లక్ష్మీ నారాయణ పూజ, 28న ఉదయం రదసప్తమి ప్రయుక్త ఆదిత్య హదయ పారాయణ, సూర్యప్రభ వాహన సేవ, కల్పవృక్ష వాహన సేవ సుదర్శన హోమం, సాయంత్రం హనుమద్ వాహన సేవ (నృత్య ప్రదర్శన) చంద్రప్రభ వాహన సేవ, 29న ఉదయం గజవాహన సేవ, కళ్యాణ మహోత్సవం, సాయంత్రం తదియా రాదన, 3 గంటల నుండి గరుడ వాహనంపై వేలాది మంది భక్తులచే విజయకీలాద్రి గిరిపరిక్రమణ, 30న ఉదయం తిరుమంజన సేవ, హయగ్రీవ హోమం, సమాశ్రయణము ఉంటుందన్నారు.

# తెలుగు రాష్ట్రాలకు వందే భారత్ హై స్పీడ్ రైళ్ల కేటాయింపు

## - విశాఖపట్నం-సికింద్రాబాద్‌ల మధ్య తొలి సర్వీసు 19 నుంచి ప్రారంభానికి సన్నాహాలు

**గుంతకల్లు రైల్వే, జనవరి 11 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న వందే భారత్ హై స్పీడ్ రైళ్లకు సంబంధించి రైల్వే శాఖ శుభవార్త చెప్పింది. రైల్వే బోర్డు అభిజ్ఞ వర్గాల సమాచారం మేరకు తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం ముందుగా విశాఖపట్నం-సికింద్రాబాద్- విశాఖపట్నంల మధ్య తొలి వందే భారత్ హైస్పీడ్ రైళ్లను నడపాలని రైల్వే శాఖ నిర్ణయించింది. ఈ మేరకు రైల్వే బోర్డు సెక్రటేరియట్ యాంత్రిక విభాగం (కోచింగ్) సంచాలకులు సుమన్‌కుమార్ తంతి, ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ, తూర్పు తీర, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్లకు అధజకారికంగా తెలిపారు. స్వాతంత్ర్య భారతావని 75వ వసంతాలను ఆజాదికా అమృత్ మహోత్సవం పేరిట ఘనంగా జరుపుకుంటున్న ప్రస్తుత తరుణంలో రైల్వే మంత్రిత్వశాఖ, దేశ వ్యాప్తంగా అత్యాధునిక యాంత్రిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన 75 వందే భారత్ హై స్పీడ్ రైళ్లను ప్రవేశ పెట్టాలని నిర్ణయించింది. ఈ క్రమంలో తూర్పు తీర, దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో 16 బోగీలతో కూడిన రైలు ఫార్మేషన్‌ను కేటాయించింది. ఈ ఫార్మేషన్ రేక్‌ను దక్షిణ మధ్య రైల్వే పంపవలసిందిగా ఆయన తన లేఖలో పేర్కొన్నారు. ఏమైనా ఈ నెల 19 నుంచి తెలుగు రాష్ట్రాల్లోని విశాఖపట్నం-సికింద్రాబాద్-విశాఖపట్నం వందే భారత్ హై స్పీడ్ రైళ్లను ప్రారంభించేందుకుగాను దక్షిణ మధ్య రైల్వే జోనల్ ధ్రాన కార్యాలయమైన రైల్‌నిలయంలో రైళ్ల నిర్వహణ, వాణిజ్య, యా ంత్రిక, సాంకేతిక, విద్యుత్ నిర్వహణ, రైలుమార్గాల నిర్వహణ తదితర విభాగాలు సన్నాహాలు చేస్తున్నారు. విశాఖపట్నం-సికింద్రాబాద్-విశాఖపట్నంల మధ్య తిరిగే వందేభారత్ హైస్పీడ్ రైళ్లకు మార్గ మధ్యంలో రాజమండ్రి, విజయవాడ, ఖాజీపేట రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల సౌకర్యార్థం హాల్టింగ్ /స్టాంపింగ్ కల్పించనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# బెజవాడ ప్రజాప్రతినిధుల కోర్టుకు కడప ఎంపిలు

## అవినాష్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డిల హాజరు

## వివేకా హత్య కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న శివశంకర్‌రెడ్డి

## ధర్నా కేసులో హాజరైన వైనం

**విజయవాడ క్రైం, జనవరి 10, ప్రభాతవార్త:** బెజవాడ లోని విజయవాడ ప్రజా ప్రతినిధుల కోర్టుకు కడప ఎంపీ అవినాష్‌రెడ్డి, దేవిరెడ్డి శివ శంకర్‌రెడ్డిలు హాజరయ్యారు. 2015లో తొం దూరు వద్ద జరిగిన ధర్నా కేసులో వీరిద్దరితో పాటు 80 మంది వైసిపి కార్యకర్తలపై కేసు నమో దైంది. కాగా ప్రస్తుతం శివశంకర్‌రెడ్డి వివేకా హత్య కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. ఆ కేసులో ఎపికి చెందిన ఎంపీ అవి నాష్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి విజయవాడ లోని ప్రజా ప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. శివ శంకర్‌రెడ్డి వివేకా హత్య కేసులో రిమాండ్ ఖైదీగా ఉండటంతో ఆయన్ను కడప జైలు నుండి తీసు కొచ్చి విజయవాడ కోర్టులో హాజరు పర్చారు. కేసును పరిశీలించిన న్యాయమూర్తి విచారణ నిమిత్తం కేసును ఈ నెల 23కు వాయిదా వేశారు.



## 24,25న నిరసన కార్యక్రమాలు

**చింతపల్లి జనవరి 11ప్రభాతవార్త**

ఈనెల 24,25 తేదీలలో అంగన్వాడీ ప్రాజెక్ట్ కార్యాలయాల ముందు నిరసన కార్యక్రమం చేపడుతున్నామని సిఐటియు అల్లూరు జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నా రు. బుధవారం చింతపల్లిలో అంగన్వాడీ ప్రాజెక్ట్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా స్కీం వర్కర్లు కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఫేషియల్ నమోదు ప్రవేశపెట్టి ఇబ్బందులు పాలు చేస్తుందని తెలిపారు. కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని పోరాడుతుంటే సభలు, సమావేశాలు, రద్దు చేస్తూ జీవో నెంబర్ వన్ ఇవ్వటానికి ప్రభుత్వం నిజస్వరూపం అర్థమైందని తెలిపారు. అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు రూపాయలు ఇవ్వాలని జీతంలో సగం పెన్షన్ ఇవ్వాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్‌గా చేసి మినీ వర్కర్లను నియమిస్తూ హెల్పర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల మీద జనవరి 24,25న అన్ని ప్రాజెక్టు కార్యాలయ ముందు నిరసన కార్యక్రమాలు చేస్తామని ఆయన తెలిపారు. అంగన్వాడీ యూని యన్ నాయకులు రాములమ్మ అక్కమ్మ శాంతి సత్యవతి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విరివిగా విరాళాలు ఇచ్చి ప్రజా ఉద్యమాలకు అండగా నిలవండి

**సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటరమణ, అల్లూరి జిల్లా కార్యదర్శి సత్యనారాయణ**

**చింతపల్లి జనవరి 11 ప్రభాతవార్త**



విరివిగా విరాళాలు ఇచ్చి ప్రజా ఉద్యమాలకు అండగా నిలవాలంటూ భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ, అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణలు అన్నారు. స్థానిక మండల కార్యదర్శి పేట్ల పోతురాజు ఆధ్వర్యంలో రెండు బృందాలుగా విడిపోయి చింతపల్లి వారపు సంతలో మాస్ కలెక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజలే భారత కమ్యూనిస్టు పార్టీకి అండగా ఉంటారన్న బలమైన విశ్వాసంతో 1925 డిసెంబర్ 26న పార్టీ ఆవిర్భావం మొదలు ప్రజల ఆర్థిక, హార్దిక సహకారంతో నేటికీ 98 ఏళ్లుగా భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజల విరాళాలతోనే దిగ్విజయంగా ముందుకు సాగుతుందన్నారు. అధికారం ఉన్నా లేకున్నా నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాలతో దేశంలోని ఆర్థిక సామాజిక సాంస్కృతిక రంగాల్లో మార్పుల కోసం మార్గం చూపుతూ సిపిఐ పార్టీ ముందుకెళుతుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మొట్టడం రాజబాబు, షేక్ రహిమాన్ (బుజ్జి), చింతపల్లి మాజీ ఉపసర్పంచ్ గంజారి రమణ, ఇరువాడ దేముడు, రాజశేఖర్, కే.రాజు, సీనియర్ నాయకులు చిన్నయ్య, కుజ్జన్న పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## కిముడుపల్లిలో సంక్రాంతి పండుగ ఏర్పాట్లు

**సంక్రాంతి భారీజం.. ఆయుధాలు ప్రదర్శన**

**పాడేరు, జనవరి11,ప్రభాతవార్త**

పెదబయలు మండలం కిముడు పల్లి పంచాయితీ కేంద్రంలో సంక్రాంతి పండుగను నిర్వహించనున్నామని ఉద్యోగుల సంఘం జిల్లా మాజీ అధ్య క్షులు, ఆదివాసీ జేఏసీ సలహాదారులు కోడా సింహాద్రి పేర్కొన్నారు. సంక్రాం తి పండగ సందర్భంగా గ్రామంలో బ్రిటీష్ వారి కాలం నాటి పురాతన ఆయుధాలు ప్రదర్శించ డం జరుగుతుందని కోడా సింహాద్రి వెల్లడించారు. 14న శనివారం భోగి పండుగ రోజు ఉద యం 10గం.ల నుంచి ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు కల్చరల్ ఆక్టివిటీస్ నిర్వహించనున్నా మని అలాగే రాత్రి భోగి మంట వేయనున్నామని, 15వ తేదీ ఆదివారం సంక్రాంతి పండగ రోజు న ఉదయం 11గం.ల నుంచి సింగటీ ఆట గ్రామ పూర్వ ఆచార సంప్రదాయాలు ప్రకారం జరు పుతున్న సింగటీ పాటలతో అతివైభవంగా సింగటీ ఆట పాటలు జరుపనున్నామని, 16న సోమ వారం కనుమ పండుగ రోజు బుడియా, అనేక రకాల వేషధారణతో ప్రతి ఇంటి ఇంటికి వెళ్ళి తన వేషపాత్రలతో బుడియా చేయడం జరుగుతుందని సింహాద్రి తెలిపారు. 17న మంగళ వారం 9గంటల నుంచి దుర్గ (కత్తులు) ఆట, బారిజ్జం (గ్రామంలో ప్రతి పూజారి ఇళ్లలో ఉన్న దుర్గ (కత్తులు)ను గ్రామ సావడి వద్దకు తీసుకొచ్చి వాటికి ఆచార సంప్రదాయకంగా పూజలు చేసి దుర్గ (కత్తులు)ను ఆడించటం ప్రదర్శన చేయడం జరుగుతుందన్నారు. అనంతరం బుడి య వేషా పాత్రదారులతో గ్రామ సావడి వద్ద వేష పాత్రలు ప్రదర్శించ నున్నామని ఆయన తెలి పారు. అనంతరం సావడి వద్ద అన్నప్రసాద భోజనాలు కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. 18వ తేదీ బుధవారం గొట్టి పండుగ (నూతన సంవత్సరంలో గ్రామ మంచి చెడులు, కొత్త నిర్ణయాలు, నియమాలు, కొత్తగా మార్పులు చేర్పుల విషయాలు కోసం గొట్టి పండుగ నిర్వహించనున్నా మన్నారు. ఈ సంక్రాంతి బారిజ్జం పండుగలో ఎటువంటి ఇతర బయట ప్రోగ్రాములు ప్రదర్శిం చబడవని కేవలం గ్రామంలోని పూర్వ ఆచారాల ప్రకారమే చక్కటి ఆట పాటలతో అతివైభవంగా నిర్వహించనున్నామని సింహాద్రి అన్నారు. అలాగే మంచిగా తమ వేషధారణలు ప్రదర్శించిన వారికి నగదు, వస్తు రూపంలో బహుమతులను పెద్దలు, అతిధులు చేతుల మీదుగా అందజేయ నున్నామని కోడా సింహాద్రి తెలియజేశారు.

## జగనన్న తోడు ఆరవ విడత ఆర్థిక సహాయం

**రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి**

**పాడేరు, జనవరి 11,ప్రభాతవార్త**



అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి వెల్ల డించారు. బుధవారం జగనన్న తోడు, ఆరవ విడ త ఋణాలు పంపిణీ, లబ్ధిదారులకు వడ్డీ జమ కార్యక్రమాన్ని విజయవాడ నుండి ఆయన వర్చు వల్ విధానంలో లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేశారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రం లో చిరు వ్యాపారులు రుణాలు తీసుకొని సకాలంలో రుణాలు చెల్లించిన వారికి తిరిగి జగనన్న తోడు పథకాన్ని అందిస్తున్నట్లు పేర్కొన్నారు. చిరు వ్యాపారం చేసుకుంటున్న అక్క చెల్లెమ్మలలో ఎవరైనా అర్హత ఉండి జగనన్న తోడు అందకపోతే అధికారులను సంప్రదించి తిరిగి పొందవచ్చ న్నారు. బుధవారం జిల్లాలో 4349 మంది లబ్ధిదారులకు 8.25 లక్షలు జిల్లాలో 4349 మంది లబ్ధిదారులకు రూ.8,25,336 వడ్డీని ప్రభుత్వం తిరిగి చెల్లించింది. అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ చేతు ల మీదుగా చెక్కును పంపిణీ చేశారు. అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తోపుడు బళ్ళు, సాంప్రదాయ వృత్తి కళాకారులు, ఫుట్‌పాత్ లపై వ్యాపారాలు చేసుకుంటున్న వారు, తల మీద గం పలో వస్తువులు మోస్తూ అమ్ముకునే వారు, సైకిల్, మోటార్ సైకిల్, ఆటోలపై వెళ్లి వ్యాపారం చేసుకుంటున్న వారు, చేతి వృత్తిదారులు, కళాకారులు, తదితర వ్యాపారులు తమ రోజువారీ వ్యాపార అవసరాల కోసం అధిక వడ్డీ చెల్లిస్తున్నారని, అటువంటి భారం లబ్ధిదారులపై పడకుం డా, వారి ఆదాయాలను మెరుగుపరచడానికి రూ.10,000లు సున్నా వడ్డీ రుణాలు అందిస్తున్నట్లు వివరించారు. ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు, డీఆర్డీఏ పీడీ వి.మురళి, డీపీఎం ఎస్.నైకురు రావు, ఏరియా కోఆర్డినేటర్ కృష్ణారావు, ఏపీఎంలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

**గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ వి.కొండలరావు, సూపరింటెండెంట్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో**

## ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులతో చర్చలు

**24వ రోజు రిలే నిరాహార దీక్షలు**

**పాడేరు,జనవరి11,ప్రభాతవార్త**




గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ వి.కొండల రావు, సూపరింటెండెంట్ బాబు శ్రీనివాసరెడ్డి ఆధ్వ ర్యంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులకు ఐటీ డీఏలో చర్చలకు పిలవడం జరిగిందని కన్వీనర్ కన్వీ నర్ కూడ రాధాకృష్ణ పేర్కొన్నారు. 13 డిమాండ్ల మీద సుదీర్ఘంగా రెండు గంటలపాటు ప్రజా సం ఘాల ఐక్యవేదిక నాయకులతో చర్చలు జరిపామన్నారు. 24 రోజులుగా దీక్షలు చేస్తున్నప్పటికీ 13 డిమాండ్లపై సుదీర్ఘంగా చర్చించి చర్చించిన అనంతరం, ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయ కులతో చర్చించిన అంశాలపై ఉన్నత అధికారులతో చర్చిస్తామని, అధికారులతో చర్చించిన తర్వాత మళ్లీ మీకు విషయం చెప్తామని డీడీ, సూపరింటెండెంట్ ప్రజా సంఘ నాయకులకు తెలి పారన్నారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కూడ రాధాకృష్ణ కో-కన్వీనర్ ప్రభుదాస్ మాట్లా డుతూ మేం ప్రతిపాదించిన క్రింది కి పొందుపరచిన, డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించామన్నారు. గిరిజన విద్యాసంస్థల్లో ప్రవే శాన్ని నిరాకరిస్తూ గిరిజన సంక్షేమ ముఖ్య కార్యదర్శి జారీ చేసిన సర్క్యులర్ తక్షణమే రద్దు చేయా లని, ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, పాడేరు ఐటీడీఏ పీఓ రోణంకి గోపాలకృష్ణను సరెండర్ చేసేంతవరకు ఉద్యమం ఆపేది లేదని, ప్రభుత్వం స్పందించకపోతే, ఉద్యమం మరింత తీవ్ర తరం చేస్తామని వారు హెచ్చరించారు. ప్రజా సంఘాల వేదిక నాయకులు చిన్నారావు, బత్తిరి నరేష్, కంబిడి అతకమూరి, ఆదివాసీ ఐక్యవేదిక నీలకంఠం పాల్గొన్నారు.

## నిబంధనలను ఉల్లంఘించిన 26 బస్సులపై కేసులు నమోదు

**రూ.1.44లక్షల వసూలు -ఈ నెల 9 నుంచి 11 వరకు మొత్తం 71 కేసులు నమోదు అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు**

**మాధవధార, జనవరి 11 ప్రభాతవార్త**



సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రైవేటు బస్సులపై ప్రత్యేక తనిఖీలు కొనసాగింపుగా ఈ నెల 11న తనిఖీలు నిర్వహించి వివిధ రకాల నిబంధనలను ఉల్లంఘించిన 26 బస్సులపై కేసులు నమోదు చేయడం జరిగిం దని, నిబంధనలను ఉల్లంఘించిన మొత్తం 71 బస్సులపై కేసులు నమోదు చేసి 3 బస్సు లను సీజ్ చేయడం జరిగిందని, ఈనెల 17 వరకు ప్రతీ రోజు కూడా ప్రైవేటు బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, దీని కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని అధిక ఛార్జీలు వసూలు చేసిన ప్రైవేటు ఆపరేటర్లపై వసూలు చేస్తే రవాణా శాఖ కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని ఉప రవాణా కమిషనర్ జిసి రాజారత్నం తెలిపారు.

## హైడ్రోపవర్ ప్రాజెక్టు రద్దు చేసే వరకు ఉద్యమం

**పాడేరు, జనవరి11,ప్రభాతవార్త**



గిరిజన ప్రాంత అడవులను హైడ్రోపవర్ ప్రాజెక్టు పేరుతో అదానీ పరం కానివ్వమని గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అప్పలనర్స పేర్కొ న్నారు. పాడేరు ఐటిడిఏ ఎదురుగా హైడ్రోపవర్ ప్రాజె క్టు పేరుతో అడవులను కబ్జా చేయడానికి ప్రయత్ని స్తున్న కార్పొరేట్ సంస్థ యజమాని అదానీ దిష్టిబొమ్మని దగ్ధం చేశారు. గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అప్పలనర్స మాట్లాడుతూ అల్లూరి ఏజెన్సీలో గ్రీన్ ఎనర్జీ పేరుతో 15 వేల ఎకరాల పచ్చటి అడవిని, రిజర్వ్ ఫారెస్టు కార్పొరేట్ సంస్థ అదాని, శిరిడి సాయి ఎలక్ట్రికల్ లిమి టెడ్ వారికి హైడ్రోపవర్ ప్రాజెక్ట్ పేరుతో అప్పగించడని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రంలో అదానీ గ్రీన్ ఎనర్జీకి సుమారు 75వేల ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కట్టబెడు తుందని, ఉద్యోగం ఉపాధి కల్పిస్తామని మాయమాటలు చెబుతున్నారే తప్ప నేటికీ అధానీ కం పెనీ గత ఎనిమిదేళ్లలో రెండు లక్షల పదివేల ఎకరాల భూమిని రాష్ట్రంలో పొందినప్పటికీ నేటికీ పరిశ్రమలు ఎక్కడ ప్రారంభించలేదని, ఉపాధి కల్పించలేదని అదే పరిస్థితి నేడు ఆదివాసి గిరి జన ప్రాంతంలో వస్తుందని అన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఏకపక్షంగా గత రెండు సంవ త్సరాల నుండి హైడ్రోపవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం దొంగచాటుగా టూరిస్ట్‌ల పేరుతో సర్వే నిర్వహించారు. సర్వే రిపోర్ట్‌ను పర్యావరణ ప్రభావాన్ని గిరిజన హక్కులు చట్టాలను ఐదో షెడ్యూ ల్ నిబంధనలను పరిశీలించకుండా ఏకపక్షంగా చాకచక్యంగా అదాని శిరిడి సాయి కంపెనీలకు హైడ్రోపవర్ ప్రాజెక్టు పేరుతో 2021 డిసెంబరు 21న ఆగమేఘాలపై అనుమతులు జారీ చేయ డం, కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలియజేయడంతో ఉద్దేశపూర్వకంగానే ఆదివాసి సంపదను కొల్లగొట్టడానికి జరుగుతున్న చర్యగా భావిస్తున్నామన్నారు. గిరిజన ప్రాంతంలో ఐ.టి.డి.ఏ అను మతి లేకుండనే రహస్య సర్వే నిర్వహించడంపై గిరిజన తరపున ఐటీడీఏ న్యాయపరమైన చర్య లకు దిగకుండా మౌన వహించడం సరిహద్దు కాదన్నారు. సిఐటి నాయకులు ఎల్.సుందర్రావు గిరిజన సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి కూడా రాధాకృష్ణ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కొర్ర ప్రభుదాస్ చిన్నారావు నరేష్ పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు : పాడేరు సిఐ సుధాకర్

**పాడేరు, జనవరి11,ప్రభాతవార్త**



ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగలో దొంగతనాలు, కోడి పందాలు, పేకాట, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రశాంత వాతావర ణంలో పండుగ జరిగేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పాడేరు పోలీస్‌సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సుధాకర్ పేర్కొన్నారు. పాడేరు సిఐ సుధాకర్ మాట్లాడుతూ ప్రజలు సంక్రాంతి పండుగ వేళలో ఎటువంటి దొంగతనాలు, నేరాలు జరగకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మీరు మీ సొంత ఇంటికి లేదా మైదాన ప్రాంతాలకు వెళ్ళినప్పుడు మీ ఇంటికి తాళాలు వేసుకుని వెళ్లా లని, మీ ఇంట్లో ఉన్న విలువైన వస్తువులను, సామాగ్రిని మీ వెంట తీసుకొని వెళ్లాలని, లేదా బ్యాం క్ లాకర్లో పెట్టుకోవాలని సిఐ సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించినప్పుడు పోలీసు లకు త్వరగా సమాచారం ఇవ్వాలని, పండుగ వేళలో ఎటువంటి జూదానికి పాల్పడరాదని ఆ విధంగా జూదానికి అడడం వలన ఉన్న డబ్బులు పోగొట్టుకొని నష్టపోవద్దన్నారు. జూ దాలు ఆడి పోలీసులు చిక్కి కేసులు, జైలు పాలు కావద్దని సిఐ హెచ్చరించారు. పాడేరు పరిసర ప్రాంతాలలో పై సూచనలను ఆటోలో మైక్ సిస్టమ్ ద్వారా కూడా రెండు రోజుల నుండి ప్రజలకు తెలియజేస్తు న్నామన్నారు. దొంగతనాల నివారణకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసి, ప్రస్తుతం ఉన్న బీట్స్‌లో సహా రెండు బీట్లు ఎక్కువ వేస్తున్నామన్నారు. అనుమానితులపై నిఘా పెంచామని ప్రజలంతా పోలీస్ శాఖ చేసిన సూచనలను పాటించి సంక్రాంతి పండుగను సరదాగా కుటుంబ సభ్యులతో జరుపు కోవాలని సిఐ సుధాకర్ పేర్కొన్నారు.



## ఇండ్ల పట్టాలు పంపిణీ

**దేవీపట్నం, జనవరి 11 ప్రభాతవార్త**

దేవీపట్నం మండలంలో దేవిపట్నం పంచాయితీకి సం బంధించి 100 అదనపు పీడీఎఫ్‌లకు ఆర్ అండ్ ఆర్ ఇండ్ల పట్టాలు శాసన సభ్యురాలు ధనలక్ష్మి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవీపట్నం ఎంపీపీ, జడ్పీటిసి, సర్పంచులు ఎంపీటీసీలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్యులు అంకిత భావంతో పనిచేయాలి:ఎంపీపీ బోదెపు గోవింద్

**యలమంచిలి, జనవరి 11 ప్రభాతవార్త**



మండలంలో గల రేగుపాలెం గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం బుధవారం స్థానిక ఎంపీపీ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ బోదెపు గోవింద్ సమ క్షంలో జరిగింది. ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే యూ.వి.రమణమూర్తి రాజు(కన్నబాబు) ఆదేశాలతో యలమంచిలి పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలియజేయడంతో ఆయన ఆదేశాలను అనుసరిస్తూ 'సి' గ్రేడ్‌లో ఉన్న ఆసుపత్రిని 'బి'గ్రేడ్ వరకు తీసుకురాగలిగానని అలాగే రేగుపాలెం ఆసుపత్రికి తాను చైర్మన్‌గా వ్యవహరుస్తున్నందున పూర్తి బాధ్యత తీసుకుంటున్నానని, ఇప్పటికే ఆసుపత్రి నిర్వహణకి సంబంధించి పలు సమస్యలు తన దృష్టికి వచ్చాయని త్వరలోనే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత కూడా అంతంత మాత్రంగానే ఉండటంతో స్వీపర్‌పై అసహనం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో నిర్వహిస్తున్న పలు రికార్డులను తనిఖీ చేసిన ఆయన తీర్మానం పుస్తకంలో ముందు నిర్వహించిన సమావేశానికి సంబంధించి ఎవరి సంతకాలు లేకపోవడంతో ఆ తీర్మాన కాపీని రద్దు చేయాలని ఆదేశించారు. ఆయుష్ డాక్టర్‌ని తన విధులకు హాజరయ్యే విషయంలో ఎంపీపీ ప్రశ్నించగా తాను ప్రతీ రోజు వస్తున్నట్టు చెప్పడంతో ఎంపిపిగా తానే స్వయంగా వచ్చిన రెండు సార్లు మీరు లేరని ఆయనతో అన్నారు. దీనితో డాక్టర్ తీవ్రస్వరంతో సమాధానాన్ని చెప్పారన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, ఇన్‌ఛార్జ్ డాక్టర్ ఎం.శిరీషా, రేగుపాలెం సర్పంచ్ రాజాన వెంకటమహాలక్ష్మి, కొత్తలి సర్పంచ్ మర్రి రామలక్ష్మి, వైసిపి రూరల్ పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాధ్, ఆసుపత్రి ఫార్మాసిస్టు సుబ్బారావు, ఆసుపత్రి వైద్య సిబ్బంది, వైసీపీ నాయకులు మర్రి రాజు, వాసు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలో చోరీ

**యలమంచిలి, జనవరి 11 ప్రభాతవార్త**

యలమంచిలి పట్టణంలో దిమిలి రోడ్‌లో పాతవీధిలో ఉన్న విజ్ఞాన భారతీ ప్రైవేటు పాఠశాలలో మంగళవారం రాత్రి చోరీ జరిగినట్లు టౌన్ ఎస్సై కె.సాపినాయుడు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పాతవీధిలో గల విజ్ఞాన భారతీ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో మంగళవారం రాత్రి దొంగలు ప్రవేశించి అక్కడున్న సిసి కెమెరాలు ధ్వంసం చేసి, లాప్టాప్, రూ.30 వేల రూపాయలు నగదు దొంగిలించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ బషీర్‌అహ్మద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## డిపాజిట్‌లపై అవగాహన శిబిరం

**మాడుగుల జనవరి 11 ప్రభాతవార్త**

మాడుగుల సహకార కేంద్ర బ్యాంకు బ్రాంచ్ కార్యా లయంలో అమలు చేస్తున్న డిపాజిట్లపై బ్రాంచ్ మేనే జర్ కే.మహేష్ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన శిబిరం నిర్వహించారు. అలాగే టిడిఎస్‌పై కూడా ఖాతాదారులకు అవగాహన కల్పించారు. మాడుగుల సహకార సంఘ అధ్యక్షుడు పెరుమాళ వెంకట్రావు మాట్లాడుతూ సహకార కేంద్ర బ్యాంకులో డిపాజిట్లు చేయాలని కోరారు. అలాగే బ్యాంకులో ఖాతాలో ఉన్న వారందరూ పాన్ కార్డులను వారి సహకార సంఘాలకు అందజేయాల ని కోరారు. సూపర్‌వైజర్ రామ అప్పారావు, వివిధ సంఘాల సీఈవోలు పాల్గొన్నారు.

## గెడ్డబడిలో వివేకానంద జయంతి ఉత్సవాలు

**మాడుగుల జనవరి 11 ప్రభాతవార్త**



మాడుగులలో గెడ్డబడి అనబడే మండల ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వామి వివేకా నంద జయంతి ఉత్సవం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యుడు ఎస్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరి గిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు భారత జాతీ య గీతాలు స్వామి వివేకానంద జాతికి అందించిన విషయాలు, రంగురంగుల ముగ్గులు గాలి పటాలతో విద్యార్థులు ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ వి కొండాజీ, వాసవి క్లబ్ అధ్యక్షుడు పి.బలరాం, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులకు పాయసం, మిఠాయిలు పంపిణీ చేశారు.

## గాదిరాయి పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**మాడుగుల జనవరి 11 ప్రభాతవార్త**



మాడుగుల మండలం గాదిరాయి ప్రాథమిక పాఠశాలలో బుధవారం సాయం త్రం సంక్రాంతి సంబరాలు ఉత్సాహంగా ఉల్లాసంగా జరిగాయి. పాఠశాల ఉపాధ్యా యుల ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ రకాల సంక్రాంతి వేషధారణలు, వెంకటే శ్వర స్వామి గోదాదేవి వేషధారణలు, హరిదాసు, సోదమ్మ వంటి వివిధ రకాల వేషధారణతో అలాగే భోగి పండుగ, సంక్రాంతి ముగ్గులు వేసి సంబరాలు ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు. కోప్పోజు శ్రీనివాసరావు, ఈగల వెంకట అన్నపూర్ణ, గోక పద్మా రావు, తాటికొండ సోమునాయుడు మాస్టారు, గంజి భానుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం చొరవతో బైలపూడిలో బోర్ ఏర్పాటు

**మాడుగుల, జనవరి11 ప్రభాతవార్త**



డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు మరొకసారి బైలపూడి గ్రామంపై తనకున్న అభిమానాన్ని చూపిస్తూ ఇదివరకు ఇచ్చిన బోర్లతో పాటు ఎంపీపీ గ్రాంట్ నుంచి మరొక బోర్ మంజూరు చేశారు. ఈ బోర్‌ను బైల పూడి గ్రామంలో ముత్యాలమ్మ తల్లి చెట్టు దగ్గర బూడి ముత్యాలనాయుడు ఆదేశాల మేరకు బుధవారం ప్రారంభించారు. బైలపూడి గ్రామంపై మంత్రి చూపిస్తున్న ఆధార అభిమానులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. బైలపూడి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## చోడవరం వాసవి యూత్ నూతన కార్యవర్గ ఎన్నికలు

**చోడవరం జనవరి 11 ప్రభాతవార్త**



చోడవరం వాసవి యూత్ క్లబ్ నూతన పాలకవర్గ ఎన్నికలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. సందర్భంగా 2023 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వ హించారు. 2022 పీఎస్టీలు తమ నిర్వహణ బాధ్యతలను ముగిస్తూ గత సంవత్సరంలో కార్యక్రమాలను విజయవంతం గా నడిపించిన డైరెక్టర్స్ అందరికి చిరు సత్కారం చేసి జ్ఞాపి కలు, బహుమతులను అందజేశారు. అలాగే ఇన్‌చార్జిలుగా వ్యవహరించిన వారందరికీ జ్ఞాపికలు అందజేశారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షునిగా కేసిజిఎఫ్ శ్రేయోభిలాషి కొల్లూరు మణికుమార్, కార్యదర్శిగా కేసిజిఎఫ్.కేతవరపు రామకృష్ణ, కోశాధికారిగా త్రీస్టార్ కేసీజీఫ్ పూసర్ల కిరణ్ బాధ్య తలు చేపట్టారు. అనంతరం 2023 నూతన పాలకవర్గంలో ఎన్నికైన 16 మంది సభ్యులచే ప్రమా ణ స్వీకారం చేయించారు. నూతన అధ్యక్షులు కొల్లూరు మణికుమార్ తన తొలి పలుకులో 2023 బుక్ ఆఫ్ ఈవెంట్స్‌లో సేవా కార్యక్రమాలతో పాటు స్థానిక చోడవరం శ్రీ వాసవి అమ్మ వారి దేవాలయంలో ప్రతిరోజు ప్రసాద వితరణ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఉదయం ఏడు నుంచి తొమ్మిదిన్నర గంటల వరకు దేవాలయంలోకి వచ్చే భక్తులకు ప్రసాదం అందు బాటులో ఉండేలా కార్యక్రమాన్ని రూపొందించారు. ప్రతి శుక్రవారం అమ్మవారికి యూత్ క్లబ్ తరఫునుండి పూలమాలను అందించడం జరుగుతుందని తెలిపారు. క్లబ్ సేవ కార్యక్రమంలో భాగంగా పేదలకు బియ్యం, దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా తక్షణ మాజీ గవర్నర్ గోల్డెన్ స్టార్ కేసిజిఎఫ్ శ్రీనాథ శ్రీను క్యాబినెట్ కార్యదర్శి శ్రీనాథు మధు, క్యాబినెట్ ట్రెజరర్ కడిమి శెట్టి పివి స్వామి హాజరై సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్య క్రమ అధి కారిగా జిల్లా గవర్నర్ వాసవి దాత, శ్రేయోభిలాషి పులవర్తి సత్యవరహాలరావు హాజర య్యారు. ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ మల్టిపుల్ ఉపాధ్యక్షుడు కలగర్ల శేషగిరిరావు విచ్చేశారు. కార్యక్ర మంలో పాల్గొన్న సభ్యులందరికీ 2022 ప్రెసిడెంట్ పూసర్ల రామకృష్ణ, సెక్రెటరీ బత్తుల శ్రీని వాస్, ట్రెజర్ మణికొండ చక్రవర్తి సహకారంతో జ్యూట్ బ్యాగులను అందించారు. ప్రమాణ స్వీకా ర కార్యక్రమాన్ని రికాన్ వలే నిర్వహించారని తక్షణ మాజీ గవర్నర్ శ్రీనాథ శ్రీను కొనియాడారు.

## ఎం.కోడూరులో దోమల నివారణ చర్యలు

**మాడుగుల జనవరి 11 ప్రభాతవార్త**

మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామంలోపెరుగుతున్న మురికి కాలువలు వల్ల రోజు రోజుకి దోమలు అధికంగా పెరుగుతున్నాయి. దోమలు కాటు వలన డెంగ్యూ, మలేరియా, టైఫా యిడ్ వంటి అనేక రకాల వ్యాధులు ప్రబలే విషయం అందరికి తెలిసిందే. అయితే మండలంలో ఎం.కోడూరు గ్రామంలో దోమలు అధికంగా ఉండడంతో ప్రజలు రాత్రుళ్ళు నానా అవస్థలు పడుతున్నారన్న విషయాన్ని గ్రహించిన రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గొల్లవిల్లి ప్రభా వతి సంజీవిరావులు పంచాయితీ వారి దృష్టికి తీసుకుని వెళ్లారు. వెంటనే సెక్రటరీ కోరుకొండ జగదీష్ స్పందించిన దోమలు నివారణార్ధం సుమారు రూ.30 వేలతో బుధవారం సాయంత్రం ఎం.కోడూరు గ్రామంలో సర్పంచ్ గొల్లవిల్లి సంజీవిరావు, సెక్రటరీ కోరుకొండ జగదీష్, వైస్ సర్పంచ్ గెంజి రాజేష్, వైసిపి పట్టణ అధ్యక్షులు పడాల అప్పలనాయుడు ఆధ్వర్యంలో అన్ని విధుల్లో దోమలు నియంత్రణకు దగ్గరుండి ఫాగింగ్ యంత్రంతో పిచికారి చేయించారు.

## నర్సీపట్నం ఆర్డీఓ భవాని శంకర్‌కు బదిలీ

**నర్సీపట్నం, జనవరి 11 ప్రభాతవార్త**

మళ్లీ వెంకట జయరాంను నర్సీపట్నం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. ఎన్నికల కమిషన్ ఆదేశాలు మేరకు గతంలో వీరిద్దరూ బదిలీలు జరిగాయి. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల ప్రక్రియ కొనసాగుతుండగా, నర్సీపట్నం ఆర్డీఓగా ఉన్న భవానిశంకర్‌ను ముఖ్యమంత్రి కార్యాలయానికి బదిలీ చేశారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్గా ఉన్న వెంకట జయరాంను నర్సీపట్నం ఆర్డీవోగా గతంలో ప్రభుత్వం నియమించింది. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారుల బదిలీలను నిలిపివేస్తూ, ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఇవ్వడంతో, వీరిద్దరు మళ్లీ యధాస్థానాలకు బదిలీ అయ్యారు. ఓటర్ల జాబితా కు సంబంధించిన ప్రక్రియ పూర్తికావడంతో, ఎన్నికల నిబంధనలను ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మళ్లీ యధా స్థానానికి వీరు ట్రాన్స్‌ఫర్ అయ్యారు.

## జీవీఎంసీ 1వ వార్డులో క్రికెట్ లీగ్

**భీమునిపట్నం, జనవరి 11,ప్రభాతవార్త**

సంక్రాంతి సంబరాల్లో భాగంగా బుధవారం భీమిలీ జోన్ జోన్ జీవీఎంసీ 1వ వార్డ్ చిట్టివలస ఫుట్ బాల్ మైదానంలో స్థానిక యూత్ అధ్వర్యంలో కె.పి.ఎల్. క్రికెట్ లీగ్ నిర్వహించారు. ఈ కె. పి. ఎల్. క్రికెట్ లీగ్‌కు ముఖ్యఅతిథులుగా వైసీపీ సీనియర్ నాయకులు అక్కరమాని చినబాబు, పందిరి విజయకుమార్, వెంపాడ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు వెంపాడ శ్రీనివాస్ రెడ్డి, ఒ.ఎస్.జి. ఫౌండేషన్ అధ్యక్షులు శివదలై చేతులు మీదగా ప్రారంభించారు. మూడు రోజులు నిర్వహించిన ఈ టోర్నీలో 5జట్లు పాల్గొనగా ఒకొక టీమ్ నాలుగు మ్యాచ్‌లు అడనున్నారని కె.పి.ఎల్.క్రికెట్ లీగ్ నిర్వా హకులు సునీల్, చిట్టి, జీవా, మురళి తెలిపారు. స్థానిక యువత, క్రీడా అభిమానులు పాల్గొన్నారు.

## బంగ్లామెట్ట ప్రాంతాల్లో జోనల్ కమిషనర్ పర్యటన

**భీమునిపట్నం, జనవరి 11, ప్రభాతవార్త**



జీవీఎంసి 1వ వార్డ్ బంగ్లామెట్ట పరిసర ప్రాంతాల లో బుధవారం పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు అక్కర మాని రామునాయుడు, వార్డ్ ప్రధానకార్యదర్శి వెంపాడ వెంకటరమణ ఆధ్వర్యంలో జోనల్ కమిష నర్ బొడ్డేపల్లి రాము పర్యటించారు. స్థానిక మహి ళలు డ్రింకింగ్ వాటర్ తక్కువగా వస్తుందని, అది కూడా రోజు విడిచి రోజు వస్తుందని చెప్పగా వాల్వ్ సిరిచేసి ప్రెజర్ పెంచి వాటర్ సమస్య లేకుం డా చూడమని, వార్డ్ అమేనిటీస్ సెక్రటరీ ధనలక్ష్మిని, రోడ్లు, డ్రైన్స్ క్లీనింగ్ సమస్యలపై, నివాసాల మధ్య, ఖాళీ స్థలాలలో చెత్త వేసినవారికి రూ.500 పెనాల్టీ వేయమని శానిటేషన్ శివని కమిషనర్ ఆదేశించారు. ప్రచారకమిటీ అధ్యక్షులు తమ్మిన అశోక్, కుమిలి సూర్యనారాయణ, అడ్మిన్ జగ దీష్, సెక్రటరీ సతీష్, వి.ఆర్.ఓ.మోహన్, టౌన్ ప్లానింగ్ సురేష్, కడగల శ్రీను(ఫిట్టర్), సూరి బాబు, సచివాలయం, మున్సిపల్ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

**భీమునిపట్నం, జనవరి 11, ప్రభాతవార్త**

స్థానిక ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి వారి ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా బుధవారం స్వామి వారికి అక్కారడిశల్ కూడార్లై అను విశేషమైన ప్రసాదం సమర్పించి, విశేషమైన పూజలు నిర్వ హించారు. ఈ కార్యక్రమం ఆలయ ట్రస్టీస్ కలిగొట్ల శ్రీరామచంద్ర మూర్తి, కె.ఎస్.ఎన్.మూర్తి, కె.వి.భానోజిరావు, కె.శ్రీనివాసరావు, వి.తాతాజి,వారి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పురాణం శేషాచార్యులు, మనోజ్, విష్ణు వారి పర్య వేక్షణలో అత్యంత వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమం లో అశేష భక్త జనులు పాల్గొన్నారు.


## గుడిలోవ విజ్ఞాన విహార్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

**ఆనందపురం జనవరి 11 ప్రభాతవార్త**

గుడిలోవ విజ్ఞాన విహార్, శ్రీ సరస్వతి విద్యా విహార ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు కార్య క్రమం తర్లువాడ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ బి.ఆర్. బి నాయుడు, విజ్ఞాన విహార కమిటి సభ్యులు మజ్జి వెంకటరావు, మాజీ సర్పంచ్ బాలి అయ్యప్ప, వ్యాపారవేత్త మజ్జి నాగరాజు, బాలి రవి కార్యక్రమంలో పాల్గొన్నారు. వైఎస్ఆర్సిపి వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాలను ప్రారభించారు. సర్పంచ్ బి.ఆర్.బి. నాయుడు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలలో విద్యార్థులు ప్రదర్శించిన వేషధారణ కార్యక్ర మాలు ఆకట్టుకున్నాయన్నారు. వైఎస్ఆర్సిపి వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకరావు మాట్లాడుతూ మాననీయ దూసి రామకృష్ణరావు ఏర్పాటు చేసిన ఈ పాఠశాలలు కేవలం పాఠశాలలకే పరి మితం కాకుండా చుట్టుప్రక్కల గ్రామాలకు కూడా విస్తరించి సంప్రదాయాలను కాపాడుతు న్నారన్నారు. పాఠశాల ప్రధానాచార్యులు జి.వి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : క్రైమ్ ఎస్ఐ మన్మధరావు

**ఆనందపురం జనవరి 11 ప్రభాతవార్త**



నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఆనందపురం క్రైమ్ ఎస్సై మన్మధరావు పేర్కొ న్నారు. బుధవారం ఆనందపురం గ్రామంలో ఆటోలో మైక్ ద్వారా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆనందపురం గ్రామంలో మాట్లా డుతూ పండగ వేళ ఊర్లకు వెళ్ళిన వారు ఇంటికి తగిన జాగ్రత్తగా తాళాలు వెయ్యాల న్నారు. ఇటీవల కాలంలో పలు రకాలు దొంగతనాలు జరుగు తున్నాయని వీటిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటి పరిసరాలలో ఎవరైనా అనుమానాస్పదంగా సంచరించినట్లయితే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. తెలియని వ్యక్తుల పట్ల పరిచయాలు పెంచుకొని మోసపోవద్దన్నారు. ఎస్సైతో పాటు క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.



# గౌస్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మైనారిటీ నాయకులు

విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త

గత నెల 31వ తేదీన షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంతో గౌస్ కుటుంబం కట్టుబట్టలతో బయటపడ్డారు. గౌస్ కుటుంబం స్థానిక 30వ వార్డు కుమ్మరివీధి జెండా చెట్టువద్ద సయ్యద్ గౌస్ తన ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటున్నాడు. బుధవారం ఉదయం రాష్ట్ర మైనారిటి శాఖ ప్రధాన కార్యదర్శి ఐహెచ్ ఫారుఖీ 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్‌ఆలీ గౌస్ కుటుంబాన్ని పరామర్శించి 15,000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు.

# అనకాపల్లి ఎంపీడీవో చంద్రశేఖర్ హఠాన్మరణం

## నివాళులర్పించిన మంత్రి అమర్నాథ్



అనకాపల్లి, జనవరి 11, ప్రభాతవార్త

అనకాపల్లి ఎంపీడీవో డబ్బీరు చంద్రశేఖర్ మంగళవారం రాత్రి గుండెపోటుతో మరణించారు. సింహాచలం లోని శ్రీనివాస్ నగర్ కాలనీలో నివాసముంటున్న చంద్రశేఖర్ కు మంగళవారం రాత్రి గుండెపోటు వచ్చింది. కుటుంబ సభ్యులు అతనిని హుటాహుటిన కేజీహెచ్‌కు తరలించగా అప్పటికే ఆయన మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమర్నాథ్ బుధవారం ఉదయం కేజీహెచ్ కి వెళ్లి చంద్రశేఖర్ మృతదేహం వద్ద ఘన నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు చంద్రశేఖర్ కుటుంబ సభ్యులకు భగవంతులుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. చంద్రశేఖర్ కు నివాళు అర్పించిన వారిలో అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, పలువురు సర్పంచులు, జిల్లాలోని ఎంపీడీవోలు, సెక్రటరీలు, ఈవోఆర్డిలు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్దానం కిడ్నీ బాధితులకు అండగా జగన్ ప్రభుత్వం

## శరవేగంగా కిడ్నీ రీసెర్చ్ సెంటర్ నిర్మాణం : ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంత కిడ్నీ భాదితులకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటోందని, పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ , సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్, ఇతర సామాజిక మాధ్యమాల వేదికగా బుధవారం ఆయన పలు అంశాలపై స్పందించేందుకు చేపట్టిన ఉద్దానం తాగునీటి ప్రాజెక్టు పనులు త్వరలో పూర్తికానున్నాయని తెలిపారు.

### జగనన్న తోడు చిరు వ్యాపారుల పెట్టుబడికి భరోసా

జగనన్న తోడు పథక ం ద్వారా అందించే ఆర్థిక సహకారం (వడ్డీ లేని రుణం) చిరువ్యాపారుల పెట్టుబడికి భరోసా, వారి జీవనోపాధికి అండ అని విజయసాయిరెడ్డి అన్నారు. ప్రభుత్వం అందించే రూ. 10,000వడ్డీ లేని రుణం చిరువ్యాపారులకు వడ్డీ రక్కసి కోరల నుండి విముక్తి కలిగిస్తుందని అన్నారు. జగనన్న తోడు పథకం కింద 3.95లక్షల మంది లబ్దిదారుల ఖాతాల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బుధవారం రూ.395కోట్లు జమ చేసినట్లు తెలిపారు.

### స్వదేశీ ఐటీ కంపెనీలను ప్రోత్సహించాలి

పెద్దపెద్ద మల్టీ నేషనల్ అంతర్జాతీయ ఐటీ దిగ్గజ కంపెనీలు సైతం సిబ్బందిని సామూహికంగా తొలగించడం సిబ్బందిని తగ్గించుకోవడం చేస్తుంటే ప్రముఖ భారతీయ ఐటీ కంపెనీ టీసీఎస్ (టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్) మాత్రం 2024 ఆర్థిక సంవత్సరంలో 1.25లక్షల నుంచి 1.50లక్షల మంది ఉద్యోగులను నియమించుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోందని అన్నారు. ఇది భారతీయ ఐటీ కంపెనీల సత్తాను తెలియజేస్తోందని అన్నారు. స్వదేశీ ఐటీ కంపెనీలను మిగతా11లో

# కలెక్టర్, జాయింట్ కలెక్టర్లకు కృతజ్ఞతలు తెలిపిన శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం



విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త

బురుజుపేటలోని శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో గత ఏడాది నవంబర్ 24 నుంచి డిసెంబర్ 23వ తేదీ వరకు నెల రోజుల పాటు జరిగిన మార్గశిరమాసోత్సవాలు విజయవంతం అయ్యేందుకు సంపూర్ణ సహాయ సహకారాలు అందించిన విశాఖపటనం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాధన్‌లకు దేవదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ మరియు శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె శిరీష, దేవస్థానం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంపలి మిగతా11లో



# 19 నుంచి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ పరుగులు

విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త

తెలుగు రాష్ట్రాల మధ్య ఈనెల నుంచి వందేభారత్ రైలు పరుగులు పెట్టనుంది. సికింద్రాబాద్-విశాఖపట్టణం మధ్య నడువనున్న ఈ రైలును ఈనెల 19న ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభిస్తారు. ఆ రోజు మాత్రం ప్రయాణికులను అనుమతించారు. వారికి ఈ రైలు ఎప్పటి నుంచి అందుబాటులోకి వచ్చేది రైల్వే అధికారులు త్వరలో ప్రకటించనున్నారు. ఇక వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు పలు ప్రత్యేకతలు ఉన్నాయి.వీటి ప్రయాణం పగటిపూట మొదలై సాయంత్రానికి ముగుస్తుంది. కావున ఈ రైలు బెర్త్‌లు ఉండవు చైర్ కార్స్ మాత్రమే ఉంటాయి రెండు రాష్ట్రాల మధ్య నడుస్తున్న దురంతో రైలు కంటే వేగంగా ఇది ప్రయాణిస్తుంది. విశాఖ-సికింద్రాబాద్ మధ్య నడిచే దురంతో రైలు 10.10 గంటల్లో గమ్యస్థానాన్ని చేరుకుంటుంది. వందేభారత్ రైలు మాత్రమే 8.40 గంటల్లోనే గమ్యాన్ని మిగతా11లో



# లంబసింగి ప్రాంతాన్ని సందర్శించిన మంత్రి గుడివాడ అమర్‌నాథ్


11లో



# మైనారిటీ, దళితులపై కక్షసాధింపులు గురిచేస్తున్న ప్రభుత్వం

## తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ నజీర్

విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం గద్దె నెక్కిన నాటినుంచి మైనారిటీ, దళితులపై కక్షకట్టి ప్రాణాలు తీస్తూ, వేధింపులకు గురిచేస్తూ వైసీపీ నాయకులు వికృతానందం పొందుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ నజీర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడ తూర్పు నియోజకవర్గానికి వైసీపీ ఇన్ ఛార్జిగా వ్యవహరిస్తున్న దేవినేని అవినాష్ రాణి తోటలో నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వ కార్య క్రమం లో పించెను కోసం అడిగిన మైనారిటీ మహిళా మిగతా11లో


11లో

# దర్గా భూకబ్జా చేస్తున్న భూ ఆక్రమణదారులు

# శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో అంబరాన్ని తాకిన సంక్రాంతి సంబరాలు



విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త

భారతదేశంలో ఎంతో ఆనందం ఉత్సాహంగా జరుపుకునే సంక్రాంతి సంబంరాలు శ్రీ ప్రకాష్ విద్యానికేతర్ పాఠశాల ఆవరణలో కన్నుల పం డుగగా జరిగాయి. సంక్రాంతి సంబ రాలలో భాగంగా పాఠశాల ఆవరణ మిగతా11లో



# విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు

విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భోగి మంటలు వేసి, ముగ్గులు పోటీలను నిర్వహించి గుబ్బమ్మలతో అలంకరించారు కీ ముగ్గులు పోటీల్లో మొదటి విజేతగా టి తనూజ, స్రవంతి, రెండో విజేతగా ఎస్ పార్వతి, మూడో విజేతగా కె రమణమ్మ నిలిచారు. విజేతలకు , పాల్గొన్న వారికి కె కె రాజు చేతులు మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈకార్య మిగతా11లో





## పవన్... చంద్రబాబు నాయుడు కలయికపై

# పేట జనసేన నాయకుల్లో భిన్నస్వరాలు

- పవన్‌కు సీఎం కుర్చీ ఇవ్వాలంటున్న అభిమానులు
- కుర్చీ ఇవ్వకపోతే జనసేనకు సపోర్టు చేయాలా వద్దా అనే సందేహంలో పవన్ ఫ్యాన్స్





పాయకరావుపేట, జనవరి 11 ప్రభాతవార్త

జనసేనకు అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో ఇటీవలకాలంలో కాస్తప్రజాదరణ పెరిగింది. 2019లో పోల్చితే ప్రస్తుతం జనసేనపార్టీ మంచి జోష్‌లో ఉంది. 2019లో జనసేనపార్టీ తరుపున సియం అభ్యర్థిగా డైరెక్టుగా పవన్‌కళ్యాణ్ రంగంలో దిగినప్పటికీ పాయకరావుపేటలో జనసేనపార్టీ మూడవస్థానానికి పరిమితమయ్యింది. అదికూడ ఓట్లు ఊహించనిస్థాయిలోపడలేదు. దీంతో జనసేనపార్టీలో నిశబ్ధవాతావరణం నెలకొంది. మళ్ళీస్థానిక సంస్థలఎన్నికల్లో జనసేన నాయకులు గెడ్డంబుజ్జీ ఆధ్వర్యంలో కొన్నిసర్పంచ్ కొన్ని ఎంపీటీసిస్థానాలను పార్టీ గెలిచి ఉనికిని నిలబెట్టుకుంది. 2024లో సియంగా పవన్‌ను చూడాలనికాపుసామాజికవర్గంతో పాటు పవన్ అభిమానులు కూగా కోటి ఆశలతో ఉన్నారు. 2009లోఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థి కేవలం పాయకరావుపేట నియోజకవర్గంలో 1200ఓట్లతేడాతో మాత్రమే ఓడిపోయారు. మళ్ళీ అదేఊపు 2019లో పవన్‌కళ్యాణ్‌కు వస్తుందని అందరూఊహించారు. అయితే ప్రజారాజ్యం పార్టీ పూర్తిగా నిలదొక్కుకోకుండా పార్టీని కాంగ్రెస్‌లో విలీన ంచేసేయ్యడం వల్ల ఆపార్టీని నమ్ముకున్న చాలామంది అభిమానులు నిరాశ నిస్పృహలతోఇతర పార్టీలలో చేరిపోయారు. మళ్ళీజనసేనపార్టీ పార్టీలో అంత ఊపురాలేదు. మళ్ళీపవన్‌కళ్యాణ్‌ను నమ్ముకునిమిగతా11లో

# ఏజెన్సీ ప్రాంతంలో వణికిస్తున్న చలి తీవ్రత

## రికార్డు స్థాయిలో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు-వాహనాలపై గడ్డ కడుతున్న మంచు







అరకులోయ, జనవరి 11, ప్రభాతవార్త

ప్రకృతి సోయగాలకు నిలయమైన అల్లూరి సీతారామజరాజు జిల్లా ఏజెన్సీలో దట్టమైన పొగ మంచు గజగజలాడిస్తుంది. రికార్డు స్థాయిలో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకులోయ తో పాటు, చింతపల్లి, లంబసింగి, పాడేరు, మినుములూరు తదితర ప్రాంతాల్లో గతంలో ఎన్నడూ లేని విదంగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కావడం, దీనికి తోడు పార్కింగ్ చేసిన వాహనాలపై మంచు గడ్డ కడుతుండడంతో గిరిజన ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఏజెన్సీ ప్రాంతం పై మిగతా11లో







# తృటిలో తప్పిన ప్రమాదం

## పొలాల్లోకి దూసుకుపోయిన కారు... నలుగురికి తీవ్ర గాయాలు



నక్కపల్లి, జనవరి 11 ప్రభాతవార్త

మండలంలోని దేవవరం శివారు ఒడ్డిమెట్ట జాతీయ రహదారిపై తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. బుధవారం మధ్యాహ్నం రాజమండ్రి నుంచి విశాఖ వైపుమిగతా11లో






## శేషతల్పంపై సర్వాంతర్యామి తిరువీధి సేవ

నక్కపల్లి, జనవరి 11 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం ఉపమాకక్షేత్రంలో ధనుర్మాసం అధ్యయన ఉత్సవాలలో భాగంగా బుధవారంఉదయం శేషతల్పంవాహనంపై సర్వాంతర్యామి తిరువీదిసేవ ఘనంగా జరిగింది. ఉభయదేవేరులతకూడిన స్వామి వారు శేషతల్పం వాహనంపై పల్లకీలో గోదాదేవి అమ్మవారు ఊరేగుతూ భక్తులకుదర్శనమిచ్చారు. అనంతరం ఆలయంలో తిరుప్పావైలోని కూడారై వెళ్ళంశీర్ గోవిందా 27వ పాశురవిన్నపం చేసారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీచేసారు. అంతకుముందు స్వామివారి పుష్పతోటలోనీరాట్టోత్సవాలలో భాగంగా గోదాదేవి అమ్మవారికి పూజలు నిర్వహించి ధూపదీప నైవేద్య నీరాజనమంత్రపుష్పాలు సమర్పించారు. ఇందులో ఆలయప్రధానఅర్చకులు గొట్టుముక్కలవరప్రసాదా చార్యులు, అర్చకులు సంకర ్ణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటిశేషాచార్యులు, భాగవతం గోపాలాచార్యులు,నలా ్లన్ చక్రవరు ్తల శ్రీనివాసాచార్యులు, నండూరిరాజగోపాలాచార్యులు, ఆలయసిబ్బంది, శ్రీవారిసేవకులుపాల్గొన్నారు. రాపుత్తు అధ్యయన ఉత్సవాలలో భాగంగా 10వరోజు బుధవారం సాయంత్రం స్వామివారి ఉత్సవమూర్తులను వైకుంఠవాసుని అలంకరణలో పుణ్యకోటివాహనంపై అధిష్టింపచేసి స్వామివారి వాహనం ఎదురుగా నమ్మాళ్వార్ రామానుజవారి ఉత్సవమూర్తులను శేషతల్పవాహనంపై అధిష్టింపచేసి ఎదురెదురుగా గ్రామతిరువీదిసే వాకా ర్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయంలో శ్రీనమ్మాళ్వార్ వారి పరమపదఉత్సవకార్యక్రమం నారాయణ సేవాకాలములు శంగోలము తదితర కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ప్రత్యేక ప్రసాదం, నివేదనలు తీర్థగోష్టి భక్తులు అందరికీ ప్రసాదం వినియోగంనిర్వహించారు.



## కలర్‌చార్టుపై శ్రీస్వామి వివేకానందుని కళాకృతి

నక్కపల్లి, జనవరి 11 ప్రభాతవార్త

శ్రీస్వామివివేకానందుని (జాతీయయువజనదినోత్సవం జనవరి12) పురస్కరించుకుని కలర్‌చార్టుపై చెమ్కీలు, గమ్‌తో అతికించి వివేకానందుని రూపాన్ని నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లుకు చెందినశిల్పకళాకారుడు దార్లరవి అపురూపంగా మలిచారు. ఈకళాకృతిని మలిచేందుకు గంటన్నర సమయంపట్టినట్లు శిల్పకళాకారుడు దార్లరవి ఈసంధర్భంగా తెలియచేసారు.

## కంపెనీ నడిచేవిధంగా చర్యలు తీసుకుంటా కార్మికులకు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు హామీ

నక్కపల్లి, జనవరి 11 ప్రభాతవార్త



కోస్టల్‌కార్పోరేషన్ సీఫుడ్స్ కంపెనీ తెరిపించాలని కంపెనీ యాజమాన్యం ఇచ్చిన హామీమేరకు అందరికీ జీతాలు చెల్లించి ఆదుకోవాలని కోరుతూ గడపగడపకు మనప్రభు త్వం కార్యక్రమంలో ధర్మ వరం అగ్రహారం గ్రామంలో పాల్గొన్న పాయకరా వుపేట ఎమ్మెల్యే గొల్లబాబూరావుకు సీపీయం జిల్లాకార్యదర్శివర్గసభ్యులు ఎంఅప్పలరాజు ఆధ్వ ర్యంలో కార్మికులు వినతిపత్రం అందచేసారు. గత4నెల లుగా కంపునీ మూసివేయడంవల్ల చేసేందుకు పనులులేక పూర్తిగా వేతనాలు రాక అర్థాకలితో జీవిస్తున్నామని మమ్మల్ని ఆదుకోవాలనికార్మికులు ఆవేదన వ్యక్తంచేసారు. దీనిపై స్పందించిన గొల్లబాబూరావు మాట్లాడుతూ పూర్తిభాధ్యతతీసుకుని కంపెనీని ఈనెల 20వతేదీనాటికి తెరచి నడిపించేవిధంగా చర్యలు తీసుకుంటామనికంపెనీ యాజమాన్యం ఇచ్చిన హామీమేరకు కంపెనీ మూసివేసిన నాటికి పనిచేస్తున్నకార్మికులు అందరికీ వేతనాలు ఇచ్చేవిధంగా యాజమాన్యంతో మాట్లాడతానని హామీ ఇచ్చారుమీరు అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు. ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ కలిగట్లమాణిక్యం, మాజీసర్పంచ్ వెదుళ్ళబంగారి, నాయకులు శ్రీపాదులగోవిందరావు, కర్రినాగేశ్వరరావు, కర్రిశ్రీనుబాబు, పోలిశెట్టిశ్రీనువాసరావు, నగిరెడ్డిఆది, వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంచాల చిట్టిబాబును పరామర్శించిన ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

పాయకరావుపేట రూరల్, జనవరి 11 ప్రభాతవార్త



రైలుప్రమాదంలో గాయపడిన మంచాలచిట్టిబాబును బుధవారం పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్లబాబూరావు పరామర్శించారు. పాయకరావుపేట మండలం ఎస్‌నర్సా పురం గ్రామానికి చెందిన మంచాల చిట్టిబాబు రైలుప్ర మాదంలో తన రెండుకాళ్ళను కోల్పోయాడు. ఈ నేప ధ్యంలో ఎమ్మెల్యే గొల్లబాబూరావుచిట్టిబాబు ఇంటికివెళ్ళి పరామర్శించారు. జెడ్పీటీసీ లంకసూరిబాబు, మార్కెట్‌యార్డుఉపాధ్యక్షులుగూటూరుశ్రీనువాస్, చోడిపల్లిశ్రీను, కోడాకోటీశ్వ రరావు, ముప్పినశ్రీను, మంచాలగోపి, కేశనకుర్తిసత్తిబాబుతదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమాలు

పాయకరావుపేట రూరల్, జనవరి 11 ప్రభాతవార్త



సంక్రాంతి పండుగ పురస్కరించుకుని అనాదలైన నిరుపేద నిర్భాగ్యుల్లో కూడా ఆనందం వెల్లివిరియాలన్న మంచి ఉద్యేశ్యంతో వృద్ధాశ్రమంలో వారికి బియ్యం, దుప్పట్లు పండ్లు పంచెలు రొట్టెలు పండ్లు తుమాళ్ళు వీటన్నింటినీ సీతామన్ తనసోదరుడైన భవననిర్మాణకార్మికుల రాష్ట్రనాయకులు మజ్జూరినారాయణరావు చేతులమీదుగా అందరికీ అందచేసారు. పాయకరావుపేట మండలం పెదరామభద్రపురంగ్రామ పరిసరప్రాంతం వద్ద ఉన్న వృద్ధాశ్రమంలో బుధవారం 100 కిలోల బియ్యం, 40మందికి చీరలు, 10మందికి పంచెలు తుమాళ్ళు రొట్టెలు పండ్లు పంపిణీచేసారు. ఈసందర్భంగా మజ్జూరినారాయణరావు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సంధర్భంగాఅనాదలు కూడా ఈపండుగలో భాగంగా ఆనందంగా ఉండాలన్న సదుద్దేశ్యంతో ఈకార్యక్రమంనిర్వహించినట్లు మజ్జూరినారాయణరావు తెలిపారు.

## సంక్రాంతి పండుగవేళ... జగన్ ఉచిత బియ్యం

### మహిళల ముఖాల్లో ఆనందం వెల్లువ

పాయకరావుపేట, జనవరి 11 ప్రభాతవార్త



ఈనెల జగనన్న ఉచితబియ్యం తీసుకున్న మహిళల్లో ఆనందం వెల్లువిరిసింది. జగన్ ఎన్నికలహామీల్లో ఉచిత పథకంలేదు. అయినప్పటికీ జగన్ అంగూ ఆర్భాటం లేకుండా పత్రికల్లో సైతంప్రకటనలు ఇవ్వకుండా ఈనెల నుండి ఉచితబియ్యం ఇవ్వాలని పౌరసరఫరాలశాఖాధికారులకు ఆదేశాలు జారీచేసారు. ఈనెల ఉచిత బియ్యం ఎప్పటినుండి ఎవరికీ తెలియదు. నిత్యావసరసరుకులు పంపిణీచేసే వాహనాల దగ్గరకు రేషన్‌కార్డుదారులు వెళ్ళేసరికిఈనెల నుండి బియ్యం ఉచితంగా ఇస్తున్నామని చెప్పడంతో బియ్యం తీసుకునేమహిళల్లో ఆనందం వెల్లివిరిసింది. ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయకుండానే సన్నాహసేమీ బియ్యం ఇవ్వడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది. ప్రభుత్వనిభందనల ప్రకారండిసెంబర్ 23 వరకూ ఉచిత బియ్యం ఇవ్వాలని అధికారులు ఆదేశాలు జారీచేసారు. తమపరకటనా ఉచితబియ్యం ఆదేశాలు కొనసాగే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు పలువురు నేతలు అభిప్రాయపడుతున్నారు. ఈఉచితబియ్యంతో వైస్సార్ ప్రభుత్వానికిసరిపేదలు మరింత దగ్గరయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. జగన్ ఇస్తున్న ఉచితబియ్యానికితాము మర్చిపోలేమని ప్రజలు అంటున్నారు.

## అల్లూరి జిల్లాలో 8.60 కోట్లు ఇంటిపన్నులు వసూలు లక్ష్యం : జిల్లా పంచాయితీ అధికారి కొండలరావు

రాజవొమ్మంగి, జనవరి 11, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల 430 పంచాయితీల్లో ఈఏడాది మార్చి నెలాఖరుకు రూ.8కోట్ల 60 లక్షల 27 వేల 749లు ఇంటి పన్నులు వసూలు లక్ష్యమని జిల్లా పంచాయితీ అధికారి కొండలరావు అన్నారు. రాజవొమ్మంగి మండలంలో ఓపిల్చాయప్పె వివరాల నిమిత్తం వచ్చిన ఆయన మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో పలు అంశాలను వెల్లడించారు. ఇంటి పన్నులు ఇప్పటివరకూ రూ.2 కోట్ల 59 లక్షల 9 వేల 227లను వసూలు చేయడం జరిగిందన్నారు. వన్నెతర ఆదాయంలో భాగంగా రూ.74 లక్షల 45వేల390లకు రూ.27లక్షల 8వేల 772లు వసూలు చేసినట్లు తెలిపారు. 147 పంచాయితీ కార్యదర్శుల పోస్టులు భర్తీ చేయాల్సి ఉన్నాయన్నారు. 181 చెత్తసంపద కేంద్రాలకు 170 వివిధ దశల్లో ఉన్నాయన్నారు. అనంతరం పంచాయితీకార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించి శానిటేషన్‌పై దృష్టి సారించాలన్నారు. ఇంటి పన్నులు వసూలు లక్ష్యం పూర్తిచేయాలని అన్నారు. స్పందనలో వచ్చిన పిర్యాదులను పరిష్కరించాలన్నారు. ఎటపాక మండలంలో గల గోదేవిపేటలో చేపలచెర్వు ద్వారా పంచాయితీకి ప్రతీ ఏటా రూ.30 వేలు ఆదాయం వస్తుందన్నారు. ఈకార్యక్రమంలో రంపచోడవరం డివిజనల్ పంచాయితీ అధికారి ఎస్.వివేక్, ఇఓపిఆర్డీ ఐ.వి.వి.శ్రీనివాసరావు, కార్యదర్శులు కె.శిరీష, పావని, కృష్ణమూర్తి, కిషోర్, షేక్ నాగూర్‌వల్లీ, హేమశ్రీ, వంశీకృష్ణారెడ్డి, సూరిబాబు, గ్రేడ్ 5 కార్యదర్శులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలకు సిద్ధం అవ్వమని తల్లిదండ్రులు మందలించడంతో గిరిజన యువకుడు ఆత్మహత్య

రాజవొమ్మంగి, జనవరి 11, ప్రభాతవార్త



పోటీపరీక్షలకు సిద్ధం అవ్వమని తల్లిదండ్రులు మందలించడంతో పురుగుల మందు త్రాగిన గిరిజన యువకుడు మరణించిన ఘటన అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం కొండపల్లి గ్రామంలో జరిగింది. రాజవొమ్మంగి ఎస్ఐ తోర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. కొండపల్లి గ్రామానికి చెందిన కుంజం సత్యనారాయణ మాస్టారు రెండో కుమారుడు అయిన వంశీకృష్ణ (22) అగ్రికల్చర్ బియస్సీ వరకూ చదవడం జరిగింది. పోటీ పరీక్షలకు సిద్ధం అవ్వమని తల్లిదండ్రులు మందలించడంతో 10వతేదీన రాత్రి 7గంటల సమయంలో ఇంటిలో ఎవరూ లేకపోవడంతో గడ్డి మందు తాగి వాంతులు చేసుకొనుచుండగా బంధువులు చూసి చికిత్స నిమిత్తం రాజవొమ్మంగి పిహెచ్‌సికి తరలించగా, ప్రాథమిక చికిత్స చేసి అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. అడ్డతీగల తరలిస్తుండగా మార్గమధ్యంలో రా.10.35ని.లకు చనిపోవడం జరిగిందన్నారు. తండ్రి సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రిలో శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించామని ఎస్ఐ అన్నారు. ఈ కార్యక్రమంలో విలోగ్ పోలిట్ట, హెడ్‌కానిస్టేబుల్ శంకర్, రాజబాబు పాల్గొన్నారు.

## పోలీసులు నిర్వహించింది ఆత్మీయ సమ్మేళనం కాదు

### - ఆత్మలను అమ్ముకోమనే సమ్మేళనం
### - పోలీసుల ఆత్మీయ సమ్మేళనాలను బహిష్కరించండి
### : మావోయిస్టుపార్టీ విశాఖ, అనకాపల్లి, అల్లూరి డివిజన్ కమిటీ కార్యదర్శి అరుణ

పాడేరు, జనవరి 11,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ నాయకత్వంలో ఈ మధ్య లొంగిపోయిన మావోయిస్టులతో ఆత్మీయ సమ్మేళనాన్ని జరిపారని ఈ సమ్మేళనం ప్రధాన ఉద్దేశ్యం లొంగిపోయిన వారిని విప్లవ ద్రోహులుగా, ప్రజా వ్యతిరేకులుగా నోలీస్ ఎజెంట్లుగా తయారు చేసే లక్ష్యంతో వారిపై ఒత్తిడి తెచ్చిన కార్యక్రమం అని భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు విశాఖ, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు డివిజన్ కార్యదర్శి అరుణ విలేకరులకు విడుదల చేసిన లేఖలో ఆరోపించారు. ఈ సమ్మేళనానికి హాజరమైన వారందరూ విప్లవ ద్రోహులు కారని కానీ వీరిలో కొందరు విప్లవ ద్రోహులు ఉన్నారని అరుణ స్పష్టం చేశారు. వారిపై ఆధారపడి సాధారణ జీవనం సాగిస్తున్న సంఘ సభ్యులపై పోలీసులు ఒత్తిడి తెచ్చి పార్టీ సమాచారం ఇవ ్వమని ఆర్గనైజ్ చేస్తున్నారని అరుణ అన్నారు. అంతులో సుధీర్, శ్రీకాంత్ లాంటి విప్లవ ద్రోహుల పట్ల ప్రజలు, లొంగిపోయిన వారు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్ ఏ మాత్రం సామాజిక స్పృహ గానీ, ఈ ప్రాంత విప్లవోద్యమ చరిత్రగానీ. ప్రజల గురించిగానీ ఓనామాలు కూడా తెలియవని మావోయిస్టు కార్యదర్శి అరుణ అన్నారు. ఇదంతా అత్యుత్సాహం, ఆర్భాటపు ప్రచారమేనని ఆమె విమర్శించారు. నాలక వర్గాలకు నమ్మిన ఏజెంట్‌నని తన వినయాన్ని ప్రదర్శించుకొని అవార్డులు,రివార్డులు,ప్రమోషన్లు కోసం పాకులాడే తుల్లక్ అని అరుణ ఆరోపించారు.విశాఖలో విప్లవోద్యమాన్ని దెబ్బతీసామని అది తన గొప్పే నని ప్రకటించుకోవడాన్ని చూస్తే ఇంతకన్నా అతిశయోక్తి మరేది లేదన్నారు.విప్లవ ఉద్యమంలో ఆటుపోట్లు,గెలుపోటములు ఉండటం అనేది చాలా సహజంఅన్నారు.విప్లవ పార్టీ తన బలబలాలకు అనుగుణంగా నిరంతరం తన ఎత్తుగడలను మార్చుకుంటూ పురోగమిస్తుందన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీ మార్చుకున్న ఎత్తుగడలను అర్ధం చేసుకుకోకుండా ఒటమి గా కనబడటం ఆశ్చర్యకరమని అరుణ అన్నారు.సుదీర్ లొంగుబాటు సమయంలో అప్పటి డిజిపి గౌతమ్ సవాంగ్ రాష్ట్రంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా అనుకూల విధానాలను ప్రభావితమై మావోయిస్టులు లొంగిపోతున్నట్లుగా ప్రకటించారని రాష్ట్రంలో ఎటువంటి సమస్యలూ లేవని మావోయిస్టులే ప్రజలలో కృత్రిమంగా కొన్ని సమస్యలు సృష్టించి ప్రజలను రెచ్చగొడుతున్నారే తప్పాప్రజలు పోరాటానికి సిద్ధంగా లేరని సెలవిచ్చారని కార్యదర్శి అరుణ గుర్తు చేసారు.దీని తర్వాత నెల తిరగకముందే సిపిఎష రద్దును కోరుతూ ఉద్యోగులు చలో విజయవాడకార్యక్రమానికి పిలుపు నిచ్చి పోలీసులు ఎన్ని అడ్డంకులు కల్పించినా లక్షలాది మంది హాజరయ్యారని దీనికి ప్రభుత్వం,పోలీసుల వైఫల్యంగా ప్రకటించి డిజిపి గౌతమ్ సవాంగ్ పదవినే ఊడదీసారని అంటే పోలీసులు మాట ఎంత హాస్యాస్పదంగా ఉంటాయో అర్ధం చేసుకోవచ్చని ఆమె అన్నారు.ఎస్పీ సతీష్,సిఐ వెంకటరావులు డబ్బులను ఎరగా వేసి అప్పటికే బలహీన పడిఉన్న కోంద్రు శ్రీకాంత్,నానబరి సూరిబాబులాంటి కొందరినిద్రోహులుగా తయారు చేసుకొని కోంద్రు అశోక్‌ను, మోసగించిపట్టుకున్నారన్నారు.ఆ తర్వాత శ్రీకాంత్‌పై ఆధారపడి పార్టీకి చెందిన 29 లక్షల రూపాయల డంప్‌ను స్వాధీనం చేసుకున్నారన్నారు.ఆ తర్వాత శ్రీకాంత్,సుధీర్‌లపై ఆధారపడి ఆ గ్రామ దాని చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలను బెదిరించి లొంగదీసుకున్నారని అరుణ ఆరోఫించారు.దీనికి గొప్పవిజయంగా నేటికీ ప్రచారం చేసుకుంటున్నారని దొరికిన 29 లక్షల రూపాయల డంప్ పైకొత్త కథనాలుసృష్టించి ప్రజా సంఘాల వాళ్ల పార్టీకి పంపుతున్న డబ్బుల్నీ ఒక కొరియర్ దగ్గర పట్టుకున్నామని కట్టుకథలు అల్లారని కార్యదర్శి అరుణ ఆరోఫించారు.దానిపై సుమారు 216 మందిపై తప్పుడు కేసులు పెట్టారన్నారు.ఇలాంటి అత్యంత నీచమైన నిసిగ్గుగా అబద్ధాలను ప్రచారంలో పెట్టె ఎస్పీ విప్లవోద్యమాన్ని అణచి వేసామని ప్రచారం చేసుకోవడం జరిగిందన్నారు.మీరు నిర్వహిస్తున్న లొంగుబాట్లన్నీ ఇలాంటి ప్రహసనాలేనని అరుణ అన్నారు.వేరువేరు కారణాలతో లొంగిపోయినట్లుగా ప్రకటించిన వారందరూ నిజంగా వాళ్ల ఆత్మను సమర్పణ చేసుకున్న వాళ్లు కాదన్నారు. వారిలో కొందరుసుధీర్, శ్రీకాంత్‌లాంటి విప్లవ ద్రోహులు ఉన్నారన్నారు. వీరిని ప్రజలు నిలదీయాల్సిందిగా మావోయిస్టు కార్యదర్శి అరుణ పిలుపునిచ్చారు. సాధారణ జీవితం గడపాల నుకుంటే పోలీసులతో విప్లవ ద్రోహులతో ఎలాంటి సంబందాలు కలిగి ఉండకుండా నిజాయితీగా బ్రతకాలని మావోయిస్టు పార్టీ విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లా మావోయిస్టు డివిజన్‌కమిటీ కార్యదర్శి అరుణ విజ్ఞాప్తి

## పాడేరు జిల్లా కేంద్రంలో ఉన్న వివిధ పాఠశాలల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు





పాడేరు,జనవరి 11,ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా కేంద్రంలో ఉన్న వివిద ఉన్నత పాఠశాల్లో సంక్రాంతి పండుగ సంబరాలను ఆయా పాఠశాలల యాజమాన్యాలు బుధవారం ఘనంగా నిర్వహించుకున్నాయి.పాడేరు సెయింటెన్స్ కాన్వెంట్ లో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు.కాన్వెంట్ విద్యార్థినీ విద్యార్థులతో సంప్రదాయ వస్త్రాలను ధరింప జేసి నృత్యాలు చేస్తూ సరదాగా సక్రాంతి సంబరాలను నిర్వహించారు.అలాగే పండుగలో వండే పిండి వంటలను వండించారు.బోగీ మంటలను ఏర్పాటు చేసిదాని చూట్టూ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ సరదాగా కాన్వెంట్‌లో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు.అలాగే పాడేరు శ్రీ అక్షర ఉన్నత పాఠశాలలో యాజమాన్యం ప్రత్యేకంగా సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సంబరాల్లో పాఠశాల విద్యార్థులు సంక్రాంతి పండుగ లో ఏవిధంగా కొత్త బట్టలు ధరించి ఇళ్ల ముందు ముగ్గులు పెట్టి బోగి మంట వేసి ఎలా సంక్రాంతిని నిర్వహించుకుంటారో అదే మాదిరిగా శ్రీఅక్షర స్కూల్ లో కూడా బోగిమంట వేసి విద్యార్థినులు చీరలు కట్టుకొని ప్రత్యేక నృత్యాలు చేస్తూ సందడిచేసారు.అలాగే హరిదాసు వేషదారణలో విద్యార్థి అలరించారు.అలాగే సంక్రాంతి పండుగలో గాలిపటాలు కూడా ఎగురవేయడం కూడా ఒక భాగమే అందులో భాగంగా అక్షర స్కూల్ విద్యార్థులు గాలిపటాలను ఎగురవేసి సరదాగా సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు.అలాగే పాడేరు బివికె పాఠశాలలో కూడా సంక్రా ంతి పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు.సంక్రాంతి సంబరాల్లో భాగంగా బోగిమంట వేసి మంట చుట్టూ విద్యార్ధినీ విద్యార్థులు నృత్యాలు చేస్తూ సరదాగా గడిపారు.ఈ సంక్రాంతి సంబరాల్లో భాగంగా విద్యార్థులు తెలుగుతనం ఉట్టిపడేలా వస్త్రాలు ధరించి సందడి చేసారు.దీంతో పాడేరు పట్టణంలో ఉన్న అన్ని పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు.

## విద్యార్థులకు ఇంటి వద్ద పండుగ సందడి

రాజవొమ్మంగి, జనవరి 11, ప్రభాతవార్త



సంక్రాంతి పండుగ సందర్భంగా వారం రోజులు పాటు సెలవులను ప్రభుత్వం ప్రకటించడంతో బుధవారం గిరిజన విద్యార్థులు ఇంటి బాట పట్టారు. రాజవొమ్మంగి మండలంలో గల జెడ్డంగి, బోర్నగూడెం, అమీనాబాద్, వాతంగి, లోదొడ్డి, సింగంపల్లి, రాజవొమ్మంగిలో బాలురు, బాలికల ఆశ్రమ పాఠశాలలు, తాళ్ళపాలెం ఆశ్రమ స్కూల్, ఎపిఆర్ స్కూల్, కళాశాలలకు చెందిన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులను తల్లిదండ్రులు స్వయంగా వచ్చి తీసుకుని వెళ్ళడం జరిగింది. ప్రతీ ఆశ్రమ స్కూల్ వద్ద పండుగ ముందే వచ్చినట్లుగా ఉంది.

## ఇంటిపన్నుల లక్ష్యం పూర్తి చేయాలి : జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు

రాజవొమ్మంగి, జనవరి 11, ప్రభాతవార్త



ఇంటి పన్నులు వసూలు లక్ష్యాన్ని పూర్తి చేయాలని అల్లూరి జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. బుధవారం రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయంలో ఇఓపిఆర్డీ ఐ.వి.వి.శ్రీనివాసరావు అద్యక్షతన పంచాయతీ కార్యదర్శులతో సమావేశం జరిగింది. గ్రామాల్లో చెత్త లేకుండా చూడాలన్నారు. స్పందనలో వచ్చిన పిర్యాదులపై వెంటనే స్పందించి పరిష్కరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో రంపచోడవరం డియల్‌పిఒ వివేక్, ఇఓపిఆర్డీ ఐ.వి.వి.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు కోటేశ్వరరావు, పావని, కె.శిరీష, కృష్ణమూర్తి, కిషోర్, షేక్ నాగూర్‌వల్లీ, వంశీకృష్ణారెడ్డి, హైమశ్రీ, గ్రేడ్..5 కార్యదర్శులు పాల్గొన్నారు.

## సింహగిరికి సంక్రాంతి శోభ

### - 16న గజేంద్రమోక్షం - ఏర్పాట్లు పర్యవేక్షించిన ధర్మకర్తల మండలి సభ్యులు

సింహచలం ప్రభాతవార్త



సింహగిరికి సంక్రాంతి శోభ నెలకొంది. సింహచలం శ్రీవరహలక్ష్మినృసింహస్వామివారి ని సాధారణ రోజుల కంటే పండుగ సమయంలో దర్శించుకోవడానికి పెద్ద ఎత్తున భక్తులు తరలిరానున్నారు. అందులో భోగి పర్వదినానికి ,కనుమరోజు కొండదిగువున ఉద్యానవనంలో నిర్వహించఇచే గజేంద్రమోక్షం ఉత్సవానికి భారీగా భక్తులు తరలిరానున్నారు. ఈ నేపథ్యంలోనే సింహగిరితోపాటు, కోండ దిగువనా ఆలయ వర్గాలు భారీ ఏర్పాట్లు చేస్తున్నాయి. బుధవారంసింహచలం దేవస్థానం ధర్మకర్తలమండలి సభ్యులు గంట్ల. శ్రీనుబాబు, దినేష్‌రాజు,శ్రీదేవివర్మ, సువ్వాడ.శ్రీదేవి, తదితరలు భక్తులకు కల్పిస్తున్న ఏర్పాటును పరిశీలించారు.సింహగిరిపైన సంక్రాంతి ఉట్టిపడే విధంగా ఆలయ వర్గాలు అనేక ఏర్పాట్లు చేస్తున్నాయి. దీంతో పాటు భోగి మంటలు ,రంగవల్లులు ,బోమ్మలకోలువ, పల్లె వాతావరణం తలిపించే విధంగా ధాన్యం మేటలు ,ఎద్దులబండ్లు , హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దలు విన్యాసాలు ఏర్పాట్లు చేసే క్రమంలోధర్మకర్తలమండలి సభ్యులు ఆయా ప్రాంతాలను పరిశీలించారు. కనుమ రోజు గజేంద్రమోక్షం ఉత్సవానికి సింహాద్రినాధుడు మెట్ల మార్గం ద్వారా కోండ దిగువకు రానుండటంతో ఆలయ ఇన్‌చార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబుతో కలసి మెట్ల అనుకుని వరద నీటికాలువను అక్కడ చేపట్టాల్సిన మరమ్మత్తులు ,పారిశుధ్య పనుల జరుగుతున్న తీరును వీరు నిశితంగా పరిశీలించి తగు సూచనలు చేశారు. అలాగే మెట్ల మార్గంలో ఉన్న జలధారలు ,అక్కడ శుభ్రతకు సంబంధించి సూచించారు. సంక్రాంతి కి వచ్చే భక్తుల తాకిడికి తగ్గట్లుగా ఏర్పాట్లు చేయాలని ధర్మకర్తలమండలి సభ్యులు గంట్ల .శ్రీనుబాబు, అధికారలకు కోరారు. అదే విధంగా ఇటివలే బోర్డు సభ్యులు ఆమోదించిన పలు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు.

## సింహగిరిపై వైభవంగా కూడారై ఉత్సవం

సింహచలం ప్రభాతవార్త



శ్రీవరహలక్ష్మినృసింహస్వామివారి ఆలయంలో కూడారై ఉత్సవం బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా రెండవరోజు దారోత్సవాలు నిర్వహఇంచారు. గంగధార వద్ద గోదాదేవికి పూజలు, అభిషేకాలు చేశారు. మండపంలో ఆశ్సీనులను చేసి తిరుప్పావై పాశుర విన్నపం చేశారు. ప్రత్యేక హ్రసతులు, నివేదనలు జరిపించి వలయానికి తీసుకువచ్చారు.అనంతరం నీలాద్రి గుమ్మం వద్ద ఎదురసన్నాహ ఉత్సవం నిర్వహించారు. నాదస్వరమేలతాళాల నడుమ బేడా తిరువీధిగా స్వామివారిని అమ్మవార్లును తోడ్కోని వెళ్లి గోదాదేవి సన్నిధి వద్ద వైదిక పెద్దలు శాస్తోక్తంగా వేడుక నిర్వహించి విశేష ప్రసాదాన్ని అరగింపు చేశారు. భక్తులకు ప్రసాదాన్ని అందించారు. ఆస్థానాచార్యులు డాక్టర్ టిపి. రాజగోపాల్, ప్రధానార్చకుడు గోడవర్తి .శ్రీనివాసాచార్యులు, నేతృత్వంలో పురోహితుడు సీతారామచార్యులు అర్చక పరివారం వేడుకను నిర్వహఇంచారు.

## అడవివరం కో ఆపరేటివ్ డెవిడెంట్లు పంపిణీ

సింహచలం ప్రబాతవార్త



స్ధానిక కోఆపరేటివ్ బ్యాంకులో అధ్యక్షులు కర్రి. అప్పలస్వామి ఆధ్వర్యంలో బుధవారం డెవిడెంట్లు పంపిణి ని ప్రారంభించారు. డివిడెంట్లుతో పాటు కొత్త సంవత్సర క్యాలెండర్ అందజేస్తున్నట్లు తెలిపారు. సుమారు 15 రోజుల పాటు డివిడెంట్లు పంపిణి చేస్తాం అని తెలిపారు. కావున ఖాతాదారుల అందరూ బ్యాంకు సమయంలో వచ్చి తీసికోని వెళ్లవసిందిగా తెలిపారు. ఖాతాదారులు అందరికి సంక్రాంతి శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టరు లు బోర.ప్రసాద్‌రెడ్డి, కోలుసు గురునాధరావు, కోరాడ. ఈశ్వరరావు, ఆకుల నాగరాజు, మజ్జి దర్మరాజు తదితరలు పాల్గోన్నారు

## పెందుర్తి ఏపిపిఆర్ మినిస్టీరియల్ యూనిట్ అధ్యక్షునిగా ఫణికుమార్

పరవాడ, జనవరి11, ప్రభాతవార్త



పిఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘంకు ఎన్నికైన ప్రతినిధులు యూనిట్‌లో మిగిలిన ఉద్యోగులకు అన్ని వేళలలా తమ సహాయ సహకారాలు అందించాలని ఏపి మినిస్టీరియల్ జిల్లా అధ్యక్షులు ఎస్ సత్తిబాబు అన్నారు. బుధవారం పెందుర్తి యూనిట్ ఏపి పిఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు స్టేట్ కౌన్సిల్ అద్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో పాల్గొన్న ఉద్యోగులు తమ ప్రతినిధులను ఏకగ్రీవంగా ఏంపిక చేసుకున్నారు. పెందుర్తి పిఆర్ మినిస్టీరియల్ ఉద్యోగులు సంఘం అధ్యక్షనిగా దేశపాత్రునివానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో జూనియర్ అసిస్టెంట్ బి.వి.యస్ ఫణి కుమార్ , వైస్ ప్రెశిడెంట్‌గా జెడ్‌పి పాఠశాల రాములమ్మపాలెం జూనియర్ అసిస్టెంట్ ఆర్ఎస్ అనంత లక్ష్మి,సెక్రటరీగా సిహెచ్ శ్రీరాములునాయుడు సీనియర్ ఆసిస్టెంట్ పిఆర్ యు సబ్‌డివిజన్ సబ్బవరం,జాయెంట్ సెక్రటరీగా ఎం పైడిరాజు రికార్డు అసిస్టెంట్ వాడచీపురుపల్లి జెడ్‌పి హెచ్ స్కూల్ ,ట్రెజరీగా సిహెచ్ రామలక్ష్మి జెడ్‌పి హెచ్ఎస్ నడుపూరు,జిల్లా కౌన్సిల్ మెంబర్‌లుగా రత్నం,జెడ్‌పిహెచ్ సూ ్కల్ గోపాలపట్నం,డి సత్యనారాయణ టైపిస్టు ఎంపిపి సబ్బవరం వారు ఎన్నిక అయ్యరు. ఎన్నికల అధికారిగా స్టేట్ కౌన్సిల్ మెంబర్ నర్సింహరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అద్యక్షులు సత్తిబాబు, గౌరవ అద్యక్షులు కూర్మారావు,జెడ్‌పి యూనిట్ సెక్రటరీ నాగరాజు,భీమిలి యూనిట్ సెక్రటరీ త్రినాధ్ తదితరులు ఎన్నికైన ప్రతినిధులను అభినందించారు.ఈ సందర భ్ంగా నూతనంగా ఎన్నికైన పెందుర్తి యూనిట్ అద్యక్షులు ఫణికుమార్ మాట్లాడుతు సంఘం ప్రతిష్టతకు యూనిట్ సభ్యులందరం కలసి కట్టుగా పనిచేస్తామని తెలియచేసారు.

## గడప గడపుకు ప్రజా సంక్షేమం.. ఎమ్మెల్యే గణేష్

గొలుగొండ జనవరి 11,ప్రభాతవార్త



మఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి హామీలు అన్ని నెరవేర్చి నేడు గడప గడపుకు మన ప్రభుత్వం దా ్వరా మీముందకు వచ్చామని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ అన్నారు. చీడిగుమ్మలలో రెండవ రోజె గడప గడపుకు కార్యక్రమంలో పాల్గోనీ వీధుల వెంట పర్యటించారు. మహిళలు హారతులు పట్టి అవ్వానించారు. మఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అన్ని అమలుచేసి ప్రజా సంక్షేమ పాలనతో ప్రతీ పేదవాడికి చేయూతను అందిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలను అర్హత ఒక్కటే కోలమానంగా పార్టీలకు అతీతంగా అమలు చేస్తున్నారనిని తెలియజేసారు. ప్రతీ ఇంటిలో సంతోషమే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. గడచిన మూడున్నర ఏళ్ళల్లో ప్రభుత్వం నవరత్నాల్లో అదించిన పథకాలతో పోందిన లబ్ధి ముద్రించిన కరపత్రాలను అయా కుంటుబాలకు అందిస్తు ముందకు సాగారు. మీరు ఏందుకు అన్న ఇంత కష్టం మీవెంట మేమున్నామని మహిళలు అన్నారు. కాలుగాయంలో చేతు కర్ర సాయంతో వీధుల్లో తిరుగుతున్న గణేష్‌కు మహిళలు పూలవర్షం కురిపించారు. సమస్యను వింటూ తక్షణం పరిష్కారం కోసం సంబదిత అధికారులను ఆదేశాలు ఇస్తు మందుకు సాగారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ చిటికెల భాస్కరనాయుడు,జెడ్పిటీసీ సుర్ల వెంకటగిరిబాబు,మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, ఎంపిపి గజ్జలపు మణికుమారి, మహిళా అధ్యక్షురాలు లోచుల సుజాత,సర్పంచ్ కాపారపు చిన్నబ్బాయి, ఎంపిటీసీ లెక్కల అప్పలనాయుడు మఖ్యనాయుకులు,సర్పంచ్,ఎంపిటీసిలు,గ్రామ నాయుకులు,ప్రజలు పాల్గోన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

గొలుగొండ జనవరి 11,ప్రభాతవార్త



చీడిగుమ్మల పంచాయితీలో కోటి 50లక్షల అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్. పంచా యితీలో రెండవ రోజు గడప గడపుకు కార్యక్రమంలో నాడు-నేడు ద్వారా పూర్తిచేసిన పనులు,గ్రామ సచివాలయం నూతన భవనంను ప్రారంభించారు. ప్రభుత్వం పాలను మరింత చేరువ చేసేందుకు గ్రామ సచివాలయాలను అదుబాటులోకి తీసుకోచ్చిదన్నారు. గ్రామ వాలంటీర్ వ్యవస్థత,సచివాలయ ఉద్యోగులకు పూర్తి స్థాయి వసతులు కల్పించేందకు సచివాలయాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. 40 లక్షలతో నిర్మాణం పూర్తిచేసిన నూతన భవనంను ప్రారంభించ స్ధానిక నాయుకులు, ఉద్యోగులతో మాట్లాడారు. ఇకనుండి నూతన భవనం నుండే పాలన కోనసాగించి, ఉద్యోగసేవలు అందిచాలన్నారు. స్ధానిక జెడ్పిహైస్కూలుకు 70 లక్షలు,ప్రాధమిక పాఠశాలకు 45 లక్షలు నాడు నేడులో మంజూరు చేయడం జరిగిందన్నారు. వీటిలో చేపట్టిన పనులను పరిశీలించి ప్రారంభించారు. విద్యార్ధులకు మరింత అదునాతన సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. కార్పోరేట్ పాఠశాలకు దీటుగా నాడు నేడులో అదునీకరణ జరుగుతుందని అన్నారు. అన్ని రంగాల్లో గ్రామీన ప్రాంతాలను అబివృద్ధి చేయడమే మఖ్యమంత్రి ధ్యేయంగా చెప్పుకోచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ చిటికెల బాస్కరనాయుడు,జెడ్పిటీసి గిరబాబు,ఎంపిపి మణికుమారి,పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ,సర్పంచ్ చిన్నబ్బాయి,ఎంపిటీసి లెక్కల అప్పలనాయుడు,స్కూలు కమిటీ చైర్మెన్ నాయుడు,హెచ్ఎం నాగేంద్ర,మఖ్యనాయుకులు, విధ్యార్ధులు, ఉపాద్యాయులు తదితరులు పాల్గోన్నారు.

## వినియోగంలోకి వచ్చిన ఆటోమేటిక్ ఫాస్ట్యాగ్ రీఛార్జ్... సహకరించండి

### మేనేజర్ చిరంజీవి నాయుడు

నక్కపల్లి, జనవరి 11 ప్రభాతవార్త




జాతీయ రహదారిపై వాహనాలు నడిపే వాహనదారులకు ఆటోమేటిక్ ఫాసా ్టగ్ రీఛార్జ్ విధానం అందుబాటులోకి టోల్‌ప్లాజా పరిపాలనా అధికారి, ఎన్‌హెచ్-16 తీసుకొచ్చిందని నక్కపల్లిమండలం వేంపాడు టోల్ ప్లాజా మేనేజర్ చిరంజీవినాయుడు తెలిపారు. ఈ నెల 8వ తేదీ నుంచి ఈ ఫాస్ట్యాగ్ రీచార్జ్ అందుబాటులోకి వచ్చిందని, ఈ విషయాన్ని గమనించి ప్రతీ ఒక్క వినియోగదారులు వేంపాడు ప్లాజా నుంచి 20 కి.మీ పరిధిలో ఉన్న రైట్ మోటార్ వెహికల్ గలవారు రూ.315 నెల ఒక్కొంటికి పాస్ తీసుకోవాలని మేనేజర్ కోరారు. వ్యక్తి గత కారు ఉన్న యజమానులు ఈ అవకాశాన్ని ప్లాజాకు వచ్చి సిబ్బందిని సంప్రదించగలరని తెలిపారు.

## కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ జిలా అధ్యక్ష, కార్యదర్శులుగా రాజేష్ అప్పారావులు ఎన్నిక

నక్కపల్లి, జనవరి 11 ప్రభాతవార్త





అనకాపల్లి జిల్లా కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కొత్తకోటకు చెందిన విఎల్‌వి రాజేష్, ప్రధాన కార్యదర్శి నక్కపల్లి జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకులు వి.అప్పారావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు బిఎస్సా ర్ శర్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిజె గాంధీల సమక్షంలో విశాఖ సిఐటియు కార్యాలయంలో బుధవారం జరిగిన అనకాపల్లి జిల్లా సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. జిల్లాలో కాంట్రాక్టు లెక్చరర్ల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని, ప్రభుత్వం దృష్టి సారించాలని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి రాజేష్, అప్పారావులు అన్నారు. వీరి ఎంపికపట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## కొత్త రుణాలు అందించడం, రూ.15.17 కోట్ల వడ్డీ రీయింబర్స్‌మెంట్

### - చిరు వ్యాపారులకు రూ. 10వేల రూపాయలు వడ్డీ లేని రుణాలు

### - కంప్యూటర్ బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ

### : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి



విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త

తాడేపల్లిలో బుధవారం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధ్యక్షతన చిరు వ్యాపారులకు రూ. 10వేల వరకు వడ్డీలేని రుణం 6వ విడత జగనన్న తోడు, పూర్తి వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున 3.95 లక్షల మంది చిరువ్యాపారుల సాంప్రదాయ చేతివృత్తుల వారికి బ్యాంకుల ద్వారా కొత్తగా రూ. 395 కోట్లు కొత్త రుణాలు అందించడంతో పాటు గత 6 నెలలగా సంబంధించిన రూ. 15.17 కోట్ల వడ్డీ రీయింబర్స్‌మెంట్ కార్యక్రమం సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగింది. కంప్యూటర్‌లో బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ సీఎం జగన్మోహన్‌రెడ్డి చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సీఎం జగన్మోహన్‌రెడ్డితో పాటు ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, మంత్రి ఆదిమూలపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు చిల్డ్రన్స్ కాలనీ పార్కును ఘనంగా ప్రారంభించిన అసోసియేషన్ ప్రతినిధులు



విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు చిల్డ్రన్స్ కాలనీ పార్క్ రెన్యూవేషన్ పనులు పూర్తి చేసి పార్కును బుధవారం ఉదయం కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా ప్రారంభించారు. ఈ పార్కు రెన్యూవేషన్ పనులకు 6 లక్షల రూపాయలు ఖర్చుచేశామని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి శ్రీనివాస్, ఆర్ శ్రీనివాస్‌నాయుడు, యువిఎస్ శివకుమార్, శ్రీనివాస్‌రాజు, శ్రీనివాస్ బాబు, ఏఈ తదితరులు పాల్గొన్నారు.

## రోబోటిక్ బాబా విగ్రహాన్ని ఆవిష్కరించిన మేయర్ దంపతులు



ఆరిలోవ, జనవరి 11, ప్రభాతవార్త

చినగదిలి నార్త్ షిరిడి సాయిబాబా ఆలయంలో రోబోటిక్ షిరిడి సాయిబాబా విగ్రహాన్ని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి దంపతులు బుధవారం ఆవిష్కరించారు. మేయర్ దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. ఈ రోబో విగ్రహానికి విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి వాయిస్ సింక్రనైజేషన్ కల్పించడం వలన ఈ బాబా విగ్రహం కళ్ళు కదపడం, మాట్లాడటం, తల కదిలించడం చేస్తుంది. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సైన్స్ ఆర్ట్స్‌లో పట్టభద్రుడు వై రవిచంద్ మూడేళ్ళు శ్రమించి ఈ రోబో విగ్రహం తయారు చేశారు. సిలికాన్ రసాయ పదార్థంతో ముఖాన్ని, మిగిలిన భాగాలు కెనడా నుంచి సమకూర్చుకున్న ప్రత్యేక ఫైబర్ గ్లాస్‌ను ఉపయోగించి ఈ విగ్రహం తయారు చేశారు. చూపరులకు ఈ విగ్రహం జీవం పోసి ఉన్నట్లు కనిపిస్తుంది. గతంలో ఈ బాబా ఆలయానికి రవిచంద్ మైనంతో తయారు చేసిన సాయిబాబా విగ్రహాన్ని అందించారు. మన దేశంలోనే ఇటువంటి రోబో దైవ విగ్రహం తయారు చేయడం ప్రథమమని రవివచంద్ తెలిపారు. ఆలయ చైర్మన్ వానపల్లి అప్పారావు, ట్రస్ట్ సభ్యులు, ఆలయ పురోహితులు, సేవకులు రవిచంద్‌ను అభినందించారు.

## 22న శ్రీశివసాయి 14వ సినీ సంగీత విభావరి

జగదాంబ, జనవరి 11, ప్రభాతవార్త

శ్రీశివసాయి సాంస్కృతిక సినీ సంగీత సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీ మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో సాయంత్రం 5.30 గంటలకు మూడు గంటలపాటు 'చెట్టు లెక్కగలవా- ఒ నరహరి పుట్టలెక్కగలవ...'పేరిట సినీ సంగీత విభావరిని నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు, గాయకుడు వివిఎంగోపాలరావు తెలిపారు. ఈ సినీ సంగీత విభావరిలో ఘంటసాల, సుశీల,ఎస్‌పిబాలసుబ్రహ్మణ్యంలు పలు చిత్రాల్లో ఆలపించిన మధుర సినీ గీతాలను గాయనీ గాయకులు ఆలపిస్తారని తెలిపారు.సినీ సంగీత విభావరికి కీబోర్డు సోమేష్, సతీష్, తబల చలం, అప్పలరాజు, ప్యాడ్స్ నాని, జాజ్ పైడిరాజు, సౌండ్స్ రాక్ అప్పారావు వాయిద్య సహకారం అందిస్తారని సంస్థ వ్యవస్థాపకుడు గాయకుడు గోపాలరావు తెలిపారు.

## పెద్దిపాలెం గ్రామంలో పేద విద్యార్థులకు పుస్తకాలు, పలకలు, పెన్నులు పంపిణీ

### శ్రీ గాయిత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ



విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త

శ్రీ గాయిత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట సంయుక్త నిర్వహణలో పెద్దిపాలెం గ్రామంలో ని ఎంపీపీ పాఠశాలలో పేద విద్యార్థులకు నోటు పుస్తకములు పలకల,పెన్నులు పెన్సిల్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ భావిశెట్టి భారతమ్మ గ్రామ ఉపసర్పంచ్ మరుపిల్ల నిర మలమ్మ విద్యార్థులకు ముందుగా పుస్తకాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా భావిశెట్టి భారతమ్మ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని వారి తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులు దే నని అన్నారు. ఉపసర్పంచ్ మాట్లాడుతూ దేశ భావిభారత పౌరులు దే అని అన్నారు. ఈకార్యక్రమం నిర్వహించిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను వారు అభినందించారు. గౌరవ అతిథిగా రాజీవ్ గాంధీ మానవసేవజాతీయ అవార్డు గ్రహీత రూపాకుల రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ మా స్వచ్ఛంద సంస్థ తరపున విశాఖ జిల్లాలో పలు గ్రామాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేశారు. రక్తదాన శిబిరాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ విద్యా కమిషన్ చైర్మన్ ఉప్పాడ అప్పారావు, శుభం ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పివివి ప్రసాద్ పట్నాయక్ , పాలూరి కృష్ణ ఆర్జునరావు సాయి జ్ఞానేశ్వర్, ఎం రామ నాయుడు, బంగారు రాజు, ఉప్పాడ శివకుమార్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పి రోజారమణి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణగ్రామర్ స్కూల్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



ఆరిలోవ, జనవరి 11, ప్రభాతవార్త

స్థానిక 10వ వార్డు ఆదర్శనగర్‌లో ఉన్న శ్రీకృష్ణ గ్రామర్ స్కూల్‌లో బుధవారం స్కూల్ అధినేత ముని మోహన్‌కృష్ణ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. చిన్నారులు సాంప్రదాయ దుస్తులను ధరించి స్కూల్ ప్రాంగణమంతా పండుగ వాతావరణాన్ని తీసుకువచ్చారు. స్కూల్ ప్రాంగణంలో రంగు రంగుల ముగ్గులు, గొబ్బిల్లతో సుందరంగా తయారీ చేశారు. భోగి మంటలు, హరిదాసు వేషధారణతో విద్యార్థులంతా ఆనందంగా ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యంతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్.కోట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన రొంగలి

### - ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు



విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త

శృంగవరపు కోట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం ఉదయం ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస్, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, యలమంచిలి నియోజకవర్గం పరిశీలకులు వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధంలు ఘనంగా క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇతర ముఖ్యనాయకులు, అధిక సంఖ్యలో స్థానికులు, క్రికెట్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై ప్రజలు నుంచి విశేష స్పందన

### 47వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో కె కె రాజు



విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 47వ వార్డు పెద్ద కొత్తూరు సచివాలయం పెద్ద కొత్తూరు జగత్తీవన్ నగర్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, 47వ వార్డు కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరితో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని నాడు ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకునేందుకు చేపట్టిన పాదయాత్రలో ప్రజల ఆర్థిక ఇబ్బందులను నేరుగా తీసుకున్నారని దానికి అనుగుణంగా నేడు విద్య, వైద్యం, ఉపాధి ప్రతి పేదవాడికి అందేవిధంగా పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో మరలా రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి కొనసాగాలని ప్రజలు కోరుకుంటున్నారని ఈ సందర్భంగా అన్నారు ఈకార్యక్రమంలో యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, డైరెక్టలు కె పి రత్నాకర్ రాయుడు శ్రీను, 47వార్డు నాయకులు వసంతల అప్పారావు, రాఘవులు గరువొజి, చందురెడ్డి, కనకరాజు, రమణ, ముక్క రమణ, రమేష్, భోగేశ్వరరావు, జయ కుమార్, వై రమేష్, హరి, సాగర్, కిషోర్, భరత్, నరసింగ్, సీనియర్, నాయకులు అంబటి శైలేష్, చిరంజీవి , షేక్ బాబ్జి, జక్కంపూడి సత్యనారాయణ, సమ్మెట్ల వెంకటేష్, జీవీఎంసీ అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జివిఎంసి పారిశుద్ధ్య సిబ్బందికి దుప్పట్లు పంపిణీ



జగదాంబ, జనవరి 11, ప్రభాతవార్త

శ్రీస్వామి వివేకానంద జయంతి ఉత్సవాల సందర్భంగా 7వ రోజు సేవా కార్యక్రమాలు సందర్భంగా ప్రముఖ సంఘసేవకులు ద్రోణంరాజు శ్రీవత్సవ చేతుల మీదుగా జివిఎంసి పారిశుద్ధ్య సిబ్బందికి దుప్పట్లు పంపిణీ చేశారు. వివేకానంద సంస్థ ట్యూషన్ విద్యార్థులకు ఒక ఆటోమేటిక్ కంప్యూటర్ కూడా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేది పారిశుద్ధ్య సిబ్బందేనన్నారు. మా తండ్రి స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాస్ నాకు గతంలో మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పారిశుద్ధ్య కార్మికులదే ప్రదమ పాత్ర అని అనేవారని తెలిపారు. ఒక్కో సందర్భంగా వారి పాదాలు కూడా కడిగేవారని వివరించారు. కరోనా సమయంలో కూడా వారుచేసిన సేవలు అమోఘం అన్నారన్నారు. ఈ సందర్భంగా 39వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ రంగరారాజుకు వివేకానంద సంస్థ ఘనంగా సత్కరించారు. సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు, సంస్థ సభ్యులు డిఎస్.అగర్వాల్ అప్పలకొండ, దూడరాజు, ముత్యాలు మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్‌ఇసిఎస్ ఎండి రఘురామరాజుకు ఎట్టకేలకు బదిలీ

### అల్లూరి జిల్లా డిఎస్‌ఓగా బదిలీ

అనకాపల్లి, జనవరి 11, ప్రభాతవార్త

అనకాపల్లి ఆర్‌ఇసిఎస్ రఘు రామరాజుకు ప్రభుత్వం ఎట్టకేలకు బదిలీ చేసింది. ఆర్‌ఇసిఎస్‌లో అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణ నేపథ్యంలో బదిలీ చేశారు. ఇపిడిసిఎల్ నుంచి ఆర్‌ఇసిఎస్‌గా వచ్చేందుకు ఎనలేని కృషిచేసారు. రఘురామరాజుహయాంలో కోట్లాదిరూపాయలు స్కాం జరిగిందని ప్రజాసంఘాలు నాయకులు వాపోయారు. ఇపిడిసిఎల్ నుంచి ఆర్‌ఇసిఎస్‌తెచ్చేందుకుకృషిచేసిన మహోన్నత వ్యక్తి, ఇపిడిఎస్‌ఎలకు తెలియకుండానే లక్షలాది రూపాయలను వాడుకుఉన్న వైనం వెలుగు చూసింది. నిబంధనలకు ఖజానా సొమ్మ వాడుకున్న వైనం ఆయనదే. కోట్లలో రూపాల్లో అక్రమ వసూలు... ఇపిడిసిఎల్ తెలియకుండానే అక్రమ వసూళ్ళకు రఘురామరాజు పాల్పడారు. అనాధికారికంగా చైర్మన్ హోదాలో అవినీతికి పాల్పడినట్టు ఫిర్యాదులు అందాయి.ఈఇర్‌సి జస్టిస్‌నాగార్జున రెడ్డి దర్యాప్తులో అవినీతి జరిగినట్టు ఆయన ఒప్పుకున్నారు. రఘురామరాజు 17 కోట్లరూపాయల వరకు అక్రమ వాసూలు చేసి అనాధికారికంగా కొంతమందికి జీతాలు చెల్లించినట్టు ఆయన స్వయంగా ఒప్పుకున్నారు. మునగపాక చెందిన కొంతమంది యువకులు సమాచార కమిషన్‌కు ఫిర్యాదు చేసారు. శ్రీకాకుళం డిఎస్‌ఒ సుబ్బారావు ఆధ్వర్యంలో విచారణ జరిగింది.కొంతమంది విచారణాధికారిపై దాడులు కూడా చేసిన సందర్భంగా వారు పోలసస్‌స్టేషన్‌వకు వెళ్ళడంతో సమస్యల పద్దది అవ్వకుండా చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు పొరుగు జిల్లాకు ఆయన బదిలీ చేసారు. అక్కడ నుండి ఆర్‌ఇసిఎస్ వ్యవహారాలు జరిపించేందుకు స్థానికనాయకులు బదిలీ చేసారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## జిల్లాలోని జూదం, కోడిపందాల స్థావరాలపై పటిష్ట నిఘా

### -గతంలో కోడిపందాల్లో పాల్గొన్నవారిని బైండోవర్ చేయాలి

### -జిల్లా ఎస్పీ గౌతమి శాలి



అనకాపల్లి, జనవరి 11, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ఎస్పీ ఎంఎస్ గౌతమి శాలి ఆదేశాలమేరకు జిల్లాలో కోబిడిపందేలు, జూదం ఇతర అసాంఘిక కార్యకలాపాల పట్ల జిల్లా పోలీసులు అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించి దాడులు చేయాలన్నారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా ఎస్పీ ఎంఎస్ గౌతమి శాలి మాట్లాడుతూ జిల్లాలో కోడిపందేలు, జూదం ఇతర అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారించామని, సంక్రాంతి పండుగ సందర్భ:గా జిల్లాలో ఎఎ ప్రదేశాలలో గతంలో కోడిపందాలు నిర్వహించారు. ప్రస్తుతం ఏప్రదేశాలలో నిర్వహించడానికఅ వకాశం ఉన్న ప్రదేశాలనుగుర్తించి దాడుల చేస్తున్నామన్నారు. కోడిపందాలు జరిగే అవకాశం ఉన్నస్థావరాలపై నిరంతరం నిఘా ఉంచామన్నారు. గతంలో కోడిపందాలు ఆడుతూపట్టుబడిన వారిని మరలా కోడి పందేలలో పాల్గనకుండా బైండోవర్లఉ చేయాలన్నారు.వారిపై నిఘాకొనసాగిస్తున్నామన్నారు.పండుగలు సందర్భంగా జిల్లాలోఎవకరైనా కోడిపందేలు, జూదం, ఇతరఅసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కటిన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా బైండోవర్‌చేసిన తర్వాత కూడా దీరుమార్చుకోకపోతే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. సండుగ సమయంలో ప్రజలంతా సాంప్రదాయక్రీడలను వదిలి అసాంఘిక చట్టవ్యతిరే కార్యక్రమాలైనజూదం, కోడిపందేలలో విలువైన ఘనాన్ని పోగొట్టుకుని ఆర్థికంగానష్టపోత్నూరని, వీటికారనంగాకుటుంబాలో వివాదాలుతలెత్తి కుటుంబ్యవస్థ చిన్నాభిన్నం అవుతున్నాయన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొంటున్నారన్నసమాచారం తెలిసిన యెడల వెంటనే సంబంధిత పోలీస్‌స్టేసన్ ఎస్‌హెచ్‌ఒకు లేదా డయల్ 100కు, పోలీస్ వాట్సాప్‌నెంబర్ 9346912724కు కాల్‌చేసి సమాచారం అందించాలని కోరారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ గౌతమిశాలి తెలిపారు.

## విజయనగరంలో కోచ్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన డిఆర్ఎం సత్‌పతి



జ్ఞానాపురం, జనవరి 11, ప్రభాతవార్త

ఈస్ట్‌కోస్ట్ రైల్వే పరిధిలోని విజయనగరంలో కోచ్ రెస్టారెంట్‌ను వాల్తేర్ డివిజనల్ మేనేజర్ అనూప్ సత్‌పతి ప్రారంభించారు. ఈ సంధర్భంగా సత్‌పతి మాట్లాడుతూ రైలు ప్రయాణికులు సౌకర్యార్థం ఈ రెస్టారెంట్‌ను ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. వాల్తేరు డివిజన్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ కోచ్ రెస్టారెంట్ ఎంతో ఆధునాతన హంగులతో ప్రారంభించినట్టు సత్‌పతి తెలిపారు. ఈస్ట్‌కోస్ట్ రైల్వే పరిధిలో తొలిసారిగా ఈ తరహా కోచ్ రెస్టారెంట్ ఏర్పాటయినట్టు డిఆర్ఎం తెలిపారు. మన రాష్ట్రంలో ఈ తరహా రెస్టారెంట్ ఇది రెండోదిగా ఆయన తెలిపారు. ఎంతో అధునాతన విధానంలో ఈ కోచ్ రెస్టార్ంట్ రూపుదిద్దుకున్నట్టు ఆయన తెలిపారు. వినియోగంలో లేని రైలు కోచ్‌తో ఏర్పాటైన ఈ రెస్టార్ంట్ ప్రయాణికులకు కనువిందు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఎంతో ఇన్నోవేటివ్‌గా రైల్వే కమర్షియల్ డిపార్టమెంట్ రూపొందించిన ఈ కోచ్ రెస్టారెంట్ ఐడియాను అందజేసిన సిబ్బందిని ఆయన అబినందించారు. ఈ రెస్టారెంట్ 24 గంటలు పని చేయనున్నట్టు ఆయన తెలిపారు. ఐదేళ్ళకు రెస్టారెంట్ లైసెన్స్ మంజూరు చేసినట్టు ఆయన తెలిపారు. ఈ రెస్టారెంట్‌లో 36 ఎగ్జిక్యూటివ్ కుర్చీలు, వీటిలో సుమారు 40 మంది కస్టమర్స్ దర్జాగా కూర్చునే వీలుందన్నారు. టిఫిన్స్, భోజనాలు కూడా లబించనున్నట్టు ఆయన తెలిపారు. ఫాస్టఫుడ్స్, ఐస్‌క్రీంలు, ప్యాకేడ్ వస్తువులు, పుట్టిన రోజు పార్టీలకు అవసరమైన ఏర్పాట్లు ఉన్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె. త్రిపాఠి, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ -2 ప్రీతిరాణా, సీనియర్ డివిజనల్ ఇంజనీర్ పికె మహారాణా, సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీర్ ఎస్‌కె పాత్రో, డివిజనల్ కమర్షియల్ మేనేజర్ అవినాష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి పేదవాడికి జగనన్న తోడుగా నిలుస్తున్నారు

### విఎంఆర్డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల



ఆరిలోవ, జనవరి 11, ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పధకాలు అందిస్తూ వారి కష్టాలకు తోడుగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అండగా ఉంటున్నారని అక్కరమాని విజయనిర్మల అన్నారు. ఈమేరకు బుధవారం స్థానిక 10వ వార్డులో వార్డు ఇంచార్జు జగ్గుపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో డైయిరీ ఫారం, రవీంద్రగనర్ ప్రాంతాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విఎంఆర్డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల హాజరై ప్రతి గడపకు వెళ్ళి వాళ్ళ కష్టాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని, కులం గాని, మతం గాని, పార్టీ గాని చూడకుండా అర్హత ఉంటే చాలు అందరికి సంక్షేమ పథకాలు వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎడ్యుకేషనల్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు వైదా నారాయణరావు, కంట్రెడ్డి కన్నబాబు, బొండా శ్రీను తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## పర్యాటకులను ఆకర్షించే రీతిన విశాఖ అభివృద్ధి చేయాలి

### మేయర్ హరివెంకటకుమారి



విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త

విశాఖ కేవలం స్థానికలకే పరిమితం కాకుండా పర్యాటకులను కూడా ఆకర్షించే రీతిలో తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా పనిచేయాలని నగర మేయర్ హరి వెంకటకుమారి పిలుపునిచ్చారు బుధవారం జోడిగుడ్లపాలెం తెన్నేటి పార్కు వద్ద ఆకాష్‌బైజుస్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన బీచ్ క్లీనింగ్ ప్లాస్టిక్ వ్యర్థాల ఏరువేత కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరై బెలూన్లు ఎగరవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో మెలిగి విశాఖను స్వచ్ఛ సర్వేక్షన్లో ప్రథమ స్థానంలో నిలిచే విధంగాకృషి చేయాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ మేయర్ కె సతీష్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పర్యావరణం పట్ల అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. మన పరిసరాల పరిశుభ్రత మన బాధ్యతగా గుర్తించాలని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఆకాశ విద్యాసంస్థల రీజనల డైరెక్టర్ ధీరజ్ మిశ్రా మాట్లాడుతూ విద్యార్థులలో చైతన్యంకలిగించేందుకు అందమైన విశాఖ నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దడానికి తమ ఆకాశ విద్యాసంస్థలు ఈతరహా సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నాయని తెలిపారు. దేశంలో వివిధ తీర ప్రాంతాల్లో ఈ తరహా కార్యక్రమాలు నిర్వహించి సామాజిక చైతన్యాన్ని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే విధంగా ఆకాష్ విద్యాసంస్థలు కట్టుబడి ఉన్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక సీనియర్ డిప్యూటీ డైరెక్టర్ రాజేశ్, ఆకాష్ సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని బీచ్ క్లీనింగ్ కార్యక్రమంలో పాల్గొని పరిసరాలు పరిశ్రుభం చేశారు.

## పోలమాంబ నూతన కమిటీకి సన్నాహాలు



ఆరిలోవ, జనవరి 11, ప్రభాతవార్త

స్థానిక 9వ వార్డు సంజయ్‌గాంధీకాలనీ గ్రామ దేవత పోలమాంబ అమ్మవారి ఆలయ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసేందుకు ఆలయ ధర్మకర్త కంచుమూర్తి నాగరాజు సన్నాహాలు చేస్తున్నారు. గత కమిటీ కాలపరిమితి ముగిసినందున నూతన కమిటీ ఏర్పాట్లకు సంక్రాంతి పండుగ తర్వాత ఎస్.జి యూత్ సభ్యులు, కొండవాల ప్రాంతా గ్రామ సంఘాలు, గ్రామ పెద్దలు నిర్ణయాలతో నూతన కమిటీ ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు ఆలయ ధర్మకర్త ఓ ప్రకటనలో తెలిపారు.

## అలరించిన కిషోర్‌కుమార్ హిట్స్



జగదాంబ, జనవరి 11, ప్రభాతవార్త

ద్వారకానగర్ పబ్లిక్ లైబ్రరీలో మెలోడి క్రియేటర్స్, శృతిలయ, రసరాగమాధురి సాంస్కృతిక సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన కిషోర్‌కుమార్ హిట్స్ సినీ సంగీత విభావరి ఆద్యంతం అందరిని అలరించింది. వి.ప్రభాకర్, ఎంఎస్ మాధవ్, హేమంత్‌కుమార్ అలనాడు కిషోర్‌కుమార్ ఆలపించిన హిందీ సినీ గీతాలు గాయనీమణులు సి.వి.రాజేశ్వరిలతో మధురంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఎపిఇపిడిసిఎల్ డైరెక్టర్ ఆపరేషన్స్ రమేష్‌ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది బైపా అరుణ్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొణతాలరాజు, ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, సన్‌మూర్తి, సిహెచ్.వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత



జగదాంబ, జనవరి 11, ప్రభాతవార్త

జాతీయరహదారిలో గల శ్రీలక్ష్మీ వినాయక ఆలయంలో సంకష్టహర చతుర్థి శైవాగమ సాంద్రాయంలో అత్యంత వైభవంగా జరిగింది. శ్రీబాలానంద శివాచార్య స్వామివారు లక్ష్మీగణపతి హామం లక్ష్మీ వినాయకునికి పంచామృత అభిషేకం నిర్వహించి తదుపరి సర్వాంగ సుందరంగ అలంకరించి ధూప దీప నైవేద్యం షోడశోపచార హారతులు మంత్ర పుష్పం సమర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ మాట్లాడుతూ ఆధ్యాత్మికతోనే మానసిక ప్రశాంత చేకూరుతుందన్నారు. భగవన్నామ స్మరణతోనే ఈ జన్మ సార్థకత అవుతుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరికి తీర్థప్రసాదాలు అందచేసారు.

## కాలి వేళ్ళుకు శస్త్ర చికిత్స చేసి సరిచేయడం రాష్ట్రంలోనే ఇదే తొలిసారి

### సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ అబ్దుల్ డి.ఖాన్



ఆరిలోవ, జనవరి 11, ప్రభాతవార్త

అత్యాధునిక వైద్య ప్రక్రియలయిన స్టైన్ మరియు హాన్సెన్ విధానాల ద్వారా కాలివేళ్ళు సరిచేయడం మన రాష్ట్రంలో ఇదే తొలి సారాని అపోలో సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ అండ్ హెచ్‌ఓడీ డాక్టర్ అబ్దుల్ డి ఖాన్ అన్నారు. ఈ మేరకు బుధవారం అపోలో హాస్పటల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డాక్టర్ ఖాన్ మాట్లాడుతూ 58 ఏళ్ళ మహిళ ఎడమ కాలిపాదం అన్ని వేళ్ళు తీవ్రమైన వైకల్యంతో ఆసుపత్రికి వచ్చి తనను సంప్రదించారని తెలిపారు. అనంతరం ఆమెకు ఎంఆర్ఐ స్కేన్ తదితర పరీక్షలు చేయగా అన్ని వేళ్ళు అంతర్గతంగా వైకల్యంగా ఉండడంతో పాటు చిటికెన వ్రేలుకు ఇన్ఫెక్షన్ కలిగి ఉన్నట్లు నిర్ధారించారన్నారు. ఆమెకు అత్యాధునిక వైద్య ప్రక్రియలయిన స్టైన్స్ హాన్సెన్ విధానాల ద్వారా వ్రేలును గరిష్ఠంగా సరిచేశామని తెలిపారు. ఇన్ఫెక్షన్ అయిన చిటికిన వ్రేలు ఎముకను తొలగించి ఇన్ఫెక్షన్ సమర్ధవంతంగా అదుపు చేసి విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించినట్లు డాక్టర్ ఖాన్ తెలిపారు.

## మాస్టర్ ఇ.కె రచనలు అజరామరం



**మాధవధార, జనవరి 11 ప్రభాతవార్త**

లోకహితం కోసం యజ్ఞార్థంగా జీవించిన మాస్టర్ ఇ.కె గ్రంథాలలో జ్ఞానం అజరామరమని, ఆయన జీవన విధానం సాధకులకు మార్గదర్శకంగా ఉంటుందని కులపతి బుక్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ సి.హెచ్.ఎస్. ఎన్.రాజు ప్రబోధించారు. జగద్గురుపీఠం జిల్లాపరిషద్ సమీ పంలో నున్న అంకోశా ఫంక్షన్ హాల్‌లో బుధవారం 62వ మాస్టర్ సీవీవీ గురుపూజా ఉత్సవాలలో మాస్టర్ ఇ.కె.గ్రంథాల ఆవిష్కరణోత్సవ సభకు ఆయన అధ్యక్షత వహించారు. మాస్టర్ ఇ.కె శతా ధిక గ్రంథాలను రాశారన్నారు. అందులో కొన్ని జర్మన్, స్పానిష్ భాషలలోనికి అనువదింప బడ్డాయన్నారు. ఈ సభలో ఎవల్యూషన్ ఆఫ్ కాన్సెస్నెస్ ఆఫ్ మేన్ అనే పుస్తకాన్ని సిహెచ్.ఎస్. ఎన్.రాజు, సైన్స్ ఆఫ్ యోగా అనే పుస్తకాన్ని కలకత్తా ఇనకంటాక్స్ కమీషనర్ బి.ఎస్.ఎన్. రాజు, అలాగే సింబాలిషమ్ ఆఫ్‌స్క్రిప్చర్స్ అనే గ్రంథాన్ని జగద్గురుపీఠం డైరెక్టర్ చింతలపాటి సత్యదేవ్ ఆవిష్కరించారు. మాస్టర్ ఇ.కె.మాస్టర్ పార్వతీకుమార్ వంటి సద్గురువుల సాన్నిధ్యం, వారి బోధనలు స్ఫూర్తిని నింపుతాయన్నారు. గురుపూజా కార్యక్రమాల్లో భాగంగా సంస్థ కార్యదర్శి బి.ఆర్.కె.రాజు కామన్ ప్రేయర్‌ను నిర్వహించారు. రుద్రాభిషేక క్రతువును కె.ఎస్.ఆర్.గోపాల్, చిన్నారులకు అన్నప్రాశన, అక్షరాభ్యాసాలను రాంప్రసాద్ జోషి నిర్వహించారు. ఇనకంటాక్స్ పూర్వపు చీఫ్ కమీషనర్ నరసింహప్ప, యు.వి.ఎ.ఎన్.రాజు ప్రసంగించారు. సంగీత జనకులం బృందం శాస్త్రీయ సంగీత కచేరి వీనుల విందుగా ఉంది. జనవరి 11 నుండి మూడు రోజులపాటు ఈ గురుపూజలను నిర్వహిస్తామని జగద్గురు పీఠం డైరెక్టర్ ఆఫ్ ఫంక్షన్స్ అజ్జరపు శ్రీనివాస్ పేర్కొన్నారు. దేశ, విదేశాల నుండి 1500 మంది సాధకులు ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు.

## సత్యా కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**మాధవధార, జనవరి 11 ప్రభాతవార్త**

స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో 11న సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. కళాశాల సంచాలకులు డా.ఎం.శశిభూషణరావు భోగిమంటలను వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంక్రాంతి పొంగలిని వండి గంగిరెద్దులు వారికి బట్టలు పండ్లు, తాంబూలం సమర్పించారు. విద్యార్థినులు రంగోలి పోటీలను నిర్వహించారు. గాలిపటాల పోటీలను తెలుగమ్మాయి తెలుగు అబ్బాయి పోటీలను నిర్వహించారు. ఆ తర్వాత విద్యార్థులు సంక్రాంతి పాటల డాన్సులతో అలరించారు. పై పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు. సత్య విద్యాసంస్థల తరపున అధ్యాపక అధ్యాపకేతర బృందానికి సంక్రాంతి కానుకలు అందజేశారు. విద్యార్థులందరూ చక్కని సంప్రదాయ దుస్తులలో కనువిందు చేశారు. ఇటువంటి కార్యక్రమాలను కళాశాలలో జరపడానికి ముఖ్యమైన కారణం సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులకు తెలియచేయాలని కళాశాల సంచాలకులు అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వి.సాయి దేవమణి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు



**చోడవరం, జనవరి 11 ప్రభాతవార్త**

స్థానిక ఆడమ్స్ హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో స్కూలుకి వచ్చారు. భోగి మంటలు వేసి భోగి ముగ్గులు వేశారు. కరస్పాండెంట్, బద్రి మహంతి ఫాల్గుణ మాట్లాడుతూ సంక్రాంతి, భోగి పండుగలు ముఖ్యంగా తెలుగువారి పం డుగలు అని మన పూర్వీకులను, పెద్దలను గుర్తు చేసుకుంటామని వారిని స్మరించుకొని వాళ్లకి కొత్త బట్టలు, నైవేద్యం పెట్టి పూజిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లి దండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్, రజిత, ప్రధానోపాధ్యాయులు వివి సుబ్బా రావు, ఉష, దయామని, హరిత మొదలగువారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.

## క్యాలెండర్ ఆవిష్కరించిన ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు



**పాడేరు, జనవరి11,ప్రభాతవార్త**

స్వామి వివేకానంద జయంతిని పురస్క రించుకుని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఏపీయుఎస్, 2023 వ సంవత్స రం క్యాలెండర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు చేతుల మీదుగా, ఆవిష్కరణ జరిగింది. ట్రైకార్ చైర్మన్ బుల్లిబాబు మాట్లాడుతూ స్వామి వివేకానంద వంటి ఆదర్శవంతమైన యువశక్తిని తయారు చేసే శక్తి, సత్తువ, సామర్థ్యం ఉపాధ్యాయుల్లోనే ఉందని కొనియాడారు. రాబోవు కాలంలో కాబోయే వివేకానందలను తయారుచేసి జాతికి అంకితం చేయవలసిందిగా కోరారు. అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి కిల్లో అప్పలరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాగిన సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు గడ్డి పాంగి అప్పారావు ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ రామ య్య, ఏపీయుఎస్ పెదబయలు మండల అధ్యక్ష కార్యదర్శులు కేబి మత్స్యరాజు, ఎస్.నాగరాజు, హుకుంపేట మండల అధ్యక్ష కార్యదర్శులు గంగరాజు, కాంతారావు పాడేరు మండలం అధ్యక్ష కార్యదర్శులు దూరు సూరిబాబు, కొతంగి దేవినాయుడు, హుకుంపేట, జి.మాడుగుల గౌరవ అధ్యక్షులు బడ్నేని చిన్నయ్య కొండపల్లి రాంబాబు ఆర్.అనిల్‌కుమార్ డుంబ్రిగూడ కన్వీనర్ సింహాద్రి ఉన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన చైర్‌పర్సన్



**నర్సీపట్నం జనవరి 11 ప్రభాతవార్త**

నర్సీపట్నం మున్సిపాలిటీలోని 2,6,9 వార్డులలో రూ.20.50లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లు, కల్వర్టులు, డ్రైనేజీల నిర్మాణాలకు బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గుడబంది ఆదిలక్ష్మి శంకుస్థాపన చేశారు. ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీలోని అన్ని వార్డులను సమప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ యాదగిరి మణి, 9వ వార్డు జనసేన కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య, 2వ వార్డు కౌన్సిలర్ సిరసపల్లి నాని, వైసిపి నాయకులు ఎల్లేటి శ్రీనివాస్, యాదగిరి శీను, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## శరభవరం పంచాయితీలో గడప గడపకు మన ప్రభుత్వం



**దేవీపట్నం, జనవరి 11 ప్రభాతవార్త**

దేవీపట్నం మండలంలోని శరభవరం పంచాయితీ పరిధిలో కొటుంపాలెం, ఉప్పుపాలెం, శరభవరం గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ధనలక్ష్మి ప్రతి ఇంటికి వెళ్లి ఈ మూడున్నరేళ్లలో వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఆయా పథకాల ద్వారా లబ్దిదారులకు నగదు ఎంత వచ్చిందో కూడా తెలియజేశారు. రానున్న కాలంలో కూడా ఈ సంక్షేమ పథకాలను మరింత పకడ్బందీగా అమలు చేస్తామని తెలియజేశారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. దేవీపట్నం జెడ్పీటీసీ, ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాఫీ రాజ్మా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

### తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి ముక్కలి మహేష్ డిమాండ్



**గూడెంకొత్తవీధి జనవరి 11 ప్రభాతవార్త**

గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో రాజ్మా చిక్కుళ్ళు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని టిడిపి మాజీ జిల్లా కార్యదర్శి ముక్కలి మహేష్ డిమాండ్ చేశారు. గిట్టుబాటు ధర లేకపోవడంతో ఆదివాసి రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని ఇప్పటికైనా గిరిజన రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వ అధికారులు దృష్టి సారించి గిరిజన రైతుల పండిస్తున్న కాఫీ, రాజ్మా మంచి ధరతో పాటు రాజ్మా కాఫీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి యావత్ రైతాంగానికి సహకరించాలని డిమాండ్ చేశారు. గూడెంకొత్తవీధి టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు గుంట బుజ్జిబాబు, గ్రామ కమిటీ అధ్యక్షులు అప్పలరాజు, చింటిబాబు టిడిపి నాయకులు మండిపి ఎర్రిబాబు సాగిన చిన్నయ్య పడాల్, చిన్నబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు



**మాధవధార, జనవరి 11 ప్రభాతవార్త**

జీవీఎంసీ ఉన్నత పాఠశాల కే.కాలనీ నందు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి సెలవులకు ముందుగా ఆఖరి పనిదినం కావడంతో బుధవారం మధ్యాహ్నం పాఠశాలలో సంక్రాంతి సంబరాలను ప్రధానోపాధ్యాయిని సాయి లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. కన్వీనర్‌గా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు స్వరూప, శ్రీనివాసరావు వ్యవహరించారు. పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు ఎన్ నాయుడు, ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు నిర్వహించిన రంగోలీ, భోగిమంట కార్యక్రమాన్ని ప్రారంభించి ఈ సంక్రాంతి పండుగను విద్యార్థులు తమ తమ గ్రామాల్లో పట్టణాల్లో ఆనందంగా జరుపుకోవాలని ఆరు రోజులపాటు సెలవుల్లో తల్లిదండ్రుల పర్యవేక్షణలో తగు జాగ్రత్తగా ఉండాలని, తిరిగి పాఠశాలకు పునఃప్రారంభం నాటికి హాజరై విద్యా సంవత్సరాన్ని సక్సెస్ ఫుల్‌గా పూర్తి చేయడం ద్వారా తమ విద్యాభ్యాసాన్ని కొనసాగించాలని విద్యార్థులను సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మీనా కుమారి, కిరణ్ కుమార్, త్రినాథ్, రమణమూర్తి, ప్రశాంతి, లక్ష్మి, నిర్మల, పద్మ, సీఆర్‌పి రోగిడ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పథకం కింద రోజుల తరబడి ఇబ్బందులు

### ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.రాధాకృష్ణ



**నర్సీపట్నం జనవరి 11 ప్రభాతవార్త**

నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పథకం కింద రోజుల తరబడి ఇబ్బందులకు గురి అవుతున్నారని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు జి.రాధాకృష్ణ అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ వర్తింప చేయాలి. కానీ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఆరోగ్యశ్రీ వర్తింపు పథకం చాలా ఆశ్చర్యంగా ఉందన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం సేవలందిస్తున్న డాక్టర్స్, ఇతర సిబ్బందికి జీతాలు పెంచి ప్రమోషన్ ఇవ్వాలన్నారు. అలాగే సెక్యూరిటీ గార్డ్స్, చెత్త, పరిశుభ్రత చేసే వాళ్ళకి, 108, 104, తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ ఇతరత్రా సిబ్బందికి మూడు నెలల నుం చి జీతాలు లేక కుటుంబాలతో ఇబ్బందుల ఎదురవుతున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పని చేసే ఉద్యోగస్తులకు, పెన్షనారులకు ప్రతినెల 1తేదీకి జీతాలు ఇవ్వా లని, ప్రభుత్వ కార్యకలాపాలను ఉపయోగించుకున్న సిబ్బందికి జీతాలు వేయకుండా ఇబ్బంది పెడితే ఈ రాష్ట్ర ప్రభుత్వం చరిత్రలో మిగిలిపోతారన్నారు. ఆసుపత్రిలో సిబ్బందిని పెంచి ఎటు వంటి ఇబ్బందులు జరగకుండా ఆసుపత్రికి వచ్చే వాళ్ళు ఆరోగ్యం బాగు అయినప్పుడు వెంటనే ఖచ్చితంగా ఇంటికి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలి తప్ప ఆరోగ్యశ్రీ పథకం కింద నార్మల్ డెలివరీ, సీజరిన్ సురక్షితంగా జరిగినప్పటికీ రోజులు తరబడి ఉండాల్సి ఉంటుందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని లేనిపక్షంలో ప్రజా సంఘాలు కలుపుకొని అఖిల భారత యువజన సమాఖ్యగా ఉద్యమాలు చేపడతామని రాధాకృష్ణ పేర్కొన్నారు.

## పథకాల అమలుకి మరింత కృషి





**ఎస్.రాయవరం. జనవరి 11 ప్రభాతవార్త**

మండలంలోని ధర్మవరం గ్రామంలో 2వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, తరతమ బేధాలు, రాజకీయ విభేదాలు లేకుండా అర్హులైన ప్రతీ ఒక్కరికి పథకాలు వర్తింపచేస్తున్నామని, ఇప్పటికి అర్హులై ఉండి పథకాలు అందనివారు ఎవరైనా ఉంటే నేరుగా సంప్రదించాలని ఆయన సూచించారు. అనంతరం స్థానికులను కలుసుకుని తమ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక అధికారులు, గ్రామ సర్పంచ్ కలిగట్ల రత్నం, పార్టీ సీనియర్ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, నూకినాయుడు, రామురాజు, కో-ఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్ అల్లాడ నాగరాజు, రాజా రమేష్, గణేష్, వెదుళ్ల బంగారి, కర్రి నాగు, శ్రీను, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి రహిత పాలనే ధ్యేయంగా పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### గిరిజన ప్రాంతా ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించడంలో ముందంజ

### -గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



**గూడెంకొత్తవీధి జనవరి 11 ప్రభాతవార్త**

అభివృద్ధి, సంక్షేమమే అవినీతి రహిత పాలన అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన కొనసాగుతోందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. గూడెంకొత్తవీధి మండలం మొండిగెడ్డ గ్రామ సచివాలయం పరిధిలోని మొండిగెడ్డ, మొండికోట, అడ్డకోట, గింజంగి, వనభలింగం, గాలిమానువీధి, కోటకొండ, కొండపల్లి గ్రామాలలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని గడపగడపకు తిరుగుతూ ప్రభుత్వం ఈ మూడున్నరేళ్లలో చేసిన మేలును ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారు. గడప గడపకు తిరుగుతున్న సమయంలో ప్రజలు ఆమెకు విన్నవించిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. స్థానిక సర్పంచ్ అడపా ప్రియాంక, హరిబాబు, వైస్ సర్పంచు పొత్తూరు త్రిమూర్తులు, ఎంపీపీ బోయిన కుమారి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, ఎంపీటీసీలు పసుపులేటి నాగమణి, కృష్ణమూర్తి, వార్డ్ మెంబర్లు జర్తా బాలన్న, సత్యనారాయణ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అడపా విష్ణుమూర్తి, నాయకులు వనపల రాజేష్, అరుణ్, అంజి, లక్ష్మణ్, చంటి, రాజు, లోవా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు, వాలంటీర్లు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## సోమన్నపాలెంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**అడ్డతీగల,జనవరి11, ప్రభాతవార్త**

అడ్డతీగల మండలం సోమన్నపాలెం పంచాయితీ సోమన్నపాలెం గ్రామంలో సంక్రాంతి పండగ ముందస్తు సంబరాలు సందర్భంగా సోమన్నపాలెం పంచాయితీ సర్పంచ్ కె.పెద్దబ్బాయి రెడ్డి, గ్రామస్తులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండగ ముందస్తు సంబరాల్లో భాగంగా గ్రామంలో భోగి మంటలు వేసి పండగ వాతావరణం ముందుగానే ప్రతిబింబించేలా చేశారు. మహిళలకు రంగురంగుల రంగవల్లుల ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. గ్రామస్తులకు అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నడింపల్లి లోవరాజు, వైస్ సర్పంచ్ తీగల వెంకన్న, కోసూరి శ్రీరాములు, చల్లా సాంబ శివ మూర్తి, వీరకోట రత్నం, పంచాయితీ సెక్రటరీ రాహుల్, వార్డు మెంబర్లు, మహిళా పోలీస్, ఏఎన్ఎం గ్రామస్తులు, పెద్దలు, పాల్గొన్నారు.

## వైఎస్సార్ బీమా అందజేత



**జి.మాడుగుల, జనవరి 11 ప్రభాతవార్త**

జి.మాడుగుల మండలం గడుతూరు, పంచాయితీ గడుతూరులో మద్దెల రాజేశ్వరరావు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ 6న మరణించడంతో తక్షణసాయం వైఎస్సార్ బీమా ద్వారా నగదు రూ.10,000 భార్య, అయినా మద్దెల సరస్వతి నామినికి వైస్సార్సీపీ కన్వీనర్ కె.చంద్రపతి చేతులు మీదుగా డబ్బులు ఇవ్వటం జరిగిందని మిగిలిన రూ.90,000 నామిని ఖాతాలో నెల రోజులో నగదు జమ అవుతుందని వెల్ఫేర్ అసిస్టెంట్ కె.నీలకంఠం, వాలంటీర్స్ కె.సూర్య, సతీష్ ఎం.శంకర్ పాల్గొన్నారు.

## యలమంచిలి వ్యవసాయ కార్యాలయంలో డివిజన్ స్థాయి సమావేశం



**యలమంచిలి, జనవరి 11 ప్రభాతవార్త**

యలమంచిలి వ్యవసాయ కార్యాలయంలో బుధవారం జరిగిన నెలవారీ డివిజన్ స్థాయి సమావేశానికి జిల్లా వ్యవసాయ అధికారి డి.మోహన్ రావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నాలుగు మండలాలో కూడా పిఎం కిసాన్‌కి సంబంధించి పెండింగ్ నమోదులను ఈ నెల15వ తేదీ లోపు, రబీలో సాగు చేయు పంటలకు ఈ క్రాప్, ఈకేవైసిలను ఫిబ్రవరి 15వ తేది లోపు పూర్తి చేయాలని వ్యవసాయ సిబ్బందిని ఆదేశించారు. ధాన్యం కోనుగోలు కేంద్రంలో ఇచ్చిన నిర్దేశాల కనుగుణంగా కోనుగోళ్లను సకాలంలో పూర్తి చేయాలని కోరారు. అనంతరం యలమంచిలి సబ్ డివిజన్ ఇన్‌చార్జ్ ఏడిఏ సుమంత మాట్లాడుతూ ఆర్బికేలలో పనిచేస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకులు ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉంటూ సాంకేతిక పరిజ్ఞానం, సస్యరక్షణ, వివిధ రకాల పంటలకు యాజమాన్య పద్ధతులు గురించి ఎప్పటికప్పుడు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశానికి నాలుగు మండలాల్లో పనిచేస్తున్న వ్యవసాయ అధికారులు సౌజన్య, శంకర్ గోవిందు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## ఉషోదయలో ఉత్సాహంగా ఉల్లాసంగా వార్షికోత్సవ వేడుకలు



**చోడవరం జనవరి 11 ప్రభాతవార్త**

చోడవరం ఉషోదయ విద్యాసంస్థల్లో బుధవారం డిగ్రీ కళాశాల 21వ వార్షికోత్సవ వేడుకలు ఉత్సాహంగా ఉల్లాసంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. వీటిలో భాగంగా నవ్య ప్రదర్శించిన శాస్త్రీయ సంగీత నృత్య ప్రదర్శన సబికులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జరిగిన సభలో విద్యా సంస్థలు చైర్మన్ జె రమణాజీ మాట్లాడు తూ విద్యార్థులు తమ విద్యాభ్యాసాన్ని క్రమశిక్షణతో పూర్తి చేయాలని కోరారు. కొత్తగా ప్రవేశ పెట్టిన నాలుగేళ్ల డిగ్రీ కోర్సు భవిష్యత్తులో మెరుగైన విద్యా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చక్కని నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఈ సందర్భంగా రెండు నాలుగు సెమిస్టర్‌లో ఉత్తమ విద్యార్థులను సత్కరించారు. అలాగే ఎన్‌సిసి, బి సర్టిఫికెట్ విద్యార్థులను కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ జై కృష్ణకుమారి ప్రిన్సిపాల్ ఎస్ ఎన్ నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ పి.దొరబాబు, డీన్ ఎస్వీ వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి వేడుకలు



**యలమంచిలి, జనవరి 11 ప్రభాతవార్త**

యలమంచిలి పట్టణంలో గల శ్రీ చైతన్య పాఠశాలలో సంక్రాంతి సంబరాలు అత్యంత అద్భుతంగా జరిగాయి. దీనిలో విద్యార్థులు రైతుల వేషధారణతో ఆకట్టుకున్నారు. భోగిమంటలు వేసుకుని చలికాచుకున్నారు. పతంగులను ఎగరవేశారు. విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ హృషికేశ్ దాస్ పాల్గొని ఎల్లప్పుడూ సంస్కృతి, సంప్రదాయాలను మరిచిపోకూడదని చెప్పారు. సంక్రాంతి విశిష్టతను భారత దేశ సంస్కృతి సాంప్రదాయాలను పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమణ, ఏసిఓ వెంకటరమణ, దీన్ దత్తు, ప్రైమరీ ఇన్‌చార్జ్ శ్రీలక్ష్మి, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జి, ఏవో ప్రకాష్, అసిస్టెంట్ డీన్ లోవేశ్వరరావు పాల్గొన్నారు.

## పేదలు గడప వద్దకే సంక్షేమ ఫలాలు : ప్రభుత్వ విప్ ధర్మశ్రీ



**చోడవరం జనవరి 11, ప్రభాతవార్త**

సీఎం జగన్ పాలనలో పేదల గడప వద్దకే సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ అన్నారు. బుధవారం బుచ్చయ్యపేట మండలం కందిపూడి గ్రామ సచివాలయం పరిధిలో గల పోలేపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలును వివరించి ప్రజా సమస్యలపై ఆరా తీశారు. మూడేళ్ళ పాలనలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల కరపత్రాలను అందచేశారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన అందిస్తూ పేదింటి పెద్దకొడుకుగా నిలిచారన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుంచి మంచి సలహాలు, సూచనలకోసం జగనన్న నన్ను మీ దగ్గరికి పంపారని ధర్మశ్రీ ప్రజలకు వివరించారు. నిరుపేదలకు సంక్షేమ పథకాలు అర్హులైన వారి ఇంటికే సంక్షేమ ఫలాలను జగన్ ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఈ పథకాలతో పేదల ముఖాలలో చిరునవ్వులు చిందుతున్నాయన్నారు. భవిష్యత్ రోజుల్లో కూడా సీఎం జగన్‌ను ఆశీర్వదించాలని ధర్మశ్రీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో పాటు సచివాలయం, సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## అంబరాన్ని తాకిన సన్ స్కూల్ సంక్రాంతి సంబరాలు



**భీమునిపట్నం, జనవరి 11 ప్రభాతవార్త**

బుధవారం ఉదయం 9:30గం.ల నుండి మధ్యాహ్నం 12:30 గం.ల వరకు భీమిలి సన్ స్కూల్ ఆవరణలో సన్ స్కూల్, హోటల్ బ్లిస్ వారు సంయుక్తంగా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సన్ స్కూల్ కరస్పాండెంట్ కొతపల్లి శ్రీనివాసరాతు, లక్ష్మి లావణ్యా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఇందులో 36 ఈవెంట్స్ ఉండగా 3724 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పులివేషాలు, కర్రసాము, కోలాటం, కోయడాన్స్, తప్పెటగుళ్ళు, జాలరి, కోజినందాలు, పేకాట రాయుళ్ళు, గాలిపటాలు, బళ్ళ వేషాలు, భోగి వళ్ళు, అష్టా చమ్మా, అష్టలక్ష్ములు, భోగి మంటలు మొదలైన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షించాయి. పాఠశాల ఉపాధ్యాయులు, 2.ఓలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని అంబరాన్నంటిన, సంక్రాంతి సంబరాలను దిగ్విజయం చేశారు.

## ఆదర్శ హిందీ ప్రేమీ మండలి ఆధ్వర్యంలో లాల్ బహుదూర్ శాస్త్రి వర్ధంతి



**భీమునిపట్నం, జనవరి 11, ప్రభాతవార్త**

స్థానిక పండిట్ నెహ్రూ జీవీఎంసీ హైస్కూల్ నందు ఆదర్శ హిందీ ప్రేమీ మండలి ఆధ్వర్యంలో స్వర్గీయ లాల్ బహుదూర్ శాస్త్రి వర్ధంతి సందర్భంగా లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం విద్యార్థులకు హిందీ ప్రాథమిక పరిచయ పుస్తకాలు అందించిన దాతలు చేతుల మీదుగా పంపిణీ చేశారు. కలిగొట్ల శ్రీరామచంద్రమూర్తి స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఛైర్మన్ విద్యార్థులకు పరీక్షా ఫీజు, పుస్తకాలను అందించారు. అలాగే మరి కొంతమంది దాతలు కేవీ కృష్ణారావు, వాసవి ఫౌండేషన్ ఛైర్మన్ 14 మంది విద్యార్థులకు ఫీజులు చెల్లించడం జరిగిందని పులవర్తి సీతారామయ్య, రెడ్డిపల్లి అప్పలరాజు విద్యార్థులకు, పుస్తకాలను అందించడం జరిగిందని తిరుమల శ్రీదేవి ప్రధానోపాధ్యాయుని అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గంటా నూకరాజు, ఆదర్శ హిందీ ప్రేమీ మండలి గౌరవాధ్యక్షులు పాల్గొని విద్యార్థులకు పాస్ సర్టిఫికెట్స్, పుస్తకాలను అందించారు. కేఎస్ఆర్ కృష్ణారావు ఆదర్శ హిందీ ప్రేమీ మండలి వ్యవస్థాపక అధ్యక్షులు, పాఠశాల హిందీ ఉపాధ్యాయులు సత్యరాజు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు పలకలు పంపిణీ




**ఆనందపురం జనవరి 11 ప్రభాతవార్త**

గాయత్రీ వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ, రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో పెద్దిపాలెంలోని ఎంపీపీ పాఠశాలలో పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పలకలు పెన్నులు పెన్సిల్స్ పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ భావిశెట్టి భార తమ్మ, గ్రామ ఉపసర్పంచ్ మరుపిల్ల నిర్మలమ్మ విద్యార్థు లకు ముందుగా పుస్తకాలు పంపిణీ కార్యక్రమం చేశారు. గ్రామ సర్పంచ్ భావిశెట్టి భారతమ్మ ప్రసంగిస్తూ నేటి బాలలే రేపటి పౌరులు అని వీరిని తీర్చిదిద్దవలసిన బాధ్యత ఉపాధ్యాయులు దేననిఅన్నారు. ఉపసర్పంచ్ మరుమళ్ళ నిర్మల ప్రసంగిస్తూ దేశ సంపద భావి భారత పౌరులుదేనని అన్నారు. అతిధి రాజీవ్ గాంధీ మానవసేవ జాతీయ అవార్డు గ్రహీత రూపాకుల రవికుమార్ ప్రసంగిస్తూ మా స్వచ్ఛంద సంస్థ తరపున విశాఖ జిల్లాలో పలు గ్రామాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశామని అలాగే అనేక అవగాహన సదస్సులు విద్య మీద ఆరోగ్యం మీద నిర్వహించామని ఉచిత వైద్య శిబిరాలు రక్తదాన శిబిరాలు నిర్వహించామని తెలియజేశారు. పాఠశాల మాజీ విద్యా కమిషన్ ఛైర్మన్ ఉప్పాడ అప్పారావు ప్రసంగిస్తూ విద్యార్థులను పట్ల దివ్యాంగుల పట్ల వారి అభ్యున్నతికి సహకరించాలని కోరారు. బలరాం శుభం చారిటబుల్ ట్రస్ట్ అధినేత పివివి ప్రసాద్ పట్నాయక్, పాలూరి కృష్ణారావు, సాయి జ్ఞానేశ్వర్, ఎం.రామ నాయుడు గేదెల శ్రీహరి, ఉప్పాడ బంగారు రాజు, ఉప్పాడ శివకుమార్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పి.రోజా రమణి, వి.అనురాధ సందీప్ పాత్రుడు అంగన్వాడి పాఠశాల ప్రతినిధి ఏఎస్ లక్ష్మి బాలబాలికలు పాల్గొన్నారు.

## చంద్రబాబు, పవన్ కలయికతో వైసిపీ నేతల గుండెల్లో గుబులు

### - తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



**భీమునిపట్నం, జనవరి, 11, ప్రభాతవార్త**

రానున్న ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే వైకాపా మంత్రులు ప్రతిపక్ష నాయకులపై అవాకులు, చెవాకులు పేలుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌లు ఇద్దరు కలిసి కొంతసేపు మాట్లాడుకుంటేనే అధికార పార్టీ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని అలాంటిది రెండు పార్టీలు కలసి రానున్న ఎన్నికల్లో పోటీచేస్తే ఇక వైకాపా నాయకులకు దడ పుట్టడం ఖాయమని గంటా నూక రాజు అన్నారు. వీరిద్దరి కలయిక రాష్ట్రాభివృద్ధి కోసమని, ప్రజా సంక్షేమం కోసమని అన్నారు. రాష్ట్రభివృద్ధిని పక్కన పెట్టి దాచే, దోచే పద్ధతిలో వైకాపా పాలన సాగుతుందని అన్నారు. అధి కార పార్టీ వ్యక్తిగత సర్వేలో కూడా రానున్న ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసి గుబులు పట్టుకుందని అన్నారు. దీనికి ఉదాహరణ ఆ పార్టీలో ఉండే ముఖ్య నాయకులు ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని, రాష్ట్ర ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ మాట్లాడిన మాటలే నిదర్శనమని అన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులపై ద్వంద్వ వైఖరి మానుకోవాలని గంటా నూకరాజు హితవు పలికారు.

## గోస్తని విద్యాపీఠంలో సంక్రాంతి ఉత్సవాలు

**పద్మనాభం, జనవరి 11 ప్రభాతవార్త**

మండలంలోని పద్మనాభంలో గల గోస్తనీ విద్యాపీఠం పాఠశాలలో ప్రతి ఏడాదిలాగే కూడా ఘనంగా సంక్రాంతి సంబరాలు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎక్స్ ఎంపీపీ కాళ్ల పద్మా నగేష్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి వెలిగించి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. ముగ్గుల పోటీలు రంగోలి సంక్రాంతి సంబరాలు తలపించే విధంగా నాటకోత్సవాలు వేశారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు ఎక్స్ ఎంపీపీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి గోస్తనీ విద్యాపీఠం కరస్పాండెంట్ కె.సూర్య వరలక్ష్మి హెడ్మాస్టర్ ఎం.పైడిరాజు, ఉపాధ్యాయులు సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

## బైక్‌తో చెట్టును ఢీకొని వ్యక్తి మృతి

**పద్మనాభం జనవరి 11 ప్రభాతవార్త**

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పొట్నూరు గ్రామ నివాసి పల్లి కల మురళిఅనే వ్యక్తి(24) కురపల్లి గ్రామం దగ్గర బైకుతో చెట్టును ఢీకొని చనిపోవుట జరిగినదని పద్మనాభం పోలీస్ వర్గాలు తెలిపారు. మృతుడు దివిస్ కంపెనీలో లేబర్‌గా పనిచేస్తూ విధులు ముగించుకొని స్వగ్రామానికి తిరుగు ప్రయాణంలో మార్గమధ్యంలో పాండ్రంగి పంచాయితీ కురపల్లి గ్రామం వద్ద ఉన్న జగనన్న కాలనీ దగ్గర ద్విచక్ర వాహనంపై వస్తుండగా చెట్టును ఢీకొని పడిపోయాడు. దీంతో కొన ప్రాణంతో ఉన్న పల్లికల మురళిని 108 వాహనంలో విజయనగరం మహారాజా ఆసుపత్రికి తీసుకెళ్లగా చనిపోయాడని ఈ సంఘటనపై అందిన ఫిర్యాదు మేరకు పద్మనాభం సీఐ కేసు నమోదు చేసి దర్యాప్తును ఏఎస్ఐ శ్రీనివాస్‌కు అప్పగించారు.

## అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు : పల్లెల్లో ఆటలు, పాటలు

నక్కపల్లి, జనవరి 11 ప్రభాతవార్త



మండలంలోని పలు పల్లెల్లో సంక్రాంతి సందర్భంగా ముందుగానే ఆటలు, పాటలతో సంబరాలు అంబరాన్ని అంటే విధంగా పలు పాఠశాలల్లోని, గ్రామాల్లో పలు కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రమైన కేజీబీవీ పాఠశాలల్లో ప్రిన్సిపాల్ త్రివేణి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు.



సాంప్రదాయ బద్ధంగా సంక్రాంతి ఒట్టి పట్టే విధంగా బాలికలు ఆటలు, పాటలు పాడుతూ భోగి మంటలు వేసి ఘనంగా నిర్వహించారు. చందనాడ పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు ఎంఇవో డివిడి ప్రసాదు ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామీణ వాతావరణంలో ఏ విధంగా జరుపుకుంటారో ఆ విధంగా భోగిమంటలు, గొబ్బెమ్మలు, పాడీ, చెరుకు గడలతో అందంగా అలంకరించి సరదాగా గడిపారు. భోగిమంట, పాటలతో పాఠశాలంతా మారు మ్రోగింది. ఎంపీటీసీ గంటా తిరుపతిరావు, సర్పంచ్ తళ్ల రోషిణి, భార్గవ్, తళ్ల అప్పలస్వామిలతో పాటు పలువురు ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## ఉచిత మెడికల్ క్యాంప్‌నకు స్పందన

నక్కపల్లి, జనవరి 11 ప్రభాతవార్త



మండలంలోని రాజయ్యపేటలోని అను హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపును ఆ గ్రామ సర్పంచ్ గోసల అప్పలనర్స బుధవారం ప్రారంభించారు. అంగన్వాడీ కేంద్రం–2లో డా.సుకూర్, సాధనల ఆధ్వర్యంలో బిపి, గుండెజబ్బులకు సంబంధించి పలు పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో పెద్దఎత్తున పలువురు పలు పరీక్షలు చేయించుకొనేందుకు వచ్చారు. పిక్కి కామేశ్వరరావు, పలువురు పలువురు ఉన్నారు.





సంక్రాంతి సంబరాలు మండలంలోని వేంపాడు ఉన్నత పాఠశాలల్లో హెచ్‌ఎం కోడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. విద్యార్థులు ఆటలు, పాటలతో సరదాగా గడిపారు. (నక్కపల్లి-ప్రభాతవార్త)

## హద్దులు దాటితే చర్యలు తప్పవు

### సాంప్రదాయంగా పండుగలు జరుపుకుందాం- ఊరుకి వెళితే జాగ్రత్తలు తీసుకోండి - పోలీసులకు సహకరించండి : ఎస్ఐ జి.శిరీషా

నక్కపల్లి, జనవరి 11 ప్రభాతవార్త



మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా సరదాగా గడుపుకునే సంక్రాంతి, కనుమ పడుగలను మండల ప్రజలు సరదాగా కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో జరుపుకుని పోలీసులకు సహకరించాలని ఎస్ఐ జి.శిరీషా బుధవారం తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చట్ట విరుద్ధంగా ఏ ఒక్కరూ వ్యవహరించవద్దని, ప్రధానంగా కోడి పందాలు, పేకాటలు ఇతర సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏ ఒక్కరూ హద్దులు దాటి కేసులు పాలవద్దని, గ్రామాల్లో సాంప్రదాయంగా పండుగలు జరుపుకుందామని తెలిపారు. ముందుగా గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా మైకులు ద్వారా ప్రచారం చేయనున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు. గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఉంటుందని, ఇప్పటికే ఎటువంటి అవాంఛనీయ మైన సంఘటనలు జరగకుండా మహిళా పోలీసులకు సమాచారం అందజేయడం జరిగిందని ఎస్ఐ చెప్పారు. పండుగలకు గ్రామాలకు ఊరులు వెళ్లే వారు గమనించి విలువైన వస్తువులను భద్రపర్చుకొని, భద్రతా ప్రమాణాలు పాటించి సహకరించాలని అన్నారు. గ్రామాల్లో ప్రధానంగా నిఘా పెంచడం జరిగిందని, సిఐ నారాయణరావు ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా బృందం ఉంటుందన్నారు. ఎవరైనా సమాచారం అందజేయాలంటే 9440796015కి ఫోన్ చేయగలరని కోరారు.

## అంగన్వాడీ కార్యకర్తల పట్ల వేధింపులు ఆపాలి

నక్కపల్లి, జనవరి 11,ప్రభాతవార్త



అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును యాప్‌ల పేరుతో వేధింపులను ఆపాలని కోరుతూ, ఏపీ అంగన్వాడీ వర్కర్ ్ర్యూనియన్ సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, అంగన్వాడీలకు కనీస వేతనం ఫేస్ యాప్‌ను రద్దు చేయాలని, కేంద్రాలకు మౌళిక వసతులు కల్పించాలని పౌష్టికాహార నాణ్యతను పెంచాలని, సంపూర్ణ మెనూ ఛార్జీలు పెంచాలని, సీనియార్టీ ప్రకారం సూపర్‌వైజర్లుగా నియమించి, వయోపరిమితి తొలగించాలని, కనీస వేతనం 26 వేతనం ఇవ్వాలని, హెల్పర్ వయో పరిమితి 50 సంవత్సరాలకు పెంచాలని, పదోన్నతుల్లో రాజకీయ జోక్యం అరికట్టాలని, జీఓ నెంబర్ 1ను రద్దు చేయాలని, కోరుతూ, ఆందోళన చేపట్టారు. జిల్లా అధ్యక్షురాలు దుర్గారాణి ఆధ్వర్యంలో తహశీల్దార్ సుబ్రహ్మణ్య శాస్త్రికి వినతి పత్రం అందజేశారు.



ఈమేరకు జిల్లా అధ్యక్షురాలు దుర్గారాణి మాట్లాడుతూ, అనకాపల్లిజిల్లాలో ఉన్న నక్కపల్లి ప్రాజెక్టు పరిధిలో ఆరునెలల నుంచి ఉన్న 227 సెంటర్లకు బిల్లులు మంజూరుకాలేదని, అప్పులుచేసి సెంటర్లు నడపాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గర్భిణీ స్త్రీలకు కూడా బిల్లులు రాకపోవడం వల్ల అప్పులచేసి పోషణ అందజేస్తున్నారని, ఒక్కొక్కరూ 30 నుంచి 35 వేల వరకు ఆరునెలల కాలం పాటు అప్పులుచేశారని, తక్షణమే బిల్లులు మంజూరు చేయాలని, ఇది ఒక్క నక్కపల్లి ప్రాజెక్టులోనే ఈవిధంగా ఉండటం దారుణమని అన్నారు. సతమతమవుతున్న అంగన్వాడీ టీచర్లను ఆదుకోవాలని దుర్గారాణి డిమాండ్ చేశారు. [illegible] అన్నారు. అంగన్వాడీ సెంటర్లలో పనిచేస్తున్న వారికి ఇబ్బందులు [illegible] వేధింపులు ఆపాలని కోరారు. ఈ ఆందోళన కార్యక్రమంలో పలువురు అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ఉన్నారు.

## గ్రావెల్ ట్రాక్టర్ పట్టివేత

నక్కపల్లి, జనవరి 11,ప్రభాతవార్త

విప్పల విడిగా మండలంలోని గ్రావెల్ దందాను పాల్పడుతున్న ఆయా ప్రాంతాల్లో ఇటు పోలీసులు, అటు మైనింగ్ అధికారులు పెద్దఎత్తున దృష్టిసారించారు. గత నాలుగురోజుల నుంచి కాగిత, అమలాపురం, చందనాడ ప్రాంతాల్లో పోలాలగుండా తరలిస్తున్న గ్రావెల్‌ట్రాక్టర్లను ఎస్.ఐ శిరీషా ఆధ్వర్యంలో పట్టుకొని కేసునమోదు చేసి తహశీల్దార్‌కు అప్పగిస్తున్నారు. బుధవారం సాయంత్రం ఉపమాక వద్ద గ్రావెల్ ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. కేసునమోదు చేసి తహశీల్దార్ సుబ్రహ్మణ్య శాస్త్రి అప్పగించారు. ఎటువంటి అనుమతులు లేకుండా చందనాడ, అమలాపురం తదితర ప్రాంతాల్లో గ్రావెల్ దందాకు పాల్పడుతున్నారని, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని ఎస్.ఐ తెలిపారు.

## పాఠశాలలను, హాస్టల్‌లను తనిఖీ చేసిన ఎంపీపీ

కశింకోట, జనవరి 11,ప్రభాతవార్త



మండల కేంద్రమైన కశింకోటలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను ఇంటిగ్రేటెడ్ హాస్టల్ బీసీ బాలుర హాస్టల్‌ను కశింకోట ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్యనాయుడు ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలను హాస్టల్లో విద్యార్థులకు పెట్టే మధ్యాహ్న భోజన వంటక అమలు చేస్తున్న తీరును తెలుసుకున్నారు. పాఠశాల హాస్టల్లో విద్యార్థులకు ఉపయోగించే బాత్రూమలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సర్వరమణి, ఇంటిగ్రేటెడ్ హాస్టల్ అధికారి నిర్మల పాఠశాల పీడి కమల తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలకు ఉత్తరాంధ్ర నిలయం : ఎంపీ జీవీఎల్

గాజువాక, జనవరి 11, ప్రభాతవార్త



సంస్కృతిక సంప్రదాయాలకు ఉత్తరాంధ్ర పుట్టినిల్లు అని భాజపా రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని 65వ వార్డు రాజీవ్ ఇండోర్ స్టేడియం ఆవరణలో కెఎన్నార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల మహారాణి–2023పోటీలను రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఆయన సతీమణి మైథలితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు వారం రోజుల ముందుగానే పండగ వాతావరణాన్ని కల్పించారని కెఎన్ఆర్‌ని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాలకే పరిమితమైన ముగ్గల పోటీలు ఇప్పుడు పట్టణాల్లో అన్ని చోట్లా కనిపిస్తుందన్నారు. భారతీయ కళలు, సంస్కృతి సంప్రదాయం చాలా గొప్పదని పేర్కొన్నారు. పోటీతత్వంతో ముందుకు వెళితే విజయం వరిస్తుందని చెప్పారు. భావితరాలకు మన ఆచారాలు, అలవాట్లును తెలియజెప్పాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. విశాఖ నగరం అన్ని రంగాల్లో దూసుకుపోతుందని ఇందుకు కేంద్రం అన్ని విధాలా సహకారాన్ని అందిస్తోందని చెప్పారు. నగరంలో వాహన కాలుష్య సమస్య, అగనంపూడి టోల్‌ప్లాజా సమస్య త్వరలో కొలిక్కి వస్తుందన్నారు. కెఎన్ఆర్ ఫౌండేషన్ అధినేత, బిజెపి గాజువాక కో–ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు, బాటా శ్రీనివాస్, గూటూరు శంకర్‌రావు, కె.జ్యోతి, నాగేశ్వరరావు, అప్పారావు, ఏఎన్ఆర్, భువనేశ్వరి, ముసలయ్య, రంజిత్, రాహూల్, కట్టా పద్మ, మంజుల, అమ్మాజమ్మ, సత్తిబాబు, వెంకట్ నారాయణ, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## అశోక్‌నగర్‌లో గడప గడపకు వైసీపీ ప్రభుత్వం కార్యక్రమం



గాజువాక, జనవరి 11, ప్రభాతవార్త

జీవీఎంసీ 67వ వార్డు అశోక్‌నగర్‌లో బుధవారం గడపగడపకు వైసీపీ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు ఎలా అందుతున్నాయని ఆరా తీశారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి పరిపాలనకు సంతోషంగా ఉన్నామని చెప్పారు. కార్యక్రమంలో గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, డీసీఎంఎస్ ఛైర్మన్ పల్లా చినతల్లి, నాయకులు పల్లా పెంటారావు, అచ్చంనాయుడు, రాజాన వెంకటరమణ, రాజేష్, కిలారి సత్యనారాయణ, చిత్రాడ అప్పారావు, కామినాయుడు, పల్లా లక్ష్మి, అన్నపూర్ణ, రజని, సచివాలయం సిబ్బంది, అన్ని విభాగాల అధికారులు, వాలంటీరుల్ల తదితరులు పాల్గొన్నారు.

## తడి-పొడి చెత్తని వేరు వేరుగా వేయాలి - ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా తగ్గించాలి

గాజువాక, జనవరి 11, ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డులో బుధవారం తడి–పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వార్డు కార్పొరేటర్ బొండా జగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి–పొడి చెత్తను వేరు వేరుగా జీవీఎంసీ సిబ్బందికి ఇవ్వాలని సూచించారు. తడి–పొడి చెత్తను వేరు చేయడం వలన తడి చెత్తను సేంద్రీయ ఎరువుల తయారీకి వినియోగిస్తారని పొడి చెత్తతో ఎటువంటి కాలుష్యం లేని విద్యుత్‌తో పాటు చెత్తను రీసైకిల్ చేయవచ్చని చెప్పారు. ప్లాస్టిక్ వలన కలిగే అనర్ధాలను వివరించారు. కార్యక్రమంలో జెడ్సీ సింహాచలం, ఏఎంహెచ్ఓ కిరణ్‌కుమార్, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపకాష్ విద్యానికేతన్‌లో అంబరాన్ని తాకిన సంక్రాంతి సంబరాలు

7వపేజీ తరువాయి

అంతా రంగురంగుల రం గవల్లులతో మెరిసిపోయింది. తమను వణికిస్తున్న చలిని దరిమికొట్టారా అన్నట్లు నిలువెత్తు భోగి మంటలు వేశారు. పెద్దల ఆశీర్వచనాలతో చిన్నారులకు పోసిన భోగి పళ్ళు, గొబ్బెమ్మల చుట్టు తిరుగుతూ కన్నెపడుచులు చేసిన నృత్యాలు, హరిదాసుల కీర్తనలు, కొమ్మదాసరుల దీవెనలు, ఆకాశంలో ఎగిరే గాలిపటాలు రెపరెపలు, డూడూ బసవన్నల మేళాలు ఒక ఎత్తు అయితే భోగి పండుగ నుంచి కనుమ పండుగ వరకు ఏ పండుగ ఎందుకు జరుపుకొంటారు ఎలా జరుపుకుంటారో తెలియజేసే బుర్రకథ గోదాదేవి కళ్యాణం, నృత్య రూపకం బొమ్మల కొలువు ఇంకోక ఎతుత దివి నుంచి దేవతలు దిగివచ్చి ఈ కార్యక్రమాన్ని వీక్షిస్తున్నారా అన్నట్లు కళకళలాడింది. అంతేగాక వివిధ రకాల పిండి వంటలతో కూడిన స్టాల్స్‌ను కూడా ఏర్పాటు చేశారు. విద్యార్థులకు వారి తల్లులకు రొంగలి పోటీలను మెహందీ పోటలను, గాలిపటాలు తయారు చేసే పోటీలను నిర్వహించి బహుమతుల ప్రధానం చేశారు. విద్యార్థుల సంప్రదాయ వస్త్రధారణలతో పాఠశాల ఆవరణ కళకళలాడింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చిట్టూరి వాసుప్రకాష్ పాల్గొని విద్యార్ధులకు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తదితరులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## పవన్... చంద్రబాబు నాయుడు కలయికపై పేట జనసేన నాయకుల్లో భిన్నస్వరాలు

7వపేజీ తరువాయి

బైటకు వస్తే ఏంజరుగుతుందన్న సందేహంలో కొంతమందిఅభిమానులు ఉండిపోయారు. 2014 ఎన్నికల్లో టిడిపికి జనసేన పార్టీమద్దతు ఇచ్చినప్పటికీటిడిపి అభ్యర్థి కేవలం 2700పైచిలుకు మెజార్టీతో మాత్రమే గెలుపొందారు. 2014లో టిడిపికి అంతగా గాలివీచినప్పటికీ జనసేనపార్టీ మద్దతు లేకపోతే ఇక్కడ టిడిపి ఓడిపోయే అవకాశాలుఉండేవి. జనసేన మద్దతు ఇచ్చినప్పటికీ ఊహించని స్థాయిలో టిడిపికి మద్దతు రాలేదు. దీన్నిబట్టిచూస్తే జనసేనపార్టీ అభిమానులు పూర్తిగా టిడిపికి మద్దతు తెలియచేయునట్లు తెలిసింది. ఇదిలా ఉండగా 2019లో తానే సియం అంటూ పవన్‌కళ్యాణ్‌ఎన్నికల రంగంలో దిగినప్పటికీ పవన్‌కళ్యాణ్ అభిమానులు చిరంజీవిపార్టీ ప్రజారాజ్యం పార్టీని నమ్మినట్లుగా జనసేనపార్టీనిపూర్తిగా విశ్వసించలేదు. పవన్‌కళ్యాణ్‌ను నమ్ముకుని బయటకువస్తే ప్రజారాజ్యం పార్టీ లాగేఅబాసుపాలవుతామోనని అపనమ్మకంతో కొంతమంది అభిమానులు వెనుకడుగు వేసారు. అందుకే జనసేన పార్టీకి ఊహించే స్థాయిలో ఓట్లురాలేదు సరికదా మూడోస్థానానికి పరిమితమై ంది. మళ్లీపవన్‌కళ్యాణ్ 2019తర్వాత యాక్టివ్‌రోల్ పోషించి జనసేన పార్టీనిప్రజల్లోనికి బలంగా తీసుకువెళ్ళే ప్రయత్నం చేస్తున్నారు. ఈనేఫధ్యంలో సర్వేలప్రకారం జనసేనపార్టీకి గతంలో వచ్చిన 6శాతం ఓట్లుకన్నా రెట్టింపుశాతం ప్రజాదరణ పెరిగిందనిఅంచనా వేస్తున్నారు. కేవలం పవన్‌కళ్యాణ్ సియం కావాలన్న ఉద్దేశ్యంతోనే ప్రజల్లో దశలవారీగా మార్పు వచ్చింది. ఇంకా ఎన్నికల నాటికి జనసేన ఓటింగ్‌శాతం పెరిగే అవకాశాలు ఉన్నాయనివిశ్లేశకులు అభిప్రాయపడుతున్నారు. ఈనేఫధ్యంలో పవన్‌కళ్యాణ్ చంద్రబాబునాయుడు కలిసి పోటీచేస్తే పవన్‌కు 30నుంచి 40సీట్లు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని అంతా భావిస్తున్నారు.కానీ సియం పదవి మాత్రం ఈసీట్లపంపకాన్ని బట్టిచూస్తే ఈరెండు పార్టీల పొత్తుతో అధికారం వచ్చినప్పటికీ చంద్రబాబు సీయం అవుతారనే అభిప్రాయం ప్రతిఒక్కరిలో ఉంది.జనసేనపార్టీలో కూడా ఉంది. పవన్ సీయం కావాలని అరిచిన అభిమానులు పవన్ ుయం అవ్వకుండా చంద్రబాబును సీయం చేస్తానంటే అభిమానులు ఎందుకు సహకరిస్థారనేసందేహాలు వెల్లువెత్తుతున్నాయి. చాలామంది అభిమానుల్లో పవన్ సీయం కావాలనేమేమూ ఆకాంక్షిస్తున్నామని సీయం కాకపోయినట్లైతే ఆయనకు మద్దతు ఇచ్చే విషయంపునరాలోచించుకుంటామని ఆలోచనలో పడ్డారు. దీన్ని బట్టిచూస్తే ప్రస్తుతం పవన్‌కుజనాదరణ పెరిగినప్పటికీ మళ్ళీ పొత్తుల వల్ల జనాదరణ తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. సీయం పదవి పవన్‌కు చంద్రబాబునాయుడుకు చేరో రెండున్నరసంవత్సరాలు అనే నినాదంతో ప్రజల్లోనికి వెళితే పవన్ అభిమానులు రెట్టింపు ఉత్సాహంతో పనిచేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. పాయకరావుపేటలో కూడా పవన్ అభిమానులు ఇదే ఆలోచనలోఉన్నారు. పాయకరావుపేట నుండి ఖచ్చితంగా జనసేనపార్టీ సీటు కావాలని పట్టుబట్టే విధంగాఉంది. అలాకాని పక్షంలో టిడిపిలో మాజీ ఎమ్మెల్యే అనితకు టికెట్ ఇస్తే నియోజకవర్గాన్నిశాసించే జనసేన నాయకులు గెడ్డంబుజ్జి అనితతో ఉన్న విబేధాల వల్ల ఆమెతో కలసి పనిచేసేఅవకాశాలు తక్కువగా కనిపిస్తున్నాయి. ఏది ఏమైనా జనసేన నాయకులు పవన్‌ను సీయంచేసే విషయంలో చంద్రబాబునాయుడు పవన్‌తో చేతులు కలిపితే కానీ జనసేన పార్టీ పూర్తిస్థాయిలోపనిచేయదనే ప్రచారం విస్తృతంగా జరుగుతుంది.

## ఏజెన్సీ ప్రాంతంలో వనికిస్తున్న చలి తీవ్రత

7వపేజీ తరువాయి

చలి పంజా విసురుతోంది. ఉదయం 10 గంట లు దాటుతున్నప్పటికీ సూర్యుడు దర్శనమివ్వడం లేదు. దీంతో వాహన చోదకులు పగలు కూడా లైట్లు వేసుకుని తమ ప్రయాణాలను కొనసాగిస్తున్నారు. చలి తీవ్రతతో ప్రజలు తమ ఇళ్ళను వదిలి బయటకు రాలేకపోతున్నారు. ఉదయం సమయంలో తాగునీటిని తెచ్చుకునే గిరిజన మహిళలు చలి పంజా వలన అవస్థలు పడుతున్నారు. గణనీయంగా పడిపోతున్న ఉష్ణోగ్రత లతో గిరిజనులు గజగజలాడుతున్నారు. ఏజెన్సీలో మధ్యాహ్నం కొద్ది సేపు ఎండ కాస్తున్నప్పటికీ, తీవ్రంగా చలి గాలులు వీయడం, సాయంత్రం కాగానే చలి తీవ్రత ఒక్క సారిగా ఎక్కువ కావడంతో ఎముకుల కొరికే చలి వేస్తుంది. మునుపెన్నడూ లేని విదంగా పొగ మంచు దట్టంగా కురవడంతో ఇక్కడి అందాలను తిలకించడానికి విచ్చేస్తున్న పర్యాటకులు ఆశ్యర్యాన్ని వ్యక్తపరుస్తూ, తమ వెంట తెచ్చుకున్న కెమెరాల్లో మంచు అందాలను బందిస్తున్నారు. అరకులోయలో కురుస్తున్న దట్టమైన మంచు కు ఇక్కడి మాడగడ మోఘాల కొండ అద్భుతంగా దర్శనమిస్తుంది. పాల సముద్రాన్ని తలపించే మాడగడ మోఘాల కొండ అందాలను తిలకించడానికి పర్యాటకులు ముందు రోజు రాత్రే అక్కడకు చేరుకుంటున్నారు. చలి తీవ్రతతో సందర్శకులు రాత్రి సమయంలో చలి నుండి ఉపసమనం పొందేందుకు గాను చలి మంటలను ఆశ్రయిస్తున్నారు. పొగ మంచు కారణంగా జన జీవనం స్థంబించిపోతుంది. చలి పంజాకు పిల్లలు, వృద్దులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాగా ఏజెన్సీలో చలి తీవ్రత మరి కొద్ది రోజులు పాటు ఇలానే ఉంటుందని వాతావరణ శాఖ తెలియపరుస్తోండడంతో స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ, వైద్యాదికారులు ప్రజలను తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా చలి తీవ్రత ఒక్క సారిగా పెరగడంతో అరకులోయ లో ఉన్ని వ్యాపారం జోరందుకుంది. చలి నుండి తట్టుకునేందుకు గాను గిరిజనులతో పాటు ఇక్కడి అందాలను తిలకించడానికి విచ్చేస్తున్న పర్యాటకులు స్వెట్టర్లు, జరికినీలు, మంకి క్యాంపులు తదితర ఉన్ని వస్తువులు కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఉన్ని వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలు అన్న సామెతలాగ ఊపందుకుంది.

## డిఎల్‌పురం పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

నక్కపల్లి, జనవరి 11,ప్రభాతవార్త



మండలంలోని డిఎల్‌పురం ఎలిమెంటరీ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈమేరకు చిన్నారులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయులతో పాటు స్కూల్ కమిటీ ఛైర్మన్ అల్లుతాసు ఉన్నారు.

## కలెక్టర్, జాయింట్ కలెక్టర్లకు కృతజ్ఞతలు తెలిపిన శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం

7వపేజీ తరువాయి

రాంబాబులు కృతజ క్షతలు తెలిపారు. బుధవారం వారు కలెక్టర్, జాయింట్ కలెక్టర్లను శాలువాలతో, శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి ఫోటో ప్రసాదంను అందజేశారు. ఉత్సవాలు విజయవంతం కావడం శ్రీ అమ్మవారి ఆదాయం నాలుగున్నర కోట్లకు అధిగమించడం, వివిధ ప్రభుత్వ శాఖలు సహకరించడం వెనుక కలెక్టర్ జాయింట్ కలెక్టర్ అందించిన సహకారం మరువలేనిదని ఈవో కె.శిరీష అన్నారు. అమ్మవారి ఆలయ అభివృద్ధి, భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు తగు చేయూతనివ్వాలని వారిని కోరామని పేర్కొన్నారు. మున్ముందు శ్రీ అమ్మవారి ఆలయాన్ని మరింత వైభవోపేతంగా తీర్చిదిద్దుతామని వివరిస్తూ ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కూడా వారికి తెలయజేశామన్నారు. ఎటువంటి ఇబ్బందలు లేకుండా మార్గశిర మాసోత్సవాలను నిర్వహించడంపై కలెక్టర్ సంతృప్తిని వ్యక్త పరుస్తూ ఈఓ, సిబ్బంది, ధర్మకర్తల మండలిని అభినందించారు. ఉత్సవాలు జయప్రదం అయ్యేందుకు దేవస్థానం ధర్మకర్తల మండలి, అధికారులు సిబ్బంది అందించిన సహకారం మరువులేమని వారందరికి కె శిరీష కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్దానం కిడ్నీ బాధితులకు అండగా జగన్ ప్రభుత్వం

7వపేజీ తరువాయి

ప్రోత్సహించాల్సిన అవసరం మనందరిపైనా ఉందని ఆయన అన్నారు.

### గృహ రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించాలి

సొంత ఇల్లు కలిగి ఉండడం అన్నది ఇప్పటికే దేశంలో చాలా మందికి జీవితకాల స్వప్నమని విజయసాయిరెడ్డి అన్నారు. గృహ రుణాలకు సంబంధించి నెలసరి వాయిదాల చెల్లింపు మధ్యతరగతి ప్రజలకు భారంగా మారతోందని అన్నారు. ఈ మేరకు 2023–24 బడ్జెట్‌లో గృహ రుణాలపై వడ్డీ రేట్లు తగ్గిస్తూ ప్రజలపై భారం తగ్గించేలా చొరవ తీసుకోవాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌ను కోరుతున్నట్లు తెలిపారు.

## 19 నుంచి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ పరుగులు

7వపేజీ తరువాయి

చేరుకుంటుంది. అంటే గంటన్నర ముందే గమ్యాన్ని చేరుకుంటుందన్న మాట మిగతా రైళ్లకు గరిష్టంగా 12.45 గంటలు పడుతుంది. చార్జీలు వందేభారత్ రైలు ఎప్పటి నుంచి అందుబాటులోకి వచ్చేది అధికారులు ప్రకటించలేదు అయితే ప్రయాణీకులు జేబులు గుల్లయ్యే రీతిలో చార్జీలు ఉంటాయని మాత్రం తెలుస్తోంది. ఢిల్లీ–జమ్ములోని కత్రా మధ్య ప్రస్తుతం తెలుస్తోంది. వందేభారత్ రైలు నగుస్తోంది. ఆ రెండు నగరాల మధ్య దూరం 655 కిలోమీటర్లు చైర్ కార్ టికెట్ ధర రూ.1.655 కాగా, ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ ధర రూ. 3.055 ఈ లెక్కన చూసుకుంటే సికింద్రాబాద్–విశాఖ టికెట్ ధరలు ఇంతకంటే ఎక్కువే ఉంటాయని అంచనా ఎందుకంటే ఢిల్లీ–కత్రా మధ్య ఉన్న దూరంలో పోలిస్తే విశాఖ సికింద్రాబాద్ మధ్య దూరం ఎక్కువ. కావున చార్జీలు భారీగానే ఉండే అవకాశం ఉందన్నారు.

### ప్రతిరోజు వందేభారత్ రైలు పరుగులు:

విశాఖపట్నం–సికింద్రాబాద్ మధ్య వందేభారత్ రైలు ప్రతిరోజు నడుస్తుంది. విశాఖపట్నంలో ఉదయం 5.45 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 2.45 గంటలకు సికింద్రాబద్ చేరుకుంటుంది. మధ్యలో రాజమండ్రి (8.08) విజయవాడ (9.50) వరంగల్ (12.05)లో ఆగుతుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రబాద్‌లో మధ్యాహ్నం 2.45 గంటలకు బయలదేరి గంటలకు బయలుదేరి రాత్రి 11.25 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మధ్యలో వరంగల్ (4.25) విజయవాడ (7.10) రాజమండ్రి (9.15) ఆగుతుంది. వందేభారత్ రైలు ఆగే స్టేషన్లలో ఖమ్మంను కూడా చేర్చినప్పటికీ సమయాలను మాత్రం వెల్లడించలేదు.

## మైనారిటీ, దళితలపై కక్ష సాధింపులకు గురిచేస్తున్న ప్రభుత్వం

7వపేజీ తరువాయి

రమీజా పై వైసీపీ గుండాలు మూకుమ్మడిగా దాడిచేయటం హేయమైన చర్య అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించలేని చవటలు, ఇంటి ముందుకు రావడం దేనికి అంటూ మండిపడ్డారు. ఒంటిరిగా ఉన్న మైనరాటీ మహిళపై దాదాపు పవిహేనుమంది వైసీపీ గుండాలు కారం, పోట్లాలు, రాళ్లతో దాడిచేసి అమెపై అసహ్యా కరంగా ప్రవర్తించారని ఆవేధన వ్యక్తం చేసారు. అధికారం ఉందన్న అహంకారంతోనే స్థానిక కార్పొరేటర్ రామిరెడ్డి, వైసీపీ నాయకుడు దమోదర్ ల ఆధ్వర్యంలోనే మైనారిటీ మహిళపైఅరాచకానికి పాల్పడ్డారన్నారు. న్యాయం చెయ్యాల్సిన పోలీసులు చిన్నపిల్లాలపై, మహిళలపై కఠినగా వ్యవహరించడం తగదన్నారు. దాడిచేసిన వారిపై కాకుండా బాధితులపై కేసులు పెట్టి వైసీపీ నాయకులతో రాజీ చేసుకోమని సూచించడం ఆటవిక న్యాయానిన తలపిస్తోందన్నారు. దాడిచేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి మైనారిటీ మహిళకు న్యాయం చేయ్యాలని నజీర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని దళిత మైనారిటీలు ఇప్పటికైనా సంఘటితమై పోరాడకపోతే పరిస్థితులు మరింత అస్తవ్యస్తమౌతాయన్నారు. ప్రజలను కాపాడాల్సిన పోలీసులు తమ తీరు మార్చుకుని వైసీపీ నాయకులకు ఊడిగం చేయ్యడం మానుకోకపోతే కోర్టుల్లో ప్రయివేట్ కేసులు ఎదుర్కొకతప్పదని హెచ్చరించారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు

7వపేజీ తరువాయి

క్రమంలో రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్ కె అనిల్‌కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి ఆళ్ల లీలావతి పి ఉషశ్రీ, కె కామేశ్వరి, రెయ్యి వెంకటరమణ, చల్లా రజిని, కె వి యస్ శశికళ యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, వార్డు అధ్యక్షులు నీలి రవి, కె పి రత్నాకర్ ,దుప్పలపూడి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు బాక్సర్ రాజు, పోతు సత్యనారాయణ, బులుసు జగదీష్, సీనియర్ నాయకులు, రాష్ట్ర డైరెక్టర్లు అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు సచివాలయం కన్వీనర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు సచివాలయం కన్వీనర్‌లు, మహిళలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం

7వపేజీ తరువాయి

వచ్చేందుకు కారులో విజయవాడకు చెందిన జి.కోటేశ్వరి, ఎం.సూర్య కుమారి, ఎం.ఉత్తమ శ్రీరామ్ తేజ, ఎం.వైన్య హాసినిలు బయలుదేరారు. వీరు ప్రయాణిస్తున్న కారు ఒక్కసారిగా ఒడ్డిమెట్ట గొడిచెర్ల సమీపంలో అదుపుతప్పడంతో పొలాల్లోకి దూసుకుపోయింది. ఆ సమయంలో కారు పొలంలో ఉన్న పంట కాల్వ అడ్డురావడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో జి.కోటేశ్వరి, ఎం.సూర్యకుమారిలకు బలమైన గాయాలయ్యి కాలు విరిగిపోయి ఉత్తమ శ్రీరామ్ తేజ, వైన్యహాసినిలు గాయపడ్డారు. సంఘటనా విషయం తెలిసిన వెంటనే 108 సిబ్బంది శ్రీనివాస్, రాములు చేరుకుని హుటాహుటిన తుని ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేయాల్సి ఉంది.

## లంబసింగి ప్రాంతాన్ని సందర్శించిన మంత్రి గుడివాడ అమర్‌నాథ్

చింతపల్లి జనవరి 11 ప్రభాతవార్త

ప్రపంచ స్థాయిలోకి చింతపల్లి ప్రాంతాన్ని నిలబెట్టేం దుకు అవసరమైన చర్యలు తీసుకొవటానికి ముఖ్య మంత్రితో చర్చిస్తామని రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం లంబ సింగి గ్రామాన్ని బుధవారం సాయంత్రం ఆయన పర్యటించారు. ఆయన లంబసింగిలో గల టూరిజం రిసార్ట్స్‌ను పరిశీ లించారు. అనంతరం ఆయన సమీపంలోని ఆధునిక ఫలాలైన స్ట్రాబెర్రీ, జుకిని, బ్రోకోలా, వంటి వివిధ తోటలను పరిశీలించి, సాగు విధానాలను తెలుసుకున్నారు. అదేవిధంగా విదేశాల్లో గల పిలిప్, గ్లాడియాలిస్ లిలియం చైనా ఆస్ట్రో వంటి పూల జాతులు ఈ ప్రాంతంలో సాగువుతున్న నేపథ్యంలో ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎల్ఏ భాగ్యలక్ష్మి, మెడికల్ కౌన్సిల్ మెంబర్ నర్సింగ్‌రావు జడ్పిటిసి పోతురాజు బాలయ్య మండల పార్టీ అధ్యక్షుడు మోరి రవి, వైకాపా నాయకులు రఘునాథ్, హేమంత్ పాల్గొన్నారు.

## దర్జాగా భూ కబ్జా చేస్తున్న భూ ఆక్రమణదారులు

హుకుంపేట, జనవరి 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల చెరువుల భూ ఆక్రమణదారులు దర్జాగా భూకబ్జా చేస్తున్న రెవెన్యూ అధి కారులు నిద్రపోతున్నారని హుకుంపేట ఎంపీటీసీ సభ్యురాలు కొమ్మరమ ఆరోపించారు. బుధ వారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ హుకుంపేట గ్రామానికి దాలి గుమ్మడి గ్రామానికి మధ్యలో ఉన్న చెరువును ఆక్రమించుకున్నారని ఆమె తెలిపారు. అయితే గతంలో కొంతమంది చెరువు ప్రక్కన గల భూమిని కొనుగోలు చేశారని ఆ భూమికి ఆనుకుని ఉన్న చెరువుకు సంబం ధించిన సుమారు 30 సెంట్లు భూమిని భూ అక్రమ దారులు అమ్మి వేయడంతో ఇదే అతనుగా కొనుగోలుదారుడు ప్రహరీ నిర్మించి చెరువుల సైతం ఆక్రమించుకున్నారు. గతంలో ఈ చెరు వులో నీరు నిలువ చేసేందుకు చెరువును నీరు సమృద్ధిగా ఉండేందుకు ఎన్ఆర్ఈ జిఎస్ నిధు లతో లక్షలు వెచ్చించి కాల్వ పనులు చేయించారని ఆ కాలువ పనులు సైతం పూర్తిగా మూయిం చి నిబంధనలకు విరుద్ధంగా ప్రహరీని నిర్మించారని ఆమె పేర్కొన్నారు. ఈ చెరువును సైతం ఆక్రమించుకున్నారని దాల్లుగుమ్మడి గ్రామస్తులతో కలిసి రెండు నెలల క్రిందట ఎమ్మార్వో తహ శీల్దార్‌కి ఫిర్యాదు అందించామని నెలలు గడుస్తున్న ఇప్పటివరకు రెవెన్యూ అధికారులు జాప్యం చేయడంలో కారణమేమిటో తెలియడం లేదని ఆమె పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికా రులు స్పందించి ఆక్రమణకు తమ చెరువు భూమిని తమకు ఇప్పించి చెరువు కింద భూమి గల రైతుల కు నీరు అందేటట్టు చర్యలు తీసుకోకపోతే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని ఆమె హెచ్చరించారు.

### తహశీల్దారు వివరణ

హుకుంపేట గాలి గుమ్మడి గ్రామాల మధ్య గల చెరువు భూఆక్రమణకు గురైందని ఫిర్యాదు అందిందని వీటిపై విచారణ చేపట్టి తక్షణ చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ రాజ్యలక్ష్మి తెలిపారు.

## ఆశా కార్యకర్తల శిక్షణా కార్యక్రమం

పీఎం పాలెం, జనవరి 11 ప్రభాతవార్త



పైనాపిల్ కాలనీ, మహిళా ప్రాంగణం నందు జరుగు తున్న ఆశా కార్యకర్తల శిక్షణా కార్యక్రమం ముగింపు సం దర్భంగా విశాఖపట్నం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 2 నుంచి 11 వరకు పది రోజుల శిక్షణా కార్యక్రమం ద్వారా ఆశా కార్య కర్తలు మాతా శిశు సంరక్షణలో మెరుగైన సేవలు అందించాలని, మాతృ శిశు మరణాలు సంభవిం చకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వైద్యాధికారి ద్వారా గర్భిణులకు హెల్త్ చెకప్‌లు చేయిం చాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు జరిగేలా ప్రోత్సహించాలని ఆశా కార్యకర్త దగ్గర నిత్యయ్ కిట్స్ అందుబాటులో ఉంచుకోవాలని, హైరిస్క్ రక్తహీనత గల గర్భిణులను గుర్తించి ఐరన్ సుక్రోజ్ ఇంజెక్షన్లు ఇప్పించాలని కోరారు. జిల్లా వ్యాధి నిరోధక అధికారి డా.ఎస్.జీవన్ రాణి మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు గృహ సందర్శన చేసినప్పుడు గర్భిణులను గుర్తించి టిటి ఇంజక్షన్లు ఇప్పించాలని కోరారు. సీజనల్ వ్యాధులపట్ల అవగాహన కలిగి ఉండాలని ఆరోగ్య విధ్యాధికారి కె.ధర్మేంద్ర తెలిపారు. సత్యవతి, లక్ష్మి, విమలకుమారి, మణికుమారి, మనోజ్, శిక్షణ అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు



**బాడంగి, జనవరి 11 ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాడంగిలో హెచ్ఎం త్రినాథరావు ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయులు ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా హెచ్ఎం త్రినాథరావు మాట్లాడుతూ ఈ సంక్రాంతి సంబరాలు నిర్వహణవలన విద్యార్థులలో సంక్రాతి పండగ విశిష్టత, సాంప్రదాయాలను మర్చిపోకుండా ఉండడం కోసం, కుటుంబంలో సభ్యులు దూర ప్రాంతాల్లో వివిధ వృత్తుల్లో స్థిరపడినా సంక్రాంతికి ఒక దగ్గర చేరి ఆనందంగా గడపటం, భోగి మంటలు, పితృ దేవతలను పూజించి కొత్తబట్టలు మూలపెట్టి పూజించడం, గంగిరెద్దులసందడి, పశువులను పూజించడం, వివిధ పోటీలు నిర్వహించి అనుబంధాలను పెంచుకుంటారని తెలిపారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులు రంగవళ్ళులు వేసి కోలాటం జానపద, సాంఘిక పాటలు, నృత్యాలు చేసి తెలుగు సాంప్రదాయాన్ని ఒట్టిపడేలా చేశారు ఈ సంబరాలు వలన విద్యార్థుల్లో సంక్రాంతి యొక్క విశిష్టత తెలిసింది ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం చెల్లించాలి




**రామభద్రపురం, జనవరి 11 ప్రభాతవార్త :** అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం 26వేల రూపాయలు చెల్లించాలని, అంగన్వాడీలకు పేస్ యాప్ రద్దు చేయాలని సిఐటియు మండల సెక్రెటరీబలస శ్రీను ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడి కార్యకర్తలు ధర్నా కార్య క్రమం నిర్వహించారు. ఈ ధర్నాలో వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని, గ్యాసు ను ప్రభుత్వమే సరఫరా చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని రిటైర్ మెంటు బెన్ఫిట్ 5 లక్షలు రూపాయలు ఇవ్వాలని, అలాగే ర్యాలీలు సభలను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ వన్ నురద్దు చేయాలని పలు డిమాండ్లతో కూడిన ఒక వినతి పత్రంను, తాసిల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ పత్రి గణపతిరావు మాట్లాడుతూ సమస్యల గురించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు వి.సత్యవతి, పి.లక్ష్మి, వి.భారతి, జి.నాగమణి, జి.రాధా తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే



**శృంగవరపుకోట, జనవరి 11 ప్రభాతవార్త :** దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు తెలిపారు. బుధవారం ఎస్.కోటలోని భవిత కేంద్రంలో దివ్యాంగుల విద్యార్థులకు ఉచిత ఉపకరణాలు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి ముఖ్య అతిథిగా పాల్గొని అనంతరం మాట్లాడుతూ మండలంలో 22మందికి రెండు లక్షల74వేల రూపాయలు విలువ చేసే వినికిడి ఉపకరణాలు, పంపిణీ చేస్తున్నామన్నారు. అలాగే పిల్లలకు అయిదు రకాల అలవెన్స్ లు ట్రాన్స్ పోర్టు, ఎస్కార్ట్, హోమ్ బెస్ట్, రీడర్, ఫర్ గర్ల్స్ అలవెన్స్‌లను ప్రభుత్వం అందిస్తుందన్నారు. దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుందని ఎమ్మెల్యే కడుబండి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, రాష్ట్ర ఫోక్స్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైస్ఎంపిపి వెంకటరమణ, వైసీపీ నాయకులు షేక్ రెహమాన్, మొపాడ కోటి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## నత్రజని లోపానికి మునగాకు ద్రావణం వాడుకోవాలి



**గుర్ల, జనవరి 11 ప్రభాతవార్త :** అధిక వ్యాధులతో సతమతమవుతున్న వ్యవసాయ విధానం ఒక వరం. తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభం అని వ్యవసాయ అధికారి తిరుపతిరావు పేర్కొన్నారు. మండలంలో వల్లాపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ప్రతినిధి గౌరి అధ్వర్యంలో రాగి పంటకు నత్రజనం లోపం నివారణ చర్యలకు మునగాకు ద్రావణాన్ని వ్యవసాయ అధికారి తిరుపతిరావు ఆధ్వర్యంలో తయారీ విధానం పై రైతులకు వివరించారు. రెండు కేజీలు మునగాకులు తీసుకొని మునగాకులు ముద్దగా తయారు చేసుకుని ఒక పాత్రలో వేసి రెండు రోజులు పాటు మురగ పెట్టాలి తర్వాత 100 లీటర్ల నీటిలో కలుపుకొని ఎకరా పొలంలో పిచికారి చేసుకోవాలన్నారు. వ్యవసాయ అధికారి ప్రకృతి వ్యవసాయం చేసిన రైతులతో మాట్లాడి కూరగాయల పొలాలు చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎఓ తిరుపతిరావు ప్రకృతి వ్యవసాయ కార్యకర్త సూర్యకుమారి, ఐసిఆర్‌పి లక్ష్మి, రైతులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి



**గంట్యాడ, జనవరి 12 ప్రభాతవార్త :** గర్భిణీలు బాలింతలు అంగన్వాడి కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారం తీసుకోవాలని గంట్యాడ ఐసిడిఎస్ పిఓ ఉమా భారతి అన్నారు. మండలంలోని సిరిపురం గ్రామంలో గల ఒకటి రెండు కేంద్రాలను ఆమె బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆ రికార్డులను పరిశీలించారు. పిల్లల బరువును చూసి నమోదు చేయించారు. నవజాత శిశువుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. గర్భిణీలకు బాలింతలకు పిల్లలకు పౌష్టికాహార విలువలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు బాలింతలు విద్యార్థులు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## రెండు గడ్డివాములు దగ్ధం



**మక్కువ, జనవరి 12 ప్రభాతవార్త :** ఎస్ఆర్‌పురం పంచాయతీ పరిధిలోని మరిపివలస గ్రామంలో బుధవారం రెండు గడ్డివాములు దగ్ధమయ్యాయి. దగ్ధమైన గడ్డివాములు ఎల్ శ్రీనివాసరావు, బి రామారావువిగా గ్రామస్తులు తెలియజేశారు. సమాచారం అందుకున్న సాలూరు అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ



**కురుపాం, జనవరి 11 ప్రభాతవార్త :** కురుపాం ప్రభుత్వ ఆసుపత్రిని ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట్ ఇ.ఆంజనేయులు ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న రోగులకు అన్ని వైద్యపపరమైన సేవలను సరిగ్గా చేస్తున్నారో లేదో అడిగారు. ఆసుపత్రిలో ఉన్న అన్ని మందులను పరిశీలించారు. అలాగే పాముకాటుకు, కుక్కకాటుకు ఇతర వ్యాధులకు సంబంధించి ఇంజక్షన్లు కూడా పరిశీలించారు. అంబులెన్స్ సర్వీసులు ఎలా ఉన్నాయో అడిగారు. ఆసుపత్రిలో ఉన్న డాక్టర్లు, స్టాఫ్‌నకు సంబందించి అటెండన్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఆసుపరతిలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను ఆసుపత్రిని శుభ్రంగా ఉంచమని చెప్పారు.

## మండల స్థాయి వాలీబాల్ పోటీలు

**కొత్తవలస, జనవరి 11 ప్రభాతవార్త :** కొత్తవలస మండలం స్థానిక వసంత విహారలో జనవరి 13న సాయంత్రం 6 గంటల నుంచిమండల స్థాయి వాలీబాల్ పోటీలు జరగనున్నాయి. కావున మండలంలో ఉన్న వాలీబాల్ క్రీడాకారులు రావలసిందిగా నిర్వాహకులు కోరారు. ఈ యొక్క పోటీలు వసంత విహార్ మరియు ఫర్ ద పీపుల్ చారిటబుల్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. మరిన్ని వివరాల కోసం 9573621009, 9966442135 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## పప్పుల చిట్టీల నిందితులు అరెస్టు

### – రూ.1.28 కోట్లు విలువైన ఆస్తులు స్వాధీనం



**విజయనగరం క్రైం, జనవరి 11 ప్రభాతవార్త :** 'ఏ.ఆర్.బెనిఫిట్ ఫుడ్ సంక్రాంతి కానుక' (పప్పుల చిట్టీ) పేరుతో జిల్లాలో వివిధ ప్రాంతాల్లో వేలాది మందిని మోసగించిన నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. జిల్లాలో సుమారు 24వేలమంది నుండి డబ్బులు వసూలు చేసి, మోసగించినట్లుగా ఇటీవల గుర్ల పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి రూ. 1,28,33,073ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ ఎం. దీపికా చెప్పారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ వివరాలను వెల్లడించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు కొండకరకాం గ్రామానికి చెందిన మజ్జి అప్పలరాజు, కొండగుంపాం గ్రామానికి చెందిన పతివాడ శ్రీలేఖ, కొండకరకాం గ్రామానికి చెందిన మజ్జి రమేష్ ఒక బృందంగా ఏర్పడి, సంక్రాంతి పండుగకు 24 రకాల గ్రోసరీ సామాన్లు ఇచ్చేందుకుగాను నెలకు రూ. 300చొప్పున ఒక్కొక్కరి నుండి రూ.3,600 లను వసూలు చేసారన్నారు. ఇందుకుగాను వివిధ గ్రామాల్లో 189మంది ఏజంట్లును నియమించుకొని, ఈ వసూళ్ళకు పాల్పడ్డారన్నారు. ఈ తరహా చిట్టీని 2021లో నిందితుడు ప్రారంభించి, చిట్టీని విజయవంతంగా నిర్వహించడంతో, ఎక్కువ మంది ఈ సంవత్సరం చిట్టీ కట్టేందుకు ఆసక్తి కనబర్చారన్నారు. పోలీసుల విచారణలో సుమారు 24వేల మంది నుండి రూ. 8,09,74,300ల మొత్తాన్ని నిందితులు చిట్టీ పేరుతో వసూలు చేసారన్నారు. ప్రధాన నిందితుడు విజయవాడలో వాటర్ ప్లాంట్ క్రొత్తగా పెట్టేందుకు రూ.3.5 కోట్లను పెట్టుబడిగా పెట్టినట్లు, సకాలంలో ఆ ప్లాంటు ప్రారంభం కాకపోవడంతో చిట్టీ కట్టిన వారికి గ్రోసరీ సామాన్లు అందించకపోవడంతో, పెద్ద సంఖ్యలో బాధితులు ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చిందని జిల్లా ఎస్పీ ఎం. దీపిక తెలిపారు. నిందితుల నుండి రూ.15.18 లక్షల విలువైన 297.710 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ. 44,12,900ల నగదు, రూ.29,95,000ల విలువైన భూముల డాక్యుమెంట్లును స్వాధీనం చేసుకోవడంతో పాటు, 5 బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ. 39,06,326ల నగదును ఫ్రీజ్ చేసామన్నారు. ఇవి కాకుండా వీరి పేరున16 వాహనాలు, రెండు వాటర్ ప్లాంట్లు ఉన్నట్లుగా గుర్తించామని జిల్లా ఎస్పీ తెలిపారు. స్వాధీనం చేసుకున్న భూముల మార్కెట్ విలువ ఎక్కువగానే ఉంటుందని, వీటిని కోర్టులో దాఖలు చేసి, విచారణ అనంతరం కోర్టు వారి అనుమతితో బాధితులకు అందజేస్తామని జిల్లా ఎస్పీ ఎం. దీపిక తెలిపారు. కేసు దర్యాప్తుకు ప్రత్యేక అధికారులను నియమించిన డిజిపి ఈ పప్పుల చిట్టీ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన కేసు విచారణను మరింత లోతుగా దర్యాప్తు చేసేందుకు అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, డిఎస్పీ అర్జునరావులను ప్రత్యేకంగా నియమించారని, వారు త్వరలో ఈ కేసు దర్యాప్తును చేపట్టి, విచారణను మరింత లోతుగా దర్యాప్తు చేస్తారని జిల్లా ఎస్పీ ఎం.దీపిక తెలిపారు. ఈ కేసు విచారణలో ప్రధాన భూమిక పోషించిన చీపురుపల్లి ఇన్చార్జి డిఎస్పీ బి.మోహనరావు, గుర్ల ఎస్ఐ శిరీషలను ఎస్పీ అభినందించారు

ఆశపడి మోసపోవద్దు : జిల్లా ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి

అధిక వడ్డీలకు ఆశపడి మోసపోవద్దని ఎస్పీ ఎం.దీపిక ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ తరహా అనధికార చిట్టీలను ఎవ్వరూ నమ్మవద్దని, ఎక్కువ వడ్డీలు ఆశ చూపి, మోసాలకు పాల్పడే ఆర్థిక సంస్థల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అదే విధంగా ఏజంట్లుగా నియమితుమయ్యే వారు తాము ఎటువంటి సంస్థకు పని చేస్తున్నామో, ఆ సంస్థ పూర్వాపరాలు పరిశీలించకుండా, వాటికి అనుమతులు ఉన్నాయో? లేవో? తెలుసుకోకుండా, వారు ఇచ్చే కమీషన్లుకు ఆశ పడి, ఇతరులను మభ్య పెట్టడం సరికాదన్నారు. ఇటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే కేసు నమోదైనందున బాధితులెవ్వరూ గ్రామాల్లోని ఏజంట్లుపై దాడులకు పాల్పడవద్దని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని కోరారు.

## అవంతీస్‌లో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు



**గరివిడి, జనవరి 11 ప్రభాతవార్త :** స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు అంబరానిన అంటాయి. విద్యార్థులు, అధ్యాపకులు సాంప్రదాయ వస్త్రధారణతో సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో రంగవల్లులో, గొబ్బెలతో అలంకరించి కొత్త వెలుగులు విరజిమ్మంప చేశారు. భోగి మంటలను వేసి సంక్రాంతి పర్వదినానికి స్వాగతించారు. విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శలు ఆహుతులను అలరించారు. ఆటపాటలతో విద్యార్థులు, అద్యాపకులు సంక్రాంతి ఉత్సవాలను ఉత్సాహంగా జరుపుకొన్నారు. పలుపోటీల్లో విజేతలకు ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ బహుమతులను అదించారు. ఈ సందర్భంగా సంక్రాంతి ప్రాధాన్యత, ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, పరిపాలనాధికారి జి.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**నలందా కళాశాలలో వేడుకగా సంక్రాంతి సంబరాలు :**

శ్రీ నలందా జూనియర్ కళాశాలలో సంక్రాంతి వేడుకలు వేడుకగా జరిగాయి. భోగి మంటలను వేసి ఆనందోత్సహాలు మధ్య విద్యార్థులు అధ్యాపకులు పాల్గొని సంక్రాంతి ఉత్సవాలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ వి.బాలాజీ, యజామాన్య ప్రతినిదులు, మంత్రి గోవింద్, ఎల్లాంటి వేణు తదితరులు పాల్గొని సంప్రదాయ బద్దంగా సంక్రాంతి ఉత్సవాలు నిర్వహించారు. వేవేకానందుని స్ఫూర్తిగా ప్రతీ విద్యార్థి ఉత్తమ లక్షనాలు అవలంబించుకోవాలని ప్రిన్సిపాల్ బాలాజీ పేర్కొన్నారు. సంక్రాంతి ప్రతీ ఒక్కరి జీవితాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాలని ఆయన ఆకాంక్షించారు.

**శ్రీరాం విద్యాపీఠలో సంక్రాంతి వేడుకలు :**

శ్రీరాంనగర్ శ్రీరాం విద్యాపీఠ్‌లో సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యాపీఠ్ కార్యదర్శి టి.కమలాకరరావు భోగి మంటలను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. విద్యార్థులు సంప్రాదాయ బద్దంగా వస్త్రదారణ చేసి సంక్రాంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. పలు సాంస్కృతిక ప్రదర్శనలతో కార్యక్రమాలు ముగ్గులు విరజల్లులతో కళాశాల ప్రాంగణం ఆకట్టుకుంది. పి.డి బి.శ్రీను, రవి, బాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## భీమా పథకాలతోనే జీవిత భద్రత



**నెల్లిమర్ల, జనవరి 11 ప్రభాతవార్త :** వైఎస్ఆర్ బీమా పథకంతో ప్రతి ఒక్కరికి భద్రత కలుగుతుందని జెడ్పిటిసి గదల సన్యాసినాయుడు ఆన్నారు. మండలంలోని కొండవెలగాడ గ్రామానికి చెందిన కోట్ల పైడిరాజు, బాలి అప్పలనారాయణలకు మంజూరైన బీమా మొత్తాలను ఆయ న బుధవారం నామినీలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి సన్యాసినాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బీమా పథకంలో చేరడం వల్ల ఆపద సమయాల్లోనూ, ప్రమాదాలకు గురయినపుడు ఆసరాగా నిలుస్తుందని అన్నారు. పేదలకు సంక్షేమ పథకాలను అమలుచే "సేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని అన్నారు. అవినీతికి తావు లేకుండా ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అక్కోజి, వల్లూరి రాము, పంచాయితీ కార్యదర్శి వై.రమణ, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ కె.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫోర్ట్‌సిటీలో అంబరాన్ని తాకిన సంక్రాంతి సంబరాలు




**విజయనగరం, జనవరి 11 ప్రభాతవార్త :** ఫోర్ట్‌సిటీ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. భోగీ, సంక్రాంతి, కనుమ పండుగల ప్రాముఖ్య తను, పండగ జరుపుకునే విధానాన్ని విద్యార్థులు నృత్య రూపంలోను, నాటికల రూపంలోను ప్రదర్శించారు. పాఠశాల విద్యార్థులతో పాటు కొంతమంది ఉపాధ్యాయులు కూడా ఈ నృత్యాలలో పాల్గొని సంక్రాంతి సంబరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కె.ఎ.పి.రాజు మాట్లాడుతూ పండగ మూడు రోజులు ప్రత్యేకతను, గాలిపటాలు ఎగురవేయటంలో దాగి ఉన్న సైన్స్‌కు సంబంధించిన విషయాలను తెలియజేశారు. అదేవిదంగా హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, జంగమదేవర ఆశీస్సులు, సోదెమ్మ చిలక పలుకులు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ గిరిజారాణి, అడకమిక్ అడ్వయిజర్ రోయినాఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త
గురువారం, 12 జనవరి 2023

## రైల్వే కోచ్ రెస్టారెంట్ ప్రారంభం





**విజయనగరం (ప్రభాత వార్త) :** విజయనగరం రైల్వే స్టేషన్‌లో కార్తీక్ ఫుడ్ వరల్డ్ రైల్వే కోచ్ రెస్టారెంట్‌ను విశాఖపట్నం ఈస్ట్ కోస్ట్ రైల్వే డిఆర్ఎం అనూప్ కుమార్ సతపతి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే స్టేషన్‌లో ఆధునికరం భాగంగా ప్రయాణికుల సౌకర్యార్థం దీన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలో ఇది మొదటిది కాగా ఆంధ్రప్రదేశ్‌లో రెండవది అని తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఇటువంటి ఆహార ఇబ్బందులు లేకుండా నాణ్యమైన భోజనాలు అందించడానికి ఇది ఏర్పాటు చేశామన్నారు. ఇందు స్నాక్స్, ఫుడ్, డ్రింక్స్ ఉన్నాయన్నారు. సంక్రాంతి పండగ నేపథ్యంలో 8 ప్రత్యేక రైళ్లను విజయనగరం మీదగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఫుడ్ కోర్ట్‌ను ఐదు సంవత్సరాలు 16 లక్షల రూపాయలకు లీజుకు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం కోవిడ్ నిబంధనలు పాటించమని కేంద్రం నుంచి ఎటువంటి ప్రత్యేకమైన ఆర్డినెన్స్‌లు రాలేదన్నారు. అయితే ప్రయాణికులు మాస్క్, శానిటైజర్ తీసుకోవాలన్నారు.

## వాజి ఛానల్ ఆధ్వర్యంలో నేడు రంగోళి పోటీలు



**విజయనగరం కార్పొరేషన్ (ప్రభాత వార్త) :** సనాతన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందజేయడమే లక్ష్యంగా వాజీ ఛానల్ గత 27 సంవత్సరాలుగా రంగోళి పోటీలను నిర్వహిస్తోందని వాజీ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ గణపతినీడి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఉదయం వాజీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా జనవరి 12వ తేదీన ఆనందగజపతి ఆడిటోరియంలో రంగోళి పోటీలను నిర్వహిస్తామన్నారు. ఈ ఏడాది రంగోళి పోటీలలో 4 లక్షల 50 వేలరూపాయల విలువగల 750 బహుమతులను విజేతలకు అందజేస్తామని తెలిపారు. ఈ పోటీలలో ముగ్గు వేసే ప్రతి ఒక్కరికి బహుమతి అందిస్తామని చెప్పారు. బహుమతి ప్రధానోత్సవంలో ప్రముఖ టీవీ, సినీ ఆర్టిస్ట్ జ్యోతిరాయ్ (గుప్పెడు మనసు ఫేం జగతి) పాల్గొంటారని తెలిపారు. 12వ తేదీ సాయంత్రం 4 గంటలకు ఆనందగజపతి ఆడిటోరియంలో వాజీ రంగోళి, హౌసీ విజేతలకు బహుమతి ప్రదానోత్సవం జరుగుతుందన్నారు. డిసెంబర్ 31వ తేదీన వాజీ మెగా హౌసీలో ఫుల్ హౌసీ అయి, పేర్లు నమోదు చేసుకున్న అభ్యర్థులు నేరుగా ఆనందగజపతి ఆడిటోరియంలో జరిగే బహుమతి ప్రదానోత్సవానికి హాజరు కావాలని శ్రీనివాసరావు కోరారు.

## గంజాయి వ్యాపారాన్ని అరికట్టాలి



**బొబ్బిలి, జనవరి 11 ప్రభాతవార్త :** బొబ్బిలిలో అక్రమ గంజాయి వ్యాపారాన్ని అరికట్టాలని తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆర్.వి. ఎస్.కె రంగారావు అన్నారు. ఇటీవల పర్యవేక్షణలో బొబ్బిలిలో ఎన్నడూ లేని విధంగా గంజాయి విక్రయాలు జరుగుతున్నాయంటే ఆశ్చర్యంగా ఉందని, దీంతో నా సొంత పరిశీలనలో చూస్తే రహస్యంగా జరుగుతున్నాయని తేలిందన్నారు. యువత దీనిపై ఎక్కువ దృష్టి సారిస్తున్నారన్నారు. దీనిపై నిఘా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అక్రమ గంజాయి విక్రయాలు అమ్మకాలపై నిఘా పెంచి యువతను పెడతోవ పట్టకుండా చూడాలన్నారు.

## పార్కులు అభివృద్ధికి చర్యలు

### – డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



**విజయనగరం కార్పొరేషన్, జనవరి 11 ప్రభాతవార్త :** నగరంలో పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. 34వ వార్డు పరిధిలో బ్యాంకు కాలనీలో పార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేయగా, దాని పక్కనే ఉన్న మరో పార్కు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో పార్కులను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడం వలన కాలనీవాసులకు, నగరప్రజలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించినట్లవుతుందన్నారు. నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి మాట్లాడుతూ నగరంలో పార్కుల అభివృద్ధికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బాలి పైడిరాజు, జి.వి.రంగారావు, వైసిపి నాయకులు రవిచంద్ర, గురుమూర్తి, బాలి ప్రతాప్, బాలి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పలు పాఠశాలల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**గజపతినగరం, జనవరి 11 ప్రభాతవార్త :** మండలంలోని పలు పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. భోగి మంటను ఏర్పాటు చేసి, విద్యార్థులతో పలు సాంస్కృతి కార్యక్రమాలు చేపట్టారు. గజపతి నగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, హర్షవర్ధన ప్రైవేట్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు సందర్భంగా విద్యార్థులకు పతంగుల , ముగ్గులు పోటీలు, బొంగరాలు పోటీలు నిర్వహించే విజేతలకు బహుమతులు అందజేశారు. దీంతో పాఠశాలల్లో ముందుగానే పండగ వాతావరణం కనిపించింది. విద్యార్థుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరీ నాయుడు హర్షవర్ధన కరస్పాండెంట్ మైథిలి ప్రియాంక పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో దుప్పట్లు పంపిణీ

**బొబ్బిలి, జనవరి 11 ప్రభాతవార్త :** మండలంలోని గిరిజన గ్రామాల్లో పేదలకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు బహుజన సమాజ్ వాదీపార్టీ జిల్లా అధ్యక్షుడు సోరు సాంబయ్య తెలిపారు. మండలంలో కృపావలస తదితర ఐదు గ్రామాలలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేసామన్నారు. ఈ సందర్భంగా గిరిజన యువత మంచి విద్యా బుద్దులు నేర్చుకుని ఉన్నత చదువులు చదవాలని అన్నారు. మీకు ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మరికొంతమంది స్వచ్ఛంద కార్యకర్తలు ముందుకు వచ్చి పేద గిరినులను ఆదుకుని వారికి వసతులు కల్పించాలన్నారు.

# జగనన్న తోడును సద్వినియోగం చేసుకోవాలి



**నెల్లిమర్ల, జనవరి 11 ప్రభాతవార్త :**
జగనన్న తోడు కార్యక్రమాన్ని సీఎం జగన్మోహన్‌రెడ్డి బుధవారం లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని వేలాది మంది చిరువ్యాపారులకు, సాంప్రదాయ వృత్తి దారుల అభివృద్ధి కోసం సుమారు 395 కోట్ల రూ యిల వడ్డీ లేని రుణాల సొమ్మును సిఎం ఈ సందర్భంగా అక్కౌంట్లలో వేశారు. ఈ కార్యక్రమాలను స్థానిక నగరపంచాయితీ కార్యాలయం లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చైర్పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణారావు, కమీషనర్ బాలాజీ ప్రసాద్, మేనేజర్ విశ్వేశ్వరరావు, మెప్మా సిఎంఎం దన్నాన గోవిందరావు తదితరులు వీక్షించారు. ఈ సందర్భంగా సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణారావు మాట్లాడుతూ జగన్ మోహనరెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు పేదలకు, చిరువ్యాపారులకు బాసటగా నిలుస్తున్నాయనిఅన్నారు. ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ప్రజల చెంతకు ప్రభుత్వ పథకాలు

## - నగర మేయర్ విజయలక్ష్మి



**విజయనగరం కార్పొరేషన్, జనవరి 11 ప్రభాతవార్త :**
ప్రజల చెంతకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం నాల్గవ వార్డు పరిధిలో మంగళవీధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామితో పాటు మేయర్ విజయలక్ష్మి ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పథకాలు గురించి ఆరా తీశారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను అన్ని వర్గాల ప్రజానీకానికి అందిస్తున్నామని విజయలక్ష్మి తెలిపారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే వీరభద్రస్వామికి ఆశీస్సులు అందించాలని ఈ సందర్భంగా ఆమె ప్రజలను కోరారు. ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు జరగాలంటే రాష్ట్రంలో మళ్ళీ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వమే అధికారంలోకి రావాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ ప్రసాదరావు, నాల్గవ వార్డు కార్పొరేటర్ మారోజు శ్రీనివాస రావు, వైసిపి జోనల్ ఇన్‌ఛార్జిలు ముద్దాడ మధు, ముచ్చు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# రామతీర్ధంలో ప్రత్యేక పూజలు



**నెల్లిమర్ల, జనవరి 11 ప్రభాతవార్త :**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్ధం రామస్వామి వారి దేవస్థానంలో బుధవారం ధనుర్మాస పవిత్ర దినం అయిన 27వ రోజును పురస్కరించుకుని అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధానంగా 108 కలశాలతో పాయసం ప్ర సాదం తయారుచేసి గోదాదేవికి నివేదన చేశారు. అలాగే కూడారై పాశురాన్ని స్వామివారికి విన్నవించారు. మంగళాశాసనం చేశారు. కార్యక్ర మాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులకు పాయసం ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బాగంగా దేవస్థానం స్థానాచార్యులు గొడ వర్తి నరసింహాచార్యులతో పాటు అర్చకులు ఖండవిల్లి కిరనక్కుమార్, పాణంగిపల్లి ప్రసాద్, పవన్ కుమార్, రామ్ గోపాల్ తదితరులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే యాగశాలలో నిత్య హోమాలను నిర్వహించారు. సుందర కాండ పారాయణ చేశారు. ఆలయంలో నిత్య కళ్యాణం చేశారు.

# వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపే సమయం ఆసన్నమైంది



**శృంగవరపుకోట, జనవరి 11 ప్రభాతవార్త :**
వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. బుధవారం మండలంలోని తిమిడి గంగిరెడ్ల కల్లాల గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నేతలు జిఎస్ నాయుడు,రవిశంకర్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# కోడూరు సచివాలయాన్ని తనిఖీ చేసిన డిఆర్‌డిఎ



**బాడంగి, జనవరి 11 ప్రభాతవార్త :**
డిఆర్‌డిఎ కళ్యాణ్ చక్రవరి కోడూరు సచివాలయంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో కల్యాణ మస్తుకి సంబంధించి డాక్యుమెంట్ వెరిఫికేషన్ చెయ్యటం జరిగింది. తదుపరి వరుడు తోట వినోద్ కుమార్ వధువు భోగి కుమారిలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ, సెక్రటరీ, వైఎస్ఆర్‌సిసి కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పార్కింగ్, అంగడి ఏర్పాటు కోసం నేడు వేలం పాట

**మక్కువ, జనవరి 12 ప్రభాతవార్త :**
గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు శంబర గ్రామ సచివాలయంలో పార్కింగ్, అంగడి పెట్టుకునేందుకు గురువారం వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో దేవకుమార్ తెలిపారు. ఆసక్తి గలవారు శంబర గ్రామ సచివాలయం వద్ద హాజరుకావాలని తెలిపారు.

# వివాహిత అదృశ్యం.. కేసు నమోదు చేసిన పోలీసులు


**గంట్యాడ, జనవరి 11 ప్రభాతవార్త :**
మండలంలోని పొలంకి గ్రామానికి చెందిన కె.మాధవి 39 వివాహిత ఈనెల 8 నుండి బయటికి వెళ్లి తిరిగి రాకపోవడంతో మూర్తిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై కిరణ్ కుమార్ నాయుడు బుధవారం తెలిపారు. వివాహిత ఆచూకీ తెలిసిన యెడల 944196 8860, 9441243288 నంబరుకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు.

# వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీపీ



**వంగర జనవరి 11 (ప్రభాత వార్త) :**
వార్త క్యాలండర్‌ను మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. వంగర ఎంపీపీ ఉత్తరవల్లి సురేష్ ముఖర్జీ, వంగర సర్పంచ్ ఎంపీటీసీ ప్రతినిధి కనగల పారినాయుడు, ఎంఇఓ వై.దుర్గారావుచే క్యాలండర్‌ను ఆవిష్కరించారు.

# పేదలకు బట్టల పంపిణీ చేసిన జిఎంఆర్



**సంతకవిటి, జనవరి 11 ప్రభాతవార్త :**
మండలంలో సంతకవిటి మందరాడ జావాం సిరిపురం గ్రామాల్లో బుధవారం జిఎంఆర్ వారు నిరుపేద ప్రజలకు వస్త్ర దానం చేయడం జరిగింది ప్రతి సంవత్సరం సంక్రాంతి రోజు పేదలకు వస్త్ర దానం అన్నదానం చేస్తారు మూడు సంవత్సరాల బట్టి కరోనా కారణంగా గ్రామాల్లోకి వెళ్లి వస్త్ర దానం చేయడం జరుగుతుంది సంతకటి గ్రామంలో ఈరోజు సర్పంచ్ చేతుల మీదుగా సాయిరాం ట్రస్ట్ ఆధ్వర్యంలో చేయడం జరిగింది.

### వచ్చేనెల 15 లోపు

# ఈ-పంట నమోదు పూర్తి చేయాలి



**గజపతినగరం, జనవరి 11 ప్రభాతవార్త :**
ఫిబ్రవరి 15 లోపు ఈ పంట నమోదు పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి త్రినాధ స్వామి అన్నారు. గజపతినగరం సబ్ డివిజన్‌లో బుధవారం గ్రామ వ్యవసాయ సహాయకులకు వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి కిసాన్ పథకానికి అర్హత ఉన్న రైతులకు ఈ కేవైసీ పూర్తి చేయాలన్నారు. ఈ సంవత్సరాన్ని అంతర్జాతీయ మిల్లెట్ల సంవత్సరం గా ప్రభుత్వము గుర్తించిందన్నారు. అందువల్ల ,గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు చిరుధాన్యాల సాగుకు సంబంధించి యాజమాన్య పద్ధతులు, కొత్త రకాలు, అవగాహన కల్పించి చిరుధాన్యాల సాగు విస్తీర్ణం పెంచాలని కోరారు.గ్రామ వ్యవసాయ సహాయకులు అందరు వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమాన్ని నిర్ణీత సమయములో పూర్తి చేసి తద్వారా జిల్లా ప్రగతికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఏడిఏ ప్రకాష్, గజపతినగరం సహాయ వ్యవసాయ సంచాలకులు కె.మహారాజన్, మండల వ్యవసాయ అధికారులు ధనలక్ష్మి, శ్రీమల్లికార్జున్, టెక్నికల్ ఏవో లోకేష్ పాల్గొన్నారు.

# వివిఎల్‌టి ప్రొసిడింగ్స్ 72 గంటల్లో అందజేత

## - నగరపాలక సంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు



**విజయనగరం కార్పొరేషన్, జనవరి 11 ప్రభాతవార్త :**
నగరంలోని ఖాళీ స్థలాల పన్ను విధింపు ప్రక్రియలో భాగంగా వెల్ల డించిన విధంగా 72 గంటల్లోని ప్రొసిడింగ్ పత్రాలను 72 గంటల్లో స్థల యజమానులకు నగరపాలక సంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములు నాయుడు అందజేశారు. నగరంలోని ఖాళీస్థలాలపై పన్ను విధించేందుకు ఈ నెల 9వ తేదీన ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తున్న సంగతి పాఠకులకు తెలిసిందే. ఈ నెల 13వ తేదీ వరకు ఈ స్పెషల్‌డ్రైవ్ కార్యక్రమం ఉంటుంది. ఖాళీస్థలాలపై పన్ను విధించుకునేందుకు స్థల యజమానులు నగర పాలక కార్యాలయం చుట్టూ తిరగకుండా దరఖాస్తు చేసుకున్న 72 గంటల్లో ప్రొసిడింగ్ పత్రాలను అందించే విధంగా కమీషనర్ శ్రీరాములునాయుడు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. 250 రూపాయల చలానా రిజిస్ట్రేషన్ పత్రాలు నకలు, ఇ.సి, ప్రస్తుత మార్కెట్ విలువ తదితర ధృవీకరణ పత్రాలను తెచ్చినట్లయితే పరిశీంచిన అనంతరం ప్రొసిడింగ్ పత్రాలను అందజేస్తారు.

# కోట్లలో రెమ్యునరేషన్ తీసుకునే పవన్‌కు ప్యాకేజ్ అవసరమా?

## - వైసీపీ నేతలకు నాగబాబు కౌంటర్



**విజయనగరం (రణస్థలం) (ప్రభాత వార్త) :**
ఒక్క సినిమాకు కోట్లాది రూపాయలు తీసు కునే పవన్‌కు ప్యాకేజ్ అవసరమా అని జనసేన నాయకుడు నాగబాబు ప్రశ్నించారు. యువశక్తి సభ వేదిక వద్ద ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తమకు ప్యాకేజ్ ఎవరిచ్చారంటూ ఘాటుగా విమర్శించారు. రామ్‌గోపాల్ వర్మ అవసరం కోసం ఎంత నీచానికైనా దిగజారుతారని, అతనొక వెధవ అంటూ నాగబాబు విమర్శించారు. కాపు కులాన్ని తాకట్టు పెట్టే హక్కు తమకు ఎక్కడిదని ఆయన ప్రశ్నించారు. వైసీపీ నేతల తాతలు వచ్చి పవన్ కల్యాణ్‌కు ప్యాకేజ్ ఇచ్చారా అని నాగబాబు నిలదీశారు. రాంగోపాల్ వర్మ అనే వాడు పెద్ద ఎదవ. అలాంటి సన్నాసి.. నీచ్, కమీనే, కుత్తేగాడు ఇండస్ట్రీలో లేడు. వాడు అవసరం కోసం ఎంత నీచానికైనా దిగజారుతాడు. కాబట్టి వాడి గురించి నేను మాట్లాడను. నేను కాపు సామాజికవర్గంలో పుట్టాను.. కులాన్ని గౌరవిస్తాను.. కులపిచ్చి లేదు. కాపు కులాన్ని ఎంత గౌరవిస్తానో అన్ని కులాలను అంతే గౌరవిస్తాను. కానీ, ఒక కులాన్ని పట్టుకుని నోటికొచ్చినట్టు మాట్లాడితే అది చాలా పెద్ద తప్పు. చాలా మంది మాట్లాడుతున్నారు. కాపు కులమే కాదు.. ఏ కులమైనా ఎందుకు అమ్ముడుపోతుంది? అంత ఆత్మాభిమానం లేకుండా బతుకుతున్నారా ప్రజలు? అంటే మనుషుల్ని ఎంత చులకనగా చూస్తున్నారో దీన్ని బట్టి అర్థమవుతోంది అని నాగబాబు అన్నారు. కుల అహంకారం ఎంతకు పెరిగిపోయిందో, తలకు ఎంతలా ఎక్కించుకుని చచ్చిపోతున్నారో ప్రస్తుతం అలాంటి మాటలు మాట్లాడేవారిని బట్టి అర్థమవుతోందని నాగబాబు విమర్శించారు. కాపులు ఆత్మాభిమానం చంపుకుని అమ్ముడుపోయేవారు కాదు. వాళ్లకు చాలా గౌరవం ఉంది. కాపులు ఒక నిర్దిష్టమైన ఆలోచనా విధానం కలిగినవారు. ఇదే కాపులు ఎన్టీ రామారావుని గెలిపించారు. చంద్రబాబు నాయుడుని గెలిపించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డిని గెలిపించారు. మళ్లీ చంద్రబాబుని గెలిపించారు. మళ్లీ ఈ సో కాల్డ్ అడ్డగాడిదల్లా మాట్లాడే సన్నాసుల్ని గెలిపించారు. అదీ కాపు సామాజికవర్గం నిబద్ధత. కాపు కులాన్ని తాకట్టుపెట్టే హక్కు మాకెక్కడ ఉంది. ఎందుకు అమ్ముతాం అసలు. తాకట్టు అనే దరిద్రపు మాట మీ నోటి నుంచే వస్తోంది. మీరు ఒక మురికి కుంట, దాని నుంచి ఏ దరిద్రమైనా వస్తుంది. మేం ఏ కమ్యూనిటీని అమ్ముకోం. జనాన్ని గౌరవిస్తాం అని నాగబాబు వెల్లడించారు. ఏపీలో ఉద్యోగాలు గానీ, ఉద్యోగ అవకాశాలు గానీ లేవన్నారు. యువతకు జనసేన అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. యువత సమస్యలపై చర్చకు యువశక్తి సభ మంచి వేదిక అని చెప్పారు. 100 మంది యువతలో యువశక్తి సభలో మాట్లాడిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో యువత తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రోడ్లు బాగాలేవని మంత్రి ధర్మాన ప్రసాదరావు చెప్పటం సిగ్గుచేటన్నారు. రోడ్ల దుస్థితిపై ధర్మాన సీఎం జగన్‌తో మాట్లాడాలని నాగబాబు డిమాండ్ చేశారు. యువతీ యువకులు తమ అభిప్రాయాన్ని ధైర్యంగా తెలియజేయగలిగేలా జనసేన పార్టీ క్రియేట్ చేయగలిగిందన్నారు. ఇప్పటి వరకు యువత ఆలోచనలు, అభిప్రాయాలు సోషల్ మీడియా వరకే పరిమితమయ్యాయని నాగబాబు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో వాళ్ల గళం విప్పబోతున్నారని.. రాష్ట్ర అభివృద్ధికి వారిచ్చే సూచనలు రేపు తెలుస్తాయని ఆయన అన్నారు. అన్ని సమస్యలతో పాటు యువతకు దిశానిర్దేశం చేసే ఆలోచనలు పవన్ వద్ద వున్నాయని నాగబాబు పేర్కొన్నారు.

# వాలీబాల్ పోటీలలో గులివిందాడ ప్రథమం




**కొత్తవలస, జనవరి 11 ప్రభాతవార్త :**
జిల్లా పరిషత్ హైస్కూల్ మైదానంలో గత మూడు రోజులుగా జరుగుతున్న వాలీబాల్ పోటీలలో మండలంలోని గులివిందాడ టీమ్ ప్రథమ బహుమతిగా లక్ష గెలుచుకుంది. శారదా పరిశ్రమ ఆధ్వర్యంలో సి.ఎస్.ఆర్‌లో భాగంగా వాలీబాల్ పోటీలు నిర్వహించినట్లు యాజమాన్య ప్రతినిధులు తెలిపారు. బుధవారం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామీణస్థాయిలో క్రీడలను ప్రోత్సహించేందుకు కార్పొరేట్ సంస్థలు, పరిశ్రమల యాజమాన్యాలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొప్పల వెలమ చైర్మన్ నెక్కలనాయుడు బాబు, జడ్పీటీసీ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఉచిత వైద్య శిబిరాలు వినియోగించుకోవాలి



**రేగిడి, జనవరి 11 ప్రభాతవార్త :**
మండలం ఖండ్యాం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి ఎం.సునీల్ కుమార్ ఆధ్వర్యంలో పుర్లి గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని సీజనల్ వ్యాధులైన జలుబు, దగ్గు, గొంతునొప్పి, ఆయాసం, న్యూమెనియా, జ్వరాలు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చలిగాలికి మంచుకు ఎక్స్పోజ్ అవకుండా చలికోట్లు, మంకీక్యాప్స్ ధరించాలని, చలిమంటలు, భోగి మంటలు వేసేటప్పుడు తగుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలవలస సూర్యారావు, షర్మిల, యోగ, ఇన్‌స్ట్రక్టర్ రామకృష్ణ, మహిళ యోగా ఇన్‌స్ట్రక్టర్ శైలజ, ఎం.ఎల్‌హెచ్‌పి లక్ష్మి, చాందిని, హెల్త్ అసిస్టెంట్ రాంబాబు, ఎఎన్‌ఎం రాంబాయి, ఆశా భవాని, దమయంతి, వెంకటరమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధికి సువర్ణావకాశం



**విజయనగరం (ప్రభాత వార్త) :**
చిరు వ్యాపారాలు చేసుకునే వారికీ, సాంప్రదాయ హస్తకళల కళాకారులకు ప్రబుత్వం అందిస్తున్న జగనన్న తోడు 6వ విడత నిధులు లబ్దిదారుల ఖాతాలలో రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి బుధవారం వర్చువల్ గా నిర్వహించిన కార్యక్రమం ద్వారా జమ చేసారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎలాంటి బ్యాంకు గ్యారంటీలు లేకుండా సులభతరంగా రుణాలు మంజూరు చేస్తున్నామని, క్రమం తపకుండా తిరిగి చెల్లించి ప్రతి సంవత్సరం వెయ్యి రూపాయలను అదనంగా పొందాలని లబ్ది దారులను ఉద్దేశించి చెప్పారు. ఈ కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసారం కాగా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ సూర్య కుమారి, శాసన మండలి సభ్యులు డాక్టర్ సురేష్ బాబు, డిఆర్‌డిఎ పీడీ కళ్యాణ చక్రవర్తి, మెప్మా పీడీ సుధాకర రావు, లబ్దిదారులు పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు మెగా చెక్కును అందజేసారు. అనంతరం జిటల్లా కలెక్టర్ సూర్య కుమారి పాత్రికేయులతో మాట్లాడుతూ జిల్లాలో జగనన్న తోడు 6 వ విడత వడ్డీ రాయితీ కింద 29, 279 మంది లబ్ది దారులకు రూ.61.12 లక్షలు లబ్ది చేకూరిందని తెలిపారు. రుణం మంజూరు ద్వారా 7,591 మంది లబ్ది దారులకు 7.59 కోట్ల రూపాయల లబ్ది చేకూరిందని తెలిపారు. ఇప్పటి వరకు 6 విడతలలో 83,758 మంది చిరు వ్యాపారులకు, సాంప్రదాయ వృత్తిదారులకు రూ.10 వేలు చొప్పున రూ.83.75 కోట్లు వడ్డీ లేని రుణాలు మంజూరు చేశామన్నారు. రుణ సహాయం కింద 1,20,607 మంది చిరు వ్యాపారుల బ్యాంకు ఖాతాల్లో 276.18 లక్షలు వడ్డీ జమ చేశామన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రుణాలు పొందిన వారు 90 శాతం వరకు తిరిగి చేలిస్తున్నారని, ఇది శత శాతం కావాలని అన్నారు. క్రమం తప్పకుండా రీ పే చేసే వారికీ సివిల్ స్కోర్ పెరగడం వలన ఇతర రుణాలు కూడా బ్యాంకుల నుండి పొందగలుగుతారని తెలిపారు.

# 13న శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు

### ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి
### అందరూ భాగస్వామ్యమై విజయవంతం చేయాలని పిలుపు



**విజయనగరం (ప్రభాత వార్త) :**
ఈ నెల 13వ తేదీన శిల్పారామం వేదికగా సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి పేర్కొన్నారు. తెలుగు సంప్రదాయాలు ఉట్టిపడేలా సంబరాలను నిర్వహించాలని సంబంధిత ఏర్పాట్లు చురుగ్గా చేయాలని జిల్లా అధికారులను ఆమె ఆదేశించారు. సంక్రాంతి సంబరాల ఏర్పాట్లు, వివిధ పోటీల నిర్వహణ తదితర అంశాలపై ఆమె బుధవారం సాయంత్రం జిల్లాస్థాయి అధికారులతో జూమ్ ద్వారా ప్రత్యేకంగా సమావేశమయ్యారు. నగర ప్రజలకు అందుబాటులో ఉండే శిల్పారామం వేదికగా జరిగే సంబరాలను దృష్టిలో ఉంచుకొని తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంగా వ్యవహరించి సంబరాలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. రంగ వల్లుల పోటీలు, తెలుగు వస్త్రధారణ పోటీలు నిర్వహించాలని చెప్పారు. ఆ రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు సంబరాలను నిర్వహించాలని దానికి తగిన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పండగ శోభ సంతరించుకునేలా శిల్పారామాన్ని ముస్తాబు చేయాలని, ఆకర్షణీయంగా ఉండేలా రంగురంగుల ముగ్గులు వేయించాలని చెప్పారు. పిల్లలు, పెద్దలు వచ్చి ఆనందంగా గడిపేలా సంగీత కచేరీలు, ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని చెప్పారు. భోగి మంటలు వేసి ఆడిపాడేలా, హరిదాసు వేషాలతో అలరించేలా, ఎడ్లబండి ప్రదర్శనతో ఉత్సాహ పరిచేలా.. తెలుగు సంప్రదాయాలు ఉట్టిపడేలా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. నగర ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి సంబరాలను విజయవంతం చేయాలని ఆమె ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

**12న ముగ్గుల పోటీలు, 13న వస్త్రధారణ, వంటల పోటీలు :**

సంక్రాంతి సంబరాల నేపథ్యంలో ఈ నెల 12వ తేదీ మధ్యాహ్నం 2.00 నుంచి 4.00 గంటల వరకు శిల్పారామంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే సంబరాల రోజు అనగా 13వ తేదీ ఉదయం నుంచి వస్త్రధారణ, వంటల పోటీలు నిర్వహించనున్నట్లు సమావేశంలో వెల్లడించారు. ఈ పోటీల్లో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయనున్నట్లు వివరించారు. పోటీల్లో పాల్గొనే వారు సంబంధిత మెటీరియల్ వారే తెచ్చుకోవాలని ఆమె స్పష్టం చేశారు. పోటీల నిర్వహణకు సంబంధించి స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, మహిళా సమాఖ్య, డీఆర్డీఏ విభాగాలు బాధ్యతలు తీసుకొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

### రైతు ఉత్పత్తి దారుల సంస్థ ద్వారా తయారు చేసిన

# భోగి కిట్లను ప్రారంభించిన ఎంపీపీ



**వంగర జనవరి 11 ప్రభాతవార్త :**
వైఎస్ఆర్ క్రాంతి పథం, డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ ద్వారా తయారు చేసిన భోగి కిట్‌లను వంగర మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ యు.సురేష్‌ముఖర్జీ మండల పరిషత్ కార్యాలయంలో ప్రారంభించడం జరిగింది. ఈ భోగి కిట్‌లను రేపు, ఎల్లుండి రెండు రోజుల పాటు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు రాజాం బస్సు స్టాండ్ ఆవరణలో స్టాల్ ఏర్పాటు చేసి అమ్మకాలు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కిట్లలలో ఆవు పేడ, వేప ఆకు మరియు ముద్ద కర్పూరంతో తయారు చేసిన పిడకలు దండ, 50 గ్రాముల నువ్వులు నూనె, 100 గ్రాముల నలుగు పిండి, గాలి పటం, రేగుపండ్లు ఉంటాయి. మొత్తం కిట్ ధర 100 రూపాయలు గా నిర్ణయించారు. రాజాం ఏసి క్లస్టర్ స్థాయిలో స్టాల్ ఏర్పాటు చేసి వీటిని విక్రయిస్తారు. ఈ స్టాల్ రాజాం ఏరియా కోఆర్డినేటర్ చిరంజీవి పర్యవేక్షణలో వంగర గోవింద్, చక్రపాణి, హేమలత, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు ద్వారా స్టాల్ పెడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం విజయనగరం డిఆర్‌డిఎ అధికారి ఏ.కల్యాణ్ చక్రవర్తి ఆదేశాలు ప్రకారం అందరికి నాణ్యమైన బోగి సరుకులు అందించి కొంత ఆదాయాన్ని సమకూర్చే విధంగా పని చేయాలన్న ఆలోచనతో ఇది చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగర తహశీల్దార్ డి ఐజాక్, డిప్యూటీ తాసిల్దార్ సుందరరావు, ఎంపీడీవో బిహెచ్ శంకర్రావు, ఎంపీడీవో సూపరింటెండెంట్ త్రినాధరావు, వంగర సర్పంచ్ ప్రతినిధి కనగల.పారినాయుడు, సీసీల సింహాచలం , రాజు,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# బకాయిలు చెల్లించాలని గ్రీన్ అంబాసిడర్ల బిక్షాటన



**విజయనగరం (ప్రభాత వార్త) :**
'పండగ పూటా పస్తులుండాలా? మా బకాయి వేతనాలు చెల్లించండి' అంటూ సిఐటియు ఆధ్వర్యంలో గ్రీన్ అంబాసిడర్లు బుధవారం కలెక్టరేట్ వద్ద బిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. ఖాళీ పల్లాలు పట్టుకొని అయ్యా బిక్షం అంటూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 2430 మంది గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డులు, డ్రైవర్లు గ్రామీణ ప్రాంతాలను శుభ్రం చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నారని తెలిపారు. కానీ ప్రభుత్వం వారి వేతన బకాయిలు చెల్లించకపోవడంతో వారి కుటుంబాలు మాత్రం వస్తులతో గడుపుతున్నాయని ఆవేదన చెందారు. స్వచ్ఛ భారత్ స్కీమ్‌లో భాగంగా గత ఏడాది మార్చి వరకు జీతాలు ఇచ్చారని, 919 మందికి 4 నెలలు నుంచి 22 నెలలు జీతాలు చెల్లించుకుండా ఆ కార్మికులతో వెట్టిచాకిరీ చేయిచుకుంటున్నారని అన్నారు. వీరుంతా బడుగు బలహీన వర్గాలకి చెందిన పేదలని, వీరందరికి 2022 ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు బకాయి ఉన్న 6 నెలలు జీతాలు ఇవ్వలనీ కేంద్రప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ పంచాయతీలకు సర్క్యులర్ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఆ ఉత్తర్వులు ప్రకారంగా మన జిల్లాలో పూర్తి స్థాయిలో ఏ పంచాయితీలోనూ సక్రమంగా అమలు చేయలేదని తెలిపారు. ఎస్.కోట మండలం కొట్టాం గ్రామపంచాయితీలో కార్మికులకు వచ్చిన జీతాలలో రిక్షా రిపేర్లకు అని చెప్పి నలుగురు కార్మికుల నుంచి ఒక్కొక్కరి వద్ద నుంచి రూ.4వేలు చొప్పున వసూలు చేశారని, వసూలు చేసిన సర్పంచ్ పైనా, సెక్రటరీ పైనా చట్టపరమైన చర్యలు తీసుకుని ఆ డబ్బులు కార్మికులకు ఇప్పించాలని డిమాండ్ చేశాఉ. బకాయి డబ్బులు కార్మికులకు ఇప్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, అక్రమ తొలగింపులు ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్ల జిల్లా కార్యదర్శి మద్దిల రమణ, నాయకులు బి.రమణ కార్మికులు పాల్గొన్నారు.



"మార్నింగ్ నిద్ర లేవటంతోనే హుషారైన 'వార్త'తో లేవటం స్టార్ట్ అయ్యింది. మనందరం గర్వపడేలా ఎంటైర్ ఇండియన్‌ఫిల్మ్ ఇండస్ట్రీ గర్వపడేలా గోల్డెన్ గ్లోబ్ అవార్డు 'నాటు నాటు .. ఒరిజినల్ స్కోర్ విభాగంలో ఎంఎం కీరవాణికి రావటం అందరికీ గర్వకారణం... మరోసారి ఎంఎం కీరవాణి గారికి, ఎస్‌ఎస్ రాజమౌళిగారికి, దానయ్యగారికి లిరిసిస్ట్ బోస్ గారికి, సింగర్స్‌కు అభినందనలు నటించి , డ్యాన్స్ చేసి మెప్పించిన తారక్, రామ్‌చరణ్‌లకు కూడ నా అభినందనలు. నాకు ఇది చాలా ప్రౌడ్ మూమెంట్.."

# కష్టపడకూడదు అనుకుంటే రిటైర్ అయిపోవటం బెటర్..

**మెగాస్టార్ చిరంజీవి, మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు బాబి కొల్లి మోస్ట్ అవైటెడ్ మూవీ 'వాల్తేరు వీరయ్య'.. అభిమానులకు,ప్రేక్షకులకు థియేటర్లలో పూనకాలు తెప్పించటానికి సిద్ధంగా ఉంది.. ఈచిత్రంలో చిరు సరసన శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీస్థాయిలో నిర్మిస్తున్నారు.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్‌కు అనూహ్య స్పందన వచ్చింది.. ఈచిత్రం సంక్రాంతి కానుకగా ఈనెల 13న విడుదల కానుంది. ఈసందర్భంగా మెగాస్టార్ చిరంజీవితో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..**

**'వాల్తేరు వీరయ్య' అంటూ వింటేజ్ 'చిరు'ను గుర్తుచేస్తున్నారు. ఆ యంగ్ ఏజ్ మళ్లీ వచ్చినట్టు ఉందా?**

ఆ కాన్ఫిడెంట్ నాలోనే ఉంది.. నాకిష్టమైన , కష్టపడి చేసేదైనా కమర్షియల్ ఆడియెన్స్, ఫ్యాన్స్ ఎలా అయితే స్పందిస్తారో.. దాన్నిఊహించుకుని ఇంకా బాగా చేస్తాను.. వైవిధ్యమైన పాత్రలు చేయాలని తపన పడతాను.. అందులో భాగంగానే విశ్వనాద్, బాపు గారితో శుభలేఖ నుంచి స్వయంకృషి, ఆపద్బాంధవుడు, లాంటి సినిమాలు చేసినా, మంత్రిగారి వియ్యంకుడు చేసినా. ఖైదీ చేసేటపుడు ఎంతో తపన పడిచేశా... ఇవన్నీ నా తాప త్రయం నుంచి వచ్చిన అవుట్ కమ్. అంతేకాక ఆడియెన్స్‌కి ఏం కావాలి? అనేది డెలివరీ చేయటం మన కర్తవ్యం అనుకునే వాడిని.. ప్రొడ్యూ సర్లు, బయ్యర్లు బాగుండాలి అని ఫస్ట్ ప్రిఫరెన్స్ ఇచ్చేవాడిని.. కమ్ బ్యాక్ అనుకున్న సమయంలో ఎప్పటి నుంచో చేయాలి అనుకుంటున్న 'సైరా..' డిఫరెంట్ పాత్రలు , సాంగ్స్ హీరోయిన్స్ లేకుండా చేయాలి అనుకున్న దానికి 'గాడ్‌ఫాదర్' చేయటం జరిగింది. ఇవి చేస్తున్న పుడు శాటిస్ ఫ్యాక్షన్ ఉంటుంది.. అవి కూడ గౌరవప్రదంగా హిట్స్ అయ్యాయి.. ప్రేక్షకులు ఏం కోరుకుంటున్నారు అనే ప్రయత్నంలో ఈ 'వాల్తేరు వీరయ్య' సినిమా చేశాను.. ఇది 100శాతం అందరినీ అలరిస్తుం ది.. వింటేజ్ చిరు ను అందరూ గుర్తుచేసుకుంటారు. ఇందులో ఒక రౌడీ అల్లుడు, ఒక ఘరానా మొగుడు, ఒక ముఠా మేస్త్రీ , అన్నయ్యలో ఎలా చేశానో,... ఇవన్నీ రీకలెక్ట్ చేసుకునేలా అవకాశం ఇచ్చిందీ చిత్రం.. మార్నింగ్ షూటింగ్‌కు వెళ్లినప్పటి నుంచి వైబ్రేట్ అవుతుండేవాడు. ఇది కదా మన ఏరియా అని అన్పి స్తుంది.. సినిమా చేస్తున్నం తసేపు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది.. షూటింగ్‌లో చాలా ఎంజాయ్ చేశాను. ఇంటికి వెళ్లాక తిని, పడుకోవటం కదా అన్పించింది.. షూటింగ్ అంటే అంత ఉత్సాహంగా వచ్చే వాడిని.. మొత్తానికి కారణం డైరెక్టర్ బాబీ.. తన నా నుంచి ఏం ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాడో అలా చేసేవాడిని.

**150 సినిమాలు చేశారు.. ఈ మేరకు మీకున్న అనుభవంతో డైరెక్టర్ని కన్విన్స్ చేసేటపుడు ఎలాంటి ఫ్రీడమ్ ఇస్తారు? డైరెక్టర్ కావాల్సింది రాబట్టు కోవటానికి మీరు ఎలాంటి వాతావరణం క్రియేట్ చేశారు?**

మీరు ఎపుడైనా గమనించారో లేదు.. నేను మాని టర్ వైపుచూ శాను.. ఫైట్‌మాస్టర్, డ్యాన్స్ మాస్టర్ ఎవరైనా షాట్ ఒకే అన్నాకే అక్కడి నుంచి కదలు తాను.అప్పటి వరకు అలాగే ఉండిపోతా.. నేను చేసింది నాకు తెలిసిపోతుంది.. నేను నాకు ఒకే కోసం ఎదురు చూడను.. వాళ్ల ఒకే కోసం వెయిట్ చేస్తాను. ఒక కొత్త యాక్టర్‌ను డీల్ చేసేట పుడు ఎంత కంఫర్ట్ ఇస్తారో అలా డీల్ చేస్తాను. అమితాబ్ బచ్చన్‌గారు ఇంకా కష్టపడతారు.. ఎంతో మందికి ఇన్స్పిరేషన్. కష్టపడకూడదు అనుకుంటే రిటైర్ అయిపోవటం బెటర్.. స్టార్టింగ్ లో ఉన్న ఉత్సాహం ఇదే రోజున కూడ లేకపోతే రైటర్ అయిపోవటం కరెక్ట్ అని అంటున్నా.. కష్టపడాలి.. కష్టపడాలి అంటే నువ్వు ఆకలితో ఉండాలి. అర్ధాకలితో ఉండాలి .



**ప్రేక్షకులు ఏం కోరుకుంటున్నారు.. అనే ప్రయత్నంలో ఈ 'వాల్తేరు వీరయ్య' సినిమా చేశాను.. ఇది 100 శాతం అందరినీ అలరిస్తుంది.. . వింటేజ్ చిరు ను అందరూ గుర్తుచేసుకుంటారు. ఇందులో ఒక రౌడీ అల్లుడు, ఒక ఘరానా మొగుడు, ఒక ముఠా మేస్త్రీ , అన్నయ్యలో ఎలా చేశానో,... ఇవన్నీ రీకలెక్ట్ చేసుకునేలా అవకాశం ఇచ్చిందీ చిత్రం..**

**విశ్వనాద్, బాపు గారితో శుభలేఖ నుంచి స్వయంకృషి, ఆపద్బాంధవుడు, లాంటి సినిమాలు చేసినా, మంత్రిగారి వియ్యంకుడు చేసినా. ఖైదీ చేసేటపుడు ఎంతో తపన పడిచేశా... ఇవన్నీ నా తాప త్రయం నుంచి వచ్చిన అవుట్ కమ్. అంతేకాక ఆడియెన్స్‌కి ఏం కావాలి? అనేది డెలివరీ చేయటం మన కర్తవ్యం అనుకునే వాడిని.. ప్రొడ్యూ సర్లు, బయ్యర్లు బాగుండాలి అని ఫస్ట్ ప్రిఫరెన్స్ ఇచ్చేవాడిని..**

**ఇన్నేళ్ల తర్వాత కూడ ఈ ఆకలి, కసి, ఇంకా ఏదో చేయాలి అని, ఆ ఎలి మెంట్ ఏంటి?**

కేవలం ప్రేక్షకుల ఆదరణ, వాళ్లు ఆదరిస్తు న్నారు కాబట్టే ఈ డ్రైవింగ్ ఫోర్స్.. 250 అడుగుల నుంచి బంగి జంప్ చేస్తేనాకు కాళ్లు వణికాయి.. అయినా ఫ్యాన్స్ రియా క్షన్ ఊహించుకుని చాలా రిలాక్స్‌గా దూకాను.

**రవితేజతో మీ కంఫర్ట్ జోన్ ఎలా ఉంది?**

అప్పటికీ, ఇప్పటికీ ఉన్న ఇమేజ్‌కి డిఫ రెన్స్ ఏమీచూపించడు.. అంతే సరదాగా, ఆరోజు ఎలా ఉన్నాడో , ఈరోజు కూడ అలాగే ఉన్నాడు.. అప్పటి క్రమశిక్షణ, అదే ఆహారపు అలవాట్లు, అదేవిధంగా ఉన్నాడు.

**నిర్మాతల గురించి?**

వాళ్ల లాంటి ప్రొడ్యూసర్స్ చాలా రేర్.. మిగతా వాళ్లను తక్కువ కామెంట్స్ చేసినట్టు కాదు. లాభాపేక్షతో కాకుండా, ఒక ప్యాషన్‌తో సినిమాలు చేస్తున్నారు. నేను వార్నింగ్ చేస్తుంటా.. వెనుకా ముందు చూసుకోకుండా ఖర్చు చేయటం కరెక్ట్ కాదు అని.. మీలాంటి నిర్మాతలు కావాలి, ప్రొటెక్ట్ చేసుకోవటం మా బాధ్యత. డైరెక్టర్‌కు అప్పటికీ చెబుతూనే ఉంటా. డైరెక్టర్స్ ఎక్కువ వర్క్స్ చేస్తే నిర్మాతల ఖర్చు మిగులుతుంది. ప్రొడ్యూసర్లు బాగుండాలి.

**చిరంజీవి సినిమా సంక్రాంతికి వస్తుంది అంటే. థియేటర్లలో మోత ఉంటుంది. ఈ సినిమా లాస్ట్‌కి ఎలా?**

మా సంస్థలోనే ఈ సంక్రాంతికి రెండు సినిమాలు అనగానే, హెల్దీగా ఫీల్ అయ్యా. బయర్లు ఇబ్బంది పడతారేమో అని , ఒక రోజు గ్యాప్ ఉంటే బావుంటుంది అని నేనే ముందు అడిగా..

**ఈసినిమాలో మీ షర్ట్స్ బాగున్నాయి. ట్రెండ్ అయ్యే అవకాశం ఉందా?**

గ్యాంగ్ లీడర్, కొన్ని చిత్రాల్లో ఇలా వాడాను.. సుస్మిత డిజైన్ చేసింది..చాలా బాగా వచ్చింది.. ట్రెండ్ అవుతాయో లేదో చెప్పలేను.

**30ఏళ్లుగా మీ గ్రేస్, స్టైల్ మారలేదు?**

ఎలాంటి టెక్నాలజీ, అడ్వాన్స్ వచ్చినా .. కంటెంట్‌ను ఎక్కువగా నమ్ముకుంటా.. బాబీ కూడ అంతే. అందుకే మాకు ఇద్దరికీ కుదిరింది.. అవసరం మేరకు టెక్నాలజీ వాడుకోవటం సబబు.. ఫ్యాన్‌గా ఇష్టపడినా సరే.. డైరెక్టర్‌గా బాబీ ఎక్కువ మార్కుల సంపాదించారు.నాకు ఏం కావాలి అనే దానికంటే కూడ, ఆడియెన్స్‌కి ఏం కావాలి ,మంచి కమర్షియల్ మూవీస్ చేయాలని ఉంది.. రవితేజ పాత్ర సినిమాకు , కథకి బాగుంటుంది అని అన్పించి తీసుకోవటం జరిగింది.. కథ మాత్రం మారలేదు.. ఫ్యాన్ బాయ్‌కి వచ్చిన ఐడియా అయ్యి ఉండొచ్చు.. అందుకే రవితేజ డైలాగ్ చెప్పిన డైలాగ్ థియేటర్లలో బాగుంటుంది అని అనుకుంటున్నా..

**బాబీ కథ చెప్పినపుడు మిమ్మల్ని ఇన్‌స్పైర్ చేసిన పాయింట్ ఏంటి?**

ఎమోషన్ ఏం ఉంది అని చూశా... అది చాలా బాగుంది.. ఎవరైనా కథ చెబుతుంటే అంతా వింటారు.. నేను చూస్తాను.

**శృతిహాసన్‌తో మీ డాన్స్,కెమిస్ట్రీ ఎలా ఉంది?**

మై ఫ్రెండ్, లెజెండ్ కమల్‌హాసన్ కూతురు . డిఎన్‌ఏలోనే డ్యాన్స్ ఉంటుంది. డ్యాన్స్ అలవోకగా చేస్తుంది.

**ఇపుడు కథల విషయంలో కోత ఉందా?**

లేదండీ. . చాలా కొత్త దర్శకులు మంచి మంచి కథలతో వస్తు న్నారు.. అర్జున్‌రెడ్డి, ఉప్పెన, జాతిరత్నాలు, పెళ్లిచూపులు ఇవన్నీ మంచి కంటెంట్ ఉన్న కథలే కదా.. చాలా మంచి ప్రతిభ ఉన్న దర్శక, రచయితలు వస్తున్నారు. కథల విషయంలో కొరత లేదు.

**రీమేక్ సినిమాలు చేయటం రిస్క్‌తో కూడుకున్నదా?**

ఒక రీమేక్ కథ చేస్తున్నపుడు మన హీరో ఇందులో ఎలా ఉంటాడనే క్యూరియాసిటీ ఉంటుంది. గాడ్‌ఫాదర్ విజయానికి కూడ ఇదే. కొన్ని మంచి మార్పులు చేసి ఇది చేశాం.. అప్పటికే ఆ సినిమా మాతృక చూసినప్పటికీ గాడ్‌ఫాదర్‌ని కూడ ప్రేక్షకులు ఆదరించారు. ఇపుడు వేదాలం రీమేక్ చేస్తున్నాను. దీన్ని కూడ చాల డిఫరెంట్‌గా ప్రజంట్ చేస్తున్నాం.

**దేవిశ్రీ మ్యూజిక్ గురించి?**

దేవిశ్రీ చాలా ఎనర్జిటిక్‌గా ఉంటాడు.. వాల్తేరు వీరయ్య మ్యూజిక్ చాలా మనసు పెట్టి చేశాడు.. నవ్వు శ్రీదేవి నేను చిరంజీవి పాట చాలా చిలిపితనంతో రాసి చేశాడు.. అలాగే బాస్ పార్టీ కూడ ఇందులో ఉండే పాటలన్నీ నాకు ఇష్టం. నీకేమో అందం ఎక్కువ పాట కూడా నాకు చాలా ఇష్టం.. నా ఫేవరేట్‌సాంగ్ ఇది.

**తదుపరి ప్రాజెక్టులు?**

ప్రస్తుతం మెహర్ రమేష్ దర్శకత్వంలో భోళాశంకర్ చేస్తున్నాను. నా తదుపరి ప్రాజెక్టుల వివరాలను త్వరలో తెలియజేస్తాను.

# మన తెలుగు 'నాటు..నాటు..'కు అంతర్జాతీయ గోల్డెన్ గ్లోబ్ పురస్కారం



జక్కన్న రాజమౌళి తెరకెక్కించిన ట్రెండ్ సెట్టర్ ఆర్ఆర్ఆర్ సినిమాలో మరో అంతర్జాతీయ పురస్కా రాన్ని సొంతం చేసుకుం ది.. ఆస్కార్ తర్వాత అత్యంత గౌరవప్రదమైన అంతర్జాతీయ పురస్కారంగా పేరు న్న గోల్డెన్ గ్లోబ్ అవార్డు వేడుకలో తెలుగు సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి





స్వరపరిచిన నాటు నాటు సాంగ్‌కు బెస్ట్ ఒరిజినల్ స్కోర్ అవార్డు లభించింది. అంతార్జాతీయ వేదికపై మన హిట్ సాంగ్ నాటు ..నాటు సాంగ్ రికార్డు సృష్టిం చింది.. ఈ అవార్డు దక్కటం పట్ల కీరవాణి సంతోషం వ్యక్తంచేశారు. చాలా సంతోషంగా ఉందని, ఈ సంతోష సమయాన్ని నా సతీమణితో పంచుకోవటం మరింత ఆనందంగా ఉందన్నారు. నా సోదరుడు రాజమౌళికి ఈ అవార్డు దక్కాలి అన్నారు. రాముల్ సిప్లిగంజ్‌కు ధన్యవాదాలు అన్నారు. నాకు మద్దతు ఇచ్చినవారందరికీ కూడ కృతజ్ఞతలు అని తెలిపారు. నా కుమారుడు కాలభైరవ కూడ అద్భుతమైన సహకారం అందించాడని పేర్కొన్నారు.

**దేవుడు ఇపుడు కరుణించి పరం ఇచ్చినట్టుగా అన్పిస్తోంది: పాట రచయిత చంద్రబోస్**



ఈ రోజు నా జీవితంలో మరచిపోలేని మధుర క్షణం. నాటు నాటు సాంగ్ విశ్వవేదికపై విజయాన్ని సొంతం చేసుకుంది.. రచయితగా ఎంతో సంతోషంగా ఉంది. ఇన్ని సంవత్సరాల సినీప్రస్థానంలో 850 సినిమాల్లో 3,600 పాటలకు సాహిత్యం అందించాను.. తొలిసాంగ్‌నుంచి ఇవాల్టి వాల్తేరు వీరయ్య పాట వరకు ప్రతిపాటకు కూడ ఒక తపస్సు మాదిరిగా కష్టపడతాను.. ఇన్నాళ్లకు అన్ని సార్లు తపస్సు చేస్తే దేవుడు ఇపుడు కరుణించి పరం ఇచ్చినట్టుగా అన్పిస్తోంది..

**గెలుపు మాత్రమే కాదు..అంతకు మించిన విజయం: యంగ్‌టైగర్ ఎన్టీఆర్**



త్రిపుల్ ఆర్‌కి అంతార్జాతీయ వేదిక రెడ్‌కార్పెట్‌పై యంగ్ టైగర్ ఎన్టీఆర్ స్పందించారు. రాజమౌళి గారితో పని చేయటం వల్ల ఆయన ట్రాక్ రికార్డును దృష్టిలోపెట్టుకోవటం వల్ల గమనిస్తే. తప్పకుండా మేం గెలుస్తామనే నమ్మకం ఏర్ప డింది. ఇపుడు మేం చూస్తున్నది కేవలం గెలుపు మాత్రమే కాదు..అంతకుమించిన విజయం మొన్నామధ్య జపాన్ లోనూ, ఇపుడు అమెరికాలోనూ అంటూ పేర్కొన్నారు.

**బ్యూటీఫుల్ టార్చర్ ఇక్కడి దాకా తీసుకొచ్చాయి: రామ్‌చరణ్**



అందమైన టార్చర్, అద్భుతమైన లుక్ మమ్మల్ని ఇక్కడిదాకా నడిపిం చాయని మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ అన్నారు. తన ఫేవరేట్ మార్వెల్ స్టార్ కెప్టెన్ అమెరికా అని అన్నారు. నాటు నాటు పాట చిత్రీకరణలో యాక్షన్ సీక్వెన్స్‌లోలో ఎక్కువగా ఎవరు గాయపడ్డారు అన్న ప్రశ్నకు చరణ్ బదులిస్తూ దాని గురించి మాట్లాడటానికి ఇప్పటికీ నా మోకాళ్లు వణుకుతున్నాయని అన్నారు. అయినా చేశామని అన్నారు. అది అందమైన టార్చర్, ఆ కష్టం, ఆవిధానం లుక్ మమ్మల్ని ఇక్కడిదాకా నడిపిం చాయని అన్నారు. ఇక్కడ అందరి ముందు నిల్చుని మాట్లాడగలుగు తున్నామని అంటే దానికి కారణం అదే ..ధన్యవాదాలు అని అన్నారు.




## మార్చి 31న 'భూతద్ధం భాస్కర్ నారాయణ'



మంచి చిత్రాల్లో నటిస్తూ తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న యువ హీరో శివ కందుకూరి హీరోగా రాశీసింగ్ హీరోయిన్‌గా పురుషోత్తం రాజ్‌ని దర్శకు డిగా పరిచయం చేస్తున్నారు.. స్నేహల్ జంగాల, శశిధర్ కాశీ, కార్తీక్ ముడుంబై సంయుక్తంగా మిలియన్ డ్రీమ్స్ క్రియేషన్స్, విజయ సరాగ ప్రొడక్షన్స్ బ్యానర్లపై నిర్మించి చిత్రం భూతద్ధం భాస్కర్ నారాయణ.. ఈచిత్రం మార్చి31న విడుదల కానుంది.. ఈ మేరకు పోస్టర్ ద్వారా రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. శ్రీచరణ్ పాకాల, విజయ్ బుల్గానిన్ సంగీతం అందించారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుపుకుంటోంది.

## 'యుగల్' పోస్టర్ విడుదల

శ్రీ లక్ష్మీ గణసుబ్రహ్మణ్యస్వామి ప్రొడక్షన్స్ పతాకంపై నూతన నటుడు, మెగా అభిమాని జిఎస్‌ఎన్ నాయుడు ప్రధానపాత్రలో ప్రమోద్‌కుమార్ కథ,స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ఆర్.బాలాజీ నిర్మిస్తున్న చిత్రం యుగల్. ఈచిత్రం మొదటి ప్రచార చిత్రాన్ని విడుదల చేశారు. అనంతరం హీరో నాయుడు మాట్లాడారు. మొదట్లో గన్ని అనే టైటిల్ ను అనుకున్నామని, కానీ టైటిల్ వేరే వాళ్ల వద్ద ఉంది. తర్వాత యుగల్ టైటిల్‌ను ఖరారుచేశా మన్నారు.. ఈ చిత్రాన్ని రెండు భాగా లుగా చిత్రీకరిస్తున్నట్టు తెలిపారు. కెమెరా మెన్ ప్రేమ్ జై విన్సన్ట్ కుమార్, ఫిల్మ్‌ఛాంబర్ చీఫ్ సెక్రటరీ అనుపమ్‌రెడ్డి, రాహుల్, కథ, స్క్రీన్‌ప్లే , దర్శకత్వం వహిస్తున్న ప్రమోద్‌కుమార్ మాట్లాడారు.చిత్రాన్ని పవన్ కల్యాణ్‌గారి పుట్టిన రోజు సెప్టెంబర్ 2న విడుదల చేస్తున్నామని అన్నారు.




## 'క్షణం ఒక యుగం' ఫస్ట్‌లుక్ పోస్టర్

శ్రీ రూపా ప్రొడక్షన్ పతాకంపై మనీష్, మధునందన్, లావణ్య , అక్సా ఖాన్, అలివియా ముఖర్జీ హీరో,హీరోయిన్లుగా శివబాబు దర్శకత్వంలో రూప నిర్మించిన చిత్రం క్షణం ఒక యుగం.. అన్ని కార్యక్రమాలుపూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది.. ఈసందర్భంగా మూవీ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను బ్లాక్‌బస్టర్ దర్శకుడు నక్కిన త్రినాధరావు విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు.. పోలీసు ఇన్వెస్టిగేషన్ గెటప్‌లో ఉన్న రూప పోస్టర్ బాగుందన్నారు.. నిర్మాత రూప మాట్లాడుతూ, సినిమాచాలా బాగా వచ్చిందన్నారుఅందరూ ఫుల్ సపోర్ట్ చేశారన్నారు.





## యువత విద్యతో పాటు ఆటల్లోనూ ప్రావీణ్యత సాధించాలి : సర్పంచ్ సాధుబాబు

### -క్రికెట్ వాలీబాల్ టీంలకు కిట్లు అందించిన సర్పంచ్ సాధుబాబు

కొత్తూరు, జనవరి 11 ప్రభాతవార్త



యువత చదువుతో పాటు ఆటల్లోనూ ప్రావీణ్యతను చూపించాలని గూనభద్ర ఆర్అండ్ఆర్ ఆపోజిట్ కాలనీ సర్పంచ్ పెదకోట సాధుబాబు అన్నారు. బుధవారం గూనభద్ర సర్పంచ్ సాధుబాబు యువతను క్రీడల్లోను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి పంచాయతీ పరిధిలో ఉన్న పాడలి, భీమవరం, గడబపేట గ్రామాలకు చెందిన క్రికెట్ మరియు వాలీబాల్ టీం సభ్యులకు తన సొంత ఖర్చులతో మూడు క్రికెట్ కిట్‌లు, వాలీబాల్ సెట్‌లను సర్పంచ్ పెదకోట సాధుబాబు యూత్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాధుబాబు మాట్లాడుతూ విద్యతో పాటు ఆటలు మనిషికి మానసిక ఉల్లాసాన్ని, ఆరోగ్యాని న్ని ఇస్తాయన్నారు. పంచాయతీ పరిధిలో ఉన న్ని క్రికెట్, వాలీబాల్

## జేటిఆర్ పరామర్శ



మందస, జనవరి 11 ప్రభాతవార్త

మందస మండలం, రాంపురం పంచాయతీ బిడిమి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ ఆత్మీయ కుటుంబ సభ్యులు దున్న పరమేశ్వరరావు తండ్రి దున్న జగ్గారావు దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతూ ఇటీవల కాలంలో పరలోకప్రాప్తి చెందారని చింతిస్తూ పలాస నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రముఖ సామాజిక విద్యావేత్త జుత్తు తాతారావు ఆ కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఈ పరామర్శ కార్యక్రమంలో జుత్తు అమ్మినాయుడు, మాజీ సర్పంచ్ జుత్తు కూర్మారావు, తామాడ లోకనాథం, పసుపురెడ్డి రామారావు, పసుపురెడ్డి ఈశ్వరరావు, కుల పెద్దలు యువకులు తదితరులుపాల్గొన్నారు.

## దశాబ్దాలుగా ఉన్న భూవివాదాలు పరిష్కారం అవుతాయి :చిరంజీవినాగ్

ఆమదాలవలస, జనవరి 11 ప్రభాతవార్త



వందేళ్ల తర్వాత చేపట్టిన ఈ సమగ్ర భూసర్వే ద్వారా దశాబ్దాలుగా ఉన్న భూవివాదాలు పరిష్కారం అవుతాయని రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. ఆమదాలవలస మండలం కట్యాచార్యులపేట పంచాయతీ పరిధిలోని హనుమంతుపురం బౌండరీ పరిధిలో ఈ సర్వేను పూర్తి చేసి పట్టాలను హక్కుదారులకు బుధవారం గ్రామ సచివాలయంలో చిరంజీవినాగ్ అందజేశారు. ఈ సందర్భంగా చిరంజీవినాగ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఈ సర్వే చేస్తున్నారన్నారు. డ్రోన్సు రోవర్లు వంటి అత్యాధునిక పరికరాలతో ఈ సర్వేను పూర్తి చేస్తున్నారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎన్ని చంద్రయ్య, సురేష్, రీసర్వే డిటి బాడాన శ్రీనివాస్, మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కోడిగుడ్డు నిమ్మరసం ద్రావణం తయారీ

కోటబొమ్మాళి, జనవరి 11 ప్రభాతవార్త



పల్లివలస గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో రైతులు పంటలకు ఉపయోగించడం కోసం కోడిగుడ్డు నిమ్మరసం ద్రావణాన్ని తయారు చేసుకున్నారు. ముఖ్యంగా ఈ ద్రావణం పంటలపై పిచికారి చేయడం వలన పంట నాణ్యత పెరిగి దిగుబడి పెరుగుతుందని అలాగే ఈ ద్రావణం పంటలకు మంచి గ్రోత్ ప్రమోటర్‌గా పని చేస్తుందని అలాగే రైతులు పంటల్లో దిగుబడి రావాలని విచక్షణ రహితంగా పురుగు మందులు పిచికారి చేయడం వలన నేల నిస్సారంగా మారడంతో పాటు రైతులకు పెట్టుబడులు కూడా ఎక్కువగా అవుతున్నాయి. అందువలన ఈ ప్రకృతి వ్యవసాయంలో పంటలను పంటించుకోవడం వలన పెట్టుబడులు తక్కువగా అవుతాయని రైతులకి సిబ్బంది భాస్కర్ మరియు కల్పనలు వివరించారు. ఈకార్యక్రమంలో తులసి, రామలక్ష్మి పాల్గొన్నారు.

## యూత్ చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి సత్తా చాటాలి : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు, జనవరి 11 ప్రభాతవార్త

యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి సత్తా చాటాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి పిలుపునిచ్చారు. బుధవారం కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆటస్థలంలో హిరమండలం మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతినిధి మరియు కొత్తూరు వైకాపా కీలక నేతల్లో ఒకరైన గోగుల వరప్రసాదరావునాయుడు తన తండ్రి స్వర్గీయ గోగుల చెల్లంనాయుడు జ్ఞాపకార్థం కొత్తూరులో చెల్లంనాయుడు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. టోర్నీ ప్రారంభానికి స్థానిక శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ముఖ్యఅతిథిగా పాల్గొని టోర్నీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తండ్రి జ్ఞాపకార్థం యేటా క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్న గోగుల వరప్రసాదరావునాయుడుకు ఆమె ప్రత్యేకంగా అభినందించారు. అజాత శత్రువు, మితవాది అందరివాడు గోగుల చెల్లంనాయుడు మన మధ్య లేని లోటు పూడ్చలేనిదన్నారు. పార్టీ కోసం ఆయన చేసిన సేవలు, అలాగే వ్యక్తిగతంగా తనకు ఎన్నో సలహాలు, సూచనలు ఇచ్చేవారన్న సంగతిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి గుర్తు చేశారు. టోర్నీ ఆరోగ్యవంత వాతావరణంలో నిర్వాహకులు ముందుకు తీసుకెళ్లాలని కోరారు. అనంతరం ఆమె టోర్నీని ప్రారంభించడంతో పాటు బ్యాటింగ్ చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. దీంతో పాటు టోర్నీలో పాల్గొనే అన్ని జట్లుకు ఆల్‌ది బెస్ట్ అంటూ ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి, ఎఎంసి చైర్‌పర్సన్ గోగుల మాధవి, టోర్నీ నిర్వాహకులు గోగుల వదరప్రసాదరావునాయుడు, కొత్తూరు పిఏసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు తోట నందకుమార్, కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు, పార్టీ మండల ఉపాధ్యక్షులు గండివలస ఆనందరావు, పార్టీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, పారాపురం ఎంపిటిసి వనుము లక్ష్మీనారాయణ, సర్పంచ్‌లు పెదకోట సాధుబాబు, యర్లంకి ధర్మారావు, కుంచాల రత్నం,ఎన్.కె.పురం మాజీ సర్పంచ్ తిర్లంగి కృష్ణమోహన్, ఒంద్రుజోల సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర, వైకాపా నేతలు తోట కిరణ్‌కుమార్, పిన్నింటి రామారావునాయుడు, ఎడ్ల గోవిందరావు, రాడ రాజు, వరాహలింగం, వడమ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## యువశక్తితో జనసేన సత్తా చాటుదాం

సంతబొమ్మాళి, జనవరి 11 ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో యువతతోనే జనసేన సత్తా చాటుదామని జనసేన పార్టీ టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కణితి కిరణ్ అన్నారు. సంతబొమ్మాళి మండలం సీతానగరంలో జనసేన సైనికులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రణస్థలంలో గురువారం జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ నిర్వహించనున్న యువశక్తి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా యువశక్తి కార్యక్రమానికి జిల్లాకు వచ్చిన యువశక్తి ప్రచారకర్తలు, పార్టీ పెద్దలు తిరుపతి, ఇన్‌చార్జ్ కిరణ్‌రాయల్, జనసేన మత్స్యకార విభాగ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మిడి నాయకర్, ఘంటసాల వెంకటలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా కణితి కిరణ్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర యువత విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఇతర ప్రాంతాలకు కూలీలుగా వలస పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్రలో ఉపాధి అవకాశాలు ఉన్నా వెనుకబాటుతనం పోగొట్టడానికి, యువతలో చైతన్యం తెచ్చేందుకు జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ యువశక్తి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. మరో నాయకులు కిరణ్‌రాయల్ మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఉన్న వైఎస్సార్‌సీపీ మంత్రులు, నాయకులు బాగుపడ్డారే తప్పా ప్రజలను, యువతీ యువకులను గాలికొదిలేసారని వాపోయారు. మత్స్యకార విభాగ అధ్యక్షుడు నాయకర్ మాట్లాడుతూ గత, ప్రస్తుత పాలకులు యువతీ యువకుల పట్ల ఉపాధిని కల్పించడంలో నిర్లక్ష్యం వహించారని, దేశానికి వెన్నెముక యువత అయినా వారి శక్తిసామర్థ్యాలను నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. సమావేశం నిర్వాహకులు, జనసేన నాయకులు లింగుడు కుమారస్వామి మాట్లాడుతూ యువశక్తికి పార్టీ పెద్దల సలహాలు, సూచనలు మేరకు యువశక్తి ప్రచారంలో భాగంగా కళాశాలలకు వెళ్లి విద్యార్థులతో సమావేశాలు జరిపి, యువశక్తి గోడపత్రికలను అంటించే పత్రికలను, కరపత్రాలను పంచి పట్టణంలోను, గ్రామాల్లోనూ బాగా అవగాహన కల్పించామని, జనవరి 12న జరుగు యువశక్తి సభకు భారీగా తరలి వెళ్తామని తెలిపారు. యువశక్తి కార్యక్రమానికి భారీ ఎత్తున తరలి రావాలని యువశక్తితో జనసేన పార్టీ సత్తా చాటి, వైఎస్సార్‌సీపీ నాయకులను ఇంటికి పంపి బుద్ధి చెప్పాలని జనసేన నాయకులంతా ముక్తకంఠంతో ధ్వజమెత్తారు. జనసేన నాయకులు కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జనసేన నాయకురాలు అట్టాడ శ్రీధర్, పేడాడ త్రివేణిరావు, చిరంజీవిరెడ్డి, రమేష్, హరి, నరేష్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

## శతాధిక వృద్ధురాలు సరస్వతమ్మ మృతి

సంతబొమ్మాళి, జనవరి 11 ప్రభాతవార్త

శతాధిక వృద్ధురాలు సాహుకారి సరస్వతమ్మ (101) బుధవారం అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు. మండలంలో నౌపడ గ్రామానికి చెందిన సాహుకారి సరస్వతమ్మ తన చివరి శ్వాస వరకు ఎంతో మందికి ఆదర్శంగా నిలిచి టెక్కలిలో తుది శ్వాస విడిచారు. నేటి ఉరుకులు పరుగుల జీవితంలో మనిషి సగటు జీవితం 70 సంవత్సరాలకే పడిపోయింది. ఈ తరుణంలో బలమైన పోషక విలువ గల ఆహారాన్ని తీసుకుంటే మనిషి 100 సంవత్సరాలు జీవించవచ్చుని సరస్వతమ్మ నిరూపించింది. జీవితకాలంలో మరో సత్యాన్ని చాటి చెప్పింది. సరస్వతమ్మకు ఐదుగురు కుమారులు, ఒక కుమార్తెకు ఆమె కన్నా ముందే ఇద్దరు కుమారులు మృతి చెందగా ప్రస్తుతం చిరంజీవులు, రాఘవులు, బిల్లేశ్వరరావు, జయలక్ష్మితో పాటు మనుమలు, మనుమరాలు, మునిమనములు, మనమరాలు ఉన్నారు. సరస్వతమ్మ మృతికి పలువురు సంతాపం తెలిపారు.

## నివగాం జెడ్పీహెచ్ పాఠశాలలో సంక్రాంతి సంబరాల పోటీలు

కొత్తూరు, జనవరి 11 ప్రభాతవార్త

కొత్తూరు మండలంలోని వంశధార నదీతీర గ్రామమైన నివగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు మొదలయ్యాయని పాఠశాల ఉపాధ్యాయ బృందం స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం పాఠశాల ఆవరణలో ప్రధానంగా బాలికలతో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అలాగే గాలిపటాలు ఎగురవేత పోటీలు కూడా చేపట్టారు. జెడ్పీహెచ్ పాఠశాల పరిధిలో జరిగే పోటీల్లో ఉత్సాహంగా విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. పాఠశాలలో జరిగే పోటీలను ప్రధానోపాధ్యాయులు ఎస్.నిర్మల మరియు ఉపాధ్యాయ సిబ్బంది పర్యవేక్షించారు.

## సముద్రతీరంలో యువత కేరింతలు

సోంపేట, జనవరి 11 ప్రభాతవార్త

మండంలోని ఎర్రముక్కాంలో గల నేతాజీ బీచ్‌లో యువతీ యువకులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. కళాశాలలకు సంక్రాంతి సెలవులు ప్రారంభం కావడంతో పల్లెటూర్లో ఉన్నటువంటి సాగర తీర అందాలను తనివితీరా ఆస్వాదించారు. స్థానిక మత్స్యకారులు వేస్తున్నవలలో చిక్కిన చేపలను పట్టుకుంటూ కేరింతలు కొట్టారు. సువిశాలమైన సముద్రతీరం నల్లని రాళ్లు ఉండడంతో అనేక మంది యువత ఎర్రముక్కాం నేతాజీ సాగర తీరాన్ని గత కొన్నేళ్లుగా ఎంచుకోవడం పరిపాటిగా మారింది. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు స్పందించి ఎర్రముక్కాంలో గల నేతాజీ బీచ్‌ని సుందరంగా పర్యాటక ప్రాంతంగా రూపుదిద్దడానికి తగిన చర్యలు తీసుకోవాలని, నేతాజీ బీచ్‌కి వస్తున్న పర్యాటకులు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకుంటూ సాగర అందాలను ఆస్వాదించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. అదే విధంగా నేతాజీ బీచ్‌ని మంచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని సర్పంచ్ ఈశ్వరి మరియు ఎంపిటిసి సరోజిని మత్స్యకార నాయకులు పాపారావు, కూర్మారావు కోరారు.

## ఎటిఎంను ప్రజలు వినియోగించుకోవాలి

కోటబొమ్మాళి, జనవరి 11 ప్రభాతవార్త



జిల్లా కేంద్ర సహకారబ్యాంకు కోటబొమ్మాళి శాఖ వారి ఆధ్వర్యంలో మండలం దంత గ్రామంలో ఏర్పాటు చేసిన ఎటిఎంను ప్రజలు వినియోగించుకోవాలని ఆ పంచాయతీ సర్పంచ్ గొండు చాందిని మురళి అన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఎటిఎంను ఆమెబుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణాలకే పరిమితమైన వివిధ బ్యాంకులు, ఎటిఎంలు పల్లెల్లో కూడా అందుబాటులోకి రావడం ఆనందదాయకమన్నారు. దంత గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు కూడా వినియోగించుకోవచ్చని ఆమె కోరారు. అలాగే గ్రామానికి చెందిన పెద్దలు బాడాన గోవిందరావు, వెలమల కుమార్‌లు మాట్లాడుతూ ఎటిఎం సౌకర్యం కల్పించడానికి ఎంతో కృషి చేసి గ్రామానికి సౌకర్యం కల్పించిన మాజీ ఉపముఖ్యమంత్రి నరసన్నపేట సీనియర్ శాసనసభ్యుడు, జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాసు వ్యక్తిగత సహాయకుడు గొండు మురళీకి వీరంతా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బి.నరేష్, సచివాలయ కార్యదర్శి నరేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ రవిశంకర్, గ్రామస్తులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## ఎమ్మెల్సీ దువ్వాడ చొరవతో పింఛను మంజూరు

కోటబొమ్మాళి, జనవరి 11 ప్రభాతవార్త



మండలంలోని జియ్యన్నపేట పంచాయతీ తర్లిబొడ్డపాడు గ్రామానికి చెందిన మానసిక వికలాంగుడు చల్ల గోవింద్‌కు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీను చొరవతో పింఛను మంజూరు అయినట్లు పిఎసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి తెలిపారు. గోవింద పుట్టుకతోనే మానసిక వికలాంగుడు అని సాంకేతిక కారణాల వలన సచివాలయంలో నమోదు చేయుటకు అవకాశం లేకపోయిందని దాని వలన ఎమ్మెల్సీ దువ్వాడ దృష్టికి సమస్యను తీసుకురాగా సిఎంఓ కార్యాలయంలో ప్రత్యేకంగా చేయించడం వలన వికలాంగుడుకు పింఛను మంజూరు అయ్యిందని ఆయన తెలిపారు. ఈ కారణాల వల్ల పింఛను రావడం కొంత జాప్యం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం వికలాంగుడుకు పింఛను అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నసాన పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి బోనెల ఎల్లయ్య, బలగ సూర్యారావు, కోట నర్సింహమూర్తి, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## మినుము పంటలో పెస్ట్ సర్వేలైన్ నిర్వహణ

ఆమదాలవలస, జనవరి 11 ప్రభాతవార్త

ఆమదాలవలస మండలం చేపేనపేట గ్రామంలో మినుము పంటలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పెస్ట్ సర్వేలైన్ కార్యక్రమాన్ని చేశారు. అంటే పురుగులు మరియు తెగుళ్లపై నిఘా పెట్టడం అని అంటారు. ఇందులో ముఖ్యంగా పంటలలో వచ్చే పురుగులు మరియు తెగుళ్లను గుర్తించి వాటికి ప్రకృతి వ్యవసాయపద్ధతిలో మెరుగైన పద్ధతులను, రైతులకు వివరించడం అవుతుందని అలాగే ఈ విధంగా పంటలలో పురుగులు తెగుళ్ల నియంత్రణపై రైతులకు పూర్తి అవగాహన అనేది తెలియజేయవచ్చును మరియు పంటలకు ప్రకృతి సేద్య విధానంలో మెరుగైన పద్ధతులను పెస్ట్ సర్వేలు ద్వారా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సిబ్బంది చిరంజీవి, సురేష్, తిరుపతి, మల్లేష్, లక్ష్మి, కృష్ణవేణి పాల్గొన్నారు.

## యువశక్తి కార్యక్రమం విజయవంతం చేయండి

జలుమూరు, జనవరి 11 ప్రభాతవార్త

మండలంలోని బుధవారం ఒక ప్రైవేటు కళ్యాణ మండపంలో జరిగే సమావేశంలో లావేరు మండలం సుభద్రాపురం కూడలిలో జరిగే యువశక్తి కార్యక్రమంలో పవన్‌కళ్యాణ్ సభను విజయవంతం చేయాలని జనసేన నాయకులు చల్లపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఉత్తరాంధ్రలో ఇదే భారీ బహిరంగ సభ అవుతుందని తెలిపారు. కావున ప్రతి జనసేన నాయకులు తప్పనిసరిగా సమావేశానికి రావాలని అన్నారు. నరసన్నపేట నియోజకవర్గ జనసేన నాయకులు పనుతుల జయరాం ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మురళీధర్, రామకృష్ణారావు, శివ శ్రీనివాస్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



బూర్జ, జనవరి 11 ప్రభాతవార్త

మండలంలోని ఓవిపేట ఆదర్శ పాఠశాలలో బుధవారం ప్రిన్సిపాల్ బొడ్డేపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు సాంప్రదాయ



దుస్తులు ధరించుకుని ముందుగా భోగి మంటలు వేశారు. అనంతరం ఆడపిల్లలు రంగు రంగులతో ముగ్గులు వేసి, గొబ్బెమ్మలు పెట్టారు. పిండి వంటలు తయారు చేసుకుని అక్కడ ఆరగించారు. హరిదాసు, గంగిరెద్దుల వేషాలు, నృత్యాలు ప్రదర్శించి పలువురిని ఆకట్టుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు చాలా ఆనందించారు. 17వ తేదీ వరకు సెలవులు ప్రకటించడంతో సొంత గ్రామాలకు వెళ్లిపోయారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడాన్ని మకర సంక్రమణం అంటారని, భోగి కనుమలతో పాటు ఈ మూడు రోజుల పెద్ద పండుగగా ఆంధ్రులు జరుపుకుంటారని పండగ ప్రాధాన్యతను వివరించారు. సెకండ్ ప్రిన్సిపాల్ చింతాడ కృష్ణారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years



## మాతల వద్ద మాటు వేసి పేదల బియ్యాన్ని పట్టుకున్న విజిలెన్స్ అధికారులు

కొత్తూరు, జనవరి 11 ప్రభాతవార్త

కొత్తూరు నుంచి ఒడిశా రాష్ట్రానికి పేదల బియ్యం (పిడిఎస్) అక్రమంగా తరలిస్తుండగా నివగాం మాతల బ్రిడ్జ్ వద్ద విజిలెన్స్ అధికారులు బుధవారం మాటు వేసి పట్టుకున్నారు. అక్రమంగా వ్యాన్ మరియు ఆటోపై 162 యాభై కిలోల బస్తాలు తరలిస్తుండగా విజిలెన్స్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు అప్పలనాయుడు, సింహాచలం పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న బియ్యం విలువ రూ.3.25 లక్షల రూపాయల విలువ ఉంటుందని విజిలెన్స అధికారులు అంచనా వేస్తున్నారు. పట్టుకున్న పీడీఎస్ బియ్యం కొత్తూరు తహశీల్దార్‌కు అప్పగించగా వాహనాలను స్థానిక పోలీస్‌స్టేషన్ అదుపులో ఉన్నాయి. కేసు నమోదు చేసి అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## మృణాల్ రాకూర్‌తో సంక్రాంతి సంబరాలు

అరసవిల్లి, జనవరి 11 ప్రభావతార్త

పండుగల సమయాల్లో ప్రత్యేక కార్యక్రమాలతో ఆకట్టుకునేందుకు సంక్రాంతికి పండుగ వినోదాన్ని అందించే భాగంగా 14వ తేదీ ఉదయం 9 గంటలకు జీ తెలుగులో సంక్రాంతి సంబరాలు మొదటి భాగం ప్రసారం కానున్నదని మీడియా విభాగం తెలిపింది. ప్రత్యేక అతిథిగా మృణాల్ ఠాకూర్ హాజరై అందరి హృదయాలను గెలుచుకున్నారన్నారు. ఆమె సంక్రాంతి సంబరాలు 15వ తేదీన ప్రసారమయ్యే రెండవ భాగంలో ఉంటాయన్నారన్నారు.

## ఈవీ9, కొత్త కేఏ4తో కియా ఆటో ఎక్స్‌పో

సరుబుజ్జిలి, జనవరి 11 ప్రభాతవార్త

దేశంలో అతివేగంగా పెరుగుతున్న కారు తయారీదార్లలో ఒకటైన కియా ఇండియా, భవిష్యత్తు గురించి ఒక వీక్షణాన్ని చూపించింది. దీని ప్రకారం ప్రయాణం మరింత సుస్థిరంగా, కొత్తగా మరియు నిజంగా కనెక్ట్ చేయబడి ఉంటుంది. బ్రాండ్ తన సరికొత్త ఎలక్ట్రిక్ ఎస్ యూవీ కాన్సెప్ట్ ద కియా కాన్సెప్ట్‌ఈవీ9ను కూడా ఆటో ఎక్స్‌పో 16వ ఎడిషన్‌లో విడుదల చేసింది. సుస్థిరమైన ప్రయాణం పరిష్కారాలు అందించే సంస్థగా తన కలను తెలియజేసింది. ఒక ఆధునిక భవిష్యత్తును తీర్చిదిద్దుతూ, బ్రాండ్ కియా కెఏ4, లగ్జరీ ఆర్‌వీని కూడా చూపించింది. ఇది ఆధునిక డిజైన్, ప్రపంచ స్థాయికి చెందిన భద్రత, నవ్యత మరియు ఆధునిక డ్రైవ్ డైనమిక్స్ యొక్క సామర్థ్యాలను అందిస్తుంది. కంపెనీ ఈవీ సంబంధిత ఆర్అండ్‌డీ తయారీ మరియు మౌళిక సదుపాయాల అభివృద్ధి కోసం భారతదేశంలో రూ.2వేల కోట్ల పెట్టుబడిని కూడా ప్రకటించింది.

## ధాన్యం కొనుగోలు అలసత్వంపై రైతులు ఆందోళన

ఇచ్ఛాపురం, జనవరి 11 ప్రభాతవార్త



ఈ ఏడాది ధాన్యం కొనుగోలు పెద్ద ప్రవాసనంలా మారింది. సంక్రాంతి సమీపిస్తున్నా ధాన్యం కొనుగోలు జరగక రైతులు ఆందోళన చెందుతున్నారు. తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఆందోళనకుదిగారు. సుమారు 1800 ఎకరాల రైతులకు చెందిన 15వేల బస్తాల వరకు ఈ ఏడాది పంట పండిందని ఇప్పటి వరకు కేవలం వెయ్యి బస్తాలు మాత్రమే కొనుగోలు చేశారని స్థానికంగా మిల్లులు లేకపోవడం పలాస, సోంపేట, కంచిలి, కోటబొమ్మాళి పేరుతో తీవ్ర జాప్యం చేస్తున్నారని అన్నారు. రవాణా సౌకర్యం కల్పించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. కల్లాల్లో ధాన్యం నిలిచిపోయి మంచుకు తడిసి ముద్దవుతున్నాయని అడవి పందులు ధాన్యాన్ని ధ్వంసం చేస్తున్నాయని అన్నారు. ధాన్యం కొనుగోలు కోసం నిరీక్షణ చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ధాన్యం కొనుగోలుచేయాలని చెప్పారు.

## ఎలియన్స్ క్లబ్ ఆర్థికసాయం

ఇచ్ఛాపురం, జనవరి 11 ప్రభాతవార్త



బస్టాండ్‌లో టీషాపులో పని చేసే గుడియా శ్రీను అనే యువకుడు పక్షవాతం బారిన పడి దయనీయకర స్థితిలో బస్‌షెల్టర్‌లో నివాసముంటున్నాడు. విషయం తెలుసుకున్న ఎలియన్స్ క్లబ్ సభ్యులు బాలకృష్ణ, వాకర్స్ క్లబ్ సభ్యులు బత్తుల వెంకటరమణ 5వేల రూపాయల ఆర్థికసాయాన్ని అందజేశారు. దుస్తులు కూడా అందించారు. ఈ కార్యక్రమంలో లోపింటి నర్సింహమూర్తి, లక్ష్మణరావు, సత్యమయ్య, దక్కత గోపినాథ్‌రెడ్డి, ఉమాశంకర్, రమణ, ప్రకాష్, రవి, బాల, బబుల, వాసు, కాళ్ల నర్సింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

ఇచ్ఛాపురం, జనవరి 11 ప్రభాతవార్త



ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ ఆర్.ఈశ్వర్‌ప్రసాద్ చెప్పారు. కొత్తగా విధుల్లో చేరిన ఆయనను ఇచ్ఛాపురం ప్రెస్‌క్లబ్ విలేకర్లు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రణాళిక రూపొందిస్తామని ముఖ్య కూడళ్లలో సిసి కెమెరాలుఏర్పాటు చేస్తామని అన్నారు. ఒడిశా సరిహద్దు కావడంతో తరచూ దొంగతనాలు జరుగుతుండడంతో గస్తీ ముమ్మరం చేస్తామని అన్నారు. రానున్న గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి సంబరాలు దృష్టిలో ఉంచుకుని శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామన్నారు. జ్ఞానభారతి స్టూడెంట్ పోలీస్ క్యాడెట్ బృందం స్కూల్ వద్ద సిఐ గౌరవ వందనం స్వీకరించారు. సెక్రటరీ జోహార్‌ఖాన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం ఆటో స్టాండ్‌లో ఆటో డ్రైవర్లతో నిబంధనలు గురించి హెచ్చరించారు. మైనర్ రైడింగ్, త్రిబుల్ రైడింగ్, ర్యాష్ రైడింగ్, డ్రంక్‌అండ్ డ్రైవ్ తదితర విషయాలపై కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. మైనర్ రైడింగ్‌లో మొదట విడతగా కేవలం హెచ్చరిక జారీ చేసి పేరెంట్స్‌కు కౌన్సిలింగ్ ఇస్తామని చెప్పారు. ఈ సమావేశంలో కూన గోవిందరావు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు

ఇచ్ఛాపురం, జనవరి 11 ప్రభాతవార్త



ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. పంజావీది మున్సిపల్ ప్రాథమికపాఠశాల ఆవరణలో తల్లిదండ్రుల కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. గాలిపటాల పండగ ఆకట్టుకుంది. ముగ్గులపోటీ, నృత్యపోటీలు అలరించాయి. హరిదాసు వేషధారణలో ఆకట్టుకున్నారు. హెచ్‌ఎం ధనలక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. స్వర్ణభారతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. భోగిమంటలు నిర్వహించారు. తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేలా విద్యార్థులు వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఆటో డ్రైవర్‌కు ఆర్థికసాయం చేశారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించారు. 570 మార్కులు సాధించిన రాధారెడ్డి, 562 మార్కులు ప్రవీణరెడ్డిని స్కూల్ చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి, కోఆర్డినేటర్ చాట్ల నీలిమరెడ్డి అభినందించారు. జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో సెక్రటరీ జోహార్‌ఖాన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగలు అలరించాయి. రవీంద్రభారతి పాఠశాలలో ప్రిన్సిపాల్ జీకేనాయుడు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అలరించాయి. సత్యసాయి మోడల్‌స్కూల్‌లో సంక్రాంతి పండుగలు ఆకట్టుకున్నాయి. భోగిపంటలు, సాంప్రదాయనృత్య ప్రదర్శన, తెలుగు వేషధారణ, ముగ్గుల పోటీలు అలరించాయి. శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వెంకటేశ్వర ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో స్కూల్ చైర్మన్ జి.ఢిల్లేస్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎఓ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

12-01Pg10exHMNWJQE:Layout 1 1/12/23 12:30 AM Page 1



# ఢిల్లీకేపిటల్స్ పంత్ రాకపై గంగూలీ అప్‌డేట్!

**న్యూఢిల్లీ:** ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన టీమిండియా కీపర్ బ్యాటర్‌రిషబ్‌పంత్‌పై బిసిసిఐ మాజీ చీఫ్ గంగూలీ అప్‌డేట్ ఇచ్చాడు. ఐపిఎల్‌సీజన్‌లో ఢిల్లీ కేపిటల్స్ డైరెక్టర్ ఆఫ్‌క్రికెట్‌గా గంగూలీ బాధ్యతలుచేపట్టిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో పంత్‌గురించిన కీలక అప్‌డేట్ వచ్చాడు. తను ఢిల్లీ కేపిటల్స్ మేనేజ్‌మెంట్‌తో టచ్‌లో ఉన్నట్లు గంగూలీ వెల్లడించాడు. నాకు తెలిసినంతవరకూ రిషబ్‌పంత్ ఈ ఐపిఎల్ ఆడటంలేదు. జట్టుకు మాత్రం మంచి సీజన్ లభిస్తుంది. అయితే రిషబ్‌పంత్ ఇలా గాయపడటం మాత్రం ఢిల్లీకేపిటల్స్‌పై చాలాప్రభావం చూపిస్తుందని గంగూలీ అన్నాడు. 2019లో కూడా ఢిల్లీకేపిటల్స్‌కు సలహాదారుగా ఉన్న దాదాకు పంత్‌తో మంచి అనుబంధం ఉంది. తర్వాత బిసిసిఐ అధ్యక్షుడిగా రావడంతో గంగూలీ ఢిల్లీకేపిటల్స్‌కు వీడ్కోలుపలికాడు. ఇపుడు మళ్లీ ఆజట్టుతో కలిసాడు. ఐపిఎల్‌లో ఢిల్లీ ఫ్రాంచైజీతోనే అరంగేట్రంచేసాడు. 2021లో ఆజట్టుసారథిగా రాణించిన పంత్ జట్టును ప్లేఆఫ్స్‌కు తీసుకెళ్లాడు. గత ఏడాది మాత్రం ఆఫీట్‌సాధించలేదు. తృటిలో ఆజట్టు ప్లేఆఫ్స్ కోల్పోయింది. ఈఏడాదిఐపిఎల్‌సీజన్‌కు పంత్ దూరం అవుతున్నాడు. ముంబయిలోని కోకిలాబెన్ అంబాని ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న ఆతడు ఇటీవలే మోకాలికి శస్త్రచికిత్సను కూడాచేయించుకున్నాడు.

# రంజీలో పృథ్వీషా ట్రిపుల్‌సెంచరీ



**ముంబయి:** టీమిండియాలో చోటుకోసం ఎదురు చూస్తున్న యువక్రికెటర్ పృథ్వీషా రంజీల్లో సంచలనం సృష్టించాడు. అసోంతో జరుగుతున్న మ్యాచ్‌లోట్రిపుల్ సెంచరీతో సత్తాచా టాడు. ముంబయి తరపున ఆడుతున్న షా 383 బంతుల్లో 379 పరుగులుచేసాడు. ఈక్రమంలో 49 ఫోర్లు, నాలుగు సిక్స్‌లుబాదాడు. క్వాడ్రపుల్ సెంచరీకూడా చేసేలా కనిపించిన ముంబయి క్రికెటర్ 17 పరుగుల దూరంలో ఔట్ అయ్యాడు. ముంబయి తరపున అత్యధిక స్కోరు సాధించిన క్రికెటర్‌గా పృథ్వీషా నిలిచాడు. ఫస్ట్‌క్లాస్‌క్రికెట్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరుచేసిన రెండోభారతక్రికెటర్‌గా షా నిలిచాడు. అత్యధికంగా మహారాష్ట్రకు చెందిన నింబాల్కర్ 1948:49 రంజీసీజన్‌లో సౌరాష్ట్రపై 443 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఇప్పటివరకూ రెండోస్థానంలో ఉన్న సంజయ్‌మంజ్రేకర్ 377ను పృథ్వీషా వెనక్కినెట్టేసాడు. తొలిరోజు ఆటముగిసేసమయానికి 240 పరుగులతో నాటౌట్‌గా ఉన్న పృథ్వీషా. రెండోరోజు ట్రిపుల్‌సెంచరీసాధించాడు. 2021జులై తర్వాత భారత జట్టుకు ఎంపికకాని షా ఈసీజన్‌కు ముందు ఒత్తిడిలో ఉన్నాడు. అసోంపై ట్రిపుల్‌సెంచరీబాదడంద్వారా సెలక్టర్లు తనవైపు కచ్చితంగా చూడాల్సినపరిస్థితిని కల్పించాడు. మరో ఎండ్‌లోకెప్టెన్ అజింక్య రహానె సైతం సెంచరీతోసత్తాచాటాడు. దీనితోముంబై 600 పరుగులకుపైగా పరుగులుచేసింది. రంజీట్రోఫీల్లో ట్రిపుల్‌సెంచరీ, విజయ్‌హజారే ట్రోఫీలో డబుల్‌సెంచరీ, సయ్యద్‌ముస్తాక్ ఆలీట్రోఫీలో సెంచరీచేసిన ఏకైక క్రికెటర్‌గా పృథ్వీషా రికార్డు సృష్టించాడు. రంజీల్లో ట్రిపుల్‌సెంచరీబాదిన పృథ్వీషాపేరును ఆసీస్‌తోజరిగే బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీకి సెలక్టర్లుపరిశీలనలోకి తీసుకునే ఛాన్స్ ఉంది.

# ఐసిసి ర్యాంకింగ్‌లో సూర్యభాయ్




**న్యూఢిల్లీ:** ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్న సూర్య శ్రీలంకపై ఓ అర్థసెంచరీ, ఓ సెంచరీ బాదడంద్వారా తనస్థానం మరింత పటిష్టంచేసుకున్నాడు. ఈక్రమంలోనే 900 రేటింగ్ పాయింట్లు దాటేసాడు. ఈఘనత సాధించిన తొలి భారత క్రికెటర్‌గా సూర్య రికార్డుసృష్టించాడు. సూర్యమరో భారీ ఇన్నింగ్స్ ఆడితే టి20ల్లో అత్యధిక రేటింగ్ పాయింట్లుసాధించిన ఆటగాడిగా డేవిడ్‌మలాన్‌పేరిట ఉన్న రికార్డునుబ్రేక్‌చేయగలడు. ఇప్పటివరకూ ఇద్దరు ఆటగాళ్లు డేవిడ్‌మలాన్, ఆరోన్‌ఫించ్‌లు మాత్రమే టి20ల్లో 900కిపైగా రేటింగ్ పాయింట్స్‌సాధించారు. ప్రస్తుతం సూర్యఖాతాలో 908 పాయింట్లుఉన్నాయి. అత్యధికంగా డేవిడ్‌మలన్ 915 పాయింట్లుసాధించాడు. సూర్య టి20ల్లో మరో అద్భుత ఇన్నింగ్స్‌ఆడితే మలాన్ రికార్డుబ్రేక్‌చేసేస్తాడు. ఆరోన్‌ఫించ్ 2019 జులైలో 900 పాయింట్లనుసాధించగా మలాన్ 2020 చివరిలో 915 పాయింట్లుసాధించాడు. ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో రెండోస్థానంలో ఉన్న మహ్మద్‌రిజ్వాన్ ఖతాలో ప్రస్తుతం 836 రేటింగ్‌పాయింట్లు ఉన్నాయి. మిగిలిన వారెవ్వరికీ 800 రేటింగ్ పాయింట్లుకూడా లేవు. గతంలో విరాట్‌కోహ్లీ టి20ల్లో 897 రేటింగ్ పాయింట్లు సాధించడమే ఇప్పటివరకూ భారత్ తరపున రికార్డుగా ఉంది. కెఎల్‌రాహుల్ 854 రేటింగ్‌పాయింట్లుసాధించాడు. భారత్ తరపున మూడు ఫార్మాట్లలోను అత్యధిక రేటింగ్ పాయింట్లుసాధించిన క్రికెటర్‌గా కోహ్లీ రికార్డు సాధించాడు. టెస్టుల్లో అత్యధికంగా 917 రేటింగ్ పాయింట్లుసాధించిన కోహ్లీ వన్డేల్లో 911 రేటింగ్ పాయింట్లుసాదించాడు. టెస్టుల్లో భారత్ తరపున 900 రేటింగ్ పాయింట్స్ సాధించిన ఆటగాళ్లు కోహ్లీ, గవాస్కర్లుమాత్రమే.

# నేనొక చెత్తప్లేయర్ని...

## సూర్యతో చిట్‌చాట్‌లో విరాట్ కోహ్లీ

**ముంబయి:** భారత దిగ్గజంక్రికెటర్ విరాట్‌కోహ్లీ కొత్త ఏడాదిన సక్సెస్‌ఫుల్‌గ్గారారంభించాడు. 2022నుసెంచరీతో ముగించిన కోహ్లీ 2023ను సెంచరీతోఆరంభించాడు. రెండేళ్లుగా ఆశించినస్థాయిలోలేని కోహ్లీ కొత్త ఏడాదిమాత్రం మంచి ఫామ్‌లో కనిపించాడు. శ్రీలంకపై సెంచరీతోప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్‌గా నిలిచినకోహ్లీ మూడేళ్లలో తొలిసారి సెంచరీతో కొత్త ఏడాది ఆరంభించానన్నాడు. వరల్డ్‌కప్‌తోపాటు ఆసీస్‌తో జరిగే టెస్టులోకూడా ఇదే ఊపు ఉంటుందన్నధీమా వ్యక్తంచేసాడు. ఈ ఏడాది తొలిమ్యాచ్‌లో సెంచరీచేసా. ఈమ్యాచ్‌లో దాదాపు చివరివరకూ బ్యాటింగ్‌చేసానను. మానసిక ప్రశాంతత ఇలా ఆడేందుకు ఉపకరిస్తోంది. ఫామ్ బాగున్నపుడు అంతా బాగుంటుంది కానీ ఎక్కువకాలం ఆడుతున్న కొద్దీ జనం అంచనాలుపెరిగిపోతాయి.

సరిగా ఆడలేకపోతే అసహనానికి లోనవుతాం. నావిషయంలో అదేజరుగుతుంది. నేను బాగా ఆడలేకపోయాను. నేనొక చెత్తప్లేయర్‌ను ఇవన్నీ నేను అంగీకరించాలని సూర్యతో చిట్‌చాట్‌లోకోహ్లీ వెల్లడించాడు. కష్టకాలంలో నాభార్య అనుష్క, నా సన్నిహితులు నాకు ఎంతో మద్దతుగానిలిచారని, కొద్దిరోజులు రిలాక్స్ అయ్యాక ఆసియా కప్‌లో ఆడానని, ప్రాక్టీస్‌ను ఎంజాయ్‌చేయడం మొదలుపెట్టానన్నాడు. నిరాశలో ఉన్నపుడు మనల్ని మనం మరింత ముందుకునెట్టేబదులు రెండు అడుగులు వెనక్కివేయాలి. మనం ఎంతోదూరం ప్రయాణించాలన్న విషయం గుర్తుంచుకోవాలనికోహ్లీ చెప్పాడు. మొదటి వన్డే అనంతరం సూర్యకుమార్ యాదవ్‌తో కోహ్లీ సుదీర్ఘ చిట్‌చాట్ కొనసాగించాడు.





# నో ఛేంజ్.. సేమ్‌టీమ్!

## నేడు కోల్‌కతాలో రెండో వన్డే

**కోల్‌కత్తా:** శ్రీలంకతో మూడు వన్డేలసిరీస్‌లో బోణీచేసిన టీమిండియా మరో పోరుకు సిద్ధం అవుతోంది. కోల్‌కత్తాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా గురువారం జరిగే రెండో వన్డేలో అమీతుమీకి సిద్ధం అయింది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించి మరోమ్యాచ్ మిగిలుండగానే 2:0తో సిరీస్‌కైవసంచేసుకోవాలన్న పట్టుదలతో ఉంది. ఈ మ్యాచ్‌గెలుపుతో మూడో వన్డేలో బెంచ్‌బలం పరీక్షించాలన్న లక్ష్యంతోఉంది. మరోవైపు శ్రీలంక ఈమ్యాచ్‌లో ఎలాగైనా గెలిచిసిరీస్‌రేసులో నిలుస్తామని ధీమగా ఉంది. ఈమ్యాచ్‌పై ఇపుడు సర్వత్రా ఆసక్తితో ఉంది. డబుల్‌సెంచరీ హీరో ఇషాన్‌కిషన్, సెంచరీ హీరో సూర్యకుమార్‌యాదవ్ లేకుండానే తొలివన్డే బరిలోకి దిగిన టీమిండియా టాపార్డర్ బ్యాటర్ల వీరవిహారంతో అద్భుత విజయం నమోదుచేసింది. ఇద్దరికీ తోడు బంగ్లాదేశ్‌పర్యటనలో సత్తాచాటిన కుల్దీప్‌యాదవ్‌కు కూడా అవకాశం ఇవ్వకపోవడంపై విమర్శలున్నాయి. అయితే తుదిజట్టులో 11 మంది ఆటగాళ్లనే ఆడించే అవకాశం ఉండటంతో టీమ్ కాంబినేషణ్ మేనేజ్‌మెంట్‌కు తలనొప్పిగా మారింది. తొలివన్డేలో అందరూ అద్భుతంగా రాణించారు. ఎలాంటి మార్పులులేకుండానే బరిలోకి దిగేఛాన్స్ ఉంది. దాంతో సూర్య, ఇషాన్, కుల్దీప్ యాదవ్‌లకు మరోసారి నిరాశే ఎదురవుతుంది. ఓపెనర్లుగా శుభ్‌మన్‌గిల్, రోహిత్‌శర్మలు తొలివన్డేలో సత్తాచాటారు తొలివికెట్‌కు ఏకంగా 143 పరుగులభారీ భాగస్వామ్యం తెచ్చారు. ఇద్దరూ అర్ధశతకాలు బాదారు. రెండో వన్డేలో కూడా వీరే ఓపెనర్లు. కోహ్లీ పాతక ఓవ్లీలా బౌలర్లపై విరుచుకుపడుతున్నాడు. నాలుగోస్థానంలో బరిలోకి దిగిన శ్రేయస్ అయ్యర్ విఫలం అయానా ఆతడికి మరో ఛాన్స్ ఇస్తారు. కెఎల్‌రాహుల్ తక్కువపరుగులేచేసిన కోహ్లీతోకలిసి కీలక భాగస్వామ్యం అందించాడు. మిడిల్ ఓవర్లలో అండగా నిలిచాడు. ఆల్‌రౌండర్ హార్థిక్ పాండ్యా విఫలం అయినా వైస్‌కెప్టెన్ అయిన ఆతడిని తీసే సాహసంచేయరు. బౌలింగ్‌లో హార్థిక్ కీలకం కాబట్టి పక్కన పెట్టే ఛాన్సేలేదు. అక్షర్‌పటేల్ బౌలింగ్ బ్యాటింగ్‌లలో విఫలం అవుతున్నాడు. ఒకవేళ పక్కనపెడితే వాషింగ్టన్‌సుందర్‌జట్టులోకి వస్తాడు. తొలివన్డేలో సత్తాచాటిన పేసర్లు మహ్మద్ సిరాజ్, ఉమ్రాన్ మాలిక్, మహ్మద్‌షమీల ప్లేస్‌లకు ఢోకాలేదు. యుజ్వేంద్రచాహల్ తన మార్కు చూపించడంలేదు. ఆతడిస్థానంలో ఇస్తే కుల్దీప్‌యాదవ్‌కు ఇవ్వవచ్చు. ఇక రెండో వన్డేకు భారత్‌జట్టు రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కెఎల్‌రాహుల్, హార్థిక్‌పాండ్యా, అక్షర్‌పటేల్/వాషింగ్టన్‌సుందర్, మహ్మద్ షమీ, మహ్మద్‌సిరాజ్, ఉమ్రాన్‌మాలిక్, కుల్దీప్‌యాదవ్‌లుంటారు.

# వాణిజ్యం

# సన్‌ఫార్మాకు అమెరికా ఝలక్

**న్యూఢిల్లీ, జనవరి 11:** దేశంలోని అగ్రగామి ఫార్మా కంపెనీల్లో ఒకటిగా గుర్తింపు పొందింది సన్‌ఫార్మా. దేశీయ అవసరాలను తీర్చుతూ విదేశాలకు కూడా కీలక మందులను ఎగుమతి చేస్తోంది. అయితే ఈ క్రమంలో అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కంపెనీకి వార్నింగ్ లెటర్ పంపింది. అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ సన్‌ఫార్మాకు చెందిన గుజరాత్ హాలోల్ ఫెసిలిటీలో తయారీ యూనిట్లో ఉల్లంఘనలను ఎత్తిచూపుతూ కంపెనీకి హెచ్చరిక లేఖను జారీ చేసింది. ఉత్పత్తుల బ్యాచ్‌ల్లో వ్యత్యాసాలను పరిశీలించడంలో వైఫల్యం, ఔషధాల తయారీలో శుభ్రపరచని పరికరాలను ఉపయోగించడం, కాలుష్యాన్ని నిరోధించడంలో విఫలమవడం వంటి కీలక ఉల్లంఘనలను ఎత్తిచూపింది. గుజరాత్ ప్లాంట్‌లో గుర్తించిన వరుస వైఫల్యాలను ఎఫ్‌డిఎ తన లేఖలో హైలైట్ చేసింది. కంపెనీ హాలోల్ ఫెసిలిటీలో పూర్తయిన ఔషధాల కోసం కరెంట్ గుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాక్టీస్ (సిజిఎంపి) నిబంధనలలో ముఖ్యమైన ఉల్లంఘనలను ఎఫ్‌డిఎ ఎత్తిచూపింది. తయారీ, ప్రాసెసింగ్, ప్యాకింగ్, హోల్డింగ్ కోసం కంపెనీ పాటిస్తున్న పద్ధతులు, సౌకర్యాలు లేదా నియంత్రణలు సిజిఎంపికి అనుగుణంగా లేనందున ఉత్పత్తులు కల్తీ చేయబడ్డాయని సన్‌ఫార్మా మేనేజింగ్ డైరెక్టర్ దిలీప్ షాంఘ్వీకి రాసిన లేఖలో పేర్కొంది. నవంబరు 2021లో తీవ్రమైన లోపాలను రెగ్యులేటరీ గుర్తించినట్లు తెలుస్తోంది. వివిధ బ్యాచ్‌లలో తయారైన మందులను రీకాల్ చేయడానికి కంపెనీ ఐదు నెలలు వేచి ఉండటాన్ని తప్పుబట్టారు. దీనివల్ల రోగులు ప్రమాదంలో పడే అవకాశం ఉందని అప్పట్లో ఆందోళన వ్యక్తం చేశారు. హాలోల్ తయారీ యూనిట్లో కాలుష్యాన్ని నిరోధించడానికి సన్‌ఫార్మా తగిన విధానాలను అనుసరించలేదని ఎఫ్‌డిఎ తన లేఖలో ఎత్తిచూపింది. పర్యావరణ పరిస్థితులను పర్యవేక్షించేందుకు తగిన వ్యవస్థను ఏర్పాటు చేయడంలో విఫలమైందని వెల్లడించింది. దీనిపై వివరణ ఇవ్వాలంటూ కొంత గడువు కూడా ఇచ్చింది. ఈ వార్తతో సన్‌ఫార్మా షేరు కొంత ఒడుదుడులకు లోనవుతోంది.




# ఇపిఎఫ్ఒ నుంచి కుటుంబానికి పెన్షన్

**న్యూఢిల్లీ, జనవరి 11:** ప్రైవేటు రంగంలో పనిచేసే వారికి ఉద్యోగుల భవిష్య నిధి (ఇపిఎఫ్) పేరుతో ఓ సామాజిక భద్రతా పథకాన్ని కేంద్ర కార్మిక శాఖ పరిధిలో ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ నిర్వహిస్తుంటుంది. ఇపిఎఫ్ సభ్యులు 58-60 యేళ్లకు రిటైర్ అయిన తర్వాత నుంచి ప్రతి నెలా పెన్షన్ అందుకోవడానికి అర్హులు. ఇందుకోసం ఉద్యోగుల భవిష్య నిధితోపాటు, పెన్షన్ స్కీమ్ కూడా ఒకే ఖాతా కింద కొనసాగుతుంటాయి. అయితే ఇపిఎఫ్ఒకు సంబంధించి చాలా ఫీచర్లు ఉన్నాయి. ఇపిఎఫ్‌లో ఉన్న ముఖ్యమైన ఫీచర్లలో ఒకటి, ఉద్యోగి దురదృష్టవశాత్తూ మరణిస్తే, అతడిపై ఆధారపడిన కుటుంబం




లేదా తల్లిదండ్రులు జీవించినంత కాలం పింఛను పొందేందుకు అర్హులు. ఉద్యోగి లేదా ఉద్యోగిని కోల్పోయిన తల్లిదండ్రులకు జీవించి ఉన్నంత కాలం పింఛను ఇవ్వాలని ఇపిఎఫ్ఒ నిబంధనలు చెబుతున్నాయి. కాకపోతే కొన్ని షరతులు ఇందుకు వర్తిస్తాయి. ఇందులో ప్రధానమైనది ఉద్యోగి మరణించే నాటికి పదేళ్ల సర్వీస్ పూర్తిచేసి ఉండాలి. ఒకవేళ ఉద్యోగి సర్వీస్‌లో ఉండగా, ఏదైనా ప్రమాదం లేదా వ్యాధి కారణంగా వైకల్యం పాలైనా కానీ జీవించి ఉన్నంత కాలం పింఛన్‌కు అర్హులు. ఉద్యోగి పనిచేయలేని విధంగా వైకల్యం పాలైతే పింఛను పొందేందుకు 10 యేళ్ల సర్వీసు పూర్తి చేయాలన్న నిబంధన లేదు. ఉద్యోగి వేతనం నుంచి 12శాతం ఇపిఎఫ్ఒకు వెళుతుంది. సంస్థ కూడా ఉద్యోగి తరపున 12శాతం చందా అందిస్తుంది. అందులో 8.33 శాతమే భవిష్యనిధికి వెళుతుంది. మిగిలిన 3.67 శాతం పింఛను ఖాతాకు వెళుతుంది. దీని నుంచే పెన్షన్ చెల్లింపులు చేస్తారు.

# అలాంటి ప్రయాణికులను అనుమతించొద్దు:ఎయిర్ ఇండియా

**న్యూఢిల్లీ, జనవరి 11:** రెండు దురదృష్టకర సంఘటనలతో టాటా గ్రూప్‌కు చెందిన ఎయిర్ ఇండియా మేనేజ్‌మెంట్‌లో చురుకుదనం వచ్చింది. ఇదే తరహా మరో ఘటనకు చోటు ఇవ్వరాదన్న ఉద్దేశ్యంతో కొన్ని మార్గదర్శకాలు జారీచేసింది. దురుసు ప్రవర్తనతో కూడిన ప్రయాణికుల గురించి వెంటనే సమాచారం అందించాలంటూ క్యాబిన్ క్రూ సిబ్బందికి ఆదేశాలు జారీచేసింది. ఎవరైనా ప్రయాణికుడు, ప్రయాణికులతో తోటి ప్రయాణికులకు రిస్క్ ఉంటుందని భావిస్తే వారి ప్రయాణానికి నిరాకరించాలని డ్యూటీ మేనేజర్స్, స్టేషన్ మేనేజర్‌కు సూచించింది. ప్రయాణికుల మధ్య దురుసు ఘటన ఏదైనా చోటు చేసుకుంటే, తర్వాత వారు రాజీపడినా, సంబంధిత ఘటనపై విమానం ల్యాండ్ అయిన వెంటనే ఎయిర్ పోర్ట్ అధికారులకు లిఖిత పూర్వకంగా రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. ఎయిర్ ఇండియా అంతర్జాతీయ విమాన సర్వీసుల్లో మద్యం సేవించిన ఇద్దరు ప్రయాణికులు తోటి ప్రయాణికులపై మూత్ర విసర్జన చేసిన ఘటనలు వెలుగు చూడడం తెలిసిందే. వీటి తర్వాత ఎయిర్ ఇండియా తీవ్ర విమర్శలపాలైంది. వీటిపై తాము వెంటనే స్పందించి ఉండాల్సిందని టాటా గ్రూప్ చైర్‌పర్సన్ చంద్రశేఖరన్ కూడా వ్యాఖ్యానించడం విశేషం.



# మారుతి నుంచి ఎలక్ట్రిక్ కారు

**ముంబై, జనవరి 11:** మారుతీ సుజుకీ ఒక ప్రత్యేకమైన డిజైన్‌తో ఎలక్ట్రిక్ కారును రూపొందించింది. దీన్ని ఆటో ఎక్స్‌పో 2023 కార్యక్రమంలో భాగంగా ప్రదర్శించింది. పోటీ సంస్థలైన టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, హ్యుండాయ్ తదితర సంస్థలు ఇప్పటికే ఎలక్ట్రిక్ కార్లను ఆవిష్కరించగా, కార్ల మార్కెట్‌లో సగానికిపైగా వాటా ఉన్న దిగ్గజ సంస్థ మారుతీ సుజుకీ ఎలక్ట్రిక్ కారును తీసుకురాలేదు. ప్రజలు ఎలక్ట్రిక్ కార్ల వినియోగం పెరిగిన తర్వాత ఈ విభాగంలో మోడళ్లను తీసుకొస్తామని మారుతీ సుజుకీ లోగడే ప్రకటించింది. అందులో భాగంగా తొలి ఎలక్ట్రిక్ కారును వాహనాల ఎగ్జిబిషన్‌లో ఆవిష్కరించింది. ఈ కారు డిజైన్ మిగతా వాటికి భిన్నమైన లుక్స్‌తో ఉండడాన్ని గమనించొచ్చు. కాకపోతే ఈ కారుకు సంబంధించి పూర్తి వివరాలను మారుతీ సుజుకీ వెల్లడించలేదు. 4,300 మిల్లీమీటర్ల పొడవు, 1,800 ఎంఎం వెడల్పు, 1,600 ఎంఎం ఎత్తుతో ఇది ఉంది. దీని పేరు ఈవీఎక్స్ ఎలక్ట్రిక్. ఈ కారులో 60 కిలోవాట్స్ అవర్ బ్యాటరీ ప్యాక్ ఉపయోగించారు. ఒక్కసారి చార్జ్‌తో 550 కిలోమీటర్ల దూరం ప్రయాణించొచ్చు. రెండేళ్లలో ఈ కారు మార్కెట్లోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి.



# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఎఫ్‌ఐఐల అమ్మకాలు, ఇండెక్స్ హెవీవెయిట్ రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో బలహీనమైన ధోరణి మధ్య బుధవారం ప్రారంభ ట్రేడ్‌లో ఈక్విటీ బెంచ్‌మార్క్‌లు ప్రతికూలంగా ఆరంభమైనాయి. సెన్సెక్స్ 309 పాయింట్లు నష్టపోయి 60వేల స్థాయిని కోల్పోగా, నిఫ్టీ కూడా 89 పాయింట్లు నష్టపోయి 17,824 వద్దకు చేరుకుంది. ఆ తర్వాత నష్టాలను తగ్గించుకుని చివరికి సెన్సెక్స్ కేవలం 10పాయింట్లు నష్టపోయి 60,105వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 18 పాయింట్లు కోల్పోయి 17,895 వద్ద నిలిచింది. హిండాల్కో, సన్‌ఫార్మా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బిపిసిఎల్ వంటి షేర్లు లాభపడ్డాయి. భారతీఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్, సిప్లా, దివీస్‌ల్యాబ్స్, అపోలో హాస్పిటల్స్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. గ్రేటర్ నోయిడాలో బుధవారం ఆటో ఎక్స్‌పో ప్రారంభం నేపథ్యంలో ఆటో స్టాక్స్‌పై ఇన్వెస్టర్లు ఫోకస్‌పెట్టారు. డాలరుతో మారకంలో రూపాయి విలువ 25పైసలు పెరిగి రూ.81.56 వద్ద నిలిచింది.



# నాతో ఐదేళ్లు పనిచేస్తే మెర్సెడెజ్ కారు: అష్నీర్ గ్రోవర్

**ముంబై, జనవరి 11:** 40 యేళ్లకే రెండు స్టార్టప్‌లను విజయవంతంగా ప్రారంభించిన అష్నీర్ గ్రోవర్, ఇప్పుడు మూడో స్టార్టప్ మొదలుపెట్టే పనిలో ఉన్నారు. భారత్ పే బోర్డు సిఇఒగా కొన్ని అవకతవకలకు పాల్పడినట్లు ఆయనతోపాటు ఆయన భార్య మాధురి జైన్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దీంతో కంపెనీలో వాటాలున్నప్పటికీ, కంపెనీకి దూరమయ్యారు. దీనిపై న్యాయస్థానంలో పోరాడుతున్నారు. షార్క్ ట్యాంక్ ఇండియా కార్యక్రమం ఏర్పాటులోనూ గ్రోవర్ పెట్టుబడులు పెట్టారు. ఇప్పుడు తాను సొంతంగా మూడో స్టార్టప్ ఆరంభిస్తున్నట్లు ప్రకటించిన ఆయన, ఆసక్తి కలిగిన వారు ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. తన కొత్త ప్రాజెక్ట్ పూర్తి దేశీయ విధానంతో ఉంటుందని ప్రకటించారు. తమ కంపెనీలో భారతీయులు ఎవరైనా పెట్టుబడులు పెట్టొచ్చని గ్రోవర్ తెలిపారు. వెంచర్ కేపిటలిస్టులు, ప్రైవేటు ఈక్విటీ ఇన్వెస్టర్లను దగ్గరకు రానివ్వబోమని తేల్చి చెప్పారు. మార్కెట్‌ను షేక్ చేసే వ్యాపారంతో మూడో స్టార్టప్‌ను చడీచప్పుడూ లేకుండా ప్రారంభించే పనిలో ఉన్నాం. మేము పనులను భిన్నంగా చూస్తున్నాం. కొత్త కంపెనీ కేవలం 50 మందితోనే ప్రారంభమవుతుంది. తదుపరి టోడు-ఫోడులో భాగం కావాలంటే ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవచ్చు. మేము ఏం ప్రారంభిస్తున్నామన్నది బిలియన్ డాలర్ల ప్రశ్న అని గ్రోవర్ ప్రకటించారు. తన కొత్త స్టార్టప్‌లో ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకునే ప్రతి ఒక్క ఉద్యోగికి మెర్సెడెజ్ బెంజ్ కారును కానుకగా ఇస్తానని ఆయన వాగ్దానం చేశారు.



# గూగుల్‌పై స్టేకు ఎన్‌సిఎల్‌ఎటి నిరాకరణ

**న్యూఢిల్లీ, జనవరి 11:** ప్రముఖ టెక్ సంస్థ గూగుల్‌కు మరో షాక్ తగిలింది. ప్లేస్టోర్ విషయంలో కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఇచ్చిన ఉత్తర్వులపై మధ్యంతర ఆదేశాలు ఇచ్చేందుకు నేషనల్ కంపెనీలా అప్పీలేట్ ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌ఎటి) నిరాకరించింది. జరిమానా మొత్తం రూ.936.44 కోట్లలో 10శాతం సొమ్మును నాలుగు వారాల్లో తమ రిజిస్ట్రీ వద్ద డిపాజిట్ చేయాలని ఆదేశించింది. ఎన్‌సిఎల్‌ఎటిలో వారం వ్యవధిలోనే గూగుల్‌కు రెండు వరుస ఎదురుదెబ్బలు తగలడం విశేషం. ప్లే స్టోర్ విధానాల్లో గుత్తాధిపత్యాన్ని గూగుల్ దుర్వినియోగం చేస్తుండడంతో సిసిఐ రూ.936.44 కోట్ల భారీ జరిమానా విధించింది. అనైతిక వ్యాపార కార్యకలాపాల నిరోధానికి చర్యలు చేపట్టాల్సిందిగా, నిర్దేశిత సమయంలోగా తన ప్రవర్తన మార్చుకోవాల్సిందిగా సిసిఐ ఆదేశించింది. అలాగే థర్డ్-పార్టీ బిల్లింగ్/ యాప్‌ల కొనుగోలుకు చెల్లింపు సేవలను వినియోగించుకోకుండా యాప్ డెవలపర్లను అడ్డుకోరాదని ఆదేశించింది. ఆండ్రాయిడ్ విషయంలో విధించిన జరిమానాపై గూగుల్ వేసిన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. జనవరి 16న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరపనుంది. సిసిఐ విధించిన రూ.1338 కోట్ల అపరాధ రుసుముపై స్టే ఇవ్వడానికి నిరాకరిస్తూ ఎన్‌సిఎల్‌ఎటి జారీచేసిన ఆదేశాలను సుప్రీంకోర్టులో గూగుల్ సవాలు చేసిన విషయం విదితమే.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.